# రాత్రి కీర్తనలు



"రాత్రియందు పండుగ నాచరించునట్లుగా మీరు సంగీతము పాడుదురు."
యెషయా 30:29

**విశ్వాస గృహమునకు చేరిన వారి కొరకు**

## విశ్వాస గృహమునకు చేరిన వారి కొరకు

# రాత్రి కీర్తనలు

మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును,
సద్గుణము నందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును,
ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని,
భక్తియందు సహోదరప్రేమను, సహోదరప్రేమయందు
దయనుఅమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించిన
యెడల మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన
అనుభవజ్ఞాన విషయములో మిమ్మును
సోమరులైనను నిష్ఫలులైనను
కాకుండ చేయును.
2 పేతురు 1:5-8

తెలుగు బైబిల్ విద్యార్థులు

## జనవరి - 1

**"రండి నమస్కారము చేసి సాగిలపడుదము, మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము." (కీర్తనలు 66:8,9)**

మనము ఒకసారైనను దైవిక ప్రణాళిక ద్వారా దైవిక స్వభావము యొక్క మహిమలను కొంచెమైనను పొందుకొనినప్పుడు, మనము క్రీస్తు సంఘము యొక్క గొప్ప హృదయ-శోధకుడిగాను మరియు సంరక్షకుడిగాను ఎవరితో పని చేయబోతున్నమో ఆయనను గురించి ఒకసారైనను మన మనోనేత్రములు సరిగ్గ అర్థము చేసుగలిగినప్పుడు, మనము అపరిపూర్ణముగా ఉన్నమని, యాజమానుని ముందు నిలుబడుటకు కూడా అనర్హులమని, ఆయన యొక్క అనుగ్రహమునకు మరియు ఆశీర్వాదమునకు అపాత్రులమని గుర్తించి, ఆయన ముందర వినయముతో ధూళివలె పడెదము. కాని ఆయన యోహానును సున్నితంగా తాకి పైకి లేపినప్పుడు, మనము మన బహీనతలను గురించి చింతనతో ప్రధాన యాజకుడిని తాకరాదని, మనకు ఆయన ఓదార్పును, సమాధానమును మరియు ప్రేమను బోధిస్తు భరొసా ఇచ్చుచున్నడు. కానీ దీనికి విరుద్ధంగా, కృపతో మరియు దయతో సహాయం చేయగలవాడును, మనలను అముల్యమైన తన సొంత రక్తముతో రక్షించిన వాడును, తనతో నిలిచినంత కాలము మనలను అంగీకరించి తన శరీరములో ఒక సభ్యుడిగా ఎంచిన వాని యొక్క హృదయను తెలుసుకొవటానికి మరియు ఆయన చిత్తాన్ని చేయుటకు కోరవలెను. **R3569:6 (Hymn 69)**

## జనవరి - 2

**"మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువు నందు వెలుగైయున్నారు... వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి." (ఎఫెసీ. 5:8,10)**

మనము వెలుగునకు లేదా సత్యమునకు నమ్మకమైనవారై యుండవలెనంటే పరలోకమందు మన తండ్రికి స్తుతులు ప్రదర్శింపబడునట్లు తప్పక మన వెలుగును ప్రకాశింపచేయవలెనని మన యేసుప్రభు మనకు చెప్పుచున్నాడు. అనేకులు మన మంచి పనులను ప్రశంసించరు, అయితే మనపై అబద్ధముగా చెడ్డమాటలు పలుకుదురని మరియు ఆయన నామము నిమిత్తము

ఈలాగు చేయుదురని యేసుప్రభు మనకు ముందుగానే హెచ్చరించియున్నారు. **(మత్తయి 5:11)** చీకటి సంబంధులు లేదా పిల్లలు వెలుగు సంబంధులను ద్వేషించుదురని ఆయన మనకు హామీ ఇచ్చుచున్నాడు, అయితే ఆవిధమైన అనుభవములయందు **"సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును" (మత్తయి 5:12)** అని ఆయన మనకు బుద్ధి చెప్పి మందలించు చున్నాడు. వెలుగు సంబంధులు ఈవిధమైన మనోభావము కలిగియుండి, శ్రమల యందును ఉపద్రవములయందును సంతోషించుదురు. వారు సత్యమను వెలుగును బయటికి ప్రకాశింపజేయుదురు, తద్వారా సరియైన విచక్షణతో కూడిన హృదయము గలవారికి మరియు సద్భావముతో నీతిగా నడుచుకొను హృదయము కలిగినవారికి వారి తప్పులు వ్యక్తపరచబడును. **R5719:4 (Hymn 275)**

## జనవరి - 3

**"నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు." (యోహాను 4:14)**

జీవ జలమగు సత్యమును ఎన్నడును ఇంతవరకును రుచిచూడని వారిని తప్పులు, అబద్ధములు వారి కోరికలను తాత్కాలికముగా తృప్తిపరచవచ్చు. కానీ శాశ్వతమైన, చాలా కాలముండు సంతృప్తిని సత్యము తప్ప వేరు ఏ విషయమును కూడా దయచేయలేదు. మన ప్రభువైన యేసుక్రీస్తు తానే తండ్రి యొక్క వాక్యము (లోగోస్) మరియు సందేశమైయుండి, ఈ తృప్తిపరచు జీవజలము యొక్క స్వరూపము మరియు ప్రతినిధియై యున్నాడు. ప్రభువును తన విమోచకునిగా, నాయకునిగా మరియు బోధకునిగా ఎవరైతే అంగీకరిస్తారో, వారి ద్వారా దేవుని యొక్క గొప్ప దయ, కృపతో నిండిన వాగ్ధానములన్నియు నెరవేర్చబడును. ఈ జీవజలమును పొందుకొనినవారు సంతృప్తిపరచబడుదురు, వీరు ఏ మార్గమునందైనను సత్యము కొరకు వెదకరు. వేరు ఏ జలమును వారిని తృప్తిపరచలేనంతగా ఈ జీవజము వారి కోరికలను తృప్తిపరచును, మరియు వారు వేరు జలములకొరకు ఆకలి లేదా దప్పిగొనకుండునట్లుగా వారి దాహము, ఆకలిని సమృద్ధిగా తీర్చును. **R2424:2 (Hymn 146)**

## జనవరి - 4

**"నేను నడచు మార్గము ఆయనకు తెలియును." (యోబు 23:10)**

మనము సాతాను యొక్క దాడులకు అధికముగా గురి చేయబడినప్పుడు మరియు మన విశ్వాసము, నిరీక్షణ, ప్రేమకు తీవ్రమైన పరీక్షలు కలిగినప్పుడు, మనము మన ఇరుకు మార్గమందు ముందుకు సాగుచూ, ముందు కంటే ఇప్పుడు పోల్చిచూడగా అధికమైన ఆత్మీయానందమును, సమాధానమును మన కొరకు అంత కంతకు ఎక్కువగా నిత్యమైన మహిమాభారమును కలుగజేయునని ఎరిగి, ఈ శ్రమలయందును కూడా సంతోషించగలుగుదుము. **(2 కొరింథీ 4:17)** అదృశ్యుడగు ఆయనను చూచుటయు, అతని చేతి ద్వారా ఎటువంటి శోధనయైనను సహించుటకు మనము సమర్థుల మగుదుము. ప్రతీ కష్టమందు ఆయన మనకు తోడైయున్నాడను వాగ్దానమును – ఆయన మనలను ఏమాత్రము విడువడు ఎన్నడు ఎడబాయడు **(హెబ్రీ 13:5)** అను వాగ్దానమును మనము కలిగియున్నాం మరియు జీవితమందు సంభవించు అన్ని కార్యములను కీడుగా అగుపడు కార్యమైనను వాటిని అధిగమించి మనకు అధికమైన మేలు కలుగునట్లు చేయుటకు ఆయన సమర్థుడుగా నుండి, సిద్ధముగా నున్నాడు, ఎందుకంటే మనము మన కంటే దేవుని అధికంగా ప్రేమించుచూ, మన మార్గములకంటెను ఆయన మార్గమును ప్రణాళికను అధికముగా ప్రేమించుచున్నాము, ఆయన తన సంకల్పము చొప్పున మనలను పిలిచిన పిలుపును అంగీకరించియున్నాము. ఆయన యొక్క ఉన్నతమైన పిలుపునకు మరియు ప్రభువునకు తగినట్లుగా నడుచుటకు మనము కృషి చేయుట ద్వారా మన పిలుపు మరియు ఏర్పాటును నిశ్చయము చేసుకొనెదము. **R1751:3 (Hymn 99)**

## జనవరి - 5

**"దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము." (రోమా 6:23)**

పరలోకపు తండ్రి మనకుగాని మన పిల్లలకుగాని బాధలు, నొప్పి, కష్టాలు మరియు మరణము సంక్రమించకుండా వుండునట్లు అనుమతించకపోవచ్చు,

అయినప్పటికిని మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా అంతకంటే శ్రేష్ఠమైన అత్యంత గొప్ప కృపావరమగు నిత్య జీవమును మనకు సిద్ధపరచియున్నాడు. అయితే ఈ బహుమానము లేదా కృపావరము ప్రస్తుతకాలమందైనను లేదా భవిష్యత్తులోనైనను ఎవరైతే ఔదార్యము, విశ్వాసము, ప్రేమ వంటి గుణలక్షణములను అభివృద్ధి చేసుకొని, ఉదాహరణగానుందురో వారి కొరకు ఉంచబడియున్నది. మన మనోనేత్రములు, చెవులు ప్రస్తుతము దేవుని యొక్క కృపను చూచునట్లు, వాటిని ప్రశంసించునట్లుగా తెరువబడియున్నందున మనము ధన్యులము. క్రీస్తు ఆత్మ యొక్క ఫలాలను మరియు కృపలను అభివృద్ధి పరచుకొనుటకు ప్రస్తుతం క్రీస్తు పాఠశాలలో శిక్షణ పొందుచున్న మనము ధన్యులము. ఇటువంటివారికి దేవుని రాజ్యము, నిత్యజీవమును గూర్చిన ప్రత్యేక హక్కులు, ఆశీర్వాదములు, వారసత్వము మాత్రమేగాక క్రీస్తులో సహవారసులుగా రాజ్యమును స్వతంత్రించు కొనునట్లును దయచేయుచున్నాడు. అయితే లోకప్రజలు మెస్సీయా గారి యుగమందు, వారు నిత్యజీవమును పొందుకొనుటకు అర్హులగుటకు ప్రభువాత్మ యొక్క ఫలాలు మరియు కృపలను అభివృద్ధి చేసుకొనవలసిన ఆవశ్యకత యున్నది. కుమారులుగా నుండుటయనగా తండ్రిని పోలియుండుటయే. కుమారుల వలె అంగీకరించబడినవారు తప్ప వేరెవ్వరును నిత్యజీవమును స్వతంత్రించుకొనరు. **R3432:6 (Hymn 235)**

## <u>జనవరి - 6</u>

**"నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొనియున్నావు." (కీర్తనలు 139:3)**

గురువైన యేసుక్రీస్తు యొక్క అడుగుజాడల యందు పరిశుద్ధులు తప్పక అనుసరించవలసిన లేదా నడువవలసిన మార్గము ఎంత ఇరుకుగా నున్నది! ప్రతీ అడుగునకు తన్నుతాను తిరస్కరించవలెను. అయితే యేసుప్రభు "తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపనివాడు నాకు పాత్రుడు కాడు" (మత్తయి 10:38) అని చెప్పెను. మన ప్రభువు యొక్క నిందలు మరియు స్వీయ-తిరస్కరణల యందు మనము పాలు పంచుకొనుట ద్వారా ప్రభువు కొరకైన మన ప్రేమను మనము నిరూపించుకొనలేక పోయినట్లైతే, ఆయన తన భార్యగా చేసుకొనుటకు కోరుకొను

తరగతికి మనము చెందినవారము కాము. ఎవరికైనను చివరివరకు సహించుట అనేది సులువైన విషయము కాదు అయితే ఆలాగు సహించువారు ధన్యులు. ఒకసారి ప్రేరేపించబడిన పాత స్వభావమును, దాని ఆశయములను పోషిస్తూ, వృద్ధి చేసుకొనుచూ వెనుకనున్న వాటిని చూస్తూ ఉన్నట్లైతే, మనము మన శోధనలను సహించుట చాలా కష్టమగును లేదా అసాధ్యముగా మారిపోవును. అయితే మనము అపోస్తలుల సలహా తీసుకొందాం! వెనుక ఉన్నవాటిని మరచెదము మరియు మాంసము, లోకము మరియు సాతానును ఎదిరించి వాటిపై విజయం పొందుటకు గట్టిగా ప్రయత్నించెదము. **R901:6 (Hymn 12)**

## జనవరి - 7

**"రాత్రి చాల గడచి పగలు సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించు కొందము." (రోమా 13:12)**

ప్రస్తుతము ఎటువంటి వెలుగును పొందుకొనియున్నారో జాగ్రత్తగా ఆలోచించుడి. దేవుని జ్ఞానము అను వెలుగు, ఆయన చిత్తం అను వెలుగు, దేని కొరకు జివించాలి అనే వెలుగు, దేవుడు నిత్యజీవమును, ఇంకను ఉన్నతమైనటువంటి అమరత్వమును లేదా అక్షయతను ఎవరికి దయచేయుటకు కోరుకొనునో వారు ఎటువంటి గుణములు కలిగియుందురని తెలియజేయు వెలుగును మనము పొందుకొనియున్నాము. ఈ జ్ఞానమంతటిని కలిగియుండి మిమ్మును రక్షించుకొనుటకు వీటిని ఒక సర్వాంగకవచముగా లేదా యుద్ధోపకరణముగా ధరించుకొనుడి. దేవుడు దేనిని కోరుకొనుచున్నాడని తెలుసుకొని, వీటన్నిటిని ఒక వస్త్రము వలె కాకుండా వస్త్రముపైన యుద్ధోపకరణముగా ధరించుకోనుడి. హృదయమును కప్పునట్లు రొమ్మునకు నీతియను కవచమును ధరించుకొనుడి అనగా హృదయ పరిశుద్ధత కలిగి దేవునికి సంపూర్ణ విధేయత చుపుటయే అని గ్రహించుడి. దేవుడు మన కొరకు యున్నాడని గ్రహించుడి. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును తీసుకొనుడి. మరియు అపొస్తలుని ద్వారా చెప్పబడిన సకలవిధములైన ఆయుధాలను ధరించుకొనుడి. **(ఎఫెసీ 6:14-17)** ఇవన్నియు మొత్తముగా కలిసి "తెజస్సంబంధమైన లేదా

వెలుగు సంబంధమైన యుద్ధోపకరణము" అని పిలువబడుచున్నది, ఎందుకంటే ఇది సత్యమను వెలుగు పొందుకొనినది. **R5770:1 (Hymn 164)**

## జనవరి - 8

**"రిబ్కాను పిలిచి...ఈ మనుష్యునితో కూడ వెళ్లెదవా అని ఆమె నడిగినప్పుడు... వెళ్లెద ననెను." (ఆది. 24:58)**

ఈ వాక్యము, క్రీస్తు యొక్క భార్య అగుటకు పిలువబడిన వారిని అడగవలసిన ప్రశ్నను బాగుగా సూచిస్తున్నది, ఆయనే తండ్రి యొక్క ఏకైక కుమారుడు మరియు కృపా సత్యముతో నిండియున్నాడని వారు విన్నారు. వారు అయనే అందరికి ప్రభువనియు, అత్యధికమైన గొప్ప విలువైన వాగ్దానములకు వారసుడనియు విన్నారు. ఆయనతో చేరుటయనగా ఆయన యొక్క గొప్పదైన ఆశ్చర్యకరమైన భవిష్యత్తు నందు ఆయనతో భాగసామ్యము కలిగి ఎల్లప్పుడు సహవాసము కలిగి, తద్వారా మహానందమును పొందుటయని వారు నేర్చుకొనుచున్నారు. ఇటువంటివారు రిబ్కా చేసినవిధముగానే గొప్ప సిద్ధ మనస్సు కలిగి సరిగ్గా అభ్యసము చేసినవారై "నేను వెళ్లెదను" అను జవాబునిచ్చెదరు. ప్రభువు పట్ల గలిగిన హృదయపూర్వక ప్రేమ మరియు దృఢమైన విశ్వాసము మాత్రమే మనలను ప్రయాణములో చివరి వరకును నడిపించును, ఇవియే మనలను చివరికి మన ప్రియమైన మహిమ గల రాజు ద్వారా మహిమలోనికి అంగీకరించబడియుండుటను గ్రహించుట ద్వారా సంతోషముతో నడిపించును. **R5188:1 (Hymn 87)**

## జనవరి - 9

**"సాతానా, పొమ్ము ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్నదనెను." (మత్తయి 4:10)**

మన ప్రభువు అరణ్యములో 40 రోజులుగా భూమిలో గొప్ప శ్రమల ద్వారా మాత్రమే రాజ్యము స్థాపించబడును అని చూసెను. ఆయన అనేక దినములు ఉపవాసము వలన బలహీనముగా నుండెను మరియు ప్రవచనాలన్నిటి

యొక్క వివరణ ఆయన తనను గొర్రెబొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రె మౌనముగా నుండునట్లు, అరణ్యములో పైకెత్తబడిన సర్పము వలె చూసెను. సాతాను యొక్క సూచన ఒక శోధనయే, అయితే దానిని ఆలోచించిన తర్వాత సాతాను, ఆయన దేవునితో చేసుకొనిన నిబంధనను అతిక్రమించి, దేవుని చిత్తమునకు విరోధముగా నడువుమని అడుగుటను చూచి, వెంటనే "సాతానా, పొమ్ము ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని వ్రాయబడియున్నదని జవాబు ఇచ్చెను. అప్పుడు అపవాది యెహోవా యొక్క మాటకు ఇంతగా విధేయత చూపు యేసు యొద్ద తనకు పని ఏమియు లేదని తెలుసుకొని ప్రభువును విడిచిపోయెను. అటుతరువాత దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి. **(మత్తయి 4:11) R5084:6 (Hymn 200)**

## జనవరి - 10

**"ప్రభువైన యెహోవా యొక్క బలవత్కార్యములను బట్టి నేను వర్ణింప మొదలు పెట్టెదను నీ నీతిని మాత్రమే నేను వర్ణించెదను." (కీర్తనలు 71:16)**

ప్రస్తుత కాలంలో లోకము, మాంసము మరియు సాతానుతో విరోధమున్నప్పుడు కన్నీళ్ళు, దుఃఖము మరియు పోరాటము అత్యవసరం, మరియు మనము అట్టి అనుభవాలను అధిగమించకుండా విజేతలుగా కిరీటము ధరించాలని ఆశించకూడదు లేదా ఎదురుచూడరాదు. యుద్ధము చేస్తునప్పుడు ఆలోచించవలసిన దానికంటే మనలను గూర్చి మనం అధికముగా చింతించకూడదని నేర్చుకొనవలెను. ఇహలోక మాలిన్యము మనకు అంటకుండ మనల్ని మనము కాపాడుకొనగలినయెడల, మన స్వంత బలహీనతలను, అపరిపూర్ణతలను మరియు ప్రభుతో సన్నిహితంగా నడువలసిన అవసరతను తెలుసుకొనగలము. ఆయన కృప యందు నమ్మకముంచుటకు కూడ నేర్చుకుంటాము, ఎందుకనగా **"మా సామర్థ్యము దేవునివలననే కలిగియున్నది" (2 కొరింథీ. 3:5).** "మన పక్షముగా నున్నవాడు, మనకు విరోధముగా ఉన్నవాటన్నిటి కంటెను గొప్పవాడు" అని తెలుసుకుంటాం. శారీరక బలం మరియు పరిపూర్ణత ద్వారా గాని లేదా మన మనస్సు యొక్క దృఢనిశ్చయం ద్వారా గాని లోకమును అధిగమించి విజయాన్ని పొందలేము అని తెలుసుకుంటాము,

కాని తర్వాత మన బలహీనతలయందు ఆయన యొక్క శక్తి పరిపూర్ణముగా ఉన్నదని నమ్మకమిచ్చుచున్న వాని ద్వారా బలమును మరియు సహాయమును పొందుకొనెదము. మరియు ఇక్కడ దేవుని ప్రేమించువారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నదని మనము నేర్చుకొనెదము. **R2195:2 (Hymn 266)**

## జనవరి - 11

**"నీ ఆలోచన చేత నన్ను నడిపించెదవు. తరువాత మహిమలో నీవు నన్ను చేర్చుకొందువు." (కీర్తనలు 73:24)**

వినయము, విశ్వాసము గలిగిన దేవుని పిల్లలు వారి యొక్క కార్యములన్నిటి యందు అన్నీ వేళలయందు దేవుని నడుపుదలను అర్థము చేసుకొనుటకు వారు సమర్థులు కాకపోవచ్చును, ఆ సమయమందు ఎక్కడైతే వారు దేవునిని కనుగొనలేకపోవుదురో, అక్కడ ఆయన యొక్క జ్ఞానమును, ప్రేమను, సంరక్షణను తెలుసుకొని తద్వారా ఆయనను నమ్మెదురు. మనము ఎల్లప్పుడు దైవీక జ్ఞానమును గ్రహించుటకు సమర్థులుగా నుందుమని ఎదురుచూడకూడదు, ఆ దైవీక జ్ఞానము మన సొంత జ్ఞానమునకు మించినదై మనము గ్రహించలేనంతగా అత్యధికమునై యున్నది. మనము తరచుగా కొన్ని సందర్భాలలో దైవీక జ్ఞానమును ముందుగా గ్రహించకపోయినప్పటి తరువాత గ్రహించెదము. కొన్ని సమయములలో ఆయన శిక్ష మనకు కఠినమైనదిగా నుండును మరియు భరించలేనిదిగా నుండవచ్చు, అయితే తరువాత "అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును" – **(హెబ్రీ 12:11)**. చేదు తర్వాత తీపి వచ్చును. కావున మనము చేదును ఓపికతో సహించుదాం. ఎడతెగక మంచి చేయుచూ దేవుని యొక్క ఆలోచనతో కూడిన నడుపుదలకు పరిపూర్ణముగా తమ్మును సమర్పించుకొనువారికి తగిన సమయమందు అత్యధికములైన గొప్ప విలువైన వాగ్ధానములన్నియు నిశ్చయముగా నెరవేర్చబడును మరియు వాటినన్నింటిని అనుభవించెదరు అను నిరీక్షణ కలిగి సంతోషించుదాం. **R1562:2 (Hymn 242)**

## జనవరి - 12

**"నీ నీతిని నా హృదయములో నుంచుకొని నేను ఊరకుండలేదు. నీ సత్యమును నీ రక్షణను నేను వెల్లడిచేసి యున్నాను. నీ కృపను నీ సత్యమును మహాసమాజమునకు తెలుపక నేను వాటికి మరుగుచేయలేదు." (కీర్తనలు 40:10)**

ఈ లోకములో జీవితములో మనకు అవసరమైనవన్నియు మన నుండి తీసివేయబడినప్పటికి ఈ లోకమందు ఒక్క రూపాయి కూడా లేకుండ ఉన్నప్పటికి మనము సత్యము కలిగియున్నట్లైతే దేవుని దృష్టికి మనము ధనవంతులము. కావున మనకు ఈ జ్ఞానము, తెలివి అవసరమైయున్నది. దీనిని మనము గ్రహించినప్పుడు, మనలను చీకటి నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలిచిన ఆయనకు స్తుతులు చెప్పక ఎలా ఉండెదము? కావున దేవుడు ఎవరైతే ఈవిధముగా తన యందు నమ్మకము కలిగి తన పిల్లలగుదురో, వారు ఆయన యొక్క గొప్ప పని యందు ఆయనతో ఒక పాలు కలిగియుండునట్లుగా ఏర్పాటు చేసెను మరియు మనము ఈ విషయములను గ్రహించినప్పటినుండి, అవి మన ప్రేమకు మన విధేయతకు ఒక పరీక్ష యగుచున్నది. ప్రభువు ఇటువంటి స్వభావమును మనలో చూచుచున్నను, చూడకపోయినను ఇవియే తెరకు అవతలనున్న ఘనమైన గొప్ప పని యందు మనము సహవాసము కలిగియుండెదమో లేదో అని నిర్ణయించును. **R5335:4 (Hymn 275)**

## జనవరి - 13

**"మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడును." (యోహాను 15:8)**

మన ప్రభువు తానే నిజమైన ద్రాక్షావల్లినని, తన తండ్రి నిజమైన వ్యవసాయకుడైయుండి నిజమైన ద్రాక్షావల్లిని నాటెననియు, అతని శిష్యులు ఆ ద్రాక్షావల్లిలోని నిజమైన తీగలైయున్నారని ప్రకటించెను. నిజమైన ద్రాక్షావల్లినని చెప్పుట యందు అబద్ధమైన ఒక ద్రాక్షావల్లి యున్నదని సూచిస్తున్నది, ఈ విషయము ప్రకటనలోని సూచనల ద్వారా మన ప్రభువు తన ప్రజలకు ఇచ్చిన

చివరి సందేశముల యందు నొక్కిచెప్పబడియున్నది మరియు పూర్తిగా వివరింపబడియున్నది, దానిలో "భూమి మీదనున్న ద్రాక్షపండ్లను" సేకరించుట మరియు వాటిని దేవుని కోపమను ద్రాక్షల పెద్ద తొట్టిలో వేయుటను గూర్చి చెప్పుచున్నాడు **(ప్రకటన 14:19)**. **"నిజమైన ద్రాక్షావల్లి"** అని చెప్పబడిన మన ప్రభువు యొక్క మాటల యందు, అపొస్తలులు ఆ కాలమందు సాధ్యమైనంత మేరకు గ్రహించినవాటి కంటె లేదా సేకరించినవాటి కంటె లోతైన అర్థములు దానిలోనున్నది. తండ్రి చేత నాటబడిన నిజమైన ద్రాక్షావల్లి మరియు భూసంబంధమైన అబద్ధ ద్రాక్షావల్లి రెండును ఎదిగి అభివృద్ధి చెందిన సమయములో మనము జీవించుచున్నాము మరియు భూసంబంధమైన ద్రాక్షావల్లి పరలోక సంబంధమైన ద్రాక్షావల్లికి అబద్ధముగా యున్నదని గమనించుటకు మనకు అవకాశము కలిగెను. ఈ విషయమును మనము ఎంత స్పష్టముగా చూచుదుమో అంతగా మన ప్రభువు యొక్క ఉపమానమును అవగాహన చేసుకొనుటకు సహాయపడుట యందు మాత్రమే గాక మన జీవితములో ప్రతీదినము దానిని అన్వయించుకొనుటకు కూడ సహాయము చేయుచున్నది. తద్వారా అబద్ధ ద్రాక్షావల్లి మరియు అబద్ధ తీగలు, వాటి అభివృద్ధికి సంబంధించి సూచించబడుచున్న అబద్ధ నియమాల ద్వారా మోసపరచబడుట నుండి మరియు తప్పుడుగా అవగాహన చేసుకొనుట నుండి, తప్పుడుగా గ్రహించు ఆపద నుండి మనము కాపాడబడుదుము. **R3544:2 (Hymn 70)**

## <u>జనవరి - 14</u>

**"నా ప్రియ సహోదరులారా, మీరీసంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునైయుండవలెను." (యాకోబు 1:19)**

మనలో కోపమును అనుమతించునట్లు స్వభావము యొక్క బలమును వినియోగించుచున్నాము. అదే స్వభావము యొక్క బలమును అట్లు వినియోగింపక సరియైన విధముగా వినియోగించినట్లైతే ప్రేమ యొక్క తీవ్రతను తెలుపును. కోపపడవలసిన సమయములో కోపపడకపోవుటయు మన అపరిపూర్ణతను, లోపములను సూచించును. అదేవిధముగా తీవ్రముగా

ప్రేమించకపోవుటయు మన స్వభావములోని లోపములను సూచించును. పరిశుద్ధాత్మ ద్వారా జన్మింపబడి, "క్రీస్తు మనసు"ను కలిగియున్నవారు తమ సహోదరుల పట్ల ప్రేమ, ఔదార్యము, దయ మరియు క్షమించు గుణమును లేదా మనసును కలిగియుండుటయనగా దేవునికి భయభక్తులు గలిగి విధేయత చూపుటయే. ఈవిధమైన ఆత్మ లేదా స్వభావము తండ్రి యొక్క మరియు కుమారుడైన యేసు ప్రభు యొక్క ఆత్మయు లేదా స్వభావమునై యున్నది. దీనికి విరోధమైన ఆత్మ లేదా స్వభావము శత్రువైన సాతాను యొక్క స్వభావమునై యున్నది. ఈ రెండు ఆత్మలు లేదా స్వభావములు ఒకదానికొకటి పూర్తిగా వ్యతిరేకమైనవి, మనము ఒకే సమయములో ఈ రెండు ఆత్మలను కలిగియుండలేము అనగా మనము ఒకే సమయములో దేవునికి మరియు ఐశ్వర్యమునకు, క్రీస్తు మరియు (దయ్యము) బయలునకు సేవ చేయలేము. **R3928:2,4 (Hymn 49)**

## <u>జనవరి - 15</u>

**"ఆ దినములయందు ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్లి, దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను." (లూకా 6:12)**

పరిశుద్ధ గ్రంథము నందలి గొప్ప గుణవంతులు అనగా భక్తి వైరాగ్యము గలిగినవారు తరచుగా ఎడతెగక ప్రార్థన యందు సర్వశక్తిమంతుడైన దేవుని యొద్ద వెళ్లుచు ప్రతీ కార్యమునందు ఆయన నడుపుదల కొరకు కోరుకొను అలవాటు కలిగియున్నారను విషయమును గమనించనివారెవరు? ఇంకను గొప్ప విమోచకుడును, పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా నున్నవాడైన యేసుక్రీస్తు కూడ తండ్రికి ప్రార్థించవలసియుండెను మరియు తండ్రి యొక్క సహవాసము, అన్యోన్య సంబంధము కలిగియుండవలసిన అవసరముండెను. మన విన్నపముల కొరకు సర్వశక్తిమంతుడు తన ప్రణాళికలను మార్పు చేయునా? అని కొందరు అడగవచ్చు. నిశ్చయముగ ఆయన మార్పు చేయడు. నిజముగానే దీనికి వ్యతిరేకముగా, ఆయన చిత్తానుసారముగా మాత్రమే మనము అడుగవలెను అని వాక్యములయందు హెచ్చరింపబడియున్నాము. మనము తప్పుగా అడిగినయెడల మన విన్నపములకు జవాబు ఇవ్వబడదని

హెచ్చరింపబడియున్నాము. కావున దేవుని మాటలను ధ్యానించి జ్ఞానము పొందుకొనవలసిన అవసరమున్నది. జ్ఞానము పొందుకొనిన తర్వాత ఆ దైవీక ప్రణాళికకు అనుగుణముగా, దానియందు సామరస్యము కలిగి మనము అడుగునప్పుడు, మన విన్నపములకు వచ్చు జవాబుల ద్వారా మనము బలమును మరియు ప్రోత్సాహమును పొందుకొనెదము. **R4913:2 (Hymn 239)**

## జనవరి - 16

**"శాశ్వతుడైన దేవుడు నీకు నివాసస్థలము నిత్యముగనుండు బాహువులు నీక్రింద నుండును." (ద్వితీ. 33:27)**

వంచనతో కూడిన తీవ్రమైన శోధనలు భవిష్యత్తులో సమీపముగా నున్నదని దృష్టాంతములతో కూడిన విస్తారములగు వాక్యములు నిజముగా చూపబడుచున్నవి. అవేవనగా అబద్ధమాడు దూతలు, అవినీతి యొక్క వంచన మరియు "అబద్ధమైన అద్భుతాల" ద్వారా జరుగును. వారు అబద్ధమును విశ్వసించునట్లు దేవుడు వారిలో బలమైన వంచన లేదా భ్రాంతిని అనుమతించును లేదా పంపునని మనకు చెప్పుచున్నాడు. ఈ విషయము నందలి సరియైన భావమును మనము గ్రహించినట్లైతే ఈ వంచన లేదా మోసముతో ప్రపంచమంతయు మరియు దానిలోని జ్ఞానులతోపాటు ప్రభావితమై మోసపరచబడియున్నది, నిజముగానే "ఏర్పరచబడినవారు" తప్ప మిగిలిన ప్రతీ ఒక్కరును వంచింపబడియున్నారు. అయితే "ఏర్పరచబడినవారు" వారి సొంత జ్ఞానము లేదా శ్రేష్ఠత ద్వారా కాకుండా, దేవుని శక్తి ద్వారా కాపాడబడియున్నారు. **"అబద్దపు క్రీస్తులును అబద్దపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదరు" (మత్తయి 24:24). R4379:3 (Hymn 304)**

## జనవరి - 17

**"యెహోవా యెదుట మౌనముగా నుండి ఆయన కొరకు కనిపెట్టు కొనుము." (కీర్తనలు 37:7)**

మన ఓర్పు, సహనము పరీక్షించబడినప్పుడు మనము తప్పక నిరుత్సాహపడ కూడదు మరియు మన విశ్వాసము వెనుదీయుటకు అనుమతించకూడదు. మనము బయటకు మన సమాధనమును నెమ్మదిని చూపించబడకుండునట్లు కోపపడకూడదు. మన ప్రార్థనలకు జవాబు ఆలస్యమగుట వలన మన తండ్రి మనలను మరచిపోలేదు. ఎల్లప్పుడును బయటకు మాత్రము సమాధానముగా నెమ్మదిగా నుండు స్థితి నూతన సృష్టియగు మన అవసరలతకు తగినది కాదు మరియు మనలో విలువైన ఆత్మఫలాలు పెరిగి అభివృద్ధి చెందని స్థితులను మనము కోరుకొనకూడదు. కావున, **"మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్ని వంటి మహాశ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి.. సంతోషించుడి" (1 పేతురు 4:12,13).** మన తలలలోని వెంట్రుకలన్నింటిని లెక్కించుచున్న మన తండ్రి అతని యొక్క బలహీనులైన మరియు దీనులైన బిడ్డల అవసరతలు, బాధలను ఎన్నడును అలక్ష్యము చేయడు. ఆహా! ఇటువంటి ప్రేమ, శాశ్వతమైన సంరక్షణను పూర్తిగా గ్రహించుట ఎంత మధురముగా నున్నది. **"ఆయన సమాధానము కలుగజేసినయెడల శిక్ష విధింపగలవాడెవడు?" R5802:6 (Hymn 137)**

## <u>జనవరి 18</u>

**"క్రీస్తు మీలోనున్నయెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతివిషయమై జీవము కలిగియున్నది." (రోమా 8:10)**

దైవీక దృక్పథము నందు శరీరము మృతమైనదిగా ఆత్మ లేదా మనసు జీవముగలదిగా నున్నది. ఈ నూతన సృష్టిని దేవుడు ఎరుగును మరియు దీనికి ఆయన తగిన సమయమందు అనగా మొదటి పునరుత్థానము నందు ఒక నూతనమైన ఆత్మ శరీరమునివ్వ ఉద్దేశించుచున్నాడు. ఈ ఆలోచనను క్రీస్తు నందు మనపట్ల దేవుడు చూపిన కృప, కరుణను ఎడతెగక గ్రహించునట్లు, దేవుని యెడల మనము ఎల్లప్పుడును సమాధానము కలిగియుండుటకుగాను మన మనసుల యందు స్పష్టముగా పదిలపరచవలసిన ఆవశ్యకతయున్నది. దేవుడు మనలను చిత్తానుసారముగా తలచునను వాస్తవమును గ్రహించు ఆత్మీయ దృష్టిని మనము పోగొట్టుకొనినయెడల మనము మనలను గూర్చియే ఆలోచించుచూ దేవుడు

మాంసికముగా (శరీరానుసారముగా) మనలను ఎంచుచున్నాడని ఎంతగా ఆలోచించుదుమో అంతగా మనము నిశ్చయముగా చీకటిలోనికి గందరగోళములోనికి త్రోయబడి నిరుత్సాహపరచబడుదుము. ఇంకొకవైపు ఆత్మ లేదా చిత్తము దాని నీతి నిమిత్తమును, అది దేవునితో ఐక్యము కలిగియున్నందున అది జీవము గలదిగా ఎంచబడుచున్నదని మనము మరువకయుందము. మన జీవితములో మన ఉద్దేశము లేదా చిత్తమందు ఏమాత్రమును మందగించక యుందము. మనలో ఏదైనా మాంద్యము ఏర్పడినందున ఎంతగా కట్టడిలేక యుందుమో అంతగా ఆత్మీయ జీవితములో నష్టపోవుదుము. చిత్తానుసారముగా సరియైనవిధముగా నడుచుకొనుట మనకు సాధ్యమే మరియు క్రీస్తు నందు కచ్చితమైన దైవ విశ్వాసము కంటే తక్కువైనదేదియు దేవుని చేత అంగీ కరించబడదు. **R3203:2 (Hymn 277)**

## జనవరి-19

**"నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును దుర్దశలో అట్టివాడు సహోదరుడుగా నుండును." (సామెతలు 17:17)**

జ్ఞానియైన సొలమోను నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించునని బాగుగా చెప్పియున్నాడు. ఇది తనకు లాభకరమగు సమయము అని ఆలోచించి, ఆ సమయందు మాత్రము ప్రేమించువాడు ప్రేమను ఎరుగనివాడు. శ్రేయస్సు నందు మాత్రము ప్రేమించుచూ, సహోదరుడుగా నుండువాడు మరియు ప్రతికూలత, ఉపద్రవముల వేడిమికి ఎవరి ప్రేమ, స్నేహము వాడిపోవునో అటువంటివాడు ప్రేమ యొక్క నిజమైన అర్థమును ఎన్నడును ఎరుగలేదు. అయితే అది కేవలము స్వార్థముతో కూడిన లోకప్రేమయే. దేవుడు మన పట్ల అతని ప్రేమను వ్యక్తపరచియున్నాడు, స్వార్థము చేత తన ప్రేమను చూపలేదు, కానీ ఔదార్యము కలిగి తన ఏకైక కుమారుని గొప్ప విమోచన క్రయధనముగా దయచేసి మన బంధకముల నుండి మనకు విడుదల దయచేసెను మరియు కుమారులగునట్లు మనకు ప్రత్యేక అధికారమును అనుగ్రహించెను, కావున నిజమైన ప్రేమ త్యాగము చేయుటకు సిద్ధముగానుండును. ఇతరుల కొరకు, దేవుని కొరకు, సహోదరుల కొరకు, మన కుటుంబముల కొరకు, పొరుగువారి యెడల,

మన శత్రువుల యెడల మనము ఎటువంటి ప్రేమను కలిగియున్నామో మనమే పరీక్షించుకొందాము. ఇంకను వారి యందు ఆసక్తి గలిగి వారి ఉన్నత సంక్షేమము కొరకు త్యాగము చేయుటకు మనము ఎంతగా కోరుకొనుచున్నామో, దీని ద్వారా మన ప్రేమను పరీక్షించుకొనెదము. **R4224:5 (Hymn 23)**

## జనవరి - 20

**"ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక,.." (1 పేతురు 4:16)**

అపొస్తలుడైన పేతురు అతడు పొందిన శ్రమలు, బాధలచేత సిగ్గుపరచబడ లేదు, ఎందుకంటే అతడు క్రీస్తు నిమిత్తము వాటిని సహించెనని గ్రహించెను. ఏ పురుషుడు లేదా మహిళయైనను ఒక నేరస్థుడు/ నేరస్థురాలిగా చట్టాన్ని అతిక్రమించినవారిగా జన సముదాయము మధ్యలో ఖైదు చేయబడి చెరసాలలో పెట్టబడినప్పుడు మిక్కిలిగా బాధపడుదురు. అయితే ఈ విషయములను అనుభవించునప్పుడు ప్రభువు నందు విశ్వాసముగా నుండుట వలన, ఆయన అడుగుజాడలను అనుసరించుట వలన అవి కలిగెనని మనము గ్రహించి ఆ అవమానములయందు సంతోషించెదము. ఈ దైవ వాక్యమును చదువువారెవరికైనను ప్రభువు ఆధీనమందు ఖైదు చేయబడి లేదా చెరసాలలో ఉంచబడి లేదా కొరడాతో కొట్టబడిన యెడల మరియు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా ప్రభువు నందలి విశ్వాసమూలముగా లేదా సత్యము నిమిత్తము వారికి ఉపద్రవములు కలిగినయెడల వారు సిగ్గుపడకూడదు, అయితే వాటి నిమిత్తము దేవుని మహిమపరచవలెను. ఇంకను మన ప్రభువైన యేసు కూడా శ్రమపడెనని జ్ఞాపకము తెచ్చుకొని క్రీస్తు నామము నిమిత్తము శ్రమలను అనుభవించుటయే గొప్ప భాగ్యమని ఎంచి సంతోషించుదురు. యేసు ప్రభు కూడా బంధింపబడెను, కట్టబడెను, కొరడాతో కొట్టబడెను, ప్రజలందరి యెదుట బాహాటముగా అవమానపరచబడెను మరియు దేవునికి విరోధముగా దేవదుషణ చేసినవాడిగా ఎంచబడి సిలువవేయబడెను. **R3189:6 (Hymn 13)**

## జనవరి - 21

**"ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి." (1 పేతురు 3:12)**

మన పరలోకపు తండ్రి మనకు, మన వారికిని సంబంధించిన ప్రతీ కార్యమునందు మిక్కిలి ఆసక్తి కలిగియున్నాడు. మన తలలోని ప్రతీ వెంట్రుకను లెక్కించు ఆయన దృష్టికి రాకయుండు ఏ చిన్న కార్యమైనను యుండునా? మనము సృష్టించబడిన గొప్ప స్థితి నుండి మనము పడిపోయినప్పటికిని మనము ఇంకను పాపులుగానుండినను దేవుడు మన మానవజాతిని ఎంతగానో ప్రేమించి మనలను విమోచించి మరలా యధాస్థితికి మార్చి అనంతరం మనము నిత్య మహిమను పొందునట్లు తన ఏకైక ప్రియ కుమారుడినే మన విమోచన క్రయధనముగా త్యాగము చేసెను. ఆయన మనలను ప్రేమించుచున్నాడు గనుకనే క్రీస్తు ద్వారా తండ్రి యొద్దకు పిల్లలు వచ్చురీతిగా మనము ఆయన యొద్దకు వచ్చుటకు మన కొరకు గొప్ప కృపను విస్తరింపజేసెను. ఆయన గొప్పదైన ఇతర ముఖ్యమైన విషయముల పనిగా ఉంటాడని లేదా మనము అల్పమైన విషయములతో అనేకసార్లు ఆయన యొద్దకు వచ్చుట వలన ఆయనకు విసుగు పుట్టించెదమేమో అని మనము భయపడనవసరము లేదు. మన గదిలోనికి ప్రవేశించి తలుపులు మూసుకొని మనలను రహస్యమందు చూచు మన తండ్రికి ప్రార్థించవలెను, ప్రతిఫలముగా బహిరంగముగా ఆయనే మనకు బహుమానముగా దయచేయును. ఈవిధముగా ప్రార్థించుట మన గొప్ప హక్కుగా దేవుడు దయచేసెను. **R1865:5; 1864:3;1865:4 (Hymn 293)**

## జనవరి - 22

**"ప్రేమ కలిగినవారై యొకనికొకడు దాసులైయుండుడి." (గలతీ. 5:13)**

మనము ఇతరులను, దేవుని, సహోదరులను, మన కుటుంబములను, మన పొరుగువారిని, మన శత్రువులు మొదలగు వారియందు ఆసక్తి కలిగి, వారి ఉన్నత సంక్షేమము కొరకు మనము ఎంతగా త్యాగము చేయుటకు కోరుకొనుచూ, సిద్ధముగా నున్నామోయని ఆలోచించి, దాని ద్వారా వారిపట్ల మనము ఎటువంటి ప్రేమను కలిగియున్నామని పరీక్షించుకొనెదము. మనము దేవునికొరకు

ఎటువంటి త్యాగము చేయకయున్నామని కనుగొనినయెడల మనము దేవుని ప్రేమించుచున్నామని చెప్పుకొనుచూ మనల్ని మనమే మోసపరచుకొనక యుందుము గాక! మనము సహోదరులను ప్రేమించుచున్నామని చెప్పుకొనుచూ వారి కొరకును మరియు మనకు ప్రియమైన వారికొరకును త్యాగము చేయుటకు, కష్టము సహించుటకు సంకోచించువారముగా నుండినయెడల అది ప్రేమయని తప్పుగా ఎంచకయుందుము గాక! మన శత్రువులు అవసరములో నున్నప్పుడు వారికి దయచూపుటకు మనకు ఇష్టములేక యుండినట్లైతే, ఆవిధముగా తప్పు చేయకయుందుము గాక! మంచితనము, దయ, స్వీయ-తిరస్కరణయే ప్రేమ గలిగిన యొుక హృదయమునకు సూచనగా యున్నదని ప్రభువు ప్రకటించియున్నాడు. **R4224:5 (Hymn 23)**

## జనవరి - 23

**"వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి." (అపొ. 2:42)**

దృష్టాంతములైన ప్రత్యక్ష గుడారము యొక్క పరిశుద్ధ స్థలమునందు చూపబడినట్లు దేవుని యొక్క ప్రజలందరు ప్రేమయందు సహవాసము కలిగి నివసించుదురు. తరువాత దైవీక సంరక్షణతో "రాజులైన యాజక సమూహముగా" కూడి నిజమైన పరిశుద్ధ స్థలమగు పరలోకమందు కూర్చుందురు. మనము భూలోకపు నివాసమునకు సంబంధించినంతవరకు దూరముగానున్నను మునుపటి కంటే ప్రస్తుతకాలమందు మెయిల్ మరియు రైల్వే వసతుల ద్వారా సమీపముగానే జీవించుచున్నాం. ఈ విషయం మనం తరచూ ఒకరితో నొకరు మాట్లాడుకొనుటకు యుక్తమైయున్నది, ప్రవక్త తెలుపుచున్నట్లు **"యెహోవా యందు భయభక్తులు గలవారు ఒకరితో నొకరు మాట్లాడు కొనుచుండగా యెహోవా చెవి యొగ్గి ఆలకించి, మనలో ప్రతీఒక్కరికిని ఆశీర్వాదములను వర్ధిల్లచేయును" (మలాకీ 3:16)** మనము "కుంటికాలు బెణకక బాగుపడు నిమిత్తము మీ పాదములకు మార్గములను సరళము చేసుకొనుడి." **(హెబ్రీ 12:13)** అను ఆజ్ఞను పాక్షికముగా నెరవేర్చుటయని సూచించబడు

చున్నాము, మనము కూడుకొనుటకై ఇటువంటి నివాస స్థలములను కోరుకొని నట్లైతే, ఇది మన విశ్వాస గృహస్థులతో అప్పుడప్పుడు కలిసి ఆత్మీయముగా బలపడుటకు సహాయకరముగా నుండును. మన లెక్కలయందు మొదట దేవునికి ప్రాముఖ్యము ఇయ్యవలెను, రెండవదిగా మన సహోదరులతో సహవాసమునకు, కృప యందు ఎదుగుటకు ప్రాముఖ్య మియ్యవలెను, మరియు వీటికి తరువాతనే సంపదను పరిగణలోనికి తీసుకొనవలెను. కావున నూతన సృష్టియగు మనము మొదట దేవుని రాజ్యమును, నీతిని వెదకవలెను, తరువాత మనకు అవసరమైనవన్నియు అనుగ్రహింపబడును. **R4090:5 (Hymn 97)**

## జనవరి - 24

**"దావీదు అంతకంతకు వర్ధిల్లెను. సైన్యములకధిపతియగు యెహోవా అతనికి తోడుగా ఉండెను." (2 సమూయేలు 5:10)**

రాజ్యము కొరకు కాచుకొనియుండుట యందు దావీదు యొక్క అనుభవాలు, నేర్చుకొనిన పాఠములు, అభివృద్ధి చేసుకొనిన గుణలక్షణాలు మరియు ప్రయత్నము ఆయనను వివేకముగలవానిగా తయారు చేసెను, రాజుకు తగినట్లుగా ఆయనను మార్చెను. ఈ కార్యములన్నియు సువార్తయుగము నందలి సంఘమునకు ఒక గొప్ప పాఠమును నేర్పుచున్నది. మనము కూడా ప్రభువు సింహాసనము నందు కూర్చొని, ఆయన నామమందు పరిపాలన చేయుటకు పిలువబడియున్నాము. మనమును రాజ్యము చేయుటకు పరిశుద్ధాత్మ చేత అభిషేకించబడియున్నాము. అనగా అపొస్తలుడు తెలియజేసినవిధముగా మనము కిరీటమును ధరింపజేయబడు దినములు వచ్చునప్పుడు మనము ప్రవేశించబోవు మహిమ మరియు సంతోషమును ముందుగానే రుచిచూచుచున్నాము. దావీదు తాను దేవుని ప్రజలకు ఒక రాజుగా నుండుటకు క్రమశిక్షణ, స్వీయ-నియంత్రణ, విశ్వాసము, శాంతగుణము మరియు నిరీక్షణ వంటి గుణ లక్షణములను కలిగియుండవలసిన ఆవశ్యకత యుండగా, ఇంక ఉన్నత స్థలమునకు పిలువబడి, భూమి యొక్క సింహాసనమునకు దేవునికి ప్రతినిధులుగా నుండుటకు, యాజక సమూహముగాను రాజులుగాను ఉండి మానవజాతిని పరిపాలించుటకు, న్యాయము తీర్చుటకు నడిపించుటకు పిలువబడి ఉద్దేశింపబడినవారైన మనకు

ఇంకను వారిలో అనేకులను (అందరిని) వారి హీన స్థితినుండి కాపాడుటకు మరియు వారిని దేవునితో సామరస్యము కలిగియుండునట్లు మార్చుటకును పిలువబడిన మనకు ఎంత అధికమైన తీవ్రమైన లేదా కఠినమైన శిక్షణ లేదా పాఠములు అవసరముగా నుండును ఆలోచించుడి. **R4236:1 (Hymn 300)**

## జనవరి - 25

**"యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును నరుల కష్టము చేత ఆయాశీర్వాదము ఎక్కువ కాదు." (సామెతలు 10:22)**

ఒకడు ఈ లోకపు ఐశ్వర్యమును, సౌకర్యములను ఎంత కలిగియున్నను, కలిగియుండకపోయినను, ఎవడైతే దేవుని ఆశీర్వాదములను కలిగియుండునో వాడే నిజముగా ఐశ్వర్యవంతుడు. ఒకడు కుబేరుని వంటి ధనవంతుడైయుండినను ఆ ధనము తనకు సమాధానం, ఆనందము, సంతోషమివ్వకపోయినట్లైతే, దాని వలన ప్రయోజనమేముంది? మనము ఎక్కడికెళ్లినను బీదలు మరియు ధనవంతులందరును కూడా సంతోషము, ఉల్లాసమును వెదకుచుండుటను కనుగొనవచ్చును. అయితే వీరిలో కొంతమందైనా దానిని ఎన్నడైనను కనుగొన్నారా! అయ్యో! దేవుని ఆశీర్వాదమే రాబోవు మహిమను అనగా ప్రస్తుత జీవితము ఇవ్వదగినదానికంటే అత్యధికమైన నిత్యమునుండు సంతోషమును నిజమైన ఐశ్వర్యమును ఏర్పరచునను గొప్ప సత్యమును అర్థము చేసుకొనజాలకయున్నది. దేవుడు ఎవరిని తన వాగ్దానములు, తన కృప, తన నడుపుదల మరియు ఆశీర్వాదములనిచ్చి ఐశ్వర్యవంతుల్ని చేయునో, వారు ఇతరులు లోకమందు వ్యర్థముగా వెదుకుచున్న సంతోషమును నిజముగా పొందియున్నారు. ఈ సువార్త యుగమునందలి నిజమైన ఐశ్వర్యమును వినగలిగిన చెవులు గలవారు, క్రీస్తునందు దేవుని కృపను నేర్చుకొనువారు అందరును పొందుకొనెదరు. క్రీస్తునందు దైవీక జ్ఞానము, ప్రేమ మరియు శక్తి అను సర్వసంపదలు లేదా నిధులును దాచబడియున్నవి. **R5171:1 (Hymn 179)**

## జనవరి - 26

**"నా నిబంధనను నేను రద్దుపరచను, నా పెదవుల గుండా బయలు వెళ్ళిన**

**మాటను మార్చను." (కీర్తనలు 89:34)**

దేవుడైన యెహోవా యొక్క ఈ మాటలు తనయందు విశ్వాసము కలిగిన పిల్లలను ఎంతగానో ఆదరించి తృప్తి పరచుచున్నది. మనము నిరీక్షించియున్న విషయాలకు విశ్వాసము ఎలా ఆధారమైయున్నదో, అదే విధముగా దేవునియందు నమ్మకము మరియు అనుభవము విశ్వాసమునకు, దానిపై కట్టబడుటకును ఆధారమైయున్నది. మన దేవుని గుణ లక్షణములయందు ఆయన యొక్క మారని లేదా ఎల్లప్పుడును ఏకరీతిగా నుండు స్వభావము ఆకర్షించదగినది. **"యెహోవానైన నేను మార్పు లేని వాడను"** అని అభయమిచ్చియున్నాడు **(మలాకీ 3:6)** దేవుని వాక్యము లేదా మాటలు మనకు వ్యతిరేకముగా నుండునప్పుడు కూడా, పాపము మరియు పాపులకు వ్యతిరేకముగా ఆయన ఇచ్చిన తీర్పును మార్చకయున్న ప్రకారమే, ఆయన యొక్క మారని స్వభావము పాపము మన్నించుటకు, తొలగించుటకు అనుమతించక యుండినప్పటికి, ఈ స్థిరమైన స్వభావమే మనకు హామీగా మారుచున్నది. ఏ విధముగా నంటే దేవుడు పాపమునకు తాను ఇచ్చిన తీర్పు, విధించిన దండన నుండి ఆయన ఎంత ఖండితముగా, మారక యున్నాడో అదే ప్రకారమే మనతో చేసిన నిబంధనలు మరియు మంచి వాగ్దానములన్నింటి విషయమై కూడా ఆయన ఎన్నడును మారని వాడుగా నున్నాడు. **R3107:3 (Hymn 219)**

## <u>జనవరి – 27</u>

**"నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకు అనుగ్రహించును." (యోహాను 14:16)**

దేవుని ప్రజలు పరిశుద్ధాత్మను పొందుకొని, పరిశుద్ధాత్మచేత జన్మించుట ద్వారా ఆయన కుటుంబంలోనికి దత్తత ద్వారా కుమారులుగా అంగీకరించబడి, ఆయన ద్వారా వినియోగించబడునట్లు వారికీయబడిన ప్రత్యేక అధికారము ద్వారా దేవుని పిల్లలకు గొప్ప ఆదరణ మరియు సంతృప్తి దయచేయబడుచున్నది, పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకించబడి, ప్రభావితమై, తండ్రి యొక్క మరియు కుమారుని యొక్క ఆశీర్వాదము మనలను న్యాయము తీర్చుచు మన

హృదయములను సరైన మార్గమున నడిపించుచు దేవుని వాక్యములను మనకు బయలుపరచుచున్నది, తద్వారా మనలో మన హృదయమును మండునట్లు చేసి మన కొరకు మరియు భూ వంశములన్నిటి కొరకును మన తండ్రి చేసిన రక్షణయను గొప్ప ప్రణాళిక యొక్క లోతు, ఎత్తు, పొడవు మరియు వెడల్పును గ్రహించునట్లు చేసి, మనము ఇంకను అధికముగా ప్రశంసించునట్లు చేయును. నిజముగా మన ప్రభువు చెప్పిన ప్రకారము పరిశుద్ధాత్మ రాబోవు కార్యములను చూపించి జరిగిపోయిన కార్యములను మనకు వివరిస్తున్నది. రాబోవు మెస్సీయా గారి రాజ్యము, భూమిలోని వంశములన్నింటిని బలపరచి, ఉద్ధరించి మరియు యదాస్థితికి తీసుకొని వచ్చుట ద్వారా దేవుడు అధికమైన ఆశీర్వాదములను మనకు దయచేయుచున్నాడు. **R4166:6 (Hymn 91)**

## జనవరి - 28

**"సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదన పడుచునున్నదని యెరుగుదుము." (రోమీ. 8:22)**

ప్రతిష్ఠించబడిన విశ్వాసగృహస్థులగు ప్రియాతి ప్రియమైనవారలారా, ప్రసవవేదన పడుచు మూలుగుచున్న సృష్టితో సంబంధము కలిగియుండుటకు, దాని బాధలు, దుఃఖములో పాలుపంచుకొనుటకును మరువకయుందము, సృష్టి యొక్క తీవ్రమైన హీనస్థితి, దురవస్థను గ్రహించి, దాని దౌర్భల్యమును, వారసత్వముగా సంక్రమించిన నాశనమను భయంకరమైన భారమును, ఫలితముగా కలిగిన బలహీనతలను జ్ఞాపకముంచుకొనుటకు మరువక యుందము. సృష్టి యొక్క ప్రస్తుత అజ్ఞానమును మరియు అది కలిగియున్న మూఢ నమ్మకములను మరువకయుందము. మనము కూడా ఇప్పటికీ పాపకరమగు మాంసములోనే యున్నామని, ఆ పాపము యొక్క ప్రేరణ ఇప్పటికీ తరచూ మనలో చాలా విధాలుగా కాకపోయినను, కనీసము కొన్ని విధములుగా దుఃఖకరముగా అగుపడుచున్నదని మరువకయుందము. ఈ మూలుగుచున్న సృష్టి యొక్క ఏడ్పు సైన్యములకధిపతియగు యెహోవా యొక్క చెవులకు బలముగా మరియు మనసు కరిగించునట్లుగా ఆయన యొక్క ప్రేమ కలిగిన హృదయమును విన్నపించు కొనెను. మనము కూడా కనికరము గలిగి వైరాగ్యముతో త్వరపడి సమాధానము

మరియు నీతి కలిగిన దేవుని రాజ్య స్థాపన కొరకు మన పరలోకపు తండ్రి చేయుచున్న ప్రణాళికకు సహాయపడునట్లు ప్రసవవేదన పడుచున్న సృష్టి యొక్క మూలుగు మన చెవులకు వినబడనియ్యుడి. **R3067:6 (Hymn 38)**

## జనవరి - 29

**"యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను." (నిర్గమ. 15:2)**

యెహోవాయే మన బలము, మనము మానవ శక్తిపై అనగా మన సొంత బలము లేదా ఇతరుల యొక్క బలముపై ఆనుకొనకూడదు. మనము మన శిరస్సుగా యేసుప్రభును కలిగియున్నాము, ఆయన నుండి మనకు మనల్ని నియంత్రించు నియమములు మాత్రమే గాక, మనకు ఆవశ్యకమైయున్న బలము, మార్గము, కాపుదల, సంరక్షణయు లభించుచున్నది. వీటి యందు మనము సుఖించుచున్నాము. యెహోవాయే మనకు రక్షణ ఆయెను, యేసుప్రభు రక్తము నందు విశ్వాసించుట ద్వారా పాపపు స్థితి నుండి ఆయన మనలను రక్షించెను, పాపమును ప్రేమించుచున్న మనలను ఆయన దాని నుండి విడిపించెను. ఆయన మనలను తిరిగి బ్రతికించుట మాత్రమేగాక మనలను బలపరిచెను మరియు ఇరుకు మార్గము నందు ఆనందముతో సంతోషముతో గంతులు వేయుచు నడుచుటకు మనలను సమర్థులను చేసెను. ఆయన ఇదివరకే మన రక్షకుడాయెను, రక్షణ మనయందు బయలుపరచబడవలసియున్నది మరియు మొదటి పునరుత్థానము నందు మనలో పరిపూర్ణమవ్వవలసియున్నది, ఈ మొదటి పునరుత్థానము యిదివరకే ప్రారంభమాయెననగా మనము యిదివరకే మరణము నుండి జీవములోనికి దాటియున్నాము, పరిశుద్ధాత్మ యందు ఈ సాక్ష్యము పొందియున్నాము. **R2934:4 (Hymn 120)**

## జనవరి - 30

**"క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి." (కొలొస్స. 3:15)**

సమస్త మానవ జ్ఞానమునకు మించిన క్రీస్తు యొక్క సంతోష సమాధానము లోకమునకైనను, నామమాత్రపు క్రైస్తవులగు బోధకులకైనను, ఆచారముల యందు ముఖ్యముగా పట్టుదల కలిగి, వాటి ప్రకారము నడుచుకొనువారికైనను, ఎంత వైరాగ్యము కలిగినవారైనప్పటికి అనుగ్రహించబడలేదు. ఎవరైతే పరిశుద్ధాత్మ ద్వారా కృప యొక్క ఐశ్వర్యమును పొందుకొనెదరో వారికొరకు మాత్రమే ఉద్దేశించబడినది. వారు సత్యమునకు విధేయత చూపుట ద్వారా ఈ ఆత్మ సమస్త విషయములయందు వారి యొక్క జీవముగల శిరస్సగు క్రీస్తులోనికి వారిని ఎదుగునట్లు చేయును. ఇటువంటివారే లోతైన, స్థిరమైన సమాధానమును కలిగియుందురు మరియు వీరు సమస్త పరిశుద్ధులతోపాటు విశ్వాసము, విధేయత ద్వారా దైవీక కృప యొక్క ఐశ్వర్యముననగా దేవుని ప్రేమ యొక్క లోతు, ఎత్తు, పొడవు, వెడల్పులను ఎంత గ్రహించుకొందురో అంతగా వారి సమాధానమును అధికమగును. **R2456:6 (Hymn 244)**

## <u>జనవరి - 31</u>

**"నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును, నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీ మీద పొర్లిపారవు." (యెషయా 43:2)**

పిలువబడి, ఏర్పరచబడి మరియు నమ్మకమైన వారందరును చివరిగా అంగీకరించబడాలంటే తప్పకుండా పాఠశాల యొక్క అనుభవములు, క్రమశిక్షణ మరియు పరీక్ష లేదా శోధనల గుండా పోవలసియున్నదను వాస్తవమును చూచునప్పుడు, మన ప్రతీ శ్రమలోను నిజముగానే ప్రభువు మనకు తోడైయున్నాడని, మన శోధనలు, మనకు ఏర్పడు ప్రతికూల పరిస్థితులయందు, మన కష్టములు, బాధలు, ఆపదలు, సంశయములు, చిక్కులు మొదలగువాటి యందు ఆయన మనకు తోడైయుండి పాలుపంచుకొనుచు కనికరించుచున్నాడని తెలుసుకొనినప్పుడు ఎంతో ప్రోత్సాహకరముగా నున్నది, "మందలించు చూపు వెనుక ఆయన చిరునవ్వుతోకూడిన ముఖమును మరుగుచేయుచున్నాడు." కష్టములు, బాధలు, నిరుత్సాహము, కలవరము, ఆపదలు అను జలములు మనపై పొర్లిపారును, మనము కూడా వాటితోపాటు ఈదుకొనిపోకూడదు, కానీ

క్రీస్తు యొక్క మంచి సైనికులవలె కష్టమును ఓర్చుకొనవలెను. అయితే ఈ ప్రస్తుత జీవితముతో కలుగు యుద్ధమునందు మన బలమైన ప్రభువును ఎన్నడును మరువకూడదు, ప్రభువే మనలను అటువైపునకు సురక్షితముగా చేర్చును, అక్కడ మనము జీవమును, తన ద్వారా ఎన్నుకొనబడిన తన భార్య కొరకు ఆయన దయచేయు అక్షయత(అమరత్వము), ఘనత, మహిమను ఎంతో సమృద్ధిగా కలిగియుందము. **R4005:1 (Hymn 93)**

## ఫిబ్రవరి - 1

**"మధ్యరాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి." (అపొ. 16:25)**

క్రైస్తవుని జీవితము దుఃఖము లేదా మనో వ్యాకులతతో నిండిన యొక జీవితము కాదు కానీ అధిక సంతోషము గల యొక జీవితము. **"శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి..."** మరియు **"క్షణమాత్రముండు మా చులకని శ్రమ తెరకు అవతల మాకొరకు అంత కంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది"** అని యెరిగి క్రైస్తవుడు శ్రమల యందు కూడా సంతోషపడును. **(రోమా 5:3,4; 2 కొరింథీ 4:17)** కావున మనము మన వారసత్వ సంపాద్యమగు శ్రమ మరియు సంతోషమను పాత్రలోను పాలుపంచుకొనుచున్నాము. మనము ధైర్యముగా వైరాగ్యము కలిగి ప్రభువు సేవ చేయుటకు ఆత్మ యందు ఈవిధముగా ఆనందించుట అవసరము. దీనిలో భాగముగా, చెరసాలలో పరిశుద్ధుడైన పౌలు సంకెళ్లతో బిగించబడిన పాదములతో, గాయపరచబడిన వీపుతో సీలతోపాటు కలిసి వారు ఎలా దేవునికి స్తుతులు, కీర్తనలు పాడగలిగియుందురో ఆలోచించుడి. ఇరుకైన మార్గమందు నడుచు క్రీస్తు యొక్క నిజమైన అనుచరులందరును ఈవిధముగానే యుండాలి. **R4592:4 (Hymn 65)**

## ఫిబ్రవరి - 2

**"భక్తులు (పరిశుద్ధులు) ఘనతనొంది ప్రహర్షించుదురు గాక వారు సంతోషభరితులై తమ పడకలమీద ఉత్సాహగానము చేయుదురు గాక." (కీర్తనలు 149:5)**

కీర్తనాకారుడు ఈ కాలమందు పరిశుద్ధులు దేవునికి స్తుతులు పాడుచూ తమ పడకలమీద విశ్రాంతి తీసుకొనుచుందురు అని ముందుగానే ఈ వాక్యమందు సూచించుచున్నాడు. ఇతర వాక్యముల ద్వారా మనము అర్థము చేసుకొనకపోతే ఈ వాక్యం మనకు అర్థరహితముగా నుండును. ఈ పడకలు దృఢ విశ్వాసమును లేదా ఒకని యొక్క మతపరమైన విశ్వాసముల మొత్తమును

సూచించుచున్నది. ప్రస్తుత కాలమందు దేవుని యొక్క నిజమైన పరిశుద్ధులు కావలసినంత మరియు సరైన పరిమాణములో పడకలను, కప్పుకొనుటకు వెచ్చని మరియు విస్తారమైన దుప్పటిని కలిగియుందురు. ఈ ప్రవచనాత్మక చిత్రమందు ఇతరులు నెమ్మదిలేక, అసౌకర్యముగా నుండునప్పుడు పరిశుద్ధులు నెమ్మది కలిగి విశ్వాసమందు విశ్రాంతి తీసుకొనుచున్నట్లు చూపబడెను. ఈవిధముగా వారు మంచి పడకలయందు విశ్రాంతి తీసుకొనుట వారి యొక్క మానసిక స్థితిని, హృదయ స్థితిని సూచించుచున్నది మరియు వారు దేవుని స్తుతించునప్పుడు "రెండంచుల ఖడ్గము"ను నేర్పుగా వినియోగించుచున్నారు. వారి చేతులలోని ఈ ఖడ్గమే పరిశుద్ధ గ్రంథము. **(హెబ్రీ. 4:12). R5804:2 (Hymn 182)**

## <u>ఫిబ్రవరి - 3</u>

**"యాత్రికుడనైన నేను నా బసలో పాటలు పాడుటకు నీ కట్టడలు హేతువులాయెను." (కీర్తనలు 119:54)**

ఆయన **"రాత్రియందు కీర్తనలు పాడుటకు...."** ఇచ్చెను **(యోబు 35:10)** మరియు "తనకు స్తోత్రరూపమగు క్రొత్తగీతమును మన దేవుడు నా నోట నుంచెను" అని వ్రాయబడియున్నది. పరిశుద్ధులు ఘనతనొంది ప్రహర్షించుదురని తెలుసుకొనుట మనకు ఆశ్చర్యము కాదు **(కీర్తన 149:5)** మరియు వ్రాయబడిన న్యాయతీర్పులను నెరవేర్చుటకు వారికి కీర్తన ఇవ్వబడునప్పుడు వారు దేవునికి గంభీరముగా ఉన్నత స్తుతులను పాడుదురు. అయితే ఇది ప్రత్యేకముగా కొందరిని అడ్డగించును, ప్రస్తుత దౌర్బల్యమైన, అపరిపూర్ణ స్థితి యందు దుఃఖమును భరించుచు మూలుగుచున్నప్పుడు ఈ పాటలు, కృతజ్ఞతార్పణలు మరియు సంతోషము మనలను ఉత్సాహపరిచి వాటిని జయించునట్లు చేయును. ఇది దైవ చిత్తమైనప్పటికి యాత్రికులైన పరిశుద్ధులందరు తమ బసలో ఉత్సాహగానము చేయుదురు అను దైవ వాక్యము నిజముగా జయించిన వారిని గురించి చెప్పబడెను. ఈ సంతోషమును గూర్చియే మన ప్రభువు **"మీ సంతోషమును ఎవడును మీయొద్ద నుండి తీసివేయడు" (యోహాను 16:22)** అని తెలియజేయు చున్నాడు. నూతన జీవమును పొందుకొనిన వారును కొంత భారమును భరించవలసియున్నందున కొంత దుఃఖముతో కూడిన మూలుగు ఉండినను, వీటి

ద్వారా ఇంతకంటెను గొప్ప సంతోషమనగా ఈ ప్రపంచము ఇవ్వలేని, మన నుండి తీసివేయలేని దీవెనకరమైన గొప్ప సంతోషమున్నది, ఇవియే ఎడతెగని ఆనందము మరియు నూతనమైన మెస్సీయా గారి రాజ్యము వచ్చువరకు రాత్రి కీర్తనలు పాడుటకు కారణమైయున్నది. మనము మన గృహమైన పరలోకములో ప్రస్తుతము ఉండకపోయినను, దానిని చేరువరకు మనము యాత్రికులమై యుండు ప్రస్తుత కాలమందు ఈ కీర్తనలే మనలను ప్రోత్సాహపరచి సంతోషము దయచేయుచున్నది. **R2231:6 (Hymn 179)**

## <u>ఫిబ్రవరి - 4</u>

**"మాతోకూడ రమ్ముబీ మేము మీకు మేలు చేసెదముబీ యెహోవా ఇశ్రాయేలీయులకు తాను చేయబోవు మేలునుగూర్చి వాగ్దానము చేసెను..." (సంఖ్యా. 10:29)**

ఎవరెల్లా మనతో వచ్చెదరో వారు ఆశీర్వాదము పొందుకొనెదరు మరియు ఎవరినైనను మనతో రమ్మని ప్రేరేపించుట ద్వారా మన సొంత విశ్వాసము మరియు మన ప్రభువు పట్ల చూపు విధేయతయు ఉత్తేజపరచబడి, వృద్ధి చేయబడునందున మనము ఆశీర్వాదము పొందుకొనెదము. మనమును ఇతరులతో దేవుడు మీకు మేలు చేయును అని చెప్పవలెను మరియు ప్రభువు చేతుల నుండి అనుదినము మనము పొందుకొనుచున్న ఆశీర్వాదములను మరియు మేలులను మనము గ్రహించవద్దా? (గ్రహించవలెను) మరియు వాటిని అభ్యాసించవద్దా? (అభ్యాసించవలెను). వారు ఒకవేళ మనతో వచ్చినట్లైతే, నిజముగా మనము పొందుకొనిన విషయములను సత్యమును వారికి తెలియపరచుట మరియు వారికి కూడా ఆశీర్వాదమును వాగ్దానము చేయుట వలన సణుగుకొనుట, తప్పులు కనుగొనేటువంటి లోక కార్యములనుండి మనలను మనము కాపాడుకొనుటకు సహాయకరముగా నుండును మరియు మనము ప్రభువు నుండి ఎడతెగక పొందుకొనుచున్న మేలుల కంటే ఇతర విషయములగు లోక కార్యములను ప్రదర్శించక మనలను కాపాడుకొనుటకు సహాయకరముగా నుండును. ఆత్మీయ ఇశ్రాయేలీయులముగా మన ద్వారా ప్రభావితులైనవారిని మనతో రమ్మని కోరుకొనుట యందు మోషే యొక్క మాదిరిని అనుసరించుటకై

మనము మేలు చేయుదము, వారికి దేవుని యొక్క వాగ్దానములను ఉదాహరణగా తెలుపుటకై మరియు అదే విధముగా మన విశ్వాసమును చూపుటకై మనము మేలు చేయుదము. **R4038:4 (Hymn 38)**

## ఫిబ్రవరి - 5

**"మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తి గల దేవుని..." (ఎఫె. 3:20,21)**

మన మనసులు అను నడుము కట్టుకొని మానసికముగా సిద్ధపడుదము. స్థిర బుద్ధి గలిగి మన ప్రభువును రక్షకుడునగు యేసు క్రీస్తు ప్రత్యక్షమగునప్పుడు మనము కృప పొందునట్లు విశ్వాసము కలిగి చివరి వరకు నిరీక్షించుదుము. మనము అశాశ్వతమైన దృశ్యమైన లోక విషయములను దృష్టించక శాశ్వతములగు అదృశ్యమైన విషయములను దృష్టించుదము గాక! విశ్వాస కంటితో యేసు ప్రభుని చూచుదము గాక! ఆయన వాగ్దానము చేసిన జీవ కిరీటమును లక్ష్య పెట్టుదుము గాక! తన తండ్రి యింట గల అనేక నివాస స్థలములయందు ఆయన మన కొరకు సిద్ధపరచుచున్న స్థలమును లక్ష్యపెట్టుదుము గాక! వీటిని సందేహముతో భయముతో కాక, పూర్తి విశ్వాసముతో దృష్టించుదము. ప్రస్తుతము గ్రహించినవాటికంటె ఆయన ఉన్నత స్థలమునకు రమ్మని మరియు తన సంతోషములోనికి ప్రవేశించుడని మనలను పిలుచునప్పుడు శ్రేష్ఠమైన మన విశ్వాసము, నిరీక్షణలు అత్యధికమగును. "ఏమి వచ్చినను విశ్వాసము ఆయనను దృఢముగా నమ్మును." ఆయన యొక్క మార్గదర్శకత్వమందు ఈ వాక్యాల వెంబడి ఎంత ఎక్కువగా విశ్వాసము కలిగియుండుటకు సాధన చేయుదుమో, అంత అధికముగా మనలను చీకటి నుండి తన ఆశ్చర్యమైన వెలుగులోనికి పిలిచినవాని దృష్టికి ప్రియమైనవారముగా నుందుము మరియు అంత అధికముగా మనలో దేవుని యొక్క శక్తిని కలిగియుందము, ఈ దేవుని శక్తి మనము దేవుని యొక్క మంచి కార్యమును కోరుకొనుటకును మరియు దానిని చేయుటకును మనలో క్రియ చేయును, తద్వారా మనలను అత్యధికముగా లోకము నుండి వేరుపడి జీవించుటకు,

లోకమును జయించుటకును, పాపమునకు, స్వార్థమునకు, లోకమునకు, అపవాదియగు సాతానునకు మరియు మన సొంత మాంసము (శరీరము)నకు విరోధముగా మంచి పోరాటము పోరాడుటకు సమర్థులను చేయును. **R3892:4 (Hymn 126)**

## ఫిబ్రవరి - 6

**"పైనున్నవాటిమీదనే గాని భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి." (కొలస్సయులకు 3:2)**

నూతన మనసుకు విరోధముగా మాంసపు ఎడతెగని ఆసక్తి క్రిందివాటిపైనే లేదా లోకపు విషయాలపైనే యుండుట వలన ఇదివరకే ప్రభువుతో నిబంధన చేసుకొనినవారమైనప్పటికిని మరలా మరలా వారి తలంపులను పరీక్షించుకొనుచూ సరి చేసుకొనుచూ వారి మనసును పరలోకసంబంధమైన విషయాలపై ఎడతెగక నూతనముగా నిర్మించుకొనవలెను. దేవుని ప్రేమించువారికొరకు ఆయన సిద్ధపరచియుంచిన విషయాలను విడిచి కొద్దిగా వెలుపలికి చూసినను, వాటిని కొద్దిగా నిర్లక్ష్యపరచినను, భూసంబంధ విషయాలపై అనగా భూసంబంధమైన విశ్వాసాలు, లక్ష్యాలు, వాటి ఆశలపై కొద్దిగా మనము మనసు పెట్టినను లేదా ఆసక్తి చూపినను పాత స్వభావమును మరలా బ్రతికించి బలపరచినట్లే, తద్వారా మనము చాలా త్వరగా గొప్పగా నష్టపోవుదుము. పాత స్వభావము ఎంతగా బలపడునో అంతగా నూతన సృష్టి బలహీనమగును. దీనికనుగుణముగా పరలోక జీవకిరీటము కొరకు, యేసుక్రీస్తునందు మన ఉన్నత పిలుపునకు తగిన బహుమానము కొరకు మనము పరుగెత్తుచున్న పరుగు పందెములో గొప్పగా వెనుదిరిగిపోతాము. **R3914:1 (Hymn 183)**

## ఫిబ్రవరి - 7

**"పరలోకమునుండి దిగి వచ్చిన జీవాహారమును నేనే." (యోహాను 6:51)**

మన ప్రభువు తానే పరలోకము నుండి వచ్చిన జీవాహారమని

ప్రకటించినప్పుడు తన బోధ వినిన అనేకులు ఆయన రూపకాలంకారముగా చెప్పిన సంగతిని గ్రహించక ఇది కఠినమైన మాట అని చెప్పిరి. ఈయన తన శరీరమును తిన నియ్యగలడా? అని చెప్పిరి. మన ప్రభువు దేవుని యొక్క గొప్ప ప్రణాళిక తనలో కేంద్రీకృతమైనదని, ఆయన లోకము కొరకు తన జీవము నిచ్చుటకు వచ్చెననియు, ఆయన ద్వారానే మనము జీవించుదుమనియు వివరించిన సత్యమును వారు గ్రహించలేకపోయారు. యేసు ప్రభు యొక్క మాంసమును తినుటయనగా నేరుగా ఆయన శరీరమును భుజించుట కాదు, గానీ క్రీస్తు నందు దేవుడు దయచేసిన ఆశీర్వాదములు, కృపలయందు పాలుపంచుకొనుట మరియు ఆయన స్వభావమును, ఆయన ఆత్మను పొందుకొనుటయే. ఇదియే సరియైన ఆలోచన. మన ప్రభువు యొక్క గుణలక్షణములయందు పాలిభాగస్థులగుట వలన ఆయన గుణములు మన గుణలక్షణములుగా మారును, మన హృదయముల యందు క్రీస్తు మూలముగా పోషింపబడుట ద్వారా విశ్వాసమందు మరియు క్రీస్తు ఆత్మ యొక్క కృపలయందు బలపరచబడుదుము. కావున మన వంతగు అనుదిన మన్నాను సేకరించుదము మరియు వాటినంతటిని అనుదినము వినియోగించుటకు గట్టిగా ప్రయత్నించు దము. మనము పరలోక కనానును చేరువరకు ఇదియే మన పనియైయున్నది. ఇట్లుండగా నిశ్చయముగా దేవుని యొక్క విశ్వాసులగు పిల్లలచేత అభ్యసించబడిన దైవీక కృప యొక్క సరఫరా అంతయు చీకటి నుండి తన ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలిచిన దేవుని యందలి మన విశ్వాసము మరియు నమ్మకమును ప్రోత్సాహపరచవలెను. **R4012:5 (Hymn 71)**

## <u>ఫిబ్రవరి - 8</u>

**"నీతిమంతులారా, యెహోవాను బట్టి సంతోషించుడి ఉల్లసించుడి యథార్థ హృదయులారా, మీరందరు ఆనందగానము చేయుడి." (కీర్తనలు 32:11)**

రాత్రి కీర్తనలను చదువువారందరును ఈ ఆశీర్వాదకరమైన సందేశమును అత్యధికముగా ప్రశంసించుదురు మరియు యెహోవా యందు ఆనందించు దురని మేము నమ్ముచున్నాము, ఈ ఆనందము ప్రస్తుత లోకపు నిష్ప్రయోజనమగు

కార్యములయందు సంతోషించుట కాదు గానీ యిది చాలా వ్యత్యాసమైనది. ఎవరైతే భూసంబంధ విషయాలపై మనస్సు పెట్టుకొందురో, ప్రేమించుదురో వారు ఎడతెగక చూచుచున్న కష్టాలు, బాధలు వారి సంతోషమును ఆటంకపరచును. కానీ ఎవరైతే పైనున్నవాటిపై అనగా ప్రభువుపై, ఆయన వాగ్ధానము చేసిన గొప్ప విషయాలపై తమ మనసును కట్టుదురో లేదా వాటిని ప్రేమించుదురో వారు నిజముగానే సంతోషించెదరు, ఎందుకనగా మన ప్రభువు మారనివాడు. **(మలాకీ 3:6; సంఖ్యా. 23:19; యాకోబు 1:17)** దేవుడు సెలవిచ్చిన మాటలలో ఏదియు తప్పిపోదు. **(యెహోషువ 23:14, 21:44; 1 రాజులు 8:56)** విశ్వాసమందు, ఉద్దేశమందు, ప్రయత్నములన్నిటియందును నిజాయితీగానున్న వారందరును దేవునికి స్తుతులు చెప్పుచూ ఆనందించుదురు గాక! శరీరానుసారమైన వారి యొక్క అనాలోచితమైన అపరిపూర్ణతలన్నియు కప్పివేయబడుట మాత్రమే గాక, మెస్సీయా గారి రాజ్యము యిదివరకే ప్రారంభమైయుండుటను నీతి గలిగిన పరిపాలన చేయబడునని వారి తలంపులయందు గ్రహించుదురు. ఈ ప్రభుత్వము నందు గొప్ప శత్రువగు సాతాను బంధింపబడి భూమిలోని వంశస్థులందరును ఆశీర్వదించబడుదురు. **R4273:4 (Hymn 248)**

## <u>ఫిబ్రవరి - 9</u>

**"నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను." (ద్వితీ. 8:18)**

దేవుడు మనకు వాగ్దానము చేసినటువంటి, విశ్వాసము ద్వారా మనము అంగీకరించినటువంటి ఆత్మీయ ఆశీర్వాదములను ఎంత అధికముగా మనము పొందుకొనియుందుమో, అంత అధికముగా వినయమును కలిగియుండవలెను. మనము ఎంత వినయము కలిగియుందుమో అంతగా దైవీక మేలులను ప్రశంసించుదుము మరియు కృతజ్ఞత కలిగియుందుము. మేలు మరువని, కృతజ్ఞత గల హృదయము ముందుకు సాగుతూ కృప నుండి అధిక కృపను, బలము నుండి అధిక బలమును, జ్ఞానము నుండి అధిక జ్ఞానమును, వృద్ధి నుండి అధిక వృద్ధిని పొందును. కృతజ్ఞత కలిగియుండు మనసు మనలో క్షీణించినయెడల మన అదృష్టము వలననో లేదా మన సొంత సాధన వలననో మనము జ్ఞానమును,

బలమును, అభివృద్ధిని పొందుకొనియున్నామని తలంచుదుము, ఈవిధముగా తలంచినకొలదీ మనము ఆత్మీయముగా చల్లబడుచుండుటను కనుగొందుము, మనలో కృతజ్ఞతలేని హృదయముతోపాటు అపవిత్రత, ఆత్మీయముగా స్వీయ-అహంకారము, గర్వమును కూడా వచ్చును. వీటన్నింటి ద్వారా ఆత్మీయ లోపాలు ఏర్పడును. ఇవి అలాగే కొనసాగినచో చివరికి ఆత్మీయ మరణమునకు దారితీయును. **R3080:2 (Hymn 179)**

## ఫిబ్రవరి - 10

**"వెయ్యిన్ని మూడువందల ముప్పదియైదు దినములు తాళుకొని కనిపెట్టుకొనువాడు ధన్యుడు." (దానియేలు 12:12)**

ఎటువంటి ఆశీర్వాదములను మనము పొందుకొనియున్నాము? బైబిలు మనకు చెప్పిన ప్రకారమే ప్రతీ కార్యమును నెరవేరుచున్నది. ఎవరైతే ప్రభువునకు తమ హృదయమను తలుపు తెరచుదురో, వారు ఆయన తమలోనికి వచ్చి, వారితో భోజనము చేయుట మాత్రమేగాక **(ప్రకటన 3:20)**, ఆయనే వారి దాసుడై, వారిని ఆదరించుచూ, "తగినవేళ అన్నము (మాంసము)"ను పెడుతూ వారికి సేవ చేయుచున్నాడని కనుగొందురు. **(మత్తయి 24:45; కీర్తనలు 145:15, 104:27)** ఈ ఆహారము మనము ప్రస్తుత సత్యమను వెలుగులోనికి ప్రవేశించినప్పటి నుండియు మనము భుజించుచూ వస్తున్న ఈ ఆశీర్వాదకరమైన సత్యములను సూచిస్తున్నది. సత్య వెలుగు ఈ 'యుగముల యొక్క దైవీక ప్రణాళిక' ఏ మనుష్యుని నుండియు కలిగినది కాదని మరియు ఏ మనుష్యుని యొక్క ప్రణాళికయో లేదా యోచనయో కాదని నిరూపించుచున్నది. ఎందుకనగా ఏ మనుష్యుడును దేవుని వాక్యముల నుండి ఇటువంటి గొప్ప మహిమకరమైన విషయాలను తీసుకొనివచ్చుటకు అర్హుడు కాడు. **R5568:5 (Hymn 230)**

## ఫిబ్రవరి - 11

**"ఆ వాక్యము (లోగోస్) శరీరధారియై,...మనమధ్య నివసించెను." (యోహాను 1:14)**

మానవ కుటుంబమంతయు ఆదాము యొక్క పిల్లలైయుండి, ఆయన యొక్క మరణ శిక్షలో సహ భాగస్థులైయున్నందున ఏ మనుష్యుడును తన సహోదరుని కొరకు విమోచన క్రయధనమును దేవునికి సమర్పించుకొనలేడు. **(కీర్తన 49:7)** కావున వారి కొరకు మరణించుటకు స్వచ్ఛంధముగా ఒక పరిపూర్ణ మనిషి ముందుకు వచ్చుట ద్వారా తప్ప వేరు ఏవిధముచేతనైనను ఆదాము మరియు అతని సంతతి విమోచింపబడదు అను సంగతిని గూర్చి దేవుడు మాట్లాడుటను పూర్తిగా మానివేసెను. అటువంటి ఒక మనుష్యుడెవడును లేనందు వలన దేవుడు తన ఏకైక కుమారుని, వాక్యముగానున్నవానిని మానవుడిగా మారి ఆదాము మరియు అతని సంతతియగు మానవజాతి నంతటికి విమోచకుడగుటకు ఏర్పాటు చేసెను. **R5352:4 (Hymn 62)**

## <u>ఫిబ్రవరి – 12</u>

**"మేము దేవుని జతపనివారమై యున్నాము." (1 కొరింథీ. 3:9)**

సువార్త యుగము నందొక పని ఏమనగా భూసంబంధమైన సంతతి నుండి భూ వంశస్థులందరిని ఆశీర్వదించేటువంటి అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతతిని ఎన్నుకొనుటయే. ఈ ఆత్మీయ సంతతి పూర్తియగువరకు భూమియందలి సకల వంశములును ఆశీర్వదించబడును అను వాగ్దానము నెరవేరదు. **"మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు." (గలతీయులకు 3:29)** అయితే అక్కడ మొదటి నుండి చివరి వరకు ఒక్క పనియే జరుగుతున్నది. కావుననే మనము **"విత్తువాడొకడు కోయువాడొకడు... మీరు దేనిని గూర్చి కష్టపడలేదో దానిని కోయుటకు మిమ్మును పంపితినిబీ ఇతరులు కష్టపడిరి మీరు వారి కష్టఫలములో ప్రవేశించుచున్నారు..."** అని చదువుతున్నాము. **(యోహాను 4:35-38)** ఈ సువార్త యుగము యొక్క ప్రారంభమందైనను లేదా ప్రసుతమందైనను అనగా యుగ సమాప్తియందైనను మొత్తము మీద ఒక్కటే పని, ఎన్నుకోబడినవారిని సమకూర్చుటయే దాని ఉద్దేశమైయున్నది. **R5302:1 (Hymn 275)**

## ఫిబ్రవరి – 13

**"మిమ్మును పిలుచువాడు నమ్మకమైనవాడు గనుక ఆలాగు చేయును." (1 థెస్స. 5:24)**

ప్రియమైన స్నేహితులారా, గొర్రెపిల్ల యొక్క వివాహమునకు, గొర్రెపిల్లతో మన వివాహము జరుగుటకును మనము సిద్ధపడుచున్నామని మేము విశ్వసించుచున్నాము. ఈరోజు మనము ఏమి చేసినను, చేయలేకపోయినను అది మన చివరి సంసిద్ధతపై ప్రభావము చూపును. ఈ విషయమందు ప్రతీదానికి మన మనసులే పునాదియైయున్నది. మనము అపరిపూర్ణ శరీరములతో యున్నామని ప్రభువు ఎరుగును. కావున మన శరీరములు పరిపూర్ణముగా నున్నదా అని మనము శోధింపబడము కానీ, మన హృదయములు పరిపూర్ణముగా నున్నదాయని శోధింపబడుదుము. దేవుని యెదుట మన హృదయములు పరిపూర్ణమైనదిగా నుండినట్లైతే, మన తలంపులు, మన క్రియలు, మన మాటలన్నియు ప్రేమానియమముతో సామరస్యము కలిగియుండునట్లు మన శక్తి కొలదీ ప్రయత్నించుదుము. మనము మన హృదయములను సద్భక్తి గలిగినదిగా నుండునట్లు చూచుకొనినట్లైతే, అత్యధికముగా మన పరలోకపు పెండ్లికుమారుడును, దేవుని ప్రియ కుమారుడునైన యేసుప్రభు యొక్క సారుప్యములోనికి మనము మారుదుము మరియు **"చేతిపనికాక దేవుని చేత కట్టబడినదియు నిత్యమైనదియునైన"** మన నివాసములోనికి మిక్కిలి ఆనందముతో తగిన సమయమందు మనము ప్రవేశించుదుము, **(2 కొరింథీయులకు 5:1)** అప్పుడు మన ప్రభువు తండ్రి యెదుట – **"తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తె" (ప్రకటన 21:2)** యంటూ మనలను కనబరుచును, ఆయన మిక్కిలి సంతోషముతో కళంకములేనివారిగా, పరిశుద్ధులుగా మనలను కనబరుచును. **R5907:4 (Hymn 230)**

## ఫిబ్రవరి – 14

**"క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంత కంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగ జేయుచున్నది." (2 కొరింథీ. 4:18)**

సత్యమునకు విధేయులగుట వలన కలుగు ద్వేషము, పగ, తిరస్కారము, దూషణ, అపనిందలను భరించుటకు మనము ఇష్టపడుచున్నామా? లోకమంతయు దయచేయు పొగడ్తలు, ఆశీర్వాదముల కంటే, మన జీవము కంటెను తండ్రి యొక్క ప్రేమ, కృప, ఆశీర్వాదము మన దృష్టికి ఎక్కువైనదిగా, అత్యధికమైనదిగాను నున్నదా? ఆవిధముగా నుండినట్లైతే, మనము ఆయన నామమందు ముందుకు సాగెదము, మన పెదవులతో ఆయనను స్తుతించుచూ, ఆయన మన నోట నుంచిన " మన దేవుని యొక్క కృప" అను కొత్త పాటను పాడుచూ సంతోషించెదము. ఈ పాటను పాడుటకు మనము సత్యము కొరకు సాక్ష్యమిచ్చుచూ, దాని నిమిత్తము ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను జయించవలసియున్నది. **R5441:6 (Hymn 17)**

## ఫిబ్రవరి - 15

**"యెహోవా తన ప్రజలయందు ప్రీతిగలవాడు. ఆయన దీనులను రక్షణతో అలంకరించును." (కీర్తన 149:4)**

దేవుడు తన కుమారుని యొక్క జ్ఞానమునందు ఆజ్ఞాపించి ఉపదేశించుటకును తద్వారా ఆయన యొక్క ఆశీర్వాదములన్నిటిలోనికి నడిపించుటకును ప్రియముగానున్న ప్రజలు వీరే. వీరు ఇంకను ఎడతెగక వినయము కలిగి సాత్వికముగా నడుచుకొనినట్లైతే, దేవుడు వారిని తన వారసులుగాను మరియు వారి ప్రభువైన క్రీస్తుతోటి వారసులుగాను చేయుటకు సమర్థుడు. సాత్వికులు భూలోకమును స్వతంత్రించుకొందురని మనము వాక్యముల యందు చదువుతున్నాము. వారు దానిని ప్రథమమైన మరియు అసలైన నిబంధనలోని షరతుల ప్రకారముగా స్వతంత్రించుకుంటారు. వీరు అబ్రాహాము సంతానముగా ఉంటారు. యేసుక్రీస్తు యొక్క వెయ్యేండ్ల పరిపాలనలో విధేయత చూపే మానవులందరికి వీరి నుంచే ఆశీర్వాదం లభిస్తుంది. మెస్సీయా యుగాంతమందు చివరి పరీక్ష ముగిసిన తర్వాత లోక ప్రజలందరు బోధించబడి బోధింప దగినవారిగా నుందురు. వారు సమస్త జ్ఞానమునకు మూలము దేవుడేనను గొప్ప పాఠమును నేర్చుకొనియుందురు మరియు ఈ ఉపదేశం ద్వారా లబ్ధి పొందుదురు. **R5370:5 (Hymn 10)**

## ఫిబ్రవరి - 16

**"అలసినవానికి నెమ్మది కలుగజేయుడి ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి..." (యెషయా 28:11,12)**

మనము ప్రభువు యొక్క వాగ్దానాల యందు విశ్రాంతి తీసుకొనుచున్నాము - ఆయన వాగ్దానాలను మేలు కలుగునట్లు చేయు ఆయన యొక్క సామర్థ్యం మరియు బలము నందు మనము విశ్రాంతి పొందుతున్నాము. ఎందుకనగా మనలను పిలిచిన ఆయన తన మంచి వాగ్దానములన్నిటిని నెరవేర్చుటకు సమర్థుడని మనకు తెలుసు. పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యేకమైన ఆశీర్వాదమే ఈ విశ్రాంతి లేదా సమాధానము. మనం ఏమేరకు పరిశుద్ధాత్మను, దేవుని యొక్క పరిశుద్ధమైన మనసును, పరిశుద్ధ స్వభావమును పొందుకొనెదమో అంతమేరకు ఈ సమాధానము మనలో నెరవేర్చబడుతుంది. ఇది సాధారణ నిష్పత్తికి సంబంధించిన ఒక విషయం. మనము ప్రభువు యొక్క జ్ఞానములో, కృపలో ఎదిగేకొలదీ మరియు సత్య జ్ఞానమునందు ఎదిగేకొలదీ మనలను బలపరచి ఆదరించే ఈ సమాధానమును మనము కలిగియుందము, కావున ప్రతిరోజు దేవుని యొక్క సమాధానమును మనం అధికముగా కలిగియుందము, తద్వారా ఆయన ప్రేమలో నిలిచియుండుటకు సమర్థులమగుదుము. **R5432:3 (Hymn 112)**

## ఫిబ్రవరి - 17

**"మీ హృదయము సంతోషించును, మీ సంతోషమును ఎవడును మీయొద్దనుండి తీసివేయడు." (యోహాను 16:22)**

ఏ మనుష్యుడును మన నుండి తీసివేయలేని మన సంతోషమేమిటి? ఉపద్రవములు, బాధలు, కష్టాలు, దుఃఖము, ఆపదలు ఈ సంతోషమును యింకను లోతైనదిగా, విస్తారమైనదిగా అధిక మధురముగా చేయును. ఇది ఎలాంటి యొక సంతోషము? మనము భవిష్యత్తులో స్వతంత్రించుకొనబోవు ఆశీర్వాదములను మనఃపూర్వకముగా కోరుకొనుచూ ముందుగానే రుచి చూసేటువంటి ఒక సంతోషము. దేవుడు ప్రారంభించిన పనిని మరియు అతని యొక్క ఉత్తమ మార్గమందు ఆయన పరిపూర్తి చేయునని మనము ఆశించుచున్న

పనిని పరిపూర్ణముగా నెరవేర్చుటకు ఆయన సమర్థుడని మరియు ఆలాగు కోరుకొనుచున్నాడని నమ్ముటచేత మరియు మనము మన విశ్వాస కరములతో ఎంత వరకు ఆయన యొక్క గొప్ప వాగ్దానములను దృఢముగా విడువక పట్టుకొనియుందుమో అంతవరకు ఆయన తన నుండి మనలను వేరగునట్లు అనుమతించడను నమ్మకము ద్వారా ఆ సంతోషము ప్రోత్సాహపరచబడును. ఎవరు క్రీస్తు నందు దేవుని యొక్క ప్రేమ నుండి మనలను వేరుచేయగలరు? శ్రమలు, శోధనలు, ఉపద్రవములు వేరుచేయగలవా? ఎవడును తండ్రి చేతిలో నుండి మనలను అపహరించలేడనునదియే మన నమ్మకము **(యోహాను 10:29)** మరియు తండ్రి తానే మనలను ప్రేమించుచున్నాడు **(యోహాను 16:27)**, ఆయన ప్రేమయందు విధేయులై నివసించుటకు మనము కోరుకొనునంత వరకు ఆయన మనలను వెనుదిరగనియ్యడనునది మన నమ్మకము. అవును, దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నదని మనము నమ్ముచున్నాము మరియు మనకు విరోధముగానున్న వారందరి కంటే మన పక్షముననున్నవాడు అధిక శక్తిమంతుడనునదియే మన నమ్మకము. ఈ నమ్మకమే లోకము గ్రహించలేని సంతోషమును మరియు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానమును అనుగ్రహించును అను నిశ్చయతను కలిగి, హృదయమును భద్రముగా కాచును. **R2232:1 (Hymn 226)**

## <u>ఫిబ్రవరి – 18</u>

**"మీరు ప్రియులైన పిల్లలవలె దేవునిపోలి నడుచుకొనుడి." (ఎఫేసీ. 5:1)**

మనము దేవునికి మరియు ధనమునకు సేవ చేయలేము, వీటి మధ్య ఏదోయొకదానిని మాత్రమే ఎంచుకొనవలసియున్నదని నేర్చుకొనవలసిన ఉత్తమ సమయము ఇదియే. వీటిలో మనము దేవుని మరియు ఆయన యొక్క సేవను ఎన్నుకొని మన హృదయ ఆసక్తులకు ముందు ప్రధానమైనదిగా నుంచకపోయినట్లైతే, మనము ఇతరవాటిని ప్రథమమైనదిగా ఎంచినట్లే, అనగా ఒక సాదారణ మనిషి యొక్క ఆసక్తులు, ఇష్టాలకు ముఖ్యత్వమిచ్చినట్లే. ప్రభువు మనలను ప్రశంసించుట మరియు ఆయన మనకిచ్చు బహుమానము అనునవి ప్రస్తుతము మన ఎన్నికపైనే ఆధారపడియున్నది. ఆయన నిజముగానే భూమిలోని

సకల వంశములన్నింటిని ఆశీర్వదించును, అయితే ఎవరైతే వారి గృహములు లేదా పొలములు, వ్యాపారము లేదా సంపద, కుటుంబము లేదా బంధువులను లేదా తమ్మును తాము ప్రేమించుట కంటే అత్యధికముగా ఆయనను ప్రేమించుదురో, వారి కొరకు మహిమ, ఘనత, అక్షయత అను అత్యున్నతమైన, గొప్ప విలువైన వాగ్దానములయందు ప్రత్యేక ఆశీర్వాదమును కలిగియున్నాడు. ఎవరైతే ప్రభువును అనుసరించు నిమిత్తము సమస్తమును విడిచిపెట్టుదురో వారందరును అనగా మనము వెనుకకు చూడకూడదు, మనము గొప్ప నిబంధన చేసుకొనియున్నామని, దేవుని అంగీకారముతో ప్రభువు యొక్క ఆశ్చర్యకరమైన పనిలో ఆయనతో కలిసియుండుటతోపాటు గొప్ప బహుమానమును పొందుటకై మార్గమందు వెళ్లుచున్నామని ఎంచుదమని మేము ఉపదేశించుచున్నాము. **R3721:4 (Hymn 312A)**

## <u>ఫిబ్రవరి – 19</u>

**"గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము." (హెబ్రీయులకు 4:16)**

దేవుడు మనకు ప్రార్థనను ఒక ఆజ్ఞగా కాదు గానీ ఒక ప్రత్యేక అధికారము లేదా హక్కుగా దయచేసియుండగా, మన ప్రస్తుత స్థితి కారణముగా ప్రార్థన మనకు ఆవశ్యకతయైనది. ఎందుకనగా మనుష్యుడు అతని పూర్వ పరిపూర్ణ స్థితి నుండి పడిపోయినందున మన శరీరము అపరిపూర్ణతలను, బలహీనతలను కలిగియున్నది. అయినప్పటికీ, ఒక నూతన సృష్టిగా మనము మన బలహీనతలన్నింటికి బాధ్యులమైయున్నాము. గనుక, కృపాసనము నొద్దకు వెళ్లి, సమయోచితమైన సహాయము పొందుట ద్వారా మాత్రమే ఈ బాధ్యతలను మనము నెరవేర్చగలము. కావున ఎవరెల్లా ప్రార్థనయందు తరచుగా కృపాసనము నొద్దకు వెళ్లుదురో, తద్వారా వారి మేలు కొరకు దేవుడు దయచేసిన ప్రార్థన అను ప్రత్యేక హక్కును వినియోగించాల్సిన ఆవశ్యకతను వారు గ్రహించుచున్నారని సూచిస్తున్నది. **R5201:5 (Hymn 162)**

## ఫిబ్రవరి - 20

**"నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడువాడెవడో వానిగూర్చి మనుష్య కుమారుడు, తనకును తన తండ్రికిని పరిశుద్ధ దూతలకును కలిగియున్న మహిమతో వచ్చునప్పుడు సిగ్గుపడును." (లూకా 9:26)**

దేవుని మాటలనగా కేవలము బైబిలు మాత్రమే కాదు, గానీ దేవుని యొక్క ప్రియ కుమారుని యొక్క సందేశములను కలిగియుండి, వాటిని సత్యముగా సూచిస్తున్న ఉపదేశములు, వ్యాసాలు, పుస్తకాలు మొదలగువన్నియు కూడా దేవుని మాటలే. ఇవి విషయాన్ని యింకను విశ్వాస గృహమునకు ఎక్కువ సమీపముగా తెచ్చును. అనగా బైబిలులో సూచించబడిన ఏ సిద్ధాంతములను గూర్చియు మనము సిగ్గుపడకూడదు, దేవుని కృపయందు సిద్ధపరచబడిన, ఆయన సత్యమును సూచించుచూ, దానిని వివరించుచూ మరియు తేటపరచుచున్న ఏ రచనలు లేదా సాహిత్యమందు మనము సిగ్గుపడకూడదు. దేవుడు విశాల దృక్పథము, యదార్థ హృదయులను కలిగియుండును, వీరి హృదయములు ఆయనకు మరియు ఆయన తెలియజేయుచున్న సత్యమునకును దృఢమైన విశ్వాసము కలిగియుండును, వారు వారి సమస్తమును యింకను వారి జీవమును కూడా సంతోషముగా సమర్పించుకొనెదరు. ఏవిధమునైనను సత్యమును ఆటంకపరచుటకు దానికి అవమానము, అపకీర్తి తెచ్చుటకు కారణముగా నుండకూడదు. ప్రభువును గూర్చియు ఆయన మాటలను గూర్చియు సిగ్గుపడనివారు ప్రభువు మాటలయందు సిగ్గుపడుటకు ఏమియులేదని గ్రహించుదురు, అయితే సంతోషించి ఆనందించవలసియున్నదని గ్రహించుదురు. వారి శక్తికొలదీ మహా సంతోషము కలిగించు సువర్తమానమును చెప్పుటకు చీకటి నుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి తమ్మును పిలిచినవానికి స్తుతులు తెలియజేయువారితో సహకరించునట్లు రాజరిక ధ్వజమును పైకెత్తుటకు గట్టిగా కృషి చేయుదురు. **R3777:4 (Hymn 118)**

## ఫిబ్రవరి - 21

**"చెడ్డ మాటలు పలుకకుండ నీ నాలుకను, కపటమైన మాటలు పలుకకుండ నీ పెదవులను కాచుకొనుము." (కీర్తనలు 34:13)**

దేవుని ప్రజలు నాలుకను లోబరచి స్వాధీనపరచుకొనుట అతి కష్టమైన కార్యమని కనుగొనినందున "నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము" అని బాగుగా ప్రార్థించుదురు. ఈ ప్రార్థన మనఃపూర్వకమైనదై హృదయము నుండి వచ్చినదైతే, ప్రార్థించువాడు దైవీక సహాయమును కోరుకొనుచున్నందున, తానుగా తన శక్తియంతటిని ఈ నాలుకను అణచుటకు వినియోగించును. ఆలాగుననే దైవీక సహాయము మనకు లభించును మరియు ఇది పెదవుల తప్పిదము కాదు, గానీ హృదయముదే, ఎందుకనగా "హృదయము నిండియుండు దానినిబట్టియే నోరు మాటలాడును". గనుక మన హృదయము పరిశుద్ధాత్మ జ్ఞానాభివృద్ధిని కలుగజేయు పనిలో పరిపూర్ణత చెందాల్సియున్నదని మనకు అభయమిచ్చును. ఈ పాఠము మనకు బోధించునదేమనగా, మన పెదవుల ద్వారా మనకెటువంటి సమస్యలు కలిగినను మనము సరిచేయవలసినది హృదయమే. మన హృదయములు అధికముగా సర్వశక్తిమంతుని యొక్క హృదయముతో సామరస్యము కలిగియుండునట్లును మరియు అధికముగా దైవీక స్వభావము యొక్క గొప్పదైన నాలుగు గుణములతో సామరస్యము కలిగియుండునట్లుగా చూడాల్సిన అవసరమున్నది, ఇతరుల పట్ల నీతిని మాత్రము ప్రదర్శించుటయే గాక, దీనితోపాటు అందరియెడల జాలి, ప్రేమ, దయ మరియు కరుణా గుణము గలిగియుండవలెను. **R3739:6 (Hymn 145)**

## ఫిబ్రవరి – 22

**"సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును." (రోమా 2:7)**

మనము దేనిని వెదకుచున్నాము? మనలో ప్రతీ ఒక్కరు వారంతట వారినే ప్రశ్నించుకొనుటకు మరియు ప్రస్తుత సత్యమందు ఆసక్తి కనబరచుచున్న ఇతరులందరికి సరియైన సమయమందు సూచనలిచ్చుటకు మనకును ఇది ఒక మంచి ప్రశ్నగా నున్నది. లోకము సంపద, ఘనత, కీర్తి, సుఖము మొదలైనవాటిని వెదకుచున్నదని మనకు తెలుసు. దేవుని వైపుకు తిరిగినవారు కూడా లోకపు ఆత్మను కలిగియున్నారని మనకు తెలుసు. వారు ప్రభువునకు శిష్యులుగా నుందురు మరియు అదే సమయమున అధికముగా లేదా తక్కువగానో

కలిగియున్న లోక ప్రకారమైన ఆశలు, నిరీక్షణ, నమ్మకము, కోరికలు లక్ష్యాలను అభివృద్ధి చేసికొనుచూ వాటి యందు ఆనందించుచుందురు. ఈ మాటలు మనలో ప్రతీ ఒక్కరికి వ్యక్తిగతముగా వర్తించినప్పటికీ మనము గురువుగారి యొక్క "నీవు ఏమి వెదకుచున్నావు" అను మాటలను లక్ష్యపెట్టవలెను. ఇది మనకు తగినది. మనము మన సొంత హృదయములలో మరియు ప్రార్థనలో మన గురువుగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిద్దాము. మనము సమాధానమిచ్చుటకు ముందు, ఆ సమాధానము నిజమైనదేనా అని బాగా ఆలోచించుకొందాం. ఎందుకంటే ఆ జవాబు అసత్యమైనదైతే నిజముగానే మనలను మనము మోసపరచుకొందుమే గానీ, మనము జవాబు ఇవ్వవలసిన ఆయనను మోసపరచలేము. మనము దేవుని రాజ్యమును వెదకుట సరియైనది, ఈ రాజ్యము దైవీక ఏర్పాటు ద్వారా గొప్ప ఘనత, మహిమ, మర్యాదతో కూడినదై యున్నది. కావున మనము "మహిమ, ఘనత మరియు అక్షయతను" వెదకవలెను, అయితే వీటితోపాటుగా రాజ్యమును అంటే వేరొక చోట మన గురువుగారు మనము ముఖ్యముగా దేవుని రాజ్యమును, ఆయన నీతిని వెదకవలెనని చెప్పిన మాటలను మనము జ్ఞాపకము ఉంచుకొనవలెను. **(మత్తయి 6:33) R4116:2 (Hymn 78)**

## <u>ఫిబ్రవరి - 23</u>

**"దేవుని చేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు... వినయమును ధరించుకొనుడి." (కొలొస్స. 3:12)**

పరిశుద్ధ గ్రంథంలోని ప్రతీ విషయము కూడా ప్రభువు చేత ప్రభువు కొరకై ఏదైనా ముఖ్యమైన లేదా ప్రత్యేకమైన పని యందు వాడబడే ప్రభువు యొక్క ప్రజలందరికి కూడా వినయము అత్యంత ముఖ్యముగా నుండవలసిన ఒక గుణమను వాస్తవమును మనకు తెలియజేయుచున్నది. ఈ విషయమును ప్రభువు యొక్క అనుచరులు ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనినట్లైతే మరియు తదనుగుణముగా విడువకుండా వారి క్రియలు, మాటలు, ఆలోచనలను సరిచేసుకొనినట్లైతే, అప్పుడు ఎంతగా మనము వాడబడుతున్నామో మనము నిశ్చయపరచుకొనగలము. ప్రభువు కొరకు చేయు ఏ సేవయైనను ఘనమైనది. అయితే ఎంత అధికముగా మనము సేవ చేయుటకు అనుమతించబడుదుమో,

అంత అధికముగా ప్రస్తుత జీవితమందు ఆశీర్వాదమును పొందుకొనెదము మరియు రాబోవు జీవితమందు మనము పొందబోవు బహుమానము అంత గొప్పదిగా నుండును. గనుక, అపొస్తలుడు చెబుతున్నవిధముగా దేవుడు తగిన సమయమందు మనలను హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుందము. **R5262:5 (Hymn 267)**

## ఫిబ్రవరి - 24

**"మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము." (మత్తయి 6:11)**

ఒకవేళ ప్రభువు ఈ ప్రార్థనలో కేవలము సహజమైన ఆహారమును గూర్చి చెబుతున్నట్లైతే, ప్రార్థించువారును కేవలము శరీరానుసారమైన సహజ మనుష్యులైయుండి వుండాలి, అయితే ఇక్కడ ఈ ప్రార్థన ఇరుకు మార్గమున క్రీస్తు యొక్క అడుగుజాడల యందు నడుచుటకు ఆయన యందు ఒక నిబంధన చేసుకొనుట ద్వారా నూతన సృష్టిగా ఎంచబడినవారికి మాత్రమే బోధించబడెనని మనకు తెలుసు. ఇక్కడ ఈ విజ్ఞాపన చేయుచున్నది నూతన సృష్టియే అని తప్పక అర్థము చేసికొనియుండాలి, అంటే ఇక్కడ నూతన సృష్టి యొక్క పోషణ కొరకు ఇవ్వబడు ఆత్మీయ ఆహారమగు దేవుని మాటలను గూర్చి చెప్పబడెను, వీటిని మనము ప్రధానమైనదిగా వెదికినట్లైతే, పరలోకపు తండ్రి ఈ భూ సంబంధమైన మన తాత్కాలికమైన అవసరతలను ఎంతో నిశ్చయముగా చూచుకొనును. **R3806:5 (Hymn 286)**

## ఫిబ్రవరి - 25

**"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." (జెకర్యా 4:6)**

మన ప్రభువైన యేసు తానే ఆత్మీయ ఆలయపు పునాదిని వేసెను మరియు ఆయన తానే దాని తలరాయిగా నుండి, పరిపూర్తి చేయును, ఈ కార్యము దేవుడు నియమించిన సమయమందు మనుష్యుల చేత మాత్రమే గాక, దేవదూతల చేతను గొప్పగా స్తుతించబడును. ఈ పని ఆయన చేతిలోనున్నది, ప్రస్తుత కాలమందు

బయటికి చూచుటకు నిరుత్సాహములను ఎదుర్కొనుచున్నట్లును కొద్దిగా ముందుకు సాగుతున్నట్లుగా కనిపించినప్పటికీ, ఆయన సేవకులు మంచి ధైర్యము కలిగి, వారికి విజయము మనుష్య బలము, పలుకుబడి, అధికారము వలననో లేదా వారి సొంత శక్తి చేతనో రాదు గానీ, ప్రభువు యొక్క ఆత్మ చేతనే విజయము వచ్చునని గుర్తుంచుకొనవలెను. ఆయన యందు విశ్వాసమును, ఆయన ఆత్మను కలిగియుండుట ద్వారా మాత్రమే మనము లోకమును, మాంసమును (శరీరమును) మరియు సాతానును జయించగలము మరియు మనలను ప్రేమించి, తన సొంత విలువైన రక్తముతో మనలను కొనిన ప్రభువు ద్వారా మనలను జయించినవారిగాను, మరియు అంతకంటే అధికముగా గొప్ప ఆశీర్వాదము పొందుకొనువారిగా చేయును. **R2522:2 (Hymn 91)**

## <u>ఫిబ్రవరి -26</u>

**"అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును." (మత్తయి 7:7)**

దేవుడు తన ఆశీర్వాదమును అనుగ్రహించు మునుపు మనము అడుగవలెనని ఎందుకు కోరుకొనుచున్నాడు? నిశ్చయముగా ఒక తెలివైన ఉద్దేశము లేదా కారణముండునని మనము తెలుసుకొనగలము! ఆయన మన అవసరతలను మనము గుర్తించాలని కోరుచున్నాడు, వాటిని అడిగి, వెదకి పొందుకొనే ప్రత్యేక సౌకర్యములను మనము ప్రశంసించాలని కోరుకొనుచున్నాడు మరియు వాటి జవాబు కొరకు మనము ఎదురు చూడాలని ఆయన కోరుచున్నాడు, ఈ అనుభవములన్నింటిలో ఆయన మనలను నూతన సృష్టియగు తన కుమారులనుగా అభివృద్ధి చేయును. కావున, ఆయన కృపల కొరకు సిద్ధపడుట యందును, గుణలక్షణముల యందును మనము అభివృద్ధి చెందునట్లు ఆయన మనకిచ్చుటకు ఎంతగానో కోరుకొనుచున్న ఆశ్చర్యకరమైన ప్రత్యేక హక్కులు, లేదా సౌకర్యములు, కృపలు మరియు ఆశీర్వాదములు మనకు అత్యధికముగా బయలుపరచబడాలంటే మరియు దేవుని యొక్క కృపా ఐశ్వర్యమును మనము కనుగొనాలంటే మనము వాటిని అడగవలెను, వెదకవలెను మరియు తట్టవలెను. **R3807:4 (Hymn 85)**

## ఫిబ్రవరి -27

**"విశ్వాసమను డాలు పట్టుకొనుడిబీ దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు." (ఎఫెసీ. 6:16)**

బాహ్య పురుషుడు నశించుచున్నప్పటికీ నూతన సృష్టి (అంతరంగ పురుషుడు) అభివృద్ధి చెందగలదు. పరిసయ్యులు, ప్రధాన యాజకులను పురికొల్పి తద్వారా మన ప్రభువైన యేసుక్రీస్తు మరణమగునట్లు చేయుటలో సాతాను విజయము సాధించాడు, అయితే దాని ద్వారానే మన ప్రభువు మహిమలోనికి ప్రవేశించెను. తండ్రి తాను మన ప్రభువైన యేసుతో జరిపిన వ్యవహారములన్నిటి యందు, ఆయన మనతో కూడా అదేవిధముగా వ్యవహరించును అనుటకు ఒక నిదర్శన మిచ్చియున్నాడు. కావున సాతాను మనపై విజయము సాధించుచున్నట్లుగా కనిపించుచున్నను ఈ "చులకని శ్రమలు" మనకు బోధించబడిన ప్రకారము, "మన కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమా భారమును కలుగజేయుచున్నది" అని మనకు తెలుసు. **(2 కొరింథీ 4:17)** సాతానును ఎదిరించుటకు మనకు శక్తి లేదని మనకు తెలుసు. ప్రభువు తప్ప వేరెవ్వరు కూడా సాతానును ఎదిరించలేరు. అయితే మన ప్రభువు సాతాను మరియు అతని దూతలందరి కంటే గొప్పవాడు. మనము విశ్వాస కంటితో అదృశ్యమైనవాటిని కూడా చూస్తూ ముందుచూపు కలిగియున్నాము. కావున మనము దృఢమైన, కదిలింపబడని, పూర్తి విశ్వాసము కలిగినవారగునట్లు చేసి తద్వారా తండ్రి మనకు కలుగునట్లు అనుమతించు శోధనలు ఎటువంటివైనను వాటిని ఎదుర్కొనుటకు మనలను శక్తిమంతులనుగా చేయును. **R5184:6 (Hymn 136)**

## ఫిబ్రవరి -28

**"మీరు లోకమునకు ఉప్పయియున్నారు.. మీరు లోకమునకు వెలుగైయున్నారు." (మత్తయి 5:13,14)**

క్రీస్తు శరీరమందు జయించు సభ్యులుగా నుండువారందరు త్వరలో మార్పుపొంది, మహిమపరచబడి, తెరకు అటువైపు వెళ్లుదురు మరియు తెరకు

అటువైపు సంఘము పూర్తియగును, తెరకు ఇటువైపు సభ్యులెవ్వరును ఉండరు. వెలుగు వెళ్లిపోవును మరియు మునుపు ఎన్నడులేని విధముగా చీకటి పూర్తిగా కమ్మును, ఉప్పు తీయబడును మరియు నాశనము త్వరగా కలుగును, ఫలితముగా గొప్ప శ్రమలకాలము వచ్చును మరియు లోకారంభాము నుండి అటువంటి శ్రమ ఇంతవరకును కలిగియుండలేదు. ఇట్లుండగా మనుష్యులు లక్ష్యపెట్టినను లక్ష్యపెట్టకపోయినను మనము మన వెలుగును ప్రకాశింపజేయాలి. తద్వారా తండ్రిని మహిమపరచాలి. ప్రస్తుతమందు తక్కువైన స్థితిలోనున్న సంఘము ద్వారా ప్రపంచమునకు బోధించి, బుద్ధి కలిగించుట దేవుని యొక్క ఉద్దేశముకాదని మనము స్పష్టముగా తెలుసుకొనియున్నప్పటికీ, మనుష్యులు వినినను, వినకపోయినను సత్యము మరియు నీతికొరకు మనము ఉప్పువలె సారము కలిగియుండునట్లుగా అభ్యసించవలెను. వీటివలన ప్రస్తుతము కలుగు శోధనల ద్వారా మహిమపరచబడిన క్రీస్తు శరీరమందు సభ్యులుగా నుండుటకు మనము యోగ్యులమా కాదా అని పరీక్షించబడి, నిరూపించబడుదుము. త్వరలో సంఘము తండ్రి యొక్క మహిమయందు సూర్యుడగు యేసుక్రీస్తువలె ప్రకాశించి, లోకమంతటిని వెలిగించును, ఏవిధముగానంటే, ప్రస్తుత కాలమందు మనము కలిగి ప్రకాశింపజేయుచున్న చిన్న వెలుగులతో ప్రపంచమంతయు బోధింపబడును. **R3737:1 (Hymn 320)**

## మార్చి - 1

**"నీతిమంతుల మరణమువంటి మరణము నాకు లభించును గాక. నా అంత్యదశ వారి అంతమువంటిదగును గాక అనెను." (సంఖ్యా. 23:10)**

మన ప్రభువైన యేసు నీతిమంతుడు గనుక, మనము మరణము గూర్చి తలంచినప్పుడెల్ల ఆయనను గూర్చియు, ఆయన మరణమును గూర్చియు యోచించవలెను. ఆయన మన కొరకు తన జివితాన్ని అర్పించినట్లు మనము కుడా సహోదరుల నిమిత్తము మన ప్రాణము పెట్ట బద్ధులమైయున్నామని గుర్తు చేసుకోవాలి. ఆయన భూసంబంధమైన ఆసక్తులను, ప్రయోజనాలను, ప్రత్యేక హక్కులను మరియు సంతోషమును త్యాగము చేసెను, తద్వారా దైవీక ప్రణాళికకు అనుగుణంగా దేవుని చిత్తానుసారమైన త్యాగబలితో కూడిన మరణమును పొందెను. కావున మనము కూడా అదేవిధముగా "ఆయనతో మరణించుటకు" నిబంధన చేసుకొనియున్నామని గుర్తు చేసుకుందాము. ఎందుకనగా మనము ఆయనతో మరణించినట్లయితే ఆయనతో కూడా జీవించెదము, మనము ఆయనతోపాటు శ్రమను సహించినట్లైతే ఆయనతో కూడా ఏలుదము. మనము మహిమ, ఘనత మరియు అమరత్వముకొరకైన ఆయన యొక్క పునరుత్థానము నందు ఆయనతో భాగస్వామ్యము కలిగియుందుమను మన నిరీక్షణ అనునది ఆయన యొక్క మరణములో ఆయనతో భాగస్వామ్యము కలిగియుండుట యందు మనము కలిగియున్న విశ్వాసముపైనే అనగా ప్రస్తుత కాలములో శ్రమల యందు ఆయనతో పాలుపొందుటపై ఆధారపడియున్నది. మనము నిలబడి ఉండగా మన ముందు పిస్గా కొండ **(ద్వితీ. 3:27)** దారి అవకాశమున్నప్పుడు, లోపలి మనిషి యందు బలపరచబడియుండగా, మరణమైనను లేదా దాని సంబంధిత శ్రమలైనను మనలను ఎందుకు నిరోధిస్తాయి? నిరోధించవు కానీ, ఈ విషయాలన్నిటి యందు మన శిరస్సును విమోచకుడునైన యేసు ప్రభువు ద్వారా మనము సంతొషించెదము మరియు విజయము పొందెదము. **R4055:5 (Hymn 325)**

## మార్చి - 2

**"జీవాహారము నేనే; నాయొద్దకు వచ్చువాడు ఏమాత్రమును ఆకలిగొనడు..."**

**(యోహాను 6:35)**

మన ప్రభువు నందు, ఆయన యొక్క యోగ్యతలో మరియు ఆయన మన కొరకు చేసిన గొప్ప ఏర్పాట్లలో అనుదినము ఎడతెగక అధికముగా పాలుపొందుట ద్వారా మాత్రమే మనము ఆయన యందు బలపడగలము మరియు విశ్వాసముతో మన ప్రయాణమును కొనసాగించి ఆత్మీయ కనాను లోనికి ప్రవేశించగలము. ప్రతీ ఇశ్రాయేలీయుడు తన కొరకు తాను మన్నాను సేకరించవలసియుండినట్లుగా ప్రతీ క్రైస్తవుడు కూడా సత్యమును సేకరించి వినియోగించవలెను. ఆత్మీయమైన మరియు భూ సంబంధ కార్యములలో మన వంతును మనము తప్పక నెరవేర్చవలెను. ఆత్మ ఫలాలు మనలో నాటబడి, అనవసరమైనవి కత్తిరించబడి, పండించుట ద్వారా అభివృద్ధి చెందును గానీ ఇటువంటి సిద్ధపాటు లేకుండా పరిశుద్ధాత్మ యొక్క కృపలు మనలో పరిపూర్ణముగా అభివృద్ధి చెందాలని ఎదురుచూడకూడదు. **"కళాశాల వద్ద ఒక గదిలో బసచేసినంత మాత్రాన పండితుడు కాలేడు, లేదా సంఘములో ఒక ప్రత్యేకించిన కుర్చీలో కూర్చున్నంత మాత్రాన క్రైస్తవుడు కాలేడు"** అని ఎవరో ఒకరు బాగుగా చెప్పియున్నారు. ప్రభువు నందు మరియు ఆయన బలమైన శక్తి నందు బలపడుటకు మనము ప్రతీ దినము ఆయనను (సత్యమును) భుజించవలెను. ఆయన యొక్క త్యాగబలి ద్వారా మనకు లభించిన యోగ్యతలను చక్కగా వినియోగించి అభినందించవలెను. **R5279:4 (Hymn 189)**

## <u>మార్చి - 3</u>

**"చిన్న మందా భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది." (లూకా 12:32)**

క్రీస్తుని వెంబడించువారిగా మన ప్రధాన లక్ష్యమేమనగా దేవుని రాజ్యమందు మన ప్రియమైన విమోచకుడితో పాలుపొందుటకు గట్టిగా ప్రయత్నించడమే, అనగా మెస్సీయా గారి రాజ్యములో క్రీస్తుకు వధువుగా పాలుపొందుటయే. క్రీస్తుకు వధువగువారు మానవజాతి యంతటిని లేవనెత్తి ఆశీర్వదించుటకు ఆయన యొక్క మహిమగల సింహాసనము నందు ఆయనతోపాటు కూర్చుందురు. ఎవరైతే యేసుక్రీస్తును అనుసరించుదురో వారు

జ్ఞానముగా నడుచుకొందురు మరియు వారి యొక్క భూసంబంధమైన కార్యములను దేవుడే చూచుకొనును మరియు వారికి ఉన్నత సంక్షేమము కలుగజేయుటకు ఆయన సిద్ధముగా నున్నాడని మన గురువు మనకు హామి ఇచ్చియున్నాడు. కావున ఆలాగు చేయుట ద్వారా, తన మాటలలో తనను విశ్వాసించువారికి వాగ్దానము చేసిన సమాధానము, సంతోషము మరియు విశ్రాంతితో ప్రభువు నందు  కిరీటము ధరింపజేయబడుదుము. **R4567:5 (Hymn 8)**

## <u>మార్చి - 4</u>

**"ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను." (మత్తయి 28:20)**

ఈ వాక్యము విలువైన భావనను కలిగియుంది. ప్రభువు తన ప్రతినిధులతో వారి యొక్క ప్రేమతో కూడిన శ్రమలయందు, స్వీయ-త్యాగమందు సువార్త యుగమంతటను వారికి తోడైయున్నాడు, వారి ప్రయత్నములను గమనిస్తూ,  వారికి సహాయము చేయుచూ ప్రోత్సాహపరస్తూ, వారికి తోడ్పాటు నందిస్తున్నాడు. అంతేకాక ఎవరు వారి జీవితములో ఆయన సేవను ప్రత్యేకమైనదిగా ఎంచుచున్నారో, అనగా ఇతరులకు దేవుని కృపను కనబరచునట్లు తగినవేళ ఆహారము, నీరు (సత్యము)ను అందిస్తూ దేవుని ప్రజలను పోషిస్తున్నారో వారికి దేవుడు ఎంతో నిశ్చయముగా నీళ్లను సత్యమునిచ్చి ఊత్తేజపరచుచున్నాడు. ఇది గతంలో తన శిష్యుల విషయమందు నిజమైన యెడల, యుగమంతయును ప్రత్యేకముగా ప్రస్తుతకాలమందు యుగసమాప్తి యందు మన ప్రభువు యొక్క రెండవ రాకడయందు జరుగుచున్న కోతకాలమందు ఈ వాక్యము ఎంత నిజమైయున్నదో మనము గ్రహించగలము. మనలను కనికరించుట యందు, సహకరించుట యందు, తోడ్పాటు నందించుట యందు, మనకు కృప చూపుటయందును ఆయన మనకు తోడైయున్నాడు. మన అనుభవములన్నిటిని మనకు లాభకరమైనదిగా మలచుటకు మరియు చీకటిలో నుండి మనలను తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచిన దేవునికి స్తుతులు తెలియజేయునట్లు మనలను సమృద్ధిగా వాడుటకు ఆయన సమర్థుడును మరియు

సిద్ధముగానున్నాడు. **R3166:6 (Hymn 226)**

## మార్చి - 5

**"ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించునుబీ నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు." (యోహాను 15:5)**

దేవుని రాజ్యమును గూర్చిన సందేశమును వినినంత మాత్రాన సరిపోదు, దానిని గూర్చి మంచి హృదయము లేదా మంచి అభిప్రాయములు కలిగియున్నంత మాత్రాన సరిపోదు. మన గురువు చెప్పినట్లుగా వీటితోపాటుగా దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను మనము అర్థం చేసుకొనవలసిన అవసరమున్నది. కాబట్టి పరిశుద్ధ గ్రంథమును అధ్యయనం చేయడం ఎంతో అవసరమని గ్రహించవలెను. కొద్ది సంవత్సరాలగు భూలోక జీవితము యొక్క తయారీ కొరకు చాలా సంవత్సరాల అంకిత భావముతో కూడిన అధ్యయనం చేయడం సరియైనదని, జ్ఞానవంతమైనదని ప్రజ్ఞావంతులు భావిస్తునారు. దేవుని రాజ్యము యొక్క ఆశీర్వాదములు మరియు నిత్య జీవమునకు మనము తయారగుటకు, ఎంత అధ్యయనం చేసినట్లైతే సరియైనదిగా యుండును? రాజ్యముకై మన స్వభావమును అభివృద్ధి చేసుకొనుట యందు మన సమయమును మరియు ప్రయత్నములను తెలివిగా వినియోగించాలి. కోత యందు ముప్పదంతలు, అరువదంతలు మరియు నూరంతలుగా ఫలించుట ఈ ఉపమానములో మన ఉత్సాహము యొక్క క్రమమును, తీవ్రతను తెలియజేయుచున్నది. రాజ్యమందు మన బహుమతులు కూడా అదే నిష్పత్తిలో ఉండును. **"మహిమనుబట్టి యొక నక్షత్రమునకు మరియొక నక్షత్రమునకు భేదము కలదు గదా. మృతుల పునరుత్థానమును ఆలాగే"** యుండును. **(1 కొరింథీ 15:41,42)** దేవుని రాజ్యములో మహిమ యందు వివిధ క్రమములు వ్యక్తమగును, బహుగా ఫలించని ఎవరును కూడా తండ్రిచేత అంగీకరించబడరు. తగిన ఫలములివ్వకపోయినట్లైతే "బాగా పని చేసావు" లేదా (భళా! మంచి దాసుడా) అని ఎన్నటికి పిలువబడము. **R4635:5 (Hymn 49)**

## మార్చి - 6

**"నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు." (1 యోహాను 2:1)**

ఎందుకు మనకొక ఉత్తరవాది అవసరం? ఎందుకంటే మనము నూతన సృష్టిగా నుండగా శిక్షావిధి నుండి విడిపింపబడి, తండ్రితో పూర్తి సంబంధము కలిగియున్నందున మనము కనికరింపబడి ప్రతీసారి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు పరలోక కృపాసనమునొద్దకు తండ్రియొద్దకు వెళ్లగలిగినను **(హెబ్రీ 4:16)**, మనము నూతన సృష్టియైనప్పటికి మన యొక్క నూతనమగు ఆత్మీయ శరీరములు కలిగినవారము కాము, మొదటి పునరుత్థానము నందు మాత్రమే దానిని పొందుకొనగలము, అంత వరకు ఆత్మీయ శరీరమును పొందుకోలేము. ఇట్లుండగా దైవీక ఏర్పాటు ప్రకారము అపరిపూర్ణమైనదని దేవుడును మనమును సమ్మతించుచున్న మన భూ సంబంధమైన శరీరములనే మనము తప్పక వినియోగించవలెను. ఈ మన శరీరముల ద్వారా మాత్రమే మనము క్రియ చేయగలము, ఇట్లుండగా మనము చేయగోరువాటిని మనము చేయలేకపోతున్నాము, ఎందుకంటే మన శరీరమందు పరిపూర్ణత నివసింపదు. **(రోమా 7:18,19)** కానీ, మాంసము యొక్క అజ్ఞానము లేదా బలహీనతల ద్వారా మనము తప్పు చేసినయెడల దేవుడు మన కొరకు ఉత్తరవాదిని (యేసు క్రీస్తును) ఏర్పాటు చేసియున్నాడు, అతని (ఉత్తరవాది యొక్క) విమోచన క్రయధనము యొక్క పుణ్యము మనకు అన్వయించబడెను, అనగా మన అనాలోచితముగా చేసిన అపరాధములు కొట్టివేయబడి తద్వారా తండ్రి దృష్టియందు ఎటువంటి మచ్చలు లేదా ముడతలు లేనివారముగా నుండునట్లు యేసు ప్రభు గారి త్యాగబలి మన కొరకు అగపడును ( అనగా ఆయన యొక్క పుణ్యమును ఉపమానముగా అన్వయించుట). **R4516:6 (Hymn 141)**

## మార్చి - 7

**"విశ్వాసమునుబట్టి...యెరికో గోడలు కూలెను." (హెబ్రీ 11:30)**

**"నన్ను బలపరచు క్రీస్తునందే నేను సమస్తమును చేయగలను." (ఫిలిప్పీ 4:13)**. విశ్వాసము ముఖ్యమైనది, అయితే మనము యొర్దానును దాటి

యుండవలెను, మనము నీతిమంతులుగా తీర్పు తీర్చబడి యుండవలెను, దృష్టాంతముగా చెప్పబడినట్లు పస్కాలో పాలుపొంది యుండవలెను, మన యెరికో మీద పొందబోవు విజయమును గూర్చిన వాగ్దానమును ప్రభువు నుండి పొందుకొను మునుపే లేదా మనకు యెరికోపై విజయమునకు తెచ్చెడు విశ్వాసమును అభ్యాసము చేయు మునుపే మనము పరిశుద్ధపరచబడియుండాలి. యేసు ప్రభువుని స్వీకరించుటకు ముందు మనము పరిశుద్ధపరచబడియుండాలి. మనకు సూచకమైన విశ్వాస క్రియలో ఒక నగరం యొక్క బలమైన గోడలు పతనమైనప్పుడు, ఇప్పుడు నిజ విశ్వాసము యొక్క విలువ ఎంత గొప్పగా ఉండాలి. ఇది ప్రపంచాన్ని మరియు మన విశ్వాసమును సైతం అధిగమించే విజయం, అయితే యేసు ప్రభువు పై నమ్మకమును మరియు ఆయనకు ప్రియమైన కార్యములను చేస్తునంతవరకు మాత్రమే మనము జయించే విశ్వాసము అభ్యాసముచేయగలము. **R3088:4 (Hymn 174)**

## <u>మార్చి - 8</u>

**"..., నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము." (యెహోషువ 11:6)**

ధైర్యము ఎల్లప్పుడూ ప్రశంసించదగినది, కానీ శారీరక ధైర్యం కంటే మనో ధైర్యం ఎంతో ఉన్నతమైనది. ప్రభువు ప్రజలకు ఈ మనో ధైర్యం చాలా అవసరమైయున్నది, ఇది లేకుండా వారు ఏమియు చేయలేరు. ఈ ధైర్యమును ప్రశంసించుటకు మరియు అభివృద్ధి చేసుకొనుటకు విఫలులగుట చేతనే వారు క్రీస్తుని అనుసరించు మార్గములో అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది. ప్రభువు సత్యము కొరకు నిలబడుటకు ఉన్నతమైన మరియు నిజమైన ధైర్యము అధికముగా కావలెను. వీటిని ఆయన ప్రజలు అపార్థం చేసుకున్నప్పుడు మరియు వ్యతిరేకించినప్పుడు, గొప్ప విరోధియగు సాతాను ప్రపంచవ్యాప్తంగా తన ప్రభావముతో ఈ వెలుగును చీకటిగా ముద్రవేయునప్పుడు, మరియు దానికి విరోధముగా ముట్టడించునప్పుడు వెలుగు కొరకు నిలబడుటకు నిజమైన ధైర్యము కావలెను. చీకటి పక్షాననున్న సంపద, సంస్కృతి, పలుకుబడి మరియు చర్చీల యొక్క ఆచారములను సాత్వికముతో, విడువకుండా వాటిని ఖండించుటకు నిజమైన ధైర్యం అవసరం. **R4062:1 (Hymn 261)**

## మార్చి - 9

**"మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది..." (రోమీ 5:5)**

మనము గొప్ప, అద్భుతమైన కార్యములు చేస్తునందువలన దేవుడు మనలను ప్రేమించుట లేదు. మనము దేవునికి సమర్పణ చేసుకొనినందువలన, బలిఅర్పణతో కూడిన నిబంధనలోనికి మనము ప్రవేశించినందువలన, ఆయనలో మనము క్రొత్తగా జన్మించియున్నాము. అలా ఆయనలో జన్మించినప్పటి నుండే దేవుడు మనలను ప్రత్యేకముగా ప్రేమించుచున్నాడు. ఎవరల్లా దేవుని ఆత్మలో ముద్రింపబడుటకు మరియు ఆయన పిల్లలుగా ఉండుటకు కోరుకుందురో వారియందు తండ్రియైన దేవుడు ఆనందిస్తున్నాడు. కావున దేవుడు క్రీస్తులోని చంటిబిడ్డలవలె మనలను ప్రేమించుటకు మొదలుపెట్టెను, మనము క్రీస్తులో బలపడేకొద్దీ ఆయన మనలను ప్రేమిస్తున్నాడు, అంతం వరకును ఆయన మనల్ని ప్రేమిస్తునే ఉండును. మన ప్రయాణమంతటను దేవుని ప్రేమలో మనలను కాచుకొనవలెను. మనము శిశువులుగా నున్నందున దేవుని ప్రేమలో మనలను కాచుకొనుట అవసరము. మనము కొంచెం పిల్లలుగా ఎదిగినను దేవుని ప్రేమలో మనలను కాచుకొనుట అవసరం మరియు మనము క్రీస్తులో బాగా అభివృద్ధిచెందినప్పటికిని దేవుని ప్రేమలో మనలను మనం కాచుకొనుట అవసరము. దీనిని మనం ఎలా చేయగలము? దేవుని ఆజ్ఞలను పాటించుట ద్వారా దీనిని చేయగలము. ఈవిధముగా క్రీస్తునందు దేవుని యొక్క పరిపూర్ణ చిత్తమునకు మన శరీరమును లోబరచెదము. ఎవరైతే దీనిని చేస్తారో, వారు తాము ఎదుగుచుండుటను కనుగొనెదరు. దినదినము మనము ఎదిగి, పెరిగి, దేవునిపోలికలో అత్యధికముగా మారవలెను, కాబట్టి మనం రోజులు గడిచేకొలదీ దేవునివలె అత్యధికముగా రూపాంతరము చెందుదము. ఈవిధముగా ఆయన ప్రేమయందు మనలను మనం కాచుకొనవలెను. **R5276:2 (Hymn 165)**

## మార్చి - 10

**"చూడుడి; వ్యవసాయకుడు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొని దానికొరకు కనిపెట్టును గదా...; మీరును ఓపిక కలిగియుండుడి,..."**

**(యాకోబు 5:7,8)**

మన పరలోకపు తండ్రి మనలో ఓపిక అను స్వభావమును అభివృద్ధి చేయుటకు కోరుకొనుచున్నాడు మరియు ఆ స్వభావమునకు గొప్ప ఉదాహరణగా తన్నుతానే కనబరచెను. గడిచిన శతాబ్దాలన్నిటను న్యాయమును అమలు చేయడంలో మరియు ఆయన కృపాసమృద్ధి యొక్క లోతైన నమూనాలను రూపొందించడంలో ఆయన యొక్క జ్ఞానమును అర్థం చేసుకొనుటకు విఫలమగుచున్నవారు చేయు నిందలను ఓపికతో సహించుచున్నాడు, వీరు ఆయన యొక్క సత్యమైన గొప్పదైన పరిశుద్ధ స్వభావమును కేవలం చెడుగా మాత్రమే ఆపాదించారు. “నిర్ణీత సమయంలో” ఆయన స్వభావము పూర్తిగా నిరూపించబడుతుందని ఆయనకు తెలుసు, కావున ఆయన ఓపికగా వేచియుండి పనిచేయుచు సహించుచున్నాడు. మన యేసుప్రభువు కూడా వేచియుండి సహించెను. ఆయన మన యొక్క తక్కువైన స్థితికి వచ్చుటయందు గొప్ప అవమానమును భరించాడు. అప్పుడు ఆయన ఒక మనిషిగా తనకు విరోధముగా పాపులు చేసిన కార్యములను సహనంతో భరించాడు మరియు ఆయన రక్షించడానికి వచ్చినవారి నుండియే మరణం వరకు కృతజ్ఞత ఎరుగని హింసలను భరించాడు. అతని తండ్రిలాగే చాలా దూర భవిష్యత్తులో అతని స్వభావమును మరియు తండ్రి స్వభావమును పూర్తిగా “నిర్ణీత సమయమందు” నిరూపించబడి పరలోకమందు భూమియందును ప్రతి జీవికి వ్యక్తపరచబడునని ఆ నిర్ణీత సమయాన్ని పరిగణలోకి తీసుకొని అతను ఉత్సాహంగా ఉన్నాడు. ఇంకా మన ఆశీర్వదించబడిన యేసు ప్రభు మరియు పూజ్యమైన పరలోకపు తండ్రి తాము చేయు పనిని ముగించుటకు గొప్ప ఓపికతో వేచియున్నారు. కావున ఇదే మనోవైఖరితో మనము వేచియుండాలి, ఎందుకంటే పనివాడు తన ప్రభువు కంటే గొప్పవాడు కాడు, మనము క్రీస్తు మనసును కలిగినట్లైతే, భవిష్యత్తును ఎంచి మనం సంతోషించుదుము, మన సొంత రక్షణ లేదా నిరూపణ మరియు కీర్తిని ఎంచుట ద్వారా మాత్రమే కాకుండా, దేవుని మహిమ, మన యేసుప్రభు యొక్క మహిమ మరియు నిరూపణను ఎంచి, సత్యము, నీతి యొక్క నిత్య విజయమందు మనము సంతోషించుదము. **R3784:1 (Hymn 29)**

## మార్చి - 11

**"సహోదరులారా, మనమును ఇస్సాకువలె వాగ్దానమునుబట్టి పుట్టిన కుమారులమై యున్నాము." (గలతీ. 4:28)**

మన శిరస్సగు క్రీస్తు మరియు ఆయన శరీరములో అవయవములు లేదా సభ్యులుగానున్న మనమును "నవ్వు" లేదా "సంతోషము"గా పిలువబడిన "ఇస్సాకు" యొక్క దృష్టాంతముగా నున్నాము. ఈ ప్రస్తుత కాలమందును కూడా ఇతరుల కంటే మనము అధికమైన సంతోషమును కలిగియున్నవారము కామా? అవును, సర్వసృష్టియు మూలుగుచూ, ప్రసవవేదన పడుటకు కారణమైన శ్రమలు, ఇబ్బందులు, కష్టాలు, దు:ఖము, మనోవ్యథ మరియు నిరుత్సాహముల యందు మనమును పూర్తిగా భాగస్వామ్యులైనప్పటికినీ ఈ సృష్టి కలిగియుండలేనిదానిని అనగా "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము"ను మనము కలిగియున్నాము. ఆ సమాధానము మన హృదయములయందు పరిపాలించుచూ మనలను శ్రమలయందును సంతోషించునట్లుగా చేయుచున్నది. శ్రమలు ఓర్పును పుట్టించుననియు మరియు ఆత్మ ఫలాలన్నింటిని మనలో అభివృద్ధి చేయును, ఇవి మనలో పరిపూర్ణమైనప్పుడు, పరలోకరాజ్యమును గూర్చిన పరిపూర్ణ సంతోషమును, ఆనందమును మనకు కలిగించును. ప్రస్తుత కాలమందు క్రమములో సంతోషమును పేరు మనకు అన్వయించబడినట్లైతే, మన గురువుతో ఆయన రాజ్య మహిమలయందు మనము చేరుకొనినప్పుడు తద్వారా దేవుని యొక్క ఆశీర్వాదము, జ్ఞానముతో భూమియంతయు నింపబడునట్లు చేయుటను గూర్చి మరియు, ప్రస్తుతము బలహీనతతో పాపము, మరణము యొక్క నియంత్రణలో యుండి మూలుగుతూ వేదనపడుచున్న ప్రపంచంలో మానవులందరికి సంతోషము, ఆనందమును కలిగించబోయే ఆ గొప్ప మహిమకరమైన భవిష్యత్తును గూర్చి మనము ఏమి చెప్పుదుము? సమస్త ఆశీర్వాదములు ప్రవహించే ఊటగానున్న దేవుని స్తుతించుడి. **R2861:5 (Hymn 27).**

## మార్చి - 12

**"నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ**

**హృదయములో నున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును...నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము." (ద్వితీ. 8:2)**

దేవుడు తనతో నిబంధన చేసికొనిన తనవారికి శ్రమలు కలుగునట్లు ఎందుకు అనుమతించుచున్నాడు? ఒక ఖచ్చితమైన కారణం వుంది. నీ దేవుడైన యెహోవా మిమ్మును నిరూపించును, మిమ్మును పరీక్షించును. ఎందుకు? ఆయన ఏమి నిరూపించుచున్నాడు? ఆయన యొక్క విశ్వాసము గల బిడ్డలని మనలను చెప్పుచున్నాము, మనకు కలిగినదంతయు ఆయన కొరకు త్యాగము చేయుచున్నట్లుగా చెప్పుచున్నాము. అయితే ప్రస్తుతము **"మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణహృదయముతోను మీ పూర్ణాత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు." (ద్వితి. 13:3)** మీరు ఎంత సహించుదురు? ఎంత ఓపికగా సహించుదురు? మీరు ఏ స్థాయి వరకు సహించుదురు. ఎవరైతే అధికముగా సహించుదురో, అధిక ఓపిక గలిగి సహించుదురో వారే ఉత్తమ స్వభావము కలిగినవారిగా రుజువు పరచుకొనుచున్నారు. ఎవరైతే ఉత్తమ స్వభావమును ప్రదర్శించుదురో వారు దేవుని రాజ్యమందు ఉన్నతమైన స్థానములను కలిగియుందురు. ప్రతీ ఒక్కరును తాము కలిగిన విశ్వాసమును బట్టియే రాజ్యమందు స్థానములను పొందుదురు. అయితే మహిమ యందు ఒక నక్షత్రమునకు మరియొక నక్షత్రమునకును భేదము కలిగియున్న ప్రకారమే రాజ్యము నందు వుండును. **(1 కొరింథీ. 15:41)** ఎవరైతే తన సొంత స్వభావమునకు విరోధముగా గొప్ప పోరాటము పోరాడుదురో మరియు తమ హృదయము యొక్క ప్రేమను, ఉత్సాహమును అధికముగా ప్రదర్శించురో, ఇటువంటివారే ఉన్నత స్థానమును కలిగియుందురు. **R5395:6 (Hymn 331)**

## మార్చి - 13

**"సాతాను మనలను మోసపరచకుండునట్లు.. సాతాను తంత్రములను మనము ఎరుగనివారము కాము." (2 కొరింథీ. 2:11)**

సంఘము యొక్క విరోధియగు సాతాను బలవంతుడును, సింహమువలె అప్రమత్తంగా మేలుకొనియున్నాడు. అపొస్తలుడైన పౌలు తెలియజేసినవిధముగా, సాతాను మనకు విరోధముగా క్రియచేయుటకు ప్రతీ అవకాశమును వినియోగించుకొనుటకు వెతుకుచున్నాడు. సాతాను మనలను మ్రింగుటకు వెదుకుచూ కాచుకొనియున్నాడు, తాను అప్రమత్తముగా యున్నను, మనలను సమీపించునప్పుడు గర్జనతో రాడు, కానీ మనకే తెలియకుండ దొంగతనముగా మనం ఎదురుచూడని స్థలములో ఎదురుచూడని సమయములో మనలను మ్రింగుటకు మనలను జయించి మన ఆత్మీయ జీవితమును నలగగొట్టుటకు మరియు ప్రత్యేకముగా దేవుని యందలి మన విశ్వాసమును నాశము చేయుటకు మనపైకి వచ్చును. ఎవరైతే ఈ సింహము యొక్క అడుగు చప్పుళ్లను కనిపెట్టునట్లుగా వారి చెవులకు శిక్షణ పొందియున్నారో, వారు సాతాను స్వరమును విందురు, అదేవిధముగా సాతాను అలవాట్లను గురించి తెలియనివారు, అపవాది చేయు చిన్నదైన శబ్ధమును కూడా వినరు, అయితే ప్రభువు మన చెవులను తెరచియున్నందున ప్రభువు చిత్తమునకై సమర్పణ మరియు నిబంధన యను అంజనము (కంటికి వేసే మందు)తో మన కన్నులను అభిషేకించియున్నందున, మనమైతే మన శత్రువు మనలను సమీపించుటను వెంటనే గ్రహించి మరియు వానిని ఎదిరించుటకు తెలుసుకొనియున్నాము. మనము దేవుని మాటలు అందించుచున్న సర్వాంగకవచమును ధరించుకొని ఆత్మ ఖడ్గమును చేతపట్టుకొని దేవుని యొక్క బలమునందు నిలిచియుందము. **R5183:6 (Hymn 183)**

## <u>మార్చి - 14</u>

**"యెహోవా తట్టు మీ హృదయములను త్రిప్పి ఆయనను సేవించుడి." (1 సమూయేలు 7:3)**

రాబోవు రాజ్యమును గూర్చి ప్రకటించువారిగా ప్రత్యేక అధికారము పొందియున్న ప్రియమైన సహోదర సహోదరీమణులారా! బాప్తిస్మమిచ్చు యోహాను వలె పట్టుదల, ఉత్సుకత, ఆసక్తి కలిగియుందము, ఆయన చేసినవిధముగా లోకము యొక్క ఆచారములు, మర్యాదలకు తక్కువ

ముఖ్యత్వమిచ్చి మరియు పరలోకపు పెండ్లి కుమారునికి స్తుతులను ప్రదర్శించుటకు, అందరికి ఆయనను ప్రకటించి, ఆయన యొక్క కృప, ఆశీర్వాదములు, నియమనిబంధనలను అందరును తెలుసుకొనునట్లును సువార్త యుగమునందలి ఈ కోతకాలమందు ప్రస్తుతము ఆయన యొక్క ప్రసన్నతను గూర్చిన సాక్ష్యము భరించునట్లు దండోరా వేయవలెను, అనగా ఆయన చేట ఆయన చేతిలోనున్నది, ఆయన ధాన్యము నూర్చెడు కళ్లమును బాగా శుద్ధిచేసి పొట్టును తీసి పారవేసి తన రాజ్యమను కొట్టులోనికి గోధుమలను సమకూర్చును, నామమాత్రపు క్రైస్తవ ప్రపంచములంతయు చాలా మొత్తంలో త్వరలో గొప్ప శ్రమలకాలమందు ప్రవేశించుదురు అని మనము ప్రకటించవలెను. ఈ దేవుని సేవయందు నమ్మకముగా నుండినట్టైతే, దృష్టాంతముగా చూపబడిన విధముగా ఏలీయా వలె, తెరకు అవతల నుండు అభిషేకించబడిన క్రీస్తు శరీరము నందలి సభ్యులుగా నుండునట్లు మనము అంగీకరించబడ్డామను నిశ్చయతను తెరకు ఇవతల నుండియే పొందగలము, కావున ప్రస్తుత కాలమందు శ్రమలయందు పాలుపొందుదము, తద్వారా భవిష్యత్తులో కలుగు మహిమా ఘనతల యందు పాలుపొందుదుము. **R3713:4 (Hymn 255)**

## మార్చి - 15

**"జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే." (మత్తయి 7:14)**

ఇది చాలా ఇరుకైన మార్గము కాదా? అవును, ఇది చాలా ఇరుకైనది, అయితే ప్రభువు యొక్క ప్రణాళికను మాత్రము అంగీకరించి, ఇతర ప్రణాళికలను, ప్రాజెక్టులను మరియు వాదములన్నింటిని విడిచిపెట్టి, ప్రభువు సేవకు తమ్మునుతాము పూర్తిగా అంకితం చేయుటకును మరియు తద్వారా కలుగు ఏ నిందనైనను సహించుటకు కోరుకొనుచూ సిద్ధముగానున్నవారికి ఈ మార్గము చాలినంత విశాలమైనది. దైవీక స్వభావమును నిరూపించడానికి మరియు దేవుని నీతిగల మార్గములను తెలుపుటకు మీరు రోజురోజుకు గట్టిగా ప్రయత్నిస్తున్నారా? మీరు సత్యమును చక్కగా పూర్తిగా తెలుసుకొనుటకు శ్రద్ధగా అధ్యయనం చేస్తున్నారా? అట్లైతే, మీరు నిజముగానే మీ చుట్టూ మీ ప్రభావమునందు ఉన్న

మనుష్యులందరును తెలుసుకొనగల మరియు చదవగల ఒక సజీవ ఉపదేశంగా నుండాలి. మీరు నిజముగానే సిగ్గుపడనక్కరలేని ఒక పనివానిగా నున్నారా? నిజముగానే ప్రభువునకు తమ్మును సమర్పించుకొని, ఆయనతో –

సమస్తమును మీ కొరకు మాత్రమే, నేను ఎల్లప్పుడును మీ కొరకు ఉండాలని కోరుకుంటున్నాను – నన్ను తీసుకొనుము అని నిజాయితీ చెప్పగలిగినవారిలో మీరు ఉన్నారా?

అలాగైతే, "నేను ఈ ఒక విషయమును చేయుచున్నాను మరియు ఆ ఒక్క పనియగు దేవుని స్తుతులను ప్రదర్శించుటకు మరియు ఇతరులు ఆయన యొక్క ఆశ్చర్యకరమైన వెలుగులోనికి వచ్చుటకు సహాయము చేయుటకు మిగిలినవాటన్నింటిని ఈ ఒక్క విషయం కొరకై లోబరచుదును, ఈ పని కొరకై నా పరలోకపు తండ్రి యొక్క ఒక తెలివైన గృహ నిర్వాహకుడిగా నేను కలిగిన తలాంతులను ఉపయోగించుదును మరియు వృద్ధి చేయుదును" అని చెప్పగలిగేంత సంకుచిత మనస్తత్వం కలిగియుండాలి. **R5045:3 (Hymn 277)**

## మార్చి – 16

**"మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది." (కొలస్స. 3:3)**

"ప్రతిష్ఠించబడిన హృదయమునందు విశ్వాసము కలిగి ప్రభువును అనుసరించు చోట త్వరలో లేదా తరువాతయైనను అనేక విషయములు తప్పక అనుసరించబడును" అని ఎవరో యొక క్రైస్తవ రచయిత బాగుగా చెప్పియున్నాడు. అనేక విషయములనగా క్రిందివన్నియు. సాత్వికము మరియు శాంతము వంటి ఆత్మీయ గుణములు ప్రతీదిన జీవితములోని గుణములుగా మారును. విధేయత గలిగి దేవుని చిత్తమును అంగీకరించుట యనునది ప్రతీ దినమును ప్రతీ గంటయు అనుసరించు కార్యములుగా మారును మరియు క్రియల ద్వారా ప్రదర్శింపబడును. ఆయన చిత్తమంతటి ప్రకారము చేయుటకును లేదా దాని కొరకు శ్రమపడుటకును దేవుని చేతులయందు అణకువ గలిగి వాటిని చేయుటకు సిద్ధముగా నుందురు. కోపము పుట్టించునప్పుడు సాధుత్వమును మరియు శ్రమ,

అల్లరుల మధ్య నెమ్మదిని ప్రదర్శించుదురు. అవమానించి నిందించు సమయమునందును నెమ్మది(ఉదాసీనత) గలిగి యుందురు (సంఘర్షణకు ఇక్కడ చోటు లేదు). వారు చింతించుటయు కలత చెందుటయు ఉండదు. భయము, వ్యాకులము మరియు పై పేర్కొన్న వాటన్నిటి నుండియు విమోచించబడినవారై దేనికిని చింతించరు, భయపడరు. దేవుని యందు క్రీస్తుతో కూడ దాచబడినటువంటి అంతర్గతమైన జీవము సహజముగా బాహ్యముగా అభివృద్ధి చెందుట ద్వారా ఇటువంటి ఇతరమైన చాలా ఆత్మ ఫలాలు మారని స్వభావముగా నిర్మించబడును. **R5913:1 (Hymn 294)**

## మార్చి - 17

**"చెడ్డదాని నసహ్యించుకొని మంచిదానిని హత్తుకొనియుండుడి." (రోమీ 12:9)**

పవిత్రత మరియు పాపము రెండును ఒకదానికొకటి వ్యతిరేకముగా నున్నందున వీటిని గూర్చిన మన ఆలోచనయు ప్రేమించుట మరియు అసహ్యించుకొనుటయను భావముల ద్వారా తప్పక ప్రదర్శించబడును. నీతి కొరకైన ప్రేమ యందు నెమ్మదిగా ఎదుగుట అనగా పాపమును అసహ్యించుకొనుటయే. కావున మనలో పాపమును, స్వార్థమును, కల్మషమును మరియు ప్రతీ చెడు మార్గమును అసహ్యించుకొను భావమును అభివృద్ధి చేయుదము, తద్వారా మన హృదయములలో అందమైన ఆత్మఫలాలను అభివృద్ధి చేయుట సులభమగును. మన మనస్సుల యందు మాత్రము పాప విషయాలు గతించిపోయెను, సమస్తము నూతనమాయెను. అయితే నిజానికి ఈ మార్పు మనము ఆత్మ స్వరూపులుగ మార్చబడినప్పుడు మనలో పూర్తిగా నెరవేర్చబడును. అదే సమయమున మొదటి పునరుత్థానము నందు మనము యోగ్యులముగా ఎంచబడాలంటే మనసునందలి మన యిష్టమును, మన మనఃపూర్వకమైన కోరికయంతయు ప్రభువు మనము ఏవిధముగా నుండాలనుకుంటున్నాడో అదేవిధముగా నున్నదని మనము రుజువుపరచవలెను. మన హృదయములను, మన తలంపులను ఒక ఖచ్చితమైన అదుపులోనికి తెచ్చి కాచుకొనుట ద్వారానే తప్ప వేరు ఏవిధము చేతను మన బలి ప్రభువునకు శ్రేష్టమైనదిగా నిరూపించబడదు లేదా వేరు ఏవిధమును మనకు సహాయకరమైనదిగా నుండదు.

**R4895:4 (Hymn 312)**

## మార్చి - 18

**"నేను మేల్కొనునప్పుడు నీ స్వరూపదర్శనముతో నా ఆశను తీర్చుకొందును." (కీర్తనలు 17:15)**

మన ప్రభువును శిరస్సునగు క్రీస్తును పోలిన స్వభావమును పొందుట అనునది ఒక జీవితకాల ప్రక్రియ అను భావన లేకుండా ఆయన స్వరూపములుగా మారడం యొక్క ముఖ్యత్వమును ఎవరు ఆలోచించగలరు? ఒక రోజులో లేదా ఒక సంవత్సరములో ఆయన స్వభావములోనికి పూర్తిగా మారలేము, అయితే దీని కొరకై మన జీవితమంతటిని సమర్పించుకొనవలెను. మనము విశ్వాసము కలిగియున్నట్లైతే, దినదినము కృపలో, క్రైస్తవుని యొక్క స్వభావములో ఎదుగుదలను, దాని కొలతను మనము గ్రహించవలెను. మనము సత్యము ఎరుగుదుము లేదా నీతి గలిగి సత్యమును పట్టుకొనియున్నాము అనినంత మాత్రాన సరిపోదు. వినిన సత్యము మన స్వభావములపై దాని యొక్క ఉద్దేశింపబడిన, యుక్తమైన ప్రభావమును కలిగియున్నదా అని మనము తప్పక తెలుసుకొనవలెను. సత్యమును నిజాయితీ గలిగిన మంచి హృదయములతో పొందుకొని యుండినట్లైతే, **"మనము ఎప్పుడును తొట్రిల్లము"** అని అపొస్తలుడైన పేతురు కలిగియున్న హామీని మనమును కలిగియుందము **(2 పేతురు 1:11)**, తగిన సమయందు దేవుని రాజ్యములోనికి మనము తప్పక అంగీకరించ బడుదుము. **R4911:4** **(Hymn 105)**

## మార్చి - 19

**"నేను...రాత్రింబగళ్లు కన్నీళ్లు విడుచుచు ప్రతి మనుష్యునికి మానక బుద్ధి చెప్పితినని మీరు జ్ఞాపకము చేసికొని మెలకువగా ఉండుడి." (అపొ. 20:31)**

ఎఫెసులోనున్న సంఘ పెద్దలనుండి ప్రియమైన అపొస్తలుడైన పౌలు సెలవు పుచ్చుకొనుట యందు ఆ సంఘ పెద్దలు అతడు ప్రయాణమైపోవుటకు ముందు అతనికి వీడ్కోలు చెప్పుటకు మరియు అతని యొక్క చివరి బోధను

పొందుకొనుటకు వచ్చియుండుటను, మనము పోలి నడుచుకొనుటకై అతడు విశ్వాసము కలిగి ఒక విలువైన ఉదాహరణగా నుండుటను జ్ఞాపకము చేయుటను మనము చూస్తున్నాము. అతడు "మీరు...ఇకమీదట నా ముఖము చూడరని నాకిప్పుడు తెలియును, కాబట్టి మీలో ఎవరి నాశనము విషయమైనను నేను దోషినికానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను. **(యెహెజ్కేలు 33:7-9** నందు సూచించబడిన ప్రకారము దాని యొక్క గంభీరమైన ప్రాముఖ్యతను గుర్తెరిగి తన వ్యక్తిగత బాధ్యతను మనస్సులో కలిగియుండి.) దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు అని వారితో చెప్పెను **(అపో. 20:25-27).** పౌలుకు సంబంధించినంత వరకు ఆయన సత్యమును గూర్చి రాజీపడడమనేదే లేదు, యూదులకు లేదా అన్యులకు సత్యమును మరింత ఇంపైనదిగా కనబరచుటకు లేదా సత్యము వలన తప్పనిసరిగా కలుగు హింస, శ్రమలను తప్పించుకొనుటకై మానవ వేదాంతాలను తెచ్చి సత్యమునకు కలపడమనేది చేయలేదు. క్రైస్తవ బోధకుడెవరైతే ఇటువంటి పరిస్థితులలో ఈవిధమైన సాక్ష్యము ఇవ్వగలరో, వారు నిజమైన సిలువ యొక్క సైనికులుగా నుందురు. **R1558:6 (Hymn 34)**

## <u>మార్చి - 20</u>

**"మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడిబీ... మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినైయుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునైయుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు." (2 కొరింథీయులకు 6:18)**

ఇది ఒక గొప్ప వాగ్దానము మరియు మంచి సూచనగా నున్నది. స్వభావపూర్వకముగా అపరిపూర్ణులును మరియు చెడిపోయిన మనము సర్వాధికారియగు మన సృష్టికర్త యొక్క దృష్టికి తేబడడమే కాకుండా, ఆయన యొక్క పిల్లలగుటకు ఆహ్వానించబడుచున్నాము మరియు **"తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును"** అంటూ ఆయన యొక్క తండ్రి ప్రేమను మనకు హామీగా ఇచ్చుచున్నాడు. **(కీర్తన. 103:13)** ఇది ఎంతో ఆశ్చర్యకరముగా నున్నది.

అపొస్తలుడు ఇంకొకచోట యిది కార్యముగింపు కాదు గానీ, ఆరంభము మాత్రమేనని ఈ విషయమును గూర్చి **"మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులముబీ క్రీస్తుతో కూడ మహిమపొందుటకు ఆయనతో శ్రమపడినయెడల క్రీస్తుతోడి వారసులము" (రోమా 8:17)** అని చెప్పుచున్నాడు. **R5739:5 (Hymn 189)**

## మార్చి - 21

**"కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యొర్దానునది దాటి... వెళ్లుడి." (యెహోషువ 1:2)**

మోషే మాదిరిగా యెహోషువ కూడా సాత్వికుడు, వినయబుద్ధి గలవాడని పై వాక్యం సూచిస్తున్నది. యెహోషువ తనకు అవసరమైన అధికారమును తీసుకొనుటకు ప్రయత్నించక, నాయకుని బాధ్యతలను చేపట్టునట్లుగా దేవుడు తామే తనను ప్రోత్సహించాలని కోరుకొనెను. ఇదేవిధముగా దేవుని ప్రజలు సాత్వికముతో అణకువ గలిగియున్నట్లైతే ఎంతో సంతోషకరముగా ఉండును. ఈ క్రమము చొప్పున అందరు తమ హృదయాలను మరియు ఉద్దేశాలను వారికి వారే విమర్శించాలి, ఉదాహరణకు తమలో అత్యాశగల ఆత్మను కనుగొనినప్పుడు వారికిని మరియు వారు ఎవరికి చేయగోరుతున్నారో ఆ దేవుని ప్రజలకును చాలా ప్రమాదకరమైనదని జ్ఞాపకము ఉంచుకొనవలెను. ఎందుకంటే దేవుడు గర్విష్ఠులను, ఇంద్రియ-నిగ్రహము లేనివారిని, డంబముగా మాట్లాడువారిని, అత్యాశగలవారిని అణచును మరియు వినయముగల వారికి తన కృప చూపును. **R4061:1 (Hymn 229)**

## మార్చి - 22

**"ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది..." (యోహాను 1:5)**

ఎవరల్లా తెలివిగా సత్య వెలుగును పొందుకొనుచున్నారో వారందరు దానియందు తప్పక సంతోషించవలెను. వారందులో ఆనందిస్తూనే, ఇతరులపై వెలుగును ప్రకాశింపజేయాలి లేదా వారి వెలుగును గంపతో కప్పివేయుట ద్వారా

మనుష్యుల మధ్య త్వరలో స్థిరపచబడచబోవు దేవుని రాజ్యపు మహిమ యందు యేసుక్రీస్తుతో భాగస్వాములగుటకు పిలువడినవారి నుండి దేవుడు ప్రత్యేకముగా కోరుకొనుచున్న లక్షణాల యందు అక్కరలేక యుండుటను, వాటి విలువను గ్రహించకయుండుటను వారు ధైర్యంలేక యుండుటను ప్రదర్శించుదురు. అందువలన మనుష్యుల ఎదుట మన వెలుగును ప్రకాశింపజేయాల్సిన ముఖ్యత్వమున్నది. అవసరమైతే మన దేవునికి మరియు ఆయన మాటలకు విశ్వాసముగానుండు నిమిత్తము శ్రమపడుటకు మనము కోరుకొనుటయే గాక దానియందు సంతోషించుదుము. దీనిని గూర్చి మన ప్రభువు వాక్యమందు సెలవిచ్చునదేమనగా ఇప్పుడు **"నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడువాడెవడో వాని గూర్చి మనుష్యకుమారుడు... సిగ్గుపడును" (లూకా 9:26, మార్కు 8:38).** ఆయన అట్టి వారిని వధువు సంఘసభ్యులుగా సొంతం చేసుకోడు, తన మహిమగల సింహాసనమునందు ఆయనతోపాటు సహాయకులుగా నుండునట్లు వారిని అంగీకరించడు. **R4967:5 (Hymn 261)**

## మార్చి - 23

**"మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరబరచబడియున్నను, వీటినిగూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను." (2 పేతురు 1:12)**

సత్యమందు స్థిరపరచబడాలంటే **"ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును" (యెషయా 8:20** అను వాక్యప్రకారము) అనగా సత్యమును మనము జాగ్రత్తగా అధ్యయనం చేసి, పూర్తిగా గ్రహించాలని సూచిస్తోంది. తద్వారా మనం దాని యొక్క వాస్తవముతో సమ్మతించబడినట్లైతే, మన విశ్వాసం స్థిరమైనదై, మార్పులేనిదిగా ఉంటుంది. మనము ఎవరిని విశ్వసించుచున్నామో ఎరిగి యున్నాము. దేవుడు మంచివాడని రుచి చూచి తెలిసికొనియున్నాము. ఆయన సహవాసము యొక్క మాధుర్యమందు పాలుపొందియున్నాము. ఆయన యొక్క అద్భుతమైన యుగముల యొక్క దైవీక ప్రణాళికయందు కనుపరచబడిన ఆయన కృప యొక్క సంపూర్ణతను గ్రహించి సంతోషముతో నడిపింపబడునట్లు, ఈ మేరకు మనము సాత్వికము, విశ్వాసము, మరియు దైవత్వమను ఆయన ఆత్మలో

పాలుపొందియున్నాము. ఆ ప్రణాళికలోని వివిధ విశేషాంశములను చూచుటకు మాత్రమేగాక నియమిత సమయాల యందు దాని గొప్ప ఫలితమనగా దివ్యమైన ఆశీర్వాదముల యొక్క సంపూర్ణత పూర్తిగా నెరవేర్చబడుట యందు వివిధ విశేషాంశముల యొక్క ఆవశ్యకతను మరియు యుక్తమైన కారణమును చూడడానికి కూడ మనము అనుమతించబడి యున్నాము. ఇదియే "ప్రస్తుత సత్యమందు స్థిరబరచబడియుండుట". దానితోపాటు లోకము ఇవ్వలేని మరియు మన నుండి తీసివేయలేని సంతోష సమాధనమును కలిగించును. ఇది నిజముగానే గొప్పగా ఆశీర్వదించబడిన ఒక స్థితి. **R3089:3 (Hymn 93)**

## <u>మార్చి - 24</u>

**"నీ దేవుడైన యెహోవా నిన్ను మంచి దేశములో ప్రవేశపెట్టును. అది నీటి వాగులును, లోయలలో నుండియు కొండలలో నుండియు పారు ఊటలును అగాధ జలములును గల దేశము. అది గోధుమలు యవలు ద్రాక్షచెట్లు అంజూరపుచెట్లు దానిమ్మపండ్లును గల దేశము, ఒలీవ నూనెయు తేనెయు గల దేశము. కరవు అనుకొనకుండ నీవు ఆహారము తిను దేశముబీ అందులో నీకు ఏ లోపముండదు....నేడు నేను నీకాజ్ఞాపించు ఆయన ఆజ్ఞలను విధులను కట్టడలను నీవు అనుసరింపక నీ దేవుడైన యెహోవాను మరచుదువేమో జాగ్రత్తపడుడి." (ద్వితీ. 8:7-11)**

ఎటువంటి యొుక ఉపదేశము! విశ్వాసమునకు ఎంత గొప్ప ప్రోత్సాహము! అలాంటి దేవునిని ఎవరుమాత్రము ఆరాధించక మరియు సేవించకయుందురు! ఈ వాక్యమును ఆత్మీయ ఇశ్రాయేలు ఎంతో ఆశ్చర్యకరముగా వారికి అన్వయించగలరు. లోకమను అరణ్య మార్గమున ప్రయాణం చేయుచున్నను అనుదినము దేవుడు మనకు అవసరమైన వాటినన్నింటిని దయచేసి ఎంతో అద్భుతంగా తనతో నిబంధన చేసుకొనిన ప్రజలైన మనలను ఎట్లు నడిపించెను! ఆయన ప్రేమగల కరము అక్రమము నుండి మన పాదములను ఎట్లు కాచి నిర్బంధించెను! లేదా మనము ఎప్పుడైనను కుడి వైపునకైనను ఎడమ వైపునకైనను తిరిగిపోయినప్పుడు, ఆయన ప్రేమ మనలను ఎట్లు తిరిగి వెనుకకు లాగెను! ఆయన మంచి దేశమును, నీటి వాగులు, నీటి

ఊటలు మరియు అగాధ జలములుగల, ఒలీవ నూనెయు తేనెయు గల, మరియు మనము రొట్టెను అనగా పరలోక మన్నాను కొదువలేకుండా సమృద్ధిగా తిను దేశములోనికి మనలను ప్రవేశపెట్ట లేదా? నిజముగానే ఇందులో మనకు ఏదియు కొదువ లేదు. ప్రాచీన ఇశ్రాయేలీయులకు దేవునికి తమ కృతజ్ఞతను, ప్రేమను నిరూపించుటకు కారణములు ఉండినయెడల, ఆత్మీయ ఇశ్రాయేలీయులైన మనము నిరూపించుటకు మనకు దీనికంటెను ఎంత అధికమైన కారణములుండాలి! **R5527:6 (Hymn 181)**

## <u>మార్చి - 25</u>

**"ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికిమాలిన చెట్టు కాని ఫలములు ఫలించును." (మత్తయు 7:17)**

ప్రభువు యొక్క నిజమైన ప్రజలు వారితో సహవాసము కలిగియుండు వారినందరిని ఉత్సాహపరచి మరియు సేదతీర్చునట్లుగా వారి జీవితాలలో అధికముగా ఫలించి ఫలములిచ్చువారిగా నుందురు. మరొక వైపు, కొందరు ముండ్ల చెట్టువలె ఎల్లప్పుడు వాటి విత్తనాలు వెదజల్లుతూ తప్పుడు సిద్ధాంతాలతో, చెడు సందేహములతో, మరియు తప్పులతో సమస్యలను కలిగిస్తూ ఉంటారు. మరి కొందరు ముండ్ల పొదలవలె సేదదీర్చు ఫలముల నిచ్చుటకు బదులుగా, సన్నిహితముగా నుండువారిని ఎడతెగక ఆటంకపరచుచు, నొప్పించుచు, తొందరజేయుచు, కష్టము కలిగించుచు, హాని కలిగించుచు, గాయపరచు చుందురు. చెడు మార్గమునకు కొనిపోవు తప్పుడు బోధకులకు మరియు చిన్న గొర్రెల మందను సేవించుటలో తమ ప్రాణాలను సైతము సంతోషముగా త్యాగం చేయు సేవకులకు మధ్య గల తేడాను గుర్తించడం దేవుని ప్రజలకు కొంచెము కష్టముగా ఉండును. ఒక తరగతివారు ఎడతెగక కీడు చేయువారిగా, బలహీనపరచువారిగా, నాశనము చేయువారిగా ఉన్నారు. మరొక తరగతి వారు సహాయకులుగా, కట్టువారిగా, బలపరచువారిగా, సమాధానపరచువారిగా నున్నారు. **R3747:2 (Hymn 267)**

## మార్చి - 26

**‘‘మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతములవరకును, నాకు సాక్షులైయుందురని ...” (అపొ. 1:8)**

క్రైస్తవత్వపు ఆత్మ ఉగ్రమైన యొకటి, అనగా దేనినైనను ఆక్రమించుకొనునది. నిజమైన విశ్వాసి ముందు సువార్త అత్యధిక స్థాయిలో ఉత్సాహముతో స్ఫూర్తినిచ్చు  యొక ముఖ్యమైన విషయముగాను, ఒక ప్రేరణగాను ఉన్నది. సువార్త మండు జ్వాలగా మారును, అది ఇతరులను ప్రకాశంపజేయు నిజమైన వెలుగుగా నుండవలెను. లేనియెడల ఇది నశించుచు ఆర్పివేయబడును. “ఆత్మను ఆర్పకుడి”, **“పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి. ..ఆయన యందు మీరు ముద్రింపబడియున్నారు.” (1 థెస్స. 5:19, ఎఫెసీ. 4:30)** అనునది నిశ్చయముగా ఒక సరియైన బోధకుని యొక్క ఆత్మకు అదేవిధముగ ఇతర విషయాలకును వర్తించవచ్చును. వినే చెవులును మరియు విని హృదయముతో అంగీకరించి, అభినందించు వారికందరికిని అనుగ్ర హించబడు సువార్త ప్రస్తుతము ప్రత్యేకముగా కృప ద్వారా అనుగ్రహించబడి యున్నది. వేటగాడు వేటాడునట్లుగా దేవుని యొక్క **“రాజరిక యాజక సమూహమును”**, ఆయన “చిన్న మందను”, ఆయనచే “ఎన్నుకోబడినవారును” అగు ఆయన యొక్క ఆభరణములను వెతకి కనుగొనుట మన పనియై యున్నది. ఈ సువార్త సత్య జ్ఞానమును స్పష్టముగా పొందుకొనుటకు సహాయకరముగా మరియు వారిని ప్రకాశింపజేయునదిగా నుండును, తద్వారా వారు రాజ్యమందు వారి విమోచకునితో ఉమ్మడి వారసులగుటకు వారి పిలుపును ఏర్పాటును నిశ్చయపరచుకొనగలరు. **R4359:3 (Hymn 116)**

## మార్చి - 27

**“ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు..నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల...” (యెహోషువ 1:8)**

**“దివారాత్రము ధర్మశాస్త్రగ్రంథమును ధ్యానించు”** అను పై వాక్యమును

నేరుగా ఉన్నదిఉన్నట్లుగా అర్థం చేసుకోరాదు, ఒకవేళ ఆవిధముగా నేరుగా అర్థం చేసుకొనినట్లైతే మనము దివారాత్రములు లేఖనములను గూర్చి ఆలోచించుట తప్ప వేరు ఏ పనియు చేయకూడదు. ఇక్కడ ప్రభువు ఏమి చెప్పుచున్నాడో మనము అర్థము చేసుకొనవలెను. జీవితంలోని ప్రతి వ్యవహారములకు సంబంధించి దేవుడు ఏ ఉద్దేశముతో పై వాక్యమును సెలవిచ్చాడని మనం ఎప్పుడూ మనస్సులో ఉంచుకోవాలి, అనగా మనము దేవుని వారమని, అన్ని విషయములలో ఆయనే మన మార్గదర్శి మరియు నిర్దేశకుడని మనస్సులో ఉంచుకోవాలి. దివారాత్రములు మన జీవితాలకు మరియు ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి చిన్న కార్యమందు దేవుని యొక్క సంకల్పం గౌరవించబడువిధముగా ఉండవలెను. **R4062:4 (Hymn 307)**

## <u>మార్చి - 28</u>

**"నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును." (మత్తయి 16:19)**

ఆ రోజుల్లో పేతురుకు ఇవ్వబడిన అధికారమేమనగా నిషేధించడం మరియు అనుమతించడం అని సూచించుటకు బంధించుట మరియు విప్పుటయను సాధారణమైన మాటల ద్వారా తెలియజేయబడియున్నది. ఒక రచయిత ఇలా ప్రకటించాడు, "రబ్బినిక్ కానన్ చట్టంలో(%=ఖఎఎఱఅఱష ఝుఅశీఅ ాఖష%) బంధించుట మరియు విప్పుటయను పదములు తప్ప మరి ఏ ఇతర పదములు నిరంతరము ఉపయోగములో లేవు, అవి రబ్బినిక్ కార్యాలయపు శాసన మరియు న్యాయపరమైన అధికారాలను సూచిస్తున్నాయి." ఈ అధికారమును అపొస్తలులందరు పంచుకున్నారని **మత్తయి 18:18,19** వాక్యాలు సెలవిచ్చుచున్నది. ఇది ఎందుకనగా, దైవీక చిత్తమును వర్ణించుచూ అపొస్తలుల ద్వారా ఇవ్వబడిన ఖచ్చితమైన నిరూపణలపై మన నమ్మకము ఆధారపడి యున్నది మరియు తరువాత వచ్చిన యేసు ప్రభువు యొక్క అనుచరులు అదే భారమును లేదా ప్రభావాన్ని కలిగియుండునట్లుగా సాక్ష్యము ఇవ్వలేకపోయారు. అపొస్తలులకు సంబధించినంత వరకు వారు మాత్రమే నేరుగా

దైవీకముగా పర్యవేక్షించబడినారు అనగా వారు నిషేధించిన లేదా అనుమతించిన ప్రతీ విషయము కూడా పరలోకపు (ప్రభువు యొక్క) మార్గదర్శకత్వం మరియు అనుమతి పొంది దాని ప్రకారమే చేసియున్నారు. **R3789:6 (Hymn 227)**

## మార్చి - 29

**"ఇశ్రాయేలీయులు దాని చూచినప్పుడు అది (మన్నా).....అని ఒకరితో ఒకరు చెప్పుకొనిరి. మోషే ఇది (మన్నా) తినుటకు యెహోవా మీకిచ్చిన ఆహారము...అనెను" (నిర్గమకాండము 16:15,16)**

అప్పట్లో మన్నా సరఫరా చేయబడుట క్రీస్తునందు కృపను సరఫరా చేయుటకు ఒక అందమైన బింబమునై యున్నది. దానిని అనుదినము సేకరించుట అవసరమై యుండెను, దానిని మరుసటి దినమునకు ఉంచుకొనకూడదు. ఎవరు దేవుని కృపను మరియు సత్యమును అధికముగా పొందుకొనెదరో వారు దానిని వారి యొద్దనే ఉంచుకొనక తప్పక ఇతరులకు పంచిపెట్టవలెననునది పాఠముగా నున్నట్లు కనబడుచున్నది. ఇది ఆత్మీయమైన రీతిలో గొప్ప రాజ్యభారమును సృష్టించే ఉద్దేశముతో ఇవ్వబడలేదు. మనము చాలా తరచుగా దీనిని దృష్టాంతముగా చూసియున్నాము, ఎవరైతే దేవుని వాక్యమును తమ కొరకు మాత్రమే ధ్యానించుదురో మరియు ఎవరు సహోదరులతో కలువకుండా వారి ఆశీర్వాదములను పంచుకొనకయున్నారో వారు దీర్ఘకాలిక ప్రయాణములో తాము ఉహించినంతగా ప్రయోజనకరముగా నుండలేరు. మనము ప్రతి రోజు మన్నాను కూర్చుకొనవలెను: మనము పరలోక మన్నాను భుజించుట ఎడతెగని యొక ప్రత్యేకమైన సౌకర్యముగా నుండవలెను, ఈ పరలోక మన్నా లేకుండా జీవము కొరకు మన ప్రయాణములో కావలసిన బలము మనకు లభించదు. కానీ ఈ మన్నా ద్వారా మనము ప్రభువునందు బలపడి మరియు అంతమాత్రమేగాక ఇతరులు దైవీక కృపను పొందుకొనునట్లు వారికి సహాయము చేయుటకు ఒకవేళ అనుమతించబడ వచ్చును. **R4012:5 (Hymn 226)**

## మార్చి - 30

**"వారు - ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి,**

**ఆశ్చర్యమైనవి; యుగములకు రాజా, నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి;...అని చెప్పుచు, దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు." (ప్రకటన 15:3,4)**

దైవీక న్యాయమును మరియు మన మానవ జాతికి విధింపబడిన మరణ తీర్పు యొక్క నీతిని మనము ఎంత ఎక్కువగా తెలుసుకుందుమో, అంత ఎక్కువగా మన యెడల దేవుడు గలిగిన ప్రేమను మరియు కృపను ప్రశంసించుదుము మరియు ఏ ఒక్కరు కూడా నశించుట ఆయన కోరుకొనలేదు, కావుననే దానికి కావలసినంత విస్తారమైన వెడల్పు, ఎత్తు, లోతుతో కూడిన ఏర్పాటు అనగా అందరు ఆయన వైపు తిరిగి జీవించుదురు, నిత్యజీవమును పొందుకొనునట్లు చేసెను. ఈ కృపా ఏర్పాటు పాపమును చేయుటకు లేదా ఈ ఏర్పాటును పాపి నిర్లక్ష్యపరచుటకు అనుమతించదు. విమోచింపబడినవారు వారి యొక్క పడిపోయిన స్థితిని ఎరిగి, వారిపై అనుమతించబడిన మరణతీర్పు నందలి దైవీక న్యాయమును ప్రశంసించి, మరలా పూర్తిగా దైవీక కృప ద్వారానే వారు విమోచింపబడియున్నారని ఎరిగి ప్రశంసించవలెను. ఈ పాఠమును వారు నేర్చుకొననంత వరకు దైవీక ఏర్పాటులను ఎన్నడును ఎరుగరు మరియు ప్రశంసించలేరు. దేవుని యొక్క కృపను, క్షమాపణను అంగీకరించుట మరియు ఆయనకును, ఆయన యొక్క నీతి సూత్రాలకు విధేయత చూపుట అను నియమముల ద్వారా మాత్రమే దేవుడు వారికి నిత్యజీవమును దయచేయగలడు. **R3729:5 (Hymn 79)**

## <u>మార్చి - 31</u>

**"దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి,..." (హెబ్రీ. 4:12)**

ప్రతి విషయములోను దేవుని వాక్యమే అలజడి లేదా గందరగోళం కలుగజేసియున్నది. అది పాత రోజులలో ప్రవక్తల ద్వారా లేదా ప్రస్తుత యుగములో అపొస్తలులు మరియు సంస్కర్తల ద్వారా పంపబడియుండినను అది పరలోకములో నుండి దేవుడు పలికిన మాటలు, ఆ దేవుని వాక్యము సజీవమై బలముగలదై ఎటువంటి మానవ సందేశమునకు పైగా నుండి పరిశోధించు

చున్నది. ఇది వేరుపరచును వర్గీకరించును, ఇది సత్యము కొరకు ఆకలిదప్పులు గలవారిని కనుగొని, ఇతరులను వేరుచేయును. అపొస్తలులు ప్రకటించిన వెలుగు ఇదే, దేనినైనను సరే స్పష్టపరచునది వెలుగు మాత్రమే ,అనగా ప్రజలను వారి యొక్క వృత్తులన్నిటికంటెను, వారు సత్యమను వెలుగు పట్ల చూపు ప్రవర్తన వారు వెలుగు సంబంధులా లేదా చీకటివారాయని కనుపరచును. మన అపరిపూర్ణమైన న్యాయతీర్పునందు కొందరిని వెలుగు సంబంధులని ఎంచుదుము, అయితే నిజానికి వారు వెలుగు సంబంధులుగా నుండరు. కొందరిని చీకటి సంబంధులని ఎంచుదుము, అయితే నిజానికి వారు హృదయమునందు వ్యత్యాసముగా నుందురు. ప్రభువు తనవారిని ఎరుగును; తనవైపు నున్నవారెవరో, చీకటి వైపు నున్నవారెవరో ఆయనే కనబరచును; కోత పనియందు సత్యమను వాడిగల కొడవలి వేరుపరచు పనిని చేయనిమ్ము, మనమైతే మన స్వీయ చిత్తమును, మన సొంత అభిప్రాయమును కలిగియుండక, ప్రభువు కొరకు కాచుకొనియుందము. దైవీక జ్ఞానము మరియు దైవీక ప్రేమతో వేరుపరచు పనిని చేయునట్లు, మనము ఆయన కొరకు ఓపికతో కాచుకొనియుందము, ఎందుకనగా చివరికి ఆయన ప్రణాళికయే శ్రేష్ఠమైనదని మనము తెలుసుకొందుము. **R3860:6 (Hymn 81)**

## ఏప్రియల్ - 1

**"యెహోవా మర్మము ఆయనయందు భయభక్తులు గల వారికి తెలిసియున్నది ఆయన తన నిబంధనను వారికి తెలియజేయును." (కీర్తనలు 25:14)**

దేవుని వాక్యమును నిజాయితీగా నిజముగా వెదుకువారందరికి ఆయన యొక్క ఆశ్చర్యకరమైన నిబంధన కనుపరచబడును. ఈ నిబంధన మన ప్రియమైన విమోచకుడు మన కొరకును, లోకము యొక్క విమోచన కొరకు తన్నుతాను తగ్గించుకొనెను మరియు దాని ద్వారా మహోన్నతమైన స్థలములకు హెచ్చించబడెను, కావున అదేవిధముగా మనము నమ్మకముగానుండి ప్రస్తుతము ఆయనతో శ్రమపడినట్లైతే, క్రమముగా దేవుని రాజ్యమందు భూమి యందలి సకల వంశస్థులను ఆశీర్వదించుటకు ఆయనతోటి పనివారమై ఆయన మహిమను పంచుకొనెదమని మనకు రూఢిపరచుచున్నది. ఓ, ఏమి కృపా ఐశ్వర్యము! ఏమి ప్రేమ! ఏమి దయా కనికరము! దైవీక జ్ఞానము, నైపుణ్యము, నీతి, ప్రేమ, శక్తిని గూర్చిన ఏమి సాక్ష్యములు! తండ్రి యొక్క అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తు మన విమోచకునిగా మాత్రమేగాక్ మన ప్రభువుగా, శిరస్సుగా తన్నుతాను మనకు కనబరచుకొనిన రీతి ఎట్లున్నది, మరియు ఆయనే వాగ్దాన ప్రకారము త్వరలో మనలను నిష్కళంకమైన, నిర్దోషమైన ఆయన యొక్క వధువుగా ప్రేమతో తండ్రి యెదుట ప్రదర్శించును. ఈ దృక్కోణము నుండి చూచినట్లైతే, **"మన దేవుడైన యెహోవా అద్వితీయుడు(ఒక్కడే)" (ద్వితీ 6:4)** అను ఆదేశము ప్రకారము మన ప్రియమైన విమోచకునిగా, దేవునిచేత పంపబడినవానిగా, లోక రక్షకుడిగా యేసుప్రభువును గుర్తించడం తప్పు కాదు, అపొస్తలుడు కూడా దైవీక అధికారమును బట్టి తండ్రిని గౌరవించినట్లే అందరును కుమారుని కూడా గౌరవించవలెను అని, అయితే కుమారునినే తండ్రియని ఘనపరచకూడదని, తండ్రిచేత సమస్తమునకు వారసునిగా చేయబడిన కుమారునిగా మరియు భూమిలోని సకల వంశములను ఆశీర్వదించబోయే తండ్రి యొక్క సహచరుడిగా ఆయనను ఘనపరచవలెనని మనకు రూఢిపరచుచున్నాడు, ఈయనే వెయ్యి సంవత్సరముల పరిపాలన గడిచిన తరువాత తండ్రి తానే సర్వములో సర్వమగు నిమిత్తము రాజ్యమును తండ్రికి అప్పగించును. **R4052:1 (Hymn 154)**

## ఏప్రియల్ - 2

**"యెహోవాకు ప్రియుడు ఆయనయొద్ద...సురక్షితముగా నివసించును." (ద్వితీ. 33:12)**

చిన్న బిడ్డ భూసంబంధమైన తల్లిదండ్రులను నమ్మునట్లుగా ఎవరైతే తండ్రియైన దేవుని యందు విశ్వాసముంచుదురో వారు మాత్రమే ఇరుకైన మార్గమందు దేవుడు తమకు మంచి చేయునని విశ్వసించగలరు, మరియు ధైర్యము కలిగియుందురు. విశ్వసించుట యనునది దేవుడు తనవారికందరికి దయచేసిన యొక ప్రత్యేకమైన హక్కు. ఇది లేకుండా మనము వాగ్దానము చేయబడిన పరిపూర్ణ సమాధానమును, హృదయ విశ్రాంతిని కలిగియుండలేము. **"మీ నమ్మికచొప్పున మీకు కలుగును గాక" (మత్తయి 9:29)** అనునదియే ఆ వాగ్దానము. దేవునికి సమీపముగాను మరియు యింకను సమీపముగా చేరాలన్న కోరిక మన హృదయముల యందు తప్పక యుండవలెను, లేనియెడల మనము ఆత్మీయముగా ముందుకు కొనసాగలేము మరియు క్రీస్తునందు మన ప్రత్యేక అధికారమును పొందుకొనలేము. ఇటువంటి యొక కోరికను కలిగియుండుట నీతికొరకైన ఆకలిదప్పులను ప్రదర్శించుటయే. ఈ గుణమునే ప్రభువు తనతో నిబంధన చేసుకొనినవారికి మంచిచేయు మునుపు అనగా వారిని తృప్తిపరచుటకు మునుపు వారి యందు ఎదురుచూచును. **R5425:1 (Hymn 226)**

## ఏప్రియల్ - 3

**"యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును నరుల కష్టముచేత ఆ యాశీర్వాదము ఎక్కువ కాదు." (సామెతలు 10:22)**

మన ప్రభువు వంటి ఒక గొప్ప మాదిరిని మనము చూచినప్పుడు ఆయన అన్ని విధాలా ఐశ్వర్యవంతుడై యుండి, సమస్తమును ఇచ్చివేసెనని గ్రహించినప్పుడు మనము సంతోషించుచున్నాము. ఆయన యొక్క త్యాగము ఎంత ఉన్నతమైనదిగా నున్నదో ఆయన యొక్క బహుమానమును అంత ఉన్నతమైనదిగా నున్నదని గ్రహించుచున్నాము. మనము అపోస్తలుడైన పౌలు యొక్క గొప్ప ఉదాహరణను చూస్తున్నప్పుడు ఆయన కొంత సామర్థ్యం, నైపుణ్యం, ప్రభావము, మరియు ఆర్థిక మార్గాల యొక్క గొప్ప సంపదను కలిగియున్నాడు, అయినను ఈ

అన్నిటిని ప్రభువు యొక్క పాదాల వద్ద యుంచి, దేవుని సేవలో, సత్య సేవలో, సహోదరుల సేవలో వీటినన్నిటిని మనఃపూర్వకముగా వినియోగించి సంతోషముగా త్యాగము చేసెను. ఒక గొప్ప ధనవంతుడు తన ఐశ్వర్యమంతటిని చాలా విశ్వాసముతో సత్యము కొరకు గడిపెను, ఇతడు దేవుని రాజ్యము ఏర్పాటు చేయబడి, ప్రత్యక్షపరచ బడినప్పుడు చాలా ప్రకాశవంతముగా ప్రకాశించునను విషయము మన హృదయాలను సంతోషపరచుచున్నది. అదేవిధముగా నిస్సందేహముగా రాజరిక యాజక సమూహమంతయు మహిమపరచబడును, ఎట్లనగా ఎంతగా వారు వారికి కలిగినవాటిని త్యాగము చేయుదురో అంత గొప్ప బహుమానమును పొందుకొనెదరు. ఎవరైతే ప్రస్తుత జీవితము నందు ప్రభువు కొరకు, సత్యము కొరకు గొప్ప అవమానమును, గొప్ప అమర్యాదను, గొప్ప శోధనలను, గొప్ప శ్రమలను సంతోషముగా సహించుదురో వారు, మన గురువును మాదిరియునైన ఆయన యొక్క అనుభవములను పోలిన అనుభవములను పొందుదురు. **"మహిమను బట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకును భేదముకలదు గదా" (1 కొరింథీ. 15:41)** అని అపొస్తలుడు ప్రకటించిన విధముగా అటువంటి త్యాగములయందు వారు ఎంతగా విశ్వాసమును ప్రదర్శించుదురో అంతగా ఒక గొప్ప బహుమానమును భవిష్యత్తులో పొందుకొందురని మనము నిశ్చయపరచుకొందుము. **R2762:3 (Hymn 277)**

## <u>ఏప్రియల్ - 4</u>

**"బుద్ధిలేని ఆ కన్యకలు...మీ నూనెలో కొంచెము మాకియ్యుడని బుద్ధిగలవారినడిగిరి." (మత్తయి 25:8)**

ఎవరికి కూడా ఈ పరిశుద్ధాత్మ అత్యధికముగా ఇవ్వబడదు. ఒకడు తనకు కలిగిన సమృద్ధి నుండి ఇతరులకు సరఫరా చేయగలిగేలా అతని సొంత వినియోగానికి మించి అధికముగా పరిశుద్ధాత్మను ఎవరును కూర్చుకొనలేరు. వరుడు అతనితో కలిసి వివాహమునకు వెళ్ళుటకు ఆహ్వానించబడిన వారందరు సరిగా అమర్చబడుటకు వస్త్రములు, దీపములు మాత్రమేగాక అవసరమైన నూనె కూడా దయచేయుట ద్వారా ముందుగానే వారి కొరకు అవసరమైన విస్తారమైన

ఏర్పాటును చేసెను. నూనె సేకరణలో ఎవరైనా అశ్రద్ధగా నుంటే, వారు తలుపు మూసివేయబడు మునుపు వరునితో ప్రవేశించే తరగతికిగాను (సంఘానికి) వారి అనర్హతను సూచించుదురు. ఈ ఉపమానము ద్వారా ప్రభువు భోదించు సారాంశము ఇదియే. ఎవరైతే రాజ్యములోనికి ప్రవేశించి, ఆయనతో దాని మహిమలను పంచుకుందురని నిరీక్షించుదురో, వారు తప్పక ముందుగానే సిద్ధపడవలెను. ఒకవేళ వారు తలుపు మూయబడు క్షణము ముందు వరకు వేచియుండి, ఎంతగా మనఃపూర్వకముగా ఆశించినను, ఆత్రుతగానున్నను వారు సిద్ధపడియుండినట్లు కాదు, సిద్ధపడుటకు తగిన సమయం, ఓర్పు, శ్రద్ధ అవసరము. **R3868:5 (Hymn 230)**

## <u>ఏప్రియల్ - 5</u>

**"పగటివేళ యెహోవా తన కృప కలుగ నాజ్ఞాపించును రాత్రివేళ ఆయననుగూర్చిన కీర్తనయు...నాకు తోడుగా ఉండును." (కీర్తనలు 42:8)**

మనము ఎక్కడనున్నను, ఎటువంటి స్థితిలోనున్నను, మన పరిస్థితులు ఏవైనను మను దేవుని స్తుతించుటకు సిద్ధముగా నుండనట్లైతే, మనకు విభిన్నమైన పరిస్థితులు సంభవించినను మరియు ప్రస్తుతమున్న స్థితి కంటే అధికముగా మనము కోరుకొను పరిస్థితుల యందును మనము ఆయనను స్తుతించము. రాజ భవనములో దర్యావేషు నిద్రించుట కంటే దానియేలు సింహపు గుహలో చక్కగా నిద్రపోగలిగాడు, ఒకనికి నియమింపబడిన స్థలము దానియేలు వలే సింహపు గుహగా నున్నప్పుడు వాడు దేవుని స్తుతించుటకు విశ్రాంతిని కనుగొనలేకపోతే, అక్కడి నుండి తొలగించబడి రాజ భవనములో నుంచబడినంత మాత్రాన వాడు విశ్రాంతి కనుగొనలేడు. కావున ఒక మనుష్యుని యొక్క స్వార్థముతో కూడిన ఆలోచన మార్చబడాలే గానీ, అతని యొక్క పరిస్థితులు లేదా అతను కలిగిన సంపద, సౌకర్యములు మార్చబడాల్సిన అవసరము లేదు. పరిస్థుతులు ఏవైనను సంతోషముతో, స్తుతులతో నిండిన హృదయమును కలిగి దేవుని స్తుతించవలెను. **R3123:4 (Hymn 236)**

## ఏప్రియల్ - 6

**"యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు." (యెషయా 40:31)**

దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలైన క్రీస్తు శరీరము నందలి ప్రతీ సభ్యుడు వారి అరణ్య ప్రయాణము యొక్క ప్రతీ అనుభవము నందు ప్రభువు యొక్క ఎడతెగని మార్గదర్శకత్వమును కలిగియుండుటకు విశేష హక్కును పొందియున్నారు. మన అనుదిన జీవనాధారము కొరకు పరలోక మన్నా సిద్ధపరచబడియున్నది. అనుదినము అలసట తీర్చబడి నవీకరించబడుటకు యుగముల యొక్క కొట్టబడిన బండ నుండి మన కొరకు జీవపు నీరు సమృద్ధిగా పారుచున్నది. మనము ప్రమాదములో నున్నప్పుడు లేదా ఏదైనా నిషేధిత మార్గములో ప్రయాణించునప్పుడు మన తండ్రి యొక్క శిక్షించు దండము (బెత్తము) మనలను అడ్డగించి సంరక్షించుచున్నది. ఆయన ఎంతో ప్రేమతో మనలను సరియైన మార్గములోనికి నడిపించుచున్నాడు, మన వ్యాధులను మరియు బలహీనతలను స్వస్థపరచుచున్నాడు. నిశ్చయముగా మన పరలోక నడుపుదల యందు మనము పూర్తి నమ్మకము కలిగియుండవచ్చు, తద్వారా ఆయన యందు విశ్రాంతిని మరియు పరిపూర్ణ సమాధానమును పొందుకొనెదము. **R5548:4 (Hymn 185)**

## ఏప్రియల్ - 7

**"అందుకు రూతు నా వెంబడి రావద్దనియు నన్ను విడిచి పెట్టుమనియు నన్ను బ్రతిమాలుకొనవద్దు. నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించుచోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు" (రూతు 1:16)**

ఇచ్చట అందరూ గమనించునదేమనగా రూతు తీసుకొనిన విలువైనటువంటి మంచి మనోదృక్పదం. అది యూదయలో ఎలా జీవించాలనది ఒక కాలమునకు నిర్ణయించబడినది కాదు. ఇవి మరణం వరకు గల తీర్మాణం దీనితో పాటు అన్నియు నిజమైన అనుభందమువలె వున్నది. ఒక క్రైస్తవుడు

తక్షణంగా వాస్తవమైన/నిజమైన క్రైస్తవుడు గా మారడు. క్రైస్తవుడు ఇటువంటి ఖచ్చితమైన తీర్మాణమును మంచి మనోదృక్పదంను తనంతట తాను కల్గినవాడై, ప్రపంచమును,దాన్ని సంబంధములను , దాన్ని ప్రేమలను , దాని ఆశలను దాన్ని ఉద్దేశ్యములను విడనాడటకును మరియు దాన్ని కొరకు వెంచించడం వంటివి వదిలిపెట్టుటకును తీర్మానించుకోవాలి మరియు మరణం వరకు దేవుని సేవలో గడుపువారుగా వుండాలి. జీవితపు విషయంలో మనం తీసుకొను మంచి తీర్మాణం మిక్కిలి ఆశించునదిగా విలువైనదిగా వుంటుంది.వేళ్ళ కొలది జీవితాలు మంచి తీర్మాణపు లేమి వలన బాధపడుతారు. దేవుని కొరకై మంచి ఉద్దేశ్యములు లేక తీర్మాణములు మనం నిరీక్షించు **"మన పిలుపును మరియు ఎన్నికను దృఢ పరచునట్టిదిగా"** వున్న స్థితి మాత్రమే. **%=5614:4 (ఎఎఎఅ 303)**

## ఏప్రియల్ - 8

**"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానాభ్యాసమునకు సాధనము ఘనతకు ముందు వినయముండును." (సామెతలు 15:33)**

ఒక వ్యక్తిని గూర్చిన ఉపమానము **(మత్తయి 7:3-5)** నందు చెప్పబడినదేమనగా, అతను తన కంటిలోనున్న దూలము నెంచక వాని సహోదరుని కంటిలో నున్న నలుసును తీసివేయుటకు చేయు ప్రయత్నము బలవంతముచేయు పద్ధతిగా ఉన్నది, అందువల్ల దేవుని గూర్చి బోధించే వారందరికి వినయం ఎంత అవసరమైయున్నదని మన గురువు ఉపదేశించెను. ఇతరచోట్ల యున్నట్లుగా ఇక్కడ కూడ వినయం సద్గుణమునకు పునాదిగా వేయబడియున్నది. వినయమునకు లాటిన్ భాషలో "హ్యూమస్" అనే పదం వాడుతారు, దానికి భూమి అని అర్థం. ఇది ఇతర సద్గుణాలను ఉత్పత్తి చేసే నేల అని సూచిస్తుంది. ఎవరైతే వారికి అన్నియు తెలియునని భావిస్తారో వారు ఏమియు నేర్చుకొనలేరు. చాల్మర్స్ చెప్పినట్లుగా ఒక మనిషి ఎంత ఎక్కువగా పరిశీలిస్తాడో, అంత ఎక్కువగా తన సొంత స్వభావములోని బలహీనతలను కనుగొంటాడు. వీట్లే వ్యాఖ్యానిస్తూ, "మనలోని ఒక అతి చిన్న తప్పును కనుగొనుటయే మనకు చాలా ప్రయోజనకరమైయుండును గానీ, మన పొరుగువారిలో అతిపెద్దవైన పదివేల లోపాలను కనుగొనుట వలన మనకు తక్కువ ఫలితమే కలుగును" అని చెప్పెను.

మన పాపములు మరియు లోపాలను గూర్చిన జ్ఞానం అందరిని మానవత్వము, వినయము గలవారిగా నుండునట్లు మార్చును. కానీ, పరిపూర్ణుడైన యేసు విధేయుడైయుండెను మరియు పరిశుద్ధ దేవదూతలందరును కూడా విధేయులైయున్నారని గ్రహించుట ఎంత మనోహరముగా నున్నది! **R5029:3 (Hymn 95)**

## ఏప్రియల్ - 9

**"వారొక నివాస పురము చేరునట్లు చక్కనిత్రోవను ఆయన వారిని నడిపించెను." (కీర్తనలు 107:7)**

ఆత్మీయమైన ఇశ్రాయేలీయులను ప్రభువు (మంచిమార్గంలోనే) సరైనమార్గంలోనే నడిపిస్తాడు అనునది అనుభవపూర్వక వాస్తమైయున్నది. మరియు నిజమైన తన ప్రజలందరూ  అతని నడుపుదలను బహు జాగ్రత్తగా గుర్తించెదరు మరియు దానిని ఆలస్యం చేయక వెంబదించుదురు  అతను మంచిమార్గంలోనే నడిపించాడన్నదానిని మనం చివరిగా తప్పక చూస్తాం. మనం ఎన్నుకొనిన మార్గం ప్రతి ఒక్కరినుండి ఎటువంటి వ్యత్యాసము కల్గియున్నప్పటికి అతను సరైన మార్గంలోనే నడిపించును. మనలో అనేకులుకు గల సమస్య ఏమిటంటే  ప్రభువు నడిపించని మార్గాన్ని వారు ఎంచుకొనుట/ తీసుకొనుట. అది మంచి మార్గం కానప్పటికి ప్రభువు దానిని వారి పత్ల అధికమించునట్లు చేసి ఎక్కువ హాని కలుగకుండునట్లుగా జేయును. మనం కల్గియుండవల్సిన లేదా నడువవల్సిన ప్రభువు యొక్క సత్య జ్ఞానంతో అధికంగా వుండాలి. ఆ జ్ఞానం అత్యధికంగా ప్రభువుకొరకైన మన ప్రేమను సరిగ్గా క్రమపరచునదిగా వుండాలి, మన విశ్వాసం ను అధిక పరచునదిగా వుండాలి, ప్రస్తుత జీవితమందు కలుగు ఫలితములు మరింత ఎక్కువ విశేషమైనదై మనం రాబొవు జీవితంలో మరింత శ్రేష్టమైనదిగా  వుండును. అది నక్షత్రమునకు  మరో నక్షత్రమునకును  మధ్య వాటి మహిమలో  వ్యత్యాసం వున్న విధంగా ప్రభువు యొక్క అత్యంత విశ్వాస భరితులమైన ప్రజలకు మరింత ఎక్కువ ఉత్సాహం/ఆసక్తి యందును మరియు క్రీస్తు పోలికయందును మరింత ప్రకాశవంతులుగా వుందురు. మరింత ఆశీర్వాదంగాను మరియు అనుభవంతులుగా వుందురు. ఇప్పటి వరకు మనల్ని

నడిపిస్తున్న అతన్ని యందు మరింత నమ్మకం విశ్వాసం కల్గియుందము. రానున్న దిన్నల్లో విజయం పొందుకొను వారుగా ముందుకు సాగుదాం. మనం జయం పొందుకొనుటకును లోకమునకు(శరీరమునకును మరియు మన విరోధియైన అపవాధికిని) వ్యతిరేకంగా పోరాడుటకును మనలో శక్తి లేనప్పటికి మనలను పిలిచిన వానియందు మనం జయించుదుము. **%=4046:5 (ఎఎఎఅ 315)**

## ఏప్రియల్ - 10

**"మనుష్యులను సంతోషపెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించుచున్నాము." (1 థెస్స. 2:4)**

హృదయము సంకల్పము (మనసు), ఉద్దేశాలను సూచిస్తుందిబీ మనస్సు దేవునియందు నిజమైనదై మరియు కేంద్రీకృతమై యుండాలి, అయితే అది మొత్తం మనిషిని పరిపాలించగల శక్తియైయున్నది. మనస్సు మనిషిని నియంత్రించు శక్తియైనప్పటికి, కొన్ని ప్రభావాలకు లోబడుతుంది. ఆలోచనలు అపవిత్రమైనవై, అవినీతికరమైనదై లేదా దుర్మార్గమైనదై యుంటే సంకల్పము యొక్క శక్తి తగ్గించబడి మరింత బలహీనపరచబడి యుండును. అందుకే అపొస్తలుల ఉపదేశం లేదా హెచ్చరికను గూర్చిన జ్ఞానం మన తలంపుల యొక్క అంశముగా ఉండాలి. పరిశుభ్రత యొక్క అందాలతో తమ్మునుతాము అలంకరించుటకు - యెహోవా యొక్క భయము నందు పరిపూర్ణ పరిశుద్ధతకు కృషి చేసేవారిలో ఆలోచనలు నిర్లక్ష్యం చేయబడకూడదు మరియు ప్రతి పచ్చిక బయళ్లలో పశువులు మేయునట్లుగా, మన ఆలోచనలు ప్రతీచోట మేయుటకు అనుమతించకూడదు, కానీ స్వచ్ఛమైన మరియు ఆరోగ్యవంతమైన ఆహారం ద్వారా పోషించబడునట్లు క్రమశిక్షణలో ఉంచబడాలి. **R4827:2 (Hymn 114)**

## ఏప్రియల్ - 11

**"దుష్టుల ఆలోచన చొప్పున నడువక...(నడువని)వాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై...తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును." (కీర్తనలు 1:1-3)**

మనము ఈ అపరిపూర్ణ శరీరములను కలిగియున్నంత కాలము పరిపూర్ణత యొక్క ఎత్తుల అంచును చేరుకోలేము, ప్రతీ దేవుని బిడ్డ యందును దేవుని కృపలో చాలా స్పష్టముగా కనిపించదగిన మరియు నిరంతరమైన ఎదుగుదల ఉండవలెను, మరియు తాను గణించిన లేదా పొందిన ప్రతీ దశను పరిగణించాలి, కానీ అది అధిక ఉన్నత సాధనకు పునాది. దేవుని పోలికలో ఎటువంటి స్పష్టమైన పెరుగుదల లేనట్లయితే లేదా వెనుకబడిన ధోరణి లేదా నిలకడలేక నిలిచియున్నట్లైతే, అది అపాయమునకు దారితీయును. ధర్మశాస్త్రము మొత్తము నిర్దోషముగా నెరవేర్చబడిన దేవుని చిత్తమును పూర్తిగా నెరవేర్చిన మాదిరిని అనగా మనకు ఉదాహరణగా యేసు ప్రభు ఏర్పరచిన మాదిరిని మన కళ్ళ ముందు ఎల్లప్పుడు ఉంచుదుము. మనము ప్రేమపూర్వకముగా, దేవునికి విశ్వసనీయంగా మరియు నమ్మకముగా నుండునట్లు స్వీయ-త్యాగము మరియు నీతియను ఆయన యొక్క అడుగుజాడలను మనమును అనుసరించెదము, తద్వారా దేవుని చిత్తమును చేయుటకు సమర్థులమగుదుము, మనము ప్రస్తుతము దైవీక ఆమోదమును పొందబోయే ఆశీర్వాదమును మరియు తగిన సమయమందు దైవీక దయ యొక్క దివ్యమైన బహుమానమును కలిగియుందుము. **R4835:5 (Hymn 78)**

## ఏప్రియల్ - 12

**"యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగల వాడు." (కీర్తనలు 103:8)**

ఈ పాఠంలో నుంచి ప్రభువు జాలి కరుణను దీర్ఘశాంతమును శాశ్వత కృప కల్గినవాడు అని శారీరక ఇశ్రాయేలీయులను అరణ్య మార్గం ద్వారా నడిపించినప్పుడు జరిగిన సంగతులు మిక్కటముగా మనకు అర్థమగుచున్నది. దేవుని ప్రజలైన ఈ సువార్త యుగపు చరిత్రలోనూ ఆత్మీయమైన ఇశ్రాయేలీయులు విశ్వాసం గల ప్రతి ఒక్కరి జీవితం నందును దీనిని గ్రహించగలం. మన యొక్క సొంత జీవితమును మనస్సులో వుంచుకొనినచో దేవుడు ఎంతటి ఓపికను దయ కల్గినవాడునై యున్నాడని గ్రహించగలం. చాలా కాలానికి ముందుగానే మనలను మన అక్రమముల నిమిత్తము నిబంధనను

అతిక్రమించినవారమని ఎత్తి పారవేసి వుండవచ్చు కదా! అలా కాకుండా ఇంతగా పరలోకరాజ్యపు పరిశుద్ధ మార్గంలో మనలను నడిపిస్తూ వచ్చుట అతని కరుణ కాదా? వీటన్నింటిని నిజంగానే మనం గ్రహించినట్లైతే నిశ్చయంగానే మనలను చక్కని వారుగానూ దేవుని నమ్మకమునకు తగిన పాత్రయైనవారుగా చేయును. క్రీస్తు ద్వారా దేవుడు మన యొద్ద ఆశించునదంతా క్రీస్తు ద్వారా దేవుని యొద్ద ఎంతగా కరుణను పొందుకొనియున్నామో అంతగా ఇతరులకు కూడా మనం కరుణ చూపాలి అనునదియే. మనకు వ్యతిరేకంగా నిందలు చెప్పువారిని కూడా కరుణతో క్షమించాలి. ఇలాంటి ఆత్మ లేనివారును తన సహోదరుని యెదుటను సహోదాసుని యెదుటను కరుణ చూపించని ఎవ్వరునూ అతనివారుగా వుండనేరరు. ఇందులో నుంచి మనకు కీడు చేయుచున్న ఇతరులయెడలను మనం ఎంతగా క్షమించేవారుగా కరుణకల్గినవారుగా, కృపగల్గిన వారుగానూ వుండవలసియున్నదని ఎరుగుదము. **R4056:1 (Hymn 243)**

## ఏప్రియల్ - 13

**"మన యెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను." (హెబ్రీ. 6:18)**

పరిశుద్ధులు నిజముగానే వారి ప్రతీ దుఃఖము, కష్టము నందును ప్రపంచము పూర్తిగా గ్రహించలేని ఒక ఆశీర్వాదకరమైన ఓదార్పును కలిగియుందురు. ఎవరును దానిని తెలుసుకొనలేరు, అయితే దేవుని బిడ్డ దానిని గ్రహించగలడు. ఏమిటి ఈ ఓదార్పు? హృదయము, మాంసమును బలహీనపరచబడి క్షీణించుచున్నను నిరీక్షణ, ప్రేమ మరియు ధైర్యమును కలిగియుండుమని రహస్యముగా చెవిలో మాటలాడుచున్న ఒక శాంతమైన తిన్నని స్వరమే ఈ ఓదార్పు. ఇదియే దైవీక ఓదార్పు. ఇది ఏవిధమైన స్వస్థతయైనను కలుగజేయుచు మనల్ని ఓదార్చి నూతనపరచుచున్నది. రాజులకు రాజగు ప్రభువు సేవయందు నమ్మకముగా నుండి, ఎండ వేడిమిని సహించి, భారమును భరించుచున్న ఘనులగు పరిశుద్ధుల కొరకు మాత్రము ఈ ఓదార్పు కేటాయించబడి యున్నది. నిర్లక్ష్యముగా నుంటూ లోకము యొక్క ప్రవాహంతో

కొట్టుకొనిపోవుచూ శరీర స్వభావము యొక్క దిగువ దోరణిని కలిగినవారు ఈ దైవీక ఓదార్పు యొక్క మాధుర్యమును ఎన్నడును ఎరుగరు. **R5803:1 (Hymn 328)**

## ఏప్రియల్ - 14

**"నీ విశ్వాసము గొప్పది నీవు కోరినట్టే నీకు అవును గాక." (మత్తయి 15:28)**

విశ్వాసమును గూర్చిన పాఠమును మనము ఎంత ఎక్కువ ధ్యానిస్తామో, దేవుని దృష్టిలో విశ్వాసమనునది తప్పనిసరి మాత్రమే కాదు, చాలా విలువైనదని మనము  మరింత నమ్ముదుము. విశ్వాసము లేకుండా దేవుని యొద్దకు రాలేము. విశ్వాసము లేకుండా ఆయన ప్రేమ యందు నిలిచియుండలేము, ఆయన వాగ్దానమునందు విశ్వాసము కలిగియుంటేనే తప్ప ఆయన యొక్క కృపలను ఆశీర్వాదములను నడుపుదలను అనుదినము స్వీకరించలేము. దేవుని వాగ్దానములగు ఆయన మాటలయందు విశ్వాసము కలిగియుండుటకు అభ్యాసము చేసి దానిని గుణములో చూపితేనే తప్ప మనం ఆయన బిడ్డలమని, పరిశుద్ధాత్మ ద్వారా జన్మింపబడినవారమని దేవుని వారసులమని మన ప్రభువైన క్రీస్తుతోడి వారసులమని గ్రహించలేము. వెలిచూపు వలన కాక, విశ్వాసము ద్వారా నడుచుటకు మనఃపూర్వకముగా సమ్మతించితేనే తప్ప మనము అనుదినము ప్రభువును అనుసరిస్తూ ముందుకు సాగలేము, ఎందుకంటే ఆయన తన అనుచరులందరికి అనుతించిన పరీక్ష యిది. దేవుని వాగ్దానముల యందలి విశ్వాసమును ఉన్నది ఉన్న ప్రకారంగానే అభ్యసిస్తే తప్ప లోకము, మాంసము, సాతాను వలన కలుగు ప్రతికూలతలు మనకు ఎంతో హానికరముగా నున్నట్లు కనబడినను, వాటియందు ఆశీర్వాదములు ఎట్లు మరుగుచేయబడియున్నదో మనము చూడలేము. క్రీస్తు పాఠశాలలో మనకివ్వబడిన పాఠముల ద్వారా మనం ప్రయోజనం పొందునట్లుచేయు మన ప్రస్తుత విశ్వాసమును అభ్యాసము చేసి వృద్ధి చేస్తేనే తప్ప ఆశీర్వాదములు మరియు మహిమలు కలిగిన పరలోకరాజ్యం కొరకు మనము సిద్ధపడియుండలేము. **R3787:5 (Hymn 174)**

## ఏప్రియల్ - 15

**“ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు.” (1 కొరింథీ 15:20)**

ఇతరులు మరణ నిద్ర నుండి తాత్కాలికముగా మాత్రం మేల్కొల్పబడి యుండినను అటుతరువాత మరలా అదే మరణస్థితికి వెళ్లిపోవుదురు, కానీ మన ప్రభువైన యేసు “మృతులలో నుండి ప్రథమఫలముగా” అని అపొస్తలుడు ప్రకటించినట్లు ఆయన నిద్రించినవారిలో ప్రథమఫలముగా నున్నాడు, మృతులలో నుండి ఆయనే మొదటగా లేచియున్నాడు. ఆయన పునరుత్థానము జీవపు పునరుత్థానము అనగా ఆత్మీయ స్థితిలోని పరిపూర్ణతను పొందెను. నిద్రించినవారిలో ఈయనే ప్రథమఫలమని చెప్పుట ద్వారా ఇతరులు కూడా నిద్రించి, అటుతరువాత ఈవిధమైన ఆత్మీయమైన పునరుత్థానములో వచ్చుదురని అర్థము. ప్రథమఫలముగా నుండుటకని చెప్పునప్పుడు ఇతరులు అదే రకమైన పునరుత్థానములో వచ్చుదురని అర్థము. నిద్రించినవారిలో మన ప్రభువు ప్రథమఫలమైయుండగా ఇతర పునరుత్థానములన్నిటికంటెను ఆయన యొక్క పునరుత్థానమే మొదటిదిగా నున్నది; ఇంకొకవిధముగా ఆయన శరీరమగు సంఘములో ఆయనే ప్రథమఫలమైయున్నాడు. ఇంకను విశాల దృక్పథమునందు చూచితే, క్రీస్తు అనగా శిరస్సు మరియు శరీరమునగు సంఘమును కలిసి మొత్తం ప్రపంచమందు ప్రథమఫలముగా జీవమును పొందుకొనెదరు. దీని విషయమై అపొస్తలుడైన యాకోబు **“ఆయన తాను సృష్టించినవాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను”** అని తెలియబరచుచున్నాడు. **R3377:5 (Hymn 285)**

## ఏప్రియల్ - 16

**“యేసు ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను.” (మత్తయి 26:26)**

రొట్టె అన్నీ ఆహారపదార్థములకు చిహ్నముగా నున్నందున, ఈ చిహ్నము బోధించుచున్నదేమనగా ఎవరల్లా క్రీస్తు ఇచ్చు జీవమును కలిగియుందురో వారు ఆయన త్యాగఫలితముగా ఆ జీవమును పొందుకొనియున్నామని తప్పక

అంగీకరించాలి. మనం జీవించవలెనని ఆయన మనకొరకు మరణించెను. ఆయన తానుగా సమర్పించుకొనిన తన హక్కులను, ప్రత్యేక సౌకర్యాలను ఆయన యందు విశ్వాసము కలిగి, ఆయనను అంగీకరించి, ఆయన ఆజ్ఞలను అంగీకరించువారు వాటిని భుజించుదురు, అనగా అవి వారిచే అన్వయించ బడును మరియు వినియోగించబడును. ఇటువంటివారు పరిపూర్ణ మనుష్యుని స్వభావము యొక్క హక్కులను, ప్రత్యేక అధికారాలన్నింటితోపాటు ఆదాము కోల్పోయినవాటినన్నింటిని క్రీస్తు ద్వారా మరలా పొందుకొనినవారిగా ఎంచబడుచున్నారు. పరలోకము నుండి వచ్చిన రొట్టెను భుజించుట ద్వారానే తప్ప ఎవరును నిత్యజీవమును పొందుకొనలేరు. ఇది ప్రస్తుత కాలమందున్న విశ్వాసులకు మాత్రమేగాక, భవిష్యత్తులోను విశ్వసించువారికందరికిని వర్తించును. వారి యొక్క నిత్యజీవమును గూర్చిన హక్కులను, ప్రత్యేక సౌకర్యములన్నింటిని ఆయన త్యాగము చేయుట ద్వారానే పొందుకొనియున్నారని తప్పక గ్రహించవలెను. ఒక్కమాటలో చెప్పాలంటే మన ప్రభువు యొక్క శరీరమును సూచించు రొట్టె ఆయన త్యాగబలిని స్వీకరించుట ద్వారా మనము నీతిమంతులుగా తీర్చబడుదుమని బోధించుచున్నది. **R3879:6 (Hymn 2)**

## ఏప్రియల్ - 17

**"మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి." (హెబ్రీ 12:3)**

మన ప్రియమైన విమోచకుడు మన కొరకు అవమానమును ఎంతో ఓపికతో సహించిన చరిత్ర మన హృదయములను హత్తుకొనుచున్నది, వేరు యితర విషయముల ద్వారా పశ్చాత్తాపపడని అనేక హృదయములును, దీనికి సంబంధించిన విషయాలను చదివినప్పుడు పశ్చాత్తాపపడి మారుమనస్సు నొందును. యిదివరకే ప్రభువును మరియు ఆయన రక్త ప్రభావముచే కలిగిన విమోచనను అంగీకరించినవారియందు తన శక్తిని కోల్పోదుబీ తనకు విరోధముగా పాపాత్ములు చేసిన గొప్ప వ్యతిరేకతను భరించిన ఆయనను తలచిన ప్రతీసారి, అది ఆయనకు తగినదికాదనియు మరియు మనకొరకు ఆయన చేసిన

త్యాగములో ఒక భాగమని మనము తలచిన ప్రతీసారీ మన హృదయములను మెత్తబడునట్లుగా చేయును. అపొస్తలుడు ఈ విషయానికి సంబంధించిన తన బలమైన పాఠాలలో ఒకదానిని ఎత్తిచూపుచూ, ప్రభువు యొక్క అనుచరులందరు క్రీస్తు యొక్క దీనత్వమును, ఓపికను మరియు క్రీస్తు బాధలను, శ్రమలను ఎంతో అన్యాయముగా సహించిన విషయమును పరిగణలోకి తీసుకొనవలెనని విజ్ఞప్తి చేస్తున్నాడు, లేకపోతే మనము మానసికంగా అలసి, సొమ్మసిల్లి మూర్ఛిల్లి పోదుము. ఆయన యొక్క అడుగుజాడలయందు నడుచుటకు గట్టిగా ప్రయత్నిస్తున్నప్పుడు ఎంతో తేలికపాటి శ్రమలుగా మనము సహించుదుము. **R2313:5 (Hymn 212)**

## ఏప్రియల్ - 18

**"మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి దీనిలోనిది మీరందరు త్రాగుడి... అనెను." (మత్తయి 26:27)**

మన ప్రభువు గిన్నెలోని ద్రాక్షారసము రక్తమును అనగా జీవమును సూచిస్తున్నది, అనగా భద్రముగా కాపాడి నిలిపియుంచుకొనిన జీవము కాదు, కానీ చిందించబడిన లేదా ఇవ్వబడిన జీవమును, విడువబడిన జీవము, త్యాగము చేయబడిన జీవమును సూచిస్తున్నదని ఈ రక్తము పాపముల క్షమాపణకొరకు చిందించబడెనని మరియు ఆయనవారముగా నుండ కోరుకొనువారందరు దీనిలోనిది తప్పక త్రాగవలెను, అనగా ఆయన త్యాగబలిని తప్పక అంగీకరించవలెను మరియు విశ్వాసము ద్వారా దీనిని వినియోగించవలెను. విశ్వాసము ద్వారా నీతిమంతులముగా తీర్చబడువారందరును తప్పకుండా ఒక్కటైన త్యాగబలి ద్వారా కలిగిన జీవమును అంగీకరించాలి. ఒక గొప్ప బోధకుడొకనికి విధేయులై, వానియందు విశ్వాసముంచుట ద్వారా విశ్వాసజీవితము జీవించుచున్నట్లైతే, వారు నిత్యజీవమును పొందుకొనలేరు. లోకమంతటి పాపములకొరకు విమోచనక్రయధనముగా ఒక్కసారే చిందింపబడిన రక్తమును అంగీకరించుట ద్వారానే తప్ప ఎవరును వేరు ఏవిధముగానైనను నిత్యజీవమును పొందుకొనలేరు. పరలోకమందైనను లేదా భూలోకమందైనను మనము రక్షింపబడునట్లు యేసు అను నామము తప్ప వేరు ఏ

నామమైనను ఇవ్వబడలేదు. ప్రభువు యొక్క పాత్రలోనిది త్రాగుటకు, ఒక రొట్టెలో సభ్యులుగా ఉండి ఆయనతోపాటు విరువబడుటకు, ఆయన మరణములోనికి తీసుకొను బాప్తిస్మము ద్వారా ఆయనతోపాటు పాతిపెట్టబడుటకును మరియు ఆయన పునరుత్థానమందు మహిమ, ఘనత, అమరత్వమును ఆయనతోపాటు పంచుకొనుటకు ఆయన ఇచ్చుచున్న ఆహ్వానమును అంగీకరించుట ద్వారానే తప్ప వేరు ఏ మార్గముద్వారానైనను మనం నూతన స్వభావమును పొందుకొనలేము. ఈ ఘనమైన జ్ఞాపకార్థమును మనం జరుపుకొనునప్పుడు మనలను నీతిమంతులుగా తీర్చినందుకుగాను మన ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుటకు మరువకయుందము మరియు మన విమోచకునితోపాటు త్యాగము చేయుటకును క్రీస్తు శ్రమలలో కొదువయైనవాటిని పూర్తి చేయుటకు మనకివ్వబడిన ఘనమైన ప్రత్యేక హక్కు కొరకును మరువక కృతజ్ఞతలు తెలుపవలెను. దుఃఖకరమైన ఆలోచనలతో హృదయపూర్వకముగా మన ప్రభువు యొక్క జ్ఞాపకార్థమును ధ్యానించుచుండగా, మన ప్రభువు చేసినట్లుగానే ప్రస్తుతము జరుగుతున్న పని యందు ఐక్యము కలిగియుండుటకు మనకు ప్రత్యేక సౌకర్యము కలిగించినవానికి మరియు మనల్ని చీకటి నుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచిన తండ్రికి స్తుతులు పాడుచూ ముందుకు సాగుతూ విశ్వాసము ద్వారా జయోత్సాహము చేయుదము గాక! **R2772:6; 2773:5 (Hymn 122)**

## <u>ఏప్రియల్ - 19</u>

**"నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగుదినమువరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను." (మత్తయి 26:29)**

రాజ్యము వచ్చినప్పుడు ప్రస్తుతకాలమందున్న శోధనలు, శ్రమలు, బాధలన్నియు తొలగిపోవును, ద్రాక్షాతొట్టెలో త్రొక్కుట ద్వారా ద్రాక్షారసమును తీయుట యికను ఉండదు, దీనికి బదులుగా సంతోషము, ఉల్లాసమను ద్రాక్షారసముండును, ఇది ప్రస్తుత కాలమందు శ్రమలలో మన విమోచకునితో నిజముగానే సహవాసము కలిగియుండు వారికి ప్రత్యేకించి యుంచబడిన భాగమగు సంతోషము, ఆశీర్వాదములను వారు పొందుకొనబోవు మహిమలను

సూచిస్తున్నది. ప్రస్తుతం రాజ్యము మనకు చాలా సమీపముగా నున్నది. మన ప్రభువు ఈ మాటలను చెప్పినప్పటికంటే ప్రస్తుతం మనము చాలా సమీపముగా నున్నాము. మనమైతే క్రీ.శ.1874లో ఆయన రాజ్యము ప్రారంభమై 145 సంవత్సరాలు గడిచిపోయిన కాలమందు నివసిస్తున్నాము. దేవుని రాజ్యము ప్రారంభమాయెననుటకు అనేక సాక్ష్యములు బయలుపరచబడుచున్నవి. దీనిని నిరీక్షించుచున్నందున మన హృదయములు సంతోషించుచున్నవి మరియు దీనికనుగుణంగా ప్రస్తుతకాలమందు దుఃఖము, శ్రమలు, బాధలు, అవమానము, అపనిందలతో కూడిన పాత్రలోనిది త్రాగుట యందు నమ్మకముగా ఉండి, వాటిని సహించి తద్వారా మన ప్రేమను సద్భక్తిని నిరూపించుకొనెదము. **R3365:1 (Hymn 225)**

## ఏప్రియల్ - 20

**"క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను గనుక... పండుగ ఆచరింతము." (1 కొరింథీ 5:7,8)**

యూదుల పస్కాకు, దాని జ్ఞాపకార్థముగా జరుపు ప్రభురాత్రి భోజనముతో గల సంబంధాన్ని చూచినప్పుడు ఈ వాక్యము చాలా అర్థవంతమైనదిగా నున్నది. ఛాయ యొక్క వెలుగు నిజస్వరూపమును ప్రకాశింపజేయుచున్నది. అప్పట్లో ఇశ్రాయేలులోని తొలిచూలులందరు సంహరింపబడవలసియుండినట్లుగా పరలోకమందు పేర్లు రాయబడిన తొలిచూలగు సంఘము ప్రస్తుతం నిత్యజీవమా లేక మరణమా అను శోధనలను ఎదుర్కొనుచున్నారు. ఛాయగానుండిన ఇశ్రాయేలు తొలిచూలులందరును గొర్రెపిల్లను తిని, దాని రక్తమును ద్వారబంధ ములకు, పైకమ్మీలకు పూసి, వారు ఇంటిలోనే యున్నంత వరకు భద్రముగా నుండిరి. కావున శ్రేష్ఠమైన రక్త ప్రోక్షణ ద్వారా యేసు అను మన పస్కా పశువును తింటూ విశ్వాసగృహము నందు నివసించుచున్నంత వరకు మరణము నుండి కాపాడబడి భద్రముగా నుందుము - దేవుని కృప ద్వారా నిత్యజీవమును పొందుకొను నిశ్చయతను కలిగియుందము. మనము ప్రస్తుతం దృష్టాంతముగా చూపబడిన గొర్రెపిల్లను గమనించము, కానీ దానికి బదులుగా **"లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్లయగు"** యేసును దృష్టించవలెను **(యోహాను**

**1:29).** ఆయనను భుజించుటయనగా ఆయన శరీరమును అలానే నేరుగా తినుట కాదు, కానీ విశ్వాసము ద్వారా ఆయన త్యాగబలియందు భాగస్వామ్యము వహించి, దాని ఫలమును మనకు అనువర్తించుకొనుటయగును. రాత్రియగు ఈ సువార్తయుగమంతయు అనగా మనము విడుదల పొందువరకు మెస్సీయా యుగమునందు ఉదయమగు వరకు మనం పస్కా పశువును భుజింపవలెను. ప్రభురాత్రి భోజనము మనకు ఒక సంవత్సర పండుగ కాదు, కానీ ఒక ఉదాహరణ, మాదిరియైయున్నది, ఒక జ్ఞాపకార్థమైయున్నది, ఎంతో దివ్యమైనదై పవిత్రమైనదై, సహాయకరమైయున్నది. విశ్వాసపు పండుగగా జ్ఞాపకార్థమైన ప్రభురాత్రి భోజనముగా మనం పండుగ ఆచరింతము. **R4128:3 (Hymn 190)**

## ఏప్రియల్ - 21

**"ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి." (కొలొస్స 3:13)**

మనము ఎల్లప్పుడును మన్నించు స్వభావమును కలిగియుండి, ఎల్లప్పుడును దానిని ప్రదర్శింపవలెను. చెడుగా ఆలోచించుటకు కోరుకొనక మన ప్రేమతోకూడిన ఔదార్యము, దయ, కనికరమును సాధ్యమైనంతమేర కొంతవరకైనను మన జీవితములో మాటలు మరియు క్రియలయందంతటను కనుపరచవలెను. ఇది దైవీక స్వభావము. ఇంకను మనము పాపులుగా నుండగా దేవుడు మనయెడల దయ, కనికరము మరియు ఔదార్యమును కలిగియుండెను. పాపులు తామే పాపక్షమాపణ అడుగవలెనని ఆయన ఎదురుచూడలేదు, గానీ తదనుగుణంగా వెంటనే మనల్ని క్షమించుటకు తాను సిద్ధముగా నున్నాడని, తన కోరికను ప్రదర్శించెను. మొత్తము సువార్తయు **"దేవునితో సమాధానపడుడి" - (2 కొరింధీ. 5:20)** అను సందేశమునిచ్చుచున్నది, మన హృదయములు మన్నించు స్వభావముతో నిండియుండవలెను, అనగా మన ముఖములయందు గడుసైన చూపైనను మననోట చేదైనటువంటి నొప్పించు మాటలైనను ఉండకూడదు. దానికి బదులుగా ప్రేమతోకూడిన క్షమాగుణమును ప్రదర్శించవలెను అనగా అటువంటి స్వభావమును మన హృదయముల యందు ఎల్లప్పుడును కలిగియుండవలెను. **R4978:3 (Hymn 21)**

## ఏప్రియల్ - 22

**“కావున గొప్పవారితో నేనతనికి  పాలు పంచిపెట్టెదను ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును. ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను అతిక్రమము చేయువారిలో ఎంచబడిన వాడాయెను అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారినిగూర్చి విజ్ఞాపనముచేసెను.” (యెషయా 53:12)**

తన కుమారుని విశ్వాసము మరియు విధేయత ఎంతో గొప్పగా బహుకరించబడునని తండ్రి బాగుగా ఎరిగియుండెను. యేసు ప్రభు ఆదాము మరియు అతని నుండి కలిగిన మానవజాతియంతటికి పాపపరిహారార్థబలిగా సమర్పించబడునని ఆయనకు బాగా తెలిసియుండెను. చివరికి కుమారుడు తాను పడిన వేదనలతో కూడిన శ్రమ ప్రతిఫలముగా కలుగు బహుమానమును చూచుననియు, అది తాను పడిన ప్రతీ శ్రమ, ప్రతీ కన్నీటి బొట్టు, అనుభవించిన ప్రతీ నొప్పికిని కలుగు ప్రతిఫలము కంటే అధికమైనదై ఆయనను తృప్తిపరచునని తండ్రికి బాగా తెలిసియుండెను. సువార్తయుగము నందు పిలువబడిన ప్రతీఒక్కరు దేవుని కృప యందు ఇదేవిధమైన ఓదార్పులు మరియు వాగ్దానములను, హామీలను తమ సొంత హృదయమునకు అన్వయించుకొనుటయు మరియు దేవుని ప్రేమించువారికి అనగా తన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నదని వారు ఎరుగుటయు ఆశ్చర్యము కాదా? ఇంకను మనము ప్రభువు మాటలు ఎంతగానో రూఢిపరచుచున్నట్లుగా ఆయనతో శ్రమ పడినయెడల, ఆయనతోపాటు ఏలుదుము, అనగా మన విమోచకుని యొక్క అడుగుజాడలను అనుసరించుట ద్వారా ఆత్మ వేదనను అనుభవించినట్లైతే, దానికి కలుగు ప్రతిఫలమును చూచి మనము అధిక తృప్తినొందుదుమను హామిని ప్రస్తుతము మనం పొందుకొని యుండుట అద్భుతము కాదా? ప్రభువు యొక్క వాగ్దానములను విశ్వాసముతో అంగీకరించు వారికందరికి అందులోని విషయాలు “ఏమి జరిగినను  విశ్వాసము ఆయనను గట్టిగా నమ్మును” అను నిశ్చయతగా మారును. **R3591:4 (Hymn 111)**

## ఏప్రియల్ - 23

**"(యెహోవా)...తన ఘనమైన నామము నిమిత్తము తన జనులను ఆయన విడనాడడు." (1 సమూయేలు 12:22)**

మాంసిక ఇశ్రాయేలీయులను దేవుడు ఐగుప్తు నుండి విడుదల చేసి, అరణ్య మార్గములో నడిపించి ఇశ్రాయేలు దేశములోనికి ప్రవేశపెట్టినటువంటి మరియు కృతజ్ఞతకు, విశ్వాసమునకు ఆధారముగా దేవుడు వారికి చేసిన ఇట్టి గొప్ప కార్యములను జ్ఞాపకముంచుకొనుటకు సమూయేలు మాంసిక ఇశ్రాయేలీయులకు విజ్ఞప్తి చేసెను. అయితే ఈ వాక్యములను ఆత్మీయ ఇశ్రాయేలీయులమగు మనకు అన్వయించినట్లయితే, ఎంత గొప్ప శక్తిగలదిగా నున్నది! ప్రభువు మనలను పాపము మరియు మరణం అను ఐగుప్తు బానిసత్వం నుండి విడుదల చేసెను. ఆయన మనలను చీకటిలో నుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోకి నడిపించెను **(1 పేతురు 2:9).** ఆయన మన పాదములను నాశనకరమైన గుంటలో నుండి మరియు జిగటగల ఊబిలో నుండి పైకెత్తుటయేగాక యేసు క్రీస్తను బండమీద  మనలను నిలిపెను **(కీర్తనలు 40:2)**. ఇంకను, తనకు స్తోత్రరూపమగు  క్రొత్తగీతమును అనగా దేవుని ప్రేమను ఆయన మన నోట నుంచెను **(కీర్తనలు 40:3),** ఆయన మన పాపములను క్షమించడమే కాకుండా యేసులో మనలను అంగీకరించి, క్రీస్తుతో సహ వారసులుగా ఉండుటకు మనలను ఆహ్వానించెను. అరణ్య ప్రయాణములో మన హృదయములను ఉత్సాహపరచుటకు ఆయన బహు శ్రేష్ఠమైన మరియు అమూల్యమైన వాగ్దానములను మనకు ఇచ్చుట మాత్రమే కాకుండా అందులోని అత్యున్నతమైన గొప్ప విలువైన విషయాలను మన కొరకు ప్రత్యేకపరిచెను. వీటిలో మన వారసత్వమునకు ఒక ముఖ్య ఆధారమమైన పరిశుద్ధాత్మ ద్వారా క్షణదర్శనమును లేదా పొందుకొనబోవు ఆశీర్వాదమును ముందుగానే రుచి చూచునట్లు ఆయన మనకు దయచేసెను. **R4201:4 (Hymn 19)**

## ఏప్రియల్ - 24

**"మంచి నేలను విత్తబడినవారెవరనగా, వాక్యము విని దానిని అంగీకరించి ముప్పదంతలుగాను అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించువారని**

**చెప్పెను." (మార్కు. 4:20)**

ప్రియమైన సహోదరులారా, మన హృదయములు మంచి నేల వలె ఉన్నదని మనము ఖచ్చితంగా తెలుసుకొనుట మాత్రమే కాదు, కానీ దేవుని రాజ్యపు సువార్త అను మంచి విత్తనమును మనము స్వీకరించి, దానిని అభివృద్ధి చేస్తున్నామని నిర్ధారించుకోవలెను, అంతేగాక అధికముగా ఫలించుటకు కోరుకొనుచూ వెతకవలెను. వాటిలో కొన్ని బోధకుడి ప్రశంసలు పొందు విధముగా ముప్పదంతలుగాను, అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించవచ్చును. దేవుని కృపనుబట్టి మనకు సొంతమైనదానిని మరియు సహాయకరమైనదానిని మనము తెలుసుకొనుటకు నిశ్చయించుకోవాలి, మన రాజు సేవకు కావలసిన దానిని మరియు మనకు సాధ్యమైనంత గొప్ప సామర్థ్యముకొలదీ మనము నూరంతలు ఫలించువారిగా ఉందుము. మన విశ్వాసమును ఎలా వృద్ధి చేసుకొనగలము? అందుకు మా జవాబు, హృదయం యొక్క నిజాయితీని అభివృద్ధి చేయడం ద్వారా సాధ్యమగును, అది మనలను మంచి విత్తనల పెంపుకు సిద్ధపరుచును మరియు అది పరిపూర్ణతను సాధించుటకు మనలను సమర్థులనుగా చేయును. కోత కాలం సమీపించి యున్నది గనుక, ఇంకను అవకాశమున్నప్పుడే, మన స్వభావము, పరిసరాలు మరియు అవకాశములనుబట్టి మనకు సాధ్యమైనంత మేరకు ఫలమునిచ్చు వారిగా యజమానుడు మనలను గుర్తించువిధముగా మనము అధిక శ్రద్ధను కనుపరచవలెను. **R3765:1 (Hymn 225)**

## ఏప్రియల్ - 25

**"నా ప్రార్థనలయందు ఎడతెగక నిన్ను జ్ఞాపకము చేసికొనుచు, నేను సేవించుచున్న దేవుని యెడల కృతజ్ఞుడనై యున్నాను." (2 తిమోతి. 1:3,4)**

ఎవరి హృదయములు వారి శత్రువులను ప్రేమించునో, విశ్వాస గృహములోని వారిని ప్రేమించునో మరియు అన్నిటికిపైగా ప్రభువును ప్రేమించునో, వారి హృదయము ఇతరుల క్షేమమును వెదకని మరియు వారి కొరకు ప్రార్థన చేయలేని ఒక తీరునకు వచ్చినట్లయితే అది నిజముగానే అత్యధికముగా నొప్పించబడినదిగా నుండును. అలాంటి హృదయములలో కోపం,

విరోధము, కలహము మరియు అసూయకు స్థానముండదు. అట్టి హృదయములలో దేవుని ప్రేమ కుమ్మరింపబడియున్నది **(రోమా 5:5)**. అది పరిశుద్ధుని మూలముగా కలిగిన తైలాభిషేకమును, పరిశుద్ధమైన అభిషేక తైలము ద్వారా సూచించబడియున్నది, ఈ తైలము ఇంద్రియములన్నింటిపై జారుతూ అది ముఖభావమును మాత్రమే కాకుండా నాలుకను మరియు హృదయమును కూడా మృదువుగా చేయునుబీ ఎందుకనగా, **"హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును" - (మత్తయి 12:34)** మరియు పరిశుద్ధమైన నీటి బుగ్గలో నుండి చేదైన నీరు ఊరదు. **(యాకోబు 3:11) R4201:2 (Hymn 239)**

## ఏప్రియల్ - 26

**"మరియు మీరు నిద్రమేలుకొను వేళయైనదని సమయము తెలిసికొని ఆలాగు చేయుడి. మనము విశ్వాసులమైనప్పటికంటె ఇప్పుడు రక్షణ మనకు మరి సమీపముగా ఉన్నది. రాత్రి చాల గడచి పగలు సమీపముగా ఉన్నది." (రోమీ. 13:11,12)**

అపొస్తలుడు అప్పటి కాలపు పరిశుద్ధులకు **"మరియు మీరు నిద్రమేలుకొను వేళయైనదని సమయము తెలిసికొని ఆలాగు చేయుడి,"** అని చెప్పెను, ఎందుకంటే వారు ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము కొరకైన పరుగు పందెములో పరిగెత్తుటకుగాను సువార్త యుగమునకు దాని యొక్క విశేషాధికారంతోపాటు అప్పుడు ప్రవేశించియుండిరి. అట్లైతే యుగము యొక్క చివరి రోజులైన ప్రస్తుత కాలమునకు ఆయన మాటలు ఎంత గొప్పగా అన్వయించబడును! అవును, **"రాత్రి చాలా గడిచి పగలు(మహిమగల వెయ్యేండ్ల దినములు) చాలా సమీపముగా ఉన్నది."** ఇప్పటికి అరునోదయపు బూడిద రంగు చారలు కనిపించుచున్నది. తన కొరకు సిద్ధముగా, వేచియున్న తన వధువును రాజైన వరుడు తానే స్వీకరించుచున్న దినము ఇదియే. మనమందరము ఏకముగా ఆయనను కలుసుకొనుటకై మనలను సిద్ధపరచుకొనుటకు సమయము తక్కువగా నున్నది. గనుక నిజముగానే నిద్ర మేలుకొనవలసిన శ్రేష్ఠమైన సమయము ఇదియే. ఎందుకనగా, ఇప్పుడు మన రక్షణ మరియు మన గొప్ప విడుదల చాలా సమీపముగా నున్నది. **R3830:5 (Hymn 230)**

## ఏప్రియల్ - 27

**"మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుటబీ ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు." (1 యోహాను 5:3)**

ఎవరైతే ఈ ఆశీర్వాదముల నిమిత్తము ప్రభువునకు కృతజ్ఞతగల హృదయమును కలిగియుందురో, ఎవరైతే వాటిని ప్రశంసించదగిన హృదయమును కలిగియుందురో, వారు నిజానికి హృదయపూర్వకముగా సత్యమందు ప్రభువుని సేవించుటకు కోరుకొనకపోవచ్చు. ఈవిధమైన మనోవైఖరిని ఎవరైతే కలిగియుందురో, వారు దేవుని మాటలను గుర్తుంచుకొనుటకు మరియు దాని అవసరతలతో వాటిని పాటించుట యందు దైవీక సహాయమును వెదకుటకు మరియు **"మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు" (యోహాను 14:15)** అను వాక్యమును గుర్తుంచుకొనుటకు విఫలమవుదురు. అటువంటివారికి దేవుని ఆజ్ఞలు ప్రతిదినము విస్తరించి అధికమగును. వారు ప్రతి దినము ఈ ఆజ్ఞల యందు క్రొత్త శక్తులను, క్రొత్త అర్థాలను చూస్తారు. గతములో అతని యెడల చూపబడిన దైవసహాయమును ప్రశంసించదగినవాడిగా మరియు వాటి పట్ల కృతజ్ఞతగలవాడిగా ఉండినయెడల, దేవుని ఆజ్ఞలలోని లోతైన అర్థములు అతనికి భారమైనవిగా ఉండదు. కానీ అతను **"నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము నీ ధర్మశాస్త్రము నా అంతర్యములోనున్నది." (కీర్తనలు 40:8)** అని చెప్పినట్లుగా దినదినము ప్రభువు యొక్క వైఖరిని కలిగియుండి, ఆయనతో సహానుభవమును కలిగియుండుటకు సంతోషించును, మన యొక్క వైఖరియు అదేవిధముగా నుండును గాక. అపోస్తలుడు చెప్పినట్లుగా, మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, అవి మనకు భారమైనవిగా ఉండవు, అయితే మనము దేవుని ప్రేమిస్తున్నామని, ఆయన ద్వారా ప్రేమించబడుతున్నామని, సత్య ఆత్మయగు ఆయన ఆత్మ చేత అత్యధికముగా ఆకట్టుకొనబడి, ముద్రింపబడియున్నామనుటకు ఇది మనకు సాక్ష్యముగా ఉండును. **R4201:5 (Hymn 225)**

## ఏప్రియల్ - 28

**"మిమ్మును ప్రేమించువారినే మీరు ప్రేమించినయెడల మీకేమి మెప్పు**

**కలుగును? పాపులును తమ్మును ప్రేమించు వారిని ప్రేమింతురు గదా. మీకు మేలుచేయువారికే మేలు చేసినయెడల మీకేమి మెప్పు కలుగును? పాపులును ఆలాగే చేతురు గదా." (లూకా 6:32,33)**

ప్రభువు ప్రజల యొక్క ప్రామాణికము కృతజ్ఞతను కూడా కలిగియున్నప్పటికి కృతజ్ఞులైయుండుట మాత్రమేగాక దాని కంటెను ఎంతో ఉన్నతమైన గుణములను కలిగియుండవలెను. మన గుణలక్షణములు ఎట్లుండవలెనంటే ఉపకారబుద్ధి, మనకు విరోధంగా అతిక్రమించువారిని మరియు మనకు వ్యతిరేకంగా అబద్ధముగా అన్ని విధములైన చెడు మాటలను పలుకువారిని క్షమించే స్వభావమును కలిగియుండవలెను. ప్రభువైన యేసుక్రీస్తు పోలికలో ఏ స్థాయి మేరకు తమ స్వభావమును అభివృద్ధి చేయుదురో, అంతే నిష్పత్తిలో ఆయన నుండి అదనపు ఆశీర్వాదమును పొందుకొనెదరు. వారు పరలోకములో బహుమానమున్నదని తెలుసుకొనుటకు, మరియు అత్యధికముగా సంతోషించుటకును పిలువబడియున్నారు. **R4200:5 (Hymn 219)**

## <u>ఏప్రియల్ - 29</u>

**"అందరితో సమాధానమును... కలిగియుండుటకు ప్రయత్నించుడి." (హెబ్రీ. 12:14)**

నూతన సృష్టిగా మనము చాలా అప్రమత్తంగా ఉండాలి, పెరుగుతూనే ఉండాలి, మాంసమును అధిగమించడానికి శక్తిని పెంచుకోవాలి, అప్పుడు మనము సురక్షితముగా ఉంటాము. ప్రత్యేకముగా మన స్వార్థమును ఎదిరించి మనం పోరాడవలెను. ప్రభువు ప్రజలలో అనేకులు సహజముగానే ఇటువంటి పోరాటములను కలిగియున్నారు. నియంత్రించబడి మరియు సరైన మార్గంలో తిరిగినట్లైతే, యిది ఒక మంచి గుణము. పోరాటము తప్పనిసరి, లేదంటే మనము ఎప్పటికీ అధిగమించలేము. అయితే మనము సహోదరులతో పోరాడకుండు నట్లు మనల్ని మనం నిర్భంధించాల్సిన అవసరం ఉంది, మనం సాతానుతో వ్యక్తిగత పోరాటంలోకి ప్రవేశించకూడదు. మనము సాతానుకి సరితూగము. కానీ మనం సాతానుని ఎదిరించాలి. ప్రభువు త్వరలోనే అతనిని పట్టుకొని వెయ్యి సంవత్సరాలు బంధించును. ఆయన విరోధియగు సాతానును జయించి అతని

పనులన్నింటిని రద్దు చేయును. అయితే ఆ పనిని పూర్తిగా సాధించడానికి మొత్తం వెయ్యి సంవత్సరములు అవసరం. మనం మాంసములో ఉన్నప్పుడు సాతాను లేద అతని పనులను పడగొట్టాలని ఆశించాల్సిన అవసరం లేదు. ఇది మన పని కాదు. మనము చేయాలని ప్రభువు మనకు అప్పగించిన పని ఏమిటంటే, మనల్ని మనం జయించడం, ఆదాము యొక్క పడిపోయిన మానవజాతికి చెందిన శరీరమును నియంత్రించడం మరియు దుష్టుడు మనల్ని తాకకుండా మనల్ని మనం కాపాడుకోవడం. **R5923:5 (Hymn 242)**

## ఏప్రియల్ - 30

**"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను ...నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము." (2 తిమోతికి 2:15)**

ప్రజలకు సువార్తను బోధించుట ద్వారా సేవ చేయుట ప్రారంభించు మునుపు మన గురువగు యేసుప్రభు ఏకాంతముగా వెళ్లి దైవీక ప్రణాళికను ధ్యానించుట జ్ఞానయుక్తమైన మరియు సరియైన విధమైనట్లైతే, అపరిపూర్ణమైన న్యాయతీర్పులతో పడిపోయిన మానవులైయుండగా ఆయన యొక్క అనుచరులు ప్రభువు యొక్క ద్రాక్షతోటలో ఏ పనినైనను ప్రారంభించుటకు మునుపు ఆయన మనకు ఏమి పనిని నియమించియున్నాడని తెలుసుకొనుటకు ప్రభువు యొక్క మాటలు మరియు ఆయన ఆత్మ యొక్క ఆలోచనను వెదకుట వారిపై గల ఎంతో గొప్ప కర్తవ్యముగా భావించవలెను. ఈ పద్ధతిని మరింత సాధారణముగా అనుసరించినట్లైతే, ప్రభువు పేరున చాలా తక్కువ పనులు జరుగుతుండటంతో, కొంతమంది చేయు పని విషయమై మొదటగా దేవుని ప్రణాళిక లేదా కార్యక్రమం ఏమిటని జాగ్రాత్తగా ధ్యానించకయే ప్రభువు కొరకు పరుగెత్తి పనిచేయుట వారి ప్రత్యేక అధికారముగా భావించుదురు మరియు అట్లు చేయకపోతే వారు చేయుటకు కోరుకొను ప్రభు ప్రణాళికను ఆటంకపరచుచున్నట్లుగా భావించుదురు. అపొస్తలుడు తిమోతికి చెప్పుచున్న ఉపదేశమును ప్రతీ ఒక్కరు తమకు తాముగా అత్యధికముగా అన్వయించుకొందుము. మనము దేవుని చిత్తమును ధ్యానించనంతవరకు ప్రభువు యొక్క సేవలో మనము ఉపయోగ

కరముగా నుండలేము లేదా మన సిద్ధపాటును సందేహించు ప్రతీ కారణమును కలిగియుందుము. మొదటగా ఎటువంటి నిర్బంధము లేకుండా పూర్తిగా మనలను మనము దేవునికి ప్రతిష్ఠించుకొనవలెను. రెండవదిగా ఆ ప్రమాణమును నెరవేర్చడంలో మొదటి మెట్టుగా దైవీక సంకల్పము, దైవీక వాక్యము, దైవీక ప్రణాళికను ధ్యానించవలెను, అటు తరువాత ప్రభువు యొక్క ద్రాక్షతోటలో పని కల్పించబడును. **R3717:1 (Hymn 154)**

## <u>మే - 1</u>

**"నేను యేసుక్రీస్తును, అనగా సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప మరిదేనిని మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని". (1 కొరింథీ. 2:2)**

సహోదరులారా, మీకు ముందున్న దివ్యమైన నిరీక్షణను మీరు విలువైనదిగా ఎంచినందువలన, **1 తిమోతి 4:1,2వ** వాక్యములో అపొస్తలుల మాటల ప్రకారము, **"మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును"** లక్ష్యముంచకుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాము. అయితే స్థిరమైన ఉద్దేశముతో మీరు దేని కొరకు పిలువబడి మరియు రాజులైన యాజక సమూహములో నొక సభ్యుడిగా విశేష హక్కును పొందియున్నావో దాని కొరకే మిమ్ములను మీరు ప్రతిష్ఠించుకోవాలి. మనము **"ప్రత్యేకమైనవారమని"**, నామమాత్రపు క్రైస్తవులను పెద్ద సమూహము నుండి, ఈ లోకము నుండి కూడ వేరు చేయబడి మరియు ఉన్నతమైన నిరీక్షణలు, లక్ష్యాలు, ఆశయాలను కలిగి దేవుని లోతైన విషయాలను స్పష్టముగా గ్రహించుటకు కృప పొంది, మనము మునుపున్న చీకటిలో నుండి ఆయన యొక్క ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలువబడియున్నామని ఎన్నడును మరువకయుందము. లోకపు ఆత్మ యందు పెద్ద మొత్తములో భాగస్వామ్యం కలిగిన నామమాత్రపు క్రైస్తవుల నుండి మరియు లోకము నుండి వేరు చేయబడియున్నట్లైతే, అందువలననే మనతో వారికి ఏమాత్రము పొందిక లేక వారు మనలను నిర్లక్ష్యపరచుటయు లేక ఎదిరించుటయు మనము కనుగొనినయెడల ఆశ్చర్యముగా నుండును. **R5970:1 (Hymn 313)**

## <u>మే - 2</u>

**"నా యొద్దకు వచ్చువాని నేనెంతమాత్రమును బయటికి త్రోసివే యను." (యోహాను 6:37)**

గడువు కాలం పూర్తియిన వెనువేంటనే, వినాయముగల, పవిత్రతగల మరియు ఔదార్యముగల అన్యుడైన కొర్నేలికి సువార్త సందేశాన్ని పంపడం ద్వారా దేవుడు అన్యులపై తన అనుగ్రహాన్ని వ్యక్తపరిచాడు. అప్పటినుండి యూదులవలె అన్యులకు కూడా దేవుని అనుగ్రహాము తెరువబడి యున్నది **"విభజన చేయు మధ్య**

**గోడ" "విరిగి క్రింద పడి"** యున్నది. ప్రస్తుతం అన్యజనులు మరియు యూదులు ఇరువరరు ఒకే విధమైన నిబంధనల ప్రకారమే దానిని స్వీకరిచుకొని యున్నరు, అనగా.., యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట మరియు ఆయన అడుగుజడల యందు నడుచుటకు పూర్తిగా సమర్పణ చేయడం. క్రీస్తు యొక్క సువార్త "ఆకాశము క్రింద ఉన్న ప్రతి సృష్టికి ప్రకటించబడినది"అను అపోస్తలుల మాటలను ఈ దృక్పథం నుండి చదువాలి. సువార్త ప్రతి సృష్టికి ప్రకటించబడి నదనే ఉద్దేశముతో అపోస్తలుడు ఆ మాటలను పలుక లేదు, లేదా ఆ భావముతో చెప్పినను అది నిజముకాదు. పద్దెనిమిది శతాబ్దాముల తరువాత, ఇప్పటికి కూడా మనుష్యులందరికి ఆ సువార్త ప్రకటించబడ లేదు. అపోస్తలుని ఉద్దేశ్యం ఏమిటంటే, ఇప్పుడు నిరాటంకముగా సువార్త, ఆకాశము క్రింద ఉన్న ప్రతి ప్రాణికి స్వాతంత్రముగా పకటించబడినది, ఇది ముందువలె యూదులకు మత్రమే పరిమితం కాకుండా, ప్రతి జాతికి ప్రకటించబడుచున్నది. ఇప్పుడు, రాజ్య సువార్త సందేశమును **"చెవిగలవాడు..మాట వినునుగాక." (ప్రకటన 2:7).** ఇప్పుడు, ఎవరైతే దేవుని పరిశుద్ధమైన సందేశాన్ని విని స్వీకరించే హృదయముగలవారు, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను క్రీస్తు యేసు ద్వారా సమర్పించుకొనుడి **(రోమా 12:1). R5101:1 (Hymn 291)**

## <u>మే - 3</u>

**"నేను చేయుబోధ నాది కాదు నన్ను పంపినవానిదే." (యోహాను 7:16)**

ప్రభువు యొక్క ప్రతినిధులందరి బోధనలన్నియు ఇదేవిధముగా ఉండాలి. అనగా, మానవుని ఊహాగానలు మరియు తత్వాలుగా నుండక, దేవుని మాటలై ఉండాలి. **"కలకనిన ప్రవక్త ఆ కలను చెప్పవలెను; నా వాక్కు ఎవనికుండునో వాడు సత్యమునుబట్టి నా మాట చెప్పవలెను;" - (యిర్మీయా 23:28). "ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును విచారించుడి; ఈ వాక్యప్రకారము వారు బోధించనియెడల వారికి అరుణోదయము కలుగదు"-(యెషయా 8:20). "వాక్యమును ప్రకటించుము; సమయమందు ప్రయసపడుము,"** నీకు **ప్రతికూలమైన సమయమందును ప్రయాసపడి వాక్యమును ప్రకటించుము - (2**

**తిమోతి. 4:2). "దేవుని వాక్యము...బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉన్నది," - (హెబ్రీ. 4:12). "సత్యమువలనవారిని ప్రతిష్ఠ చేయుముబీ నీ వాక్యమే సత్యము" - (యోహాను 17:17). "వారు యేసుతోకూడ ఉండినవారని గుర్తెరిగిరి"** మరియు ఆయనను గూర్చి నేర్చుకున్నారు–**(అపొస్తలుల కార్యములు 4:13).** అందువలన ఎవరైతే ప్రభువునకు విశ్వాసము కలిగి, భక్తిగలవారై యున్నారో, వారు ఆయన యొక్క సాక్ష్యమునిచ్చు మాటలను లోకమునకు అస్పష్టమైనదిగా మరియు అనిశ్చయమైనదిగా నుండరాదు, అయితే దేవుని సందేశమును, అనగా **"ప్రజలకందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానమును" - (లూకా 2:10) "యుక్త కాలమందు"** ప్రకటించవలెను. **R3726:6 (Hymn 22)**

## <u>మే - 4</u>

**"ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు, మరణము వరకు ఆయన మనలను నడిపించును." (కీర్తనలు 48:14)**

ప్రస్తుతం మనము మన వ్యవహారములలో ప్రభువు యొక్క నడుపుదల కొరకు వెతకవలెను. శోధన, శ్రమ, ఆపద మరియు హింస అను వేడిమి నుండి ఆయన యొక్క నడుపుదల మనకు ఆశ్రయమై మరియు మార్గదర్శకమై యుండుటను కనిపెట్టవలెను. మరలా ఇతర సమయముల యందు చీకటి సమయములలో మనలను ప్రకాశింపజేయుచు మరియు మనలకు సేదదీర్చుటయు కనుగొనవలెను. మనము దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలుగా ఉన్నంతవరకు దైవీక నడుపుదల యొక్క నడిపింపు మనకు నిశ్చయింపబడి యున్నది, మనము యోర్దాను నది దాటి పరలోక కనానుకు పోవునంతవరకు అటువంటి ప్రత్యేకమైన నడుపుదల అవసరము. ఎవరి విశ్వాసము మెలకువతో మరియు హెచ్చరిక కలిగియున్నదో వారు ధన్యులు మరియు లోకము కనుగొనలేని దేవుని కృపలను కనుగొనువారు ధన్యులు, (యేసుక్రీస్తు వలే) సరైన ఆలోచనా విధానమును కలిగియున్నవారు మాత్రమే దేవుని నడుపుదలను లేదా అనుగ్రహమును అభినందించగలరు. **R3997:3 (Hymn 87)**

## మే - 5

**"ప్రభువు స్తుతినొందును గాక అనుదినము ఆయన మా భారము భరించుచున్నాడు..". (కీర్తనలు 68:19)**

మన దేవుడు ఎటువంటి ప్రేమ, దయ గలవాడైయున్నాడు మరియు ఎంత జ్ఞానము గలవాడై, బలము గలవాడైయున్నాడు! దేవుని యందు నమ్మికయుంచినవారికి ఆయన యొక్క వాగ్దానములు ఎన్నడును విఫలమవ్వవు. మన ప్రయత్నాలు ఎంతో శ్రేష్ఠమైనవిగా నుండాలని మంచి చేసినను చాలా వరకు ప్రతిఫలములేక యుండుటను, లోపల నుండియు, వెలుపల నుండియు ప్రతికూలత చాలా బలముగా నుండుటను మనము గ్రహించగలము. కానీ మనము బలహీనముగా నున్నప్పుడు, మన సొంత నిస్సహాయ స్థితిని మరియు అనర్హతను గ్రహించినప్పుడు, మన ప్రభువు నందు మరియు ఆయన శక్తి నందును మనము బలపడగలము. అప్పుడు మన బలహీనతల యందు ఆయన బలము మనలను పరిపూర్ణులనుగా చేయుటను మనము గ్రహించగలము. మనము ఆయన చిత్తమును చేయుటకు గట్టిగా కృషి చేయుచుండగా, మనము బలహీనులముగా నున్నందువలన, మన బలహీనత దేవుని ప్రేమ మరియు ఆయన శక్తి నుండి మనలను వేరు చేయలేదుబీ ఎందుకంటే **"మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు" - (కీర్తన. 103:14). R5803:2 (Hymn 185)**

## మే - 6

**" నా ప్రాణమా, యెహోవా నీకు క్షేమము విస్తరింప జేసియున్నాడు. తిరిగి నీ విశ్రాంతిలో ప్రవేశింపుము." (కీర్తన. 116:7)**

ఈ పరిపూర్ణ సమాధానమును అనుభవించవలెనంటే మన తండ్రి యొక్క ప్రేమ యందు కదిలింపబడని నమ్మకమును మరియు స్థిరమైన విశ్వాసమును మనము తప్పక కలిగియుండవలెను. మనము నక్షత్రమయమైన ఆకాశములలో నికి చూచినప్పుడు దేవుని యొక్క బలమైన శక్తి మరియు ఘనత ప్రత్యక్షపరచ బడుటను మనము చూచెదము, అయితే దానిచేతనే మన హృదయములు,

మనస్సు తృప్తిపరచబడ కూడదు. మనము ఆయన నుండి ఆత్మ ఫలములను పొందుకొనెదము, అయితే ఆయన యందలి స్థిరమైన విశ్వాసమను జ్ఞానము లేకపోతే ఇవి కేవలము మనలకు హాని కలుగునట్లు సాతాను ఏర్పరచిన బోను లేదా వలయా అని మనము తెలుసుకొనలేము. కానీ ఈవిధమైన చక్కటి పునాదితో కూడిన విశ్వాసమును మనము కలిగియున్నట్లైతే, ఆయన మాటల ద్వారా మన తండ్రిని గూర్చి తెలుసుకొనుటకు నేర్చుకొనినట్లైతే, మనము ఇటువంటి యొక పరిపూర్ణ సమాధానమును కలిగియుందమను నమ్మకమును కలిగియుందము. (దేవుని మాటల ద్వారా మాత్రమే ఆయనను తెలుసుకొనగలము). **R5432:5 (Hymn 107)**

## <u>మే - 7</u>

**"చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శక్తిని ఆయన ఆగమనమును మేము మీకు తెలుపలేదు గాని, ఆయన మహాత్మ్యమును మేము కన్నులారా చూచినవారమై తెలిపితిమి...మేము ఆ పరిశుద్ధ పర్వతముమీద ఆయనతోకూడ ఉండినవారమై..." (2 పేతురు 1:16,17,18)**

ఈ దినమున క్రైస్తవుని అనుభవము ఈ విధముగానే ఉన్నది. నిజమైన మరియు మిక్కిలి భక్తి, ఉత్సాహముగల ప్రభువు యొక్క అనుచరులు ఆయనతోపాటు రూపాంతర పర్వతమునకు వెళ్లుటకు ఆహ్వానించబడుతున్నారు. మన మనోనేత్రములు తెరువబడెను. ఆశ్చర్యకరమైన సంగతులను అనగా కొత్త వెలుగులో పాత విషయాలను మరియు నూతన విషయాలను ఈ దినములలో చూడవలసినయున్న కార్యములుగా చూస్తున్నాము. బాగా అభివృద్ధి చెందిన క్రైస్తవుడు పరిశుద్ధ పర్వతమందు తండ్రితోను మరియు అతని గురువుతోను సహవాసము నందు సమీపముగా వచ్చినప్పుడు నిశ్చయముగా అతని గురువగు క్రీస్తు నూతనమైన గొప్ప తేజస్సుతో ప్రజ్వలించుటను చూచును. ఇది మనకు ఒక ఆశీర్వాదకరమైన అనుభవముగా నుండును గాక! భూలోక సంబంధమైన విషయాలను విడిచి, దానికి విభిన్నముగా పరలోకమందు క్రీస్తుతో కూడా కూర్చుండి దేవుని రాజ్యమును గూర్చిన విషయాలను గ్రహించుచు, మనము

అత్యధికముగా ప్రశంసించుదము గాక! **R4890:5 (Hymn 201)**

## మే - 8

**"అందుకాయన లేచి గాలిని గద్దించి నిశ్శబ్దమై ఊరకుండుమని సముద్రముతో చెప్పగా గాలి అణిగి మిక్కిలి నిమ్మళమాయెను" (మార్కు 4:39)**

ప్రభువు యొక్క అనుచరులగు చిన్న సమూహము మీదికి అనేక తుఫానులు వచ్చుటకు ఆయన ద్వారా అనుమతించబడియున్నవి. కొన్నిసార్లు జీవితం యొక్క మొత్తం ప్రయాణము ఒక తుఫానుగా నుండును. మనము కొన్నిసార్లు **"జీవితపు తుఫానులు తీవ్రమమైనప్పుడు..."** అని పాడుతాము. అపొస్తలుడు తన పత్రికనందు తుఫానులు, శోధనలు, ఇబ్బందులు, శ్రమలను కలిగియుండనివారు దేవుని బిడ్డలుగా రుజువు పరచుకొనలేరు. తన బిడ్డలతో వ్యవహరించువిధముగా ఇటువంటివారితో దేవుడు వ్యవహరించడు. **"శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారుబీ దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? కుమాళ్లయినవారందరు శిక్షలో పాలుపొందుచున్నారు, మీరు పొందనియెడల దుర్బీజులేగాని కుమారులు కారు" - (హెబ్రీయులకు 12:7,8).** మనము దేవుని పిల్లలైతే, తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో...మనలను పాత్రులనుగా చేయుటకు మనకు శోధనలు మరియు పరీక్షలు అవసరమైయున్నది **(కొలొస్సయులకు 1:12)**. ఈ అనుభవములన్నిటి యందును శోధనలు అనుమతించబడు ఉద్దేశమేమనగా మనలను ప్రభువు నొద్దకు సమీపముగా నడిపించుట మరియు దైవీక కాపుదల, సంరక్షణ మనకు అవసరమని మనము తెలుసుకొనునట్లు చేయుటయే. ఈ తుఫానుల నుండియు ఒక గొప్ప ఆశీర్వాదము వచ్చును. **R5239:2 (Hymn 106)**

## మే - 9

**"తన జనులకు నెమ్మది దయచేసిన యెహోవాకు స్తోత్రము కలిగియుండును గాక". (1 రాజులు 8:56)**

సృష్టియావత్తును దాని పాప భారము మరియు దుఃఖముచేత మూలుగుచుండగా, సాధువైన కొద్దిమంది మాత్రము వారి జీవితములోని బాధలన్నిటి మధ్యను మరియు పాపము వలన కలుగు ఫలితాలను పూర్తిగాను మరియు ఇతరుల కంటే అధికముగా అనుభవించుచుండినను వాటియందు సంతోషిస్తూ పాటలు పాడగలుగుతున్నారు. వీరి సంతోషము యొక్క రహస్యమేమనగా 2 కారణాలున్నాయి. 1. వారు దేవునితో సమాధానపడుటకు నేర్చుకొనియున్నారు. 2. వారు దేవుని చిత్తమును చేయుటకు వారి చిత్తమును సమర్పించియున్నారు. విమోచకుని యందలి విశ్వాసము ద్వారా అనగా పాప పరిహారార్థమగు యేసు క్రీస్తు రక్తము నందు విశ్వాసము ఉంచుట ద్వారా ఈ నూతన బంధమును పొందుకొనియున్నారు. వారు దేవునికి సమర్పణయను **"ఇరుకైన ద్వారము"** మరియు **"కష్టమైన ద్వారము"** ద్వారా ప్రవేశించియున్నారు. అనగా వారి సొంత చిత్తమును వదిలివేసి, వారి సామర్థ్యము కొలదీ దైవీక చిత్తమును చేయుటకు నిబంధన చేసుకొనియున్నారు. **R4892:5 (Hymn 186)**

## <u>మే - 10</u>

**"మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?" (1 కొరింథీ. 3:16)**

ఒక సంఘమునకు సంబంధించి దేవాలయపు వర్ణనను వివిధ రకాలుగా ఉపయోగిస్తారు. ఆత్మ ద్వారా జన్మింపబడిన ప్రతి క్రైస్తవుడు పరిశుద్ధాత్మకు ఒక ఆలయముగా నున్నాడని చెప్పబడుతున్నది. ప్రతీ యొక్క సభ దేవుని యొక్క ఆలయముగా పరిగణించబడుతుంది. సంఘము మొత్తముగా పూర్తయి పరలోక స్థితిలోనికి సమకూర్చబడినప్పుడు అది దేవుని ఆలయమగును, అందులో దేవుడు వారి యందు నివసించును. మరొక వర్ణన ప్రకారము ప్రతీ క్రైస్తవుడు భవిష్యత్తులోని గొప్ప దేవాలయము కొరకు తయారు చేయబడుచున్న ఒక సజీవ రాయిగా నుండి ప్రస్తుతము చెక్కబడుతూ మెరుగు పెట్టబడుతూ ఆ దేవాలయములో తన స్థానానికి సిద్ధపరచబడుచున్నాడు. పురాతన కాలమందు దేవుడు ప్రత్యక్ష గుడారములోని అతి పరిశుద్ధ స్థలము నందలి గొప్ప షకీనా మహిమ ద్వారా ప్రాతినిధ్యం వహించినట్లు, మరియు యెరూషలేము

దేవాలయము నందు ప్రాతినిధ్యం వహించినట్లు, ప్రస్తుతము ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా జన్మింపబడిన వారియందు ప్రాతినిధ్యం వహించును, ఎవరల్లా తాము పొందుకొన్న పరిశుద్ధాత్మకు అనుగుణముగా నడుచుదురో మరియు ప్రభు ప్రేమ యందు ఎడతెగక నిలిచియుందురో వారందరి యందు మరింత ప్రాతినిధ్యం వహించి వారి పక్షమున నుండును. **R5831:5 (Hymn 332)**

## మే - 11

**"పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము". (అపొ. 20:35)**

మన ప్రభువైన యేసుక్రీస్తు ఇతరుల ప్రయోజనాల కొరకు స్వీయ-తిరస్కరణ చేయుటలో గొప్ప ఉదాహరణ. ఆయన ఆత్మీయ స్వభావములో మహిమ యందు, ఘనత యందు ఐశ్వర్యవంతుడై యుండెను. అయినను మానవజాతిని కాపాడుకోవటానికి మానవ స్వభావాన్ని తీసుకొని, మన నిమిత్తము దరిద్రుడాయెను. ఈ క్రమములో కల్వరి యొద్ద తానుగా తన జీవితాన్ని అర్పించుకొనెను. ఆయన త్యాగము ద్వారా మనము ధనవంతులము కావలెనని, క్రీస్తు నందలి దైవీక కృపా ఐశ్వర్యమును, దైవీక ఆశీర్వాదములను, యింకను దైవీక స్థితినందు ప్రస్తుతం దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చించబడిన మన ప్రభువగు ఆయనతో సహ వారసత్వమును కలిగియుండుటకు దయ చేసెను. కానీ ఆయనతోపాటు ఈ వారసత్వమును పొందుకొనుటకు ఆయనవలె నుండుటకు, ఆయన ఆత్మను కలిగియుండుటకు మనము తప్పక ప్రయత్నించవలెను. తాత్కాలికముగానైనను లేదా ఆత్మీయ ఆశీర్వాదములైనను సరే ఆయన మనకు దయచేసినవాటిని ఇతరులతో పంచుకొనవలెను, అనగా తాత్కాలిక జీవితములోనైనను లేదా ఆత్మీయముగా నైనను ఇతరులను పోషించుటకు లేదా వారికి వస్త్రములు ధరింపజేయుటకును (ప్రత్యేకముగా విశ్వాస గృహము నందలి వారికి) పరిస్థితుల కనుగుణముగా ఏదైనను కొదువగా నున్నయెడల మనవలననైన ఏవిధమైన సహాయమునైనను చేయుటకు ప్రయత్నించవలెను. **R5927:6 (Hymn 191)**

## మే - 12

**"ఇంత గొప్ప రక్షణ....ప్రభువు బోధించుట చేత ఆరంభమై..." (హెబ్రీ 2:3)**

మన మానవజాతి యందు నిత్యజీవము లేదు, యేసు ద్వారానే తప్ప ఏ ఆశీర్వాదమైనను పొందుకొనెదమను నిరీక్షణయైనను లేదు, అయితే గతకాలమందు చేయబడిన వాగ్దానములన్నియు మన పాపములకు పరిహారము చేయు ఆయన కార్యము జరుగకుండా అవి శక్తిలేనివై యుండెను మరియు ఆయన వచ్చేంత వరకు మన విమోచన ఎట్లు సిద్ధించబడునని తెలియక యుండెను. నిజమే, గతకాల మందు చూపబడిన అనేక త్యాగముల యందు వివిధ రకాల దృష్టాంతములు, ఛాయలను ప్రభువు దయ చేసెను, రక్తము చిందింపబడకుండా పాపము పరిహరింపబడదను విషయమును ఈ ఛాయలు వివరించియున్నది, అయితే ఈ సంగతులు నిజమైన వస్తువు వచ్చేంత వరకు అర్థముకాక యుండెను. అప్పుడు ఆయన జీవమును, అమరత్వమును వెలుగులోనికి తెచ్చెను అనగా మెస్సీయా గారి యుగము నందు ప్రపంచమునకు జీవము నిత్యజీవమును మరియు అతని సంఘమును, అతని వధువును, అతని చిన్న మందను మరియు అతని తోటి వారసులగు వారికి అమరత్వమును దయచేయబడును. ఈ విషయములు మునుపెన్నడును బయలు పరచబడలేదు, అవి మందగించినట్లుగా కనపరచబడెను మరియు అస్పష్టముగా వివరించబడెను, అయితే గొప్ప బోధకుడు తన ద్వారా దేవుడు దయచేసిన రక్షణను మన ముందు ఉంచెనని ఇప్పుడు వివరింపబడియున్నది. చీకటిలో నుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మనలను పిలిచిన ఆయనను మన హృదయములు మన పెదవులతో అత్యధికముగా స్తుతించునట్లుగా చేసినందున దేవునికి కృతజ్ఞతలు తెలుపుడి. ఆయన యందలి విశ్వాసము ద్వారా కొత్త జీవితము జీవించుటకు యిదివరకే మనము లేపబడియున్నామని ఎంచబడుచున్నాము, ఆయన ద్వారా క్రమముగా తండ్రి తానే తన బలముచేత మనలను లేపును, మనము ఆయన వలె మారి ఆయన మహిమను, ఘనతను, అమరత్వమును పంచుకొనెదము **R3795:5** **(Hymn 255)**

## మే - 13

**"మంచి వివేచన మంచి జ్ఞానము నాకు నేర్పుము". (కీర్తన. 119:66)**

క్రీస్తు ననుసరించు ఏ ఒక్క అనుచరుడును అత్యధికముగా పూర్తిగా అభివృద్ధి చెందలేదు, అనగా ఏ ఒక్కరును కూడా న్యాయము మరియు ప్రేమకు సంబంధించి ఏవిధమైన ఆజ్ఞలు లేదా సూచనలు తనకు అవసరము లేదనియు, అయితే తన సహోదరునికి అవసరమని చెప్పకూడదు. సహోదరులతో మనకున్న అనుభవముల యందు వేరొక సహోదరుని యొద్ద తప్పిదమున్నట్లు కనబడినయెడల అప్పుడు మన కంటే అధికమైన ప్రతికూలత లేదా ఇబ్బందులను కలిగియున్నాడని మనము ఎంచుదము. ఆత్మానుసారముగా ఆయన నా సొంత సహోదరుడు. అతను ఏదో ఒక తప్పు చేస్తున్నట్లు నాకు అనిపించింది, కానీ నేను అతని పట్ల సానుభూతి కలిగియున్నాను, ఎందుకంటే తన చర్య తప్పు అని బహుశా అతనికి తెలియక యుండవచ్చు. లేదా నాదే తప్పు కావచ్చు. ఆయన నా దృష్టి నుండి విషయమును చూసినట్లైతే, ఆయన భిన్నముగా చేయవచ్చు. నేను ఆయనను తీర్పుతీర్చను, కానీ న్యాయము తీర్చుట ఎవనికి తగునో ఆయనకు మరియు న్యాయము నందు తప్పిపోనివాడగు సర్వశక్తిమంతునికి ఈ విషయమును విడిచి పెట్టుదును. **(1 కొరింథీయులకు 4:5) R5604:2 (Hymn 154)**

## మే - 14

**"అదేమనగా దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు,..." (2 కొరింథీ. 5:19)**

క్రీస్తు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చెను మరియు సువార్త యుగమందు ఆయనవారగు వారందరి కొరకు దైవీక నీతిని నెరవేర్చి తృప్తి పరచెను. ఆయన త్యాగము ద్వారా కలిగిన యోగ్యత ధర్మశాస్త్రమును తమ హృదయములో నుంచుకొని, నియంత్రించలేక పోతున్న వారి యొక్క పడిపోయిన మాంసపు బలహీనతలచేత దానిని సంపూర్ణముగా నెరవేర్చుటకు ఆటంకపరచబడుతున్న వారికి ఆరోపించబడుతున్నది. కావుననే అపొస్తలుడైన పౌలు శరీరానుసారముగా

నడుచుకొనక, ఆత్మానుసారముగా నడుచుకొనువారి యందు ధర్మశాస్త్రపు నీతి నెరవేర్చబడియున్నదని చెప్పుచున్నాడు. మొట్ట మొదటగా ఆయన తన యోగ్యతను వారి మర్త్యమైన శరీరమునకు, వారి మాంసమునకు ఆపాదించుట ద్వారా మన విమోచకుడగు ఆయన వారి సహజమైన లోపాలను కప్పును. రెండవదిగా ఆ శరీరము అంకింతము చేయబడినందున, పునీతమైనదిగా చేయబడి త్యాగము చేయుబడినందున ఆయున మానవులుగా వారు మృతినొందినవారని ఎంచుచున్నాడు. ఇట్లు మరణించి కొత్తదిగా ఆత్మ స్వభావముతో పుట్టియున్నారు. అప్పటి నుండి వారి క్షయమైన దేహము నూతన సృష్టి యొక్క దేహముగా ఎంచబడియున్నది, ఇకపై మానవ శరీరము కాదు, అది త్యాగము చేయబడెను. అయితే వాస్తవానికి ఆ శరీరము నూతన సృష్టికి పనివానిగా ఏర్పరచబడెను. నిజానికి మానవునిగా నున్నందున ప్రస్తుత జీవితము యొక్క అంతము వరకు నీతి వస్త్రము వారికి తప్పక ఇవ్వబడవలెను. ఈ వస్త్రము రక్షకుని ద్వారా సిద్ధపరచబడి మనకు దయ చేయబడెను. **R5918:3 (Hymn 54)**

## <u>మే - 15</u>

**"నీ దేవుడనైన యెహోవాయగు నేను రోషముగల దేవుడను". (ద్వితీ. 5:9)**

దేవుని వలె మనుష్యుడు ఆయన ద్వేషించువాటిని ద్వేషించి వాటిని ఓర్వలేక యుండుట సరియైనదే. మనము దేవుని వలె పాపమును ద్వేషించాలి, కానీ పాపిని ద్వేషించకూడదు. దేవుని కోపము నీతిగలది లేదా న్యాయమైనది మరియు అది పాపికి న్యాయమైన యొక శిక్షను తెచ్చును. మనము ఇతర దేవతలను కలిగియుండగా ఆయన రోషము గల దేవుడైయున్నాడని మనము గ్రహించవలెను. అయితే అయుక్తమైన యొక రోషము చేదునకును పడిపోయిన మానవుని మనస్సు కలిగినటువంటి ఇతరమైన గుణములన్నిటికిని దారితీయును. దేవుడు తనను తాను రోషముగల దేవుడిగా ప్రకటించు చున్నాడనగా అతను మనకున్న ప్రేమనంతటిని, ఆసక్తులను, మన విశ్వాసమంతటిని, మన మొత్తం నమ్మకాన్ని కోరుకుంటున్నాడని. మనము అర్థం చేసుకోవాలి. ఆయనతో పూర్తిగా ఏకీభవించాలని, మన జీవిత వ్యవహారములన్నిటిలోను ఆయన చిత్తమే ప్రాధాన్యమైనదిగా నుండాలని ఆయన కోరుకొనుచున్నాడు. గనుక యిది

సర్వశక్తిమంతుడైన దేవుని యొక్క స్వార్థమని ఎంచరాదు, ఎందుకంటే దీని ద్వారా ఆయన యొక్క అమితమైన కృప, దయతో తన సృష్టియగు ప్రాణులకు అతిపెద్ద మొత్తంలో ఆనందమును, ప్రస్తుత జీవిత వ్యవహారాలు మరియు విధులన్నిటిలోను అతిపెద్ద మొత్తంలో విజయమును దయచేయుట మరియు దేవుని ప్రేమించువారికి వాగ్దానము చేసినవాటిని, దేవుడు సిద్ధపరచిన ఆశీర్వాదములను పొందుకొనుటకు సంపూర్ణముగా సిద్ధపరచుటయే అగును. **R4789:2 (Hymn Appendix B)**

## <u>మే - 16</u>

**"సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు". (ఎఫెసీ 4:26)**

కోపమును ప్రేరేపించు కారణమును ఏదైనను దానిని వీలైనంత త్వరగా పరిష్కరించునట్లు అతడు చూసుకొనవలెను. కోపము లేదా తీవ్రమైన ఆగ్రహమును హృదయము నందు తప్పక ఉంచుకొనకూడదు, దానిని మనలో పెరుగనివ్వకూడదు, ఎందుకంటే అది శాశ్వతమైన చేదు మరియు ద్వేషమునకు తప్పక దారితీయును. కోపమనే పదమును తీవ్రమైన ఆగ్రహమువలె బలమైనదిగా మారనివ్వకూడదు. అపరిపూర్ణమైన, పడిపోయిన స్థితిలోని ఆగ్రహము లోతైనదై ,స్థిరమైనదై మరియు శాశ్వతమైన కోపముగా, చేదైనటువంటి మండిపడే కోపముగా ప్రతీకారము చేయునదిగా నుండును. చెడు మాట్లాడుట మరింత సూక్ష్మమైన విషయమును, మరింత మోసపూరితమైనదై, మరింత హానికరమైనదిగా నున్నది. అనేకులు స్వభావమనందు చాలా బలహీనులై నిలువలేనివారై వారి దైనందిన జీవితములో దైవీక నియమమును చక్కగా అన్వయించుటను తెలుసుకొనక యున్నారు. వారు ఇతరుల విషయాలను మాట్లాడుతారు, అయితే ఇతరులు వారి గురించి మాట్లాడుటకు ఇష్టపడరు. ఇతరులు వారితో ఏవిధముగా వ్యవహరించాలని కోరుకొంటారో అదేవిధముగా వారు ఇతరులతో వ్యవహరింపరు. అలాంటి ప్రవర్తన కలిగియున్నవారందరును దేవుని బిడ్డల నుండియు, దేవుని యొక్క పరిశుద్ధ నిబంధనను తీసుకొనినవారి నుండియు మరియు దేవుని రాయబారులుగా నున్నవారి నుండి దూరముగా నుంచబడుదురు. **R5974:1 (Hymn 267)**

## మే - 17

**"మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములుబీ అదృశ్యమైనవి నిత్యములు." (2 కొరింథీ. 4:18)**

ఈ మాటల అర్థము ఏమిటి? అపోస్తలుడైన పౌలు ఆధ్యాత్మిక లేదా ఆత్మీయ కంటిచూపు కలిగి యున్నాడని వాటి అర్థం. అతడు నిజముగానే భూసంబంధమైన ఆకర్షణలను చూసెను, కానీ ఆయన తన ఆత్మీయ దృష్టితో కనిపించని విషయాలను చూసి వాటిని అవగాహన చేసుకొనుట చేత భూసంబంధమైన విషయాలు అతనికి కనిపించకుండా పోయింది. అతడు విశ్వాస కంటితో పరలోకపు తండ్రిని, మహిమ పరచబడిన యేసుప్రభువును, పరలోక సైన్యమును, మహిమ, ఘనత, అమరత్వముతో కూడిన రాబోవు రాజ్యమును చూసెను. విశ్వాసం ద్వారా అతను గొప్ప మెస్సీయాగారి రాజ్యం తన ముందు వ్యాప్తి చెందుటను, మరియు ఆ రాజ్యంలో ఒక వారసుడిగా మారుటకు మరియు గురువును, విమోచకుడునైన ప్రభువుతో సహ వారసత్వమును పొందుకొనుటకై దయచేయబడిన దైవీక ఆహ్వానమును చూసెను. అతను తన ఆహ్వానాన్ని అంగీకరించాడు. అతడు గురువు యొక్క ధ్వజము క్రింద జాబితాలో చేర్చబడ్డాడు. మరియు దేవుడు వాగ్దానం చేసిన ఈ నిత్యములగు విషయాలతో పోల్చి చూస్తే ప్రపంచంలోని అన్నిటికిని ఆచరణాత్మకంగా విలువ లేదని గ్రహించాడు.
ఆయన విశ్వాసం దేవుని వాక్యములో ఉంది. **R5951:6 (Hymn 133)**

## మే - 18

**"ఈయన తనద్వారా దేవునియొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు." (హెబ్రీ. 7:25)**

సువార్త యుగమంతయు ప్రభువు యొక్క ప్రజలు విశ్వాస కంటి ద్వారా గొప్ప ప్రధాన యాజకుడు తమ న్యాయవాదిగా తమకొరకు మధ్యవర్తిత్వం చేయడానికి ఎల్లప్పుడు జీవించుటను చూసారు. ఆయన సంఘమునకు

వాగ్దానము చేయబడిన అతని అత్యధికమైన గొప్ప విలువైన ఆత్మీయ వాగ్దానములు మరియు ఆశీర్వాదములను సంఘమునకు ఇచ్చుటకు మరియు ముందుగానే **"ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తల ద్వారా" (లూకా 1:72)** చెప్పబడినటువంటి, ప్రపంచమునకు వాగ్దానము చేయబడిన పునరుద్ధరణ యొక్క ఆశీర్వాదములను దయచేయుటకు రెండవ రాకడ యందు వచ్చుటకు తండ్రి నియమించిన సమయము కొరకు వేచియుండి, రెండవ రాకడయందు వచ్చి అదేప్రకారము చేయుచుండుటను చూస్తున్నారు. ఆయన సహోదరులనగా, ఆయన శిష్యులై, ఆయన అడుగుజాడల యందు నడుచుచూ, ఆయన బలియర్పణతో కూడిన నిబంధనను సంపూర్ణముగా నెరవేర్చినట్లుగా వారి బలియర్పణను నెరవేర్చుటకు గట్టిగా కృషి చేయుచున్న వారందరును ముందుగానే ఈ ఆశీర్వాదములను విశ్వాసముచేత తెలుసుకొందురు, ఆయన మార్గదర్శకత్వము మరియు సహకారము నందు వారు దేవునికి యికను అన్యులును, పరదేశులును, విదేశీయులును కారని తండ్రిచేత ప్రత్యక్షముగా కాదు గానీ, పరోక్షముగా తన ప్రియ కుమారుడైన యేసుని నందు అంగీకరించబడ్డారని గ్రహించుదురు. యేసు తానే మన మధ్యవర్తియు, మన న్యాయవాదియునై యున్నాడు మరియు ఆయనయందు మాత్రమే మనము తండ్రిని ఏదైనను అడుగుటకు లేదా ఏ ఆశీర్వాదమునైనను ఎదురుచూచుటకు తండ్రి యెదుట నిలువబడియున్నాము. **R2823:4 (Hymn 258)**

## <u>మే - 19</u>

**"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి". (మత్తయి 5:16)**

ఈ వాక్యమందు ఈ ప్రపంచము మన ప్రభువైన యేసు నుండి లేదా ఆయన యొక్క అనుచరుల నుండి సువార్తను పొందుకొనునని హామీ ఇచ్చుచున్నట్లుగా ఏమియు లేదు. ఆయన తన వెలుగును ప్రకాశింపజేసినట్లుగా మనమును మన వెలుగును ప్రకాశింపజేయాలి, చీకటి దానిని గ్రహించకపోయినను మన వెలుగును ప్రకాశింప జేయాలి. కొందరు వారి

క్రియలు చెడ్డవిగానున్నందున వెలుగును అడ్డగించవచ్చు. మరికొందరు ఈ సువార్తను వేరువిధముగా అంగీకరించవచ్చు. ఏది ఏమైనప్పటికి, మనము మనుష్యుల ఎదుట మన వెలుగును ప్రకాశింపజేయాలి, వారు మన మంచి క్రియలను చూసి కొందరు సరియైనదని లేదా కొందరు చెడ్డదని ఎంచవచ్చు. కొందరు వాటిని చూసి ప్రశంసించవచ్చు. మన ప్రభువును వ్యతిరేకించినవారు సామాన్య ప్రజలు కారు, ప్రత్యేకముగా దేవుని ప్రజలుగా నెంచబడిన శాస్త్రులు మరియు పరిసయ్యులే, వీరు తమ సొంత న్యాయప్రమాణము ననుసరంచి జీవించినవారు కారు. వీటిని తిరస్కరించారు. యేసుప్రభువు యొక్క బోధ ఉన్నతమైనదిగా నున్నదని వారు గ్రహించారు. **R4746:3 (Hymn 45)**

## <u>మే - 20</u>

**"ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి జ్ఞానము కలుగునిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొనియున్నారు." (కొలొస్స. 3:9,10)**

జ్ఞానము ద్వారా మరియు జ్ఞానమునందు మాత్రమే నూతన సృష్టి నూతనపరచబడి, ఉత్తేజపరచబడి, నిర్మింపబడి బలపరచబడును. ఈ లోక జ్ఞానము దేవునికి మూర్ఖత్వముగా నున్నది. పాత మనస్సు ఈ లోక జ్ఞానమును కలిగియున్నది. నూతన సృష్టి దేవుని జ్ఞానమును పొందుకొనుచున్నది. నూతన మనస్సు యొక్క వివిధ శక్తులు జ్ఞానముపై ఆధారపడి, క్రమంగా అభివృద్ధి చెందును. జ్ఞానము నూతన మనస్సుతో కలిసి శక్తివంతమై బలపరిచే శక్తిగా మారి నూతన సృష్టి దాని సంకల్పమంతయు పూర్తిగా నెరవేర్చుకొనగల అవకాశములను కనుగొనుచున్నది. ఈ జ్ఞానము పై నుండి వచ్చుచున్నది. పరిశుద్ధ గ్రంథము నందు ఎన్ని అధ్యాయాలు ఉన్నాయి లేదా ఎన్ని వాక్యాలు ఉన్నాయి తెలుకొని వాటిని కంఠస్థం చేసి తిరిగి చెప్పగలిగినంత మాత్రాన సరిపోదు, కానీ జీవితములో దేవుని యొక్క వివిధ కృపల ద్వారా దేవుని చిత్తమును స్పష్టముగా గ్రహించి దానికి లోబడుటయే ముఖ్యమని తెలుసుకొను దేవుని జ్ఞానమును పొందుకొనవలెను. దేవుడు మాట్లాడిన విషయాలను మనము ఎంతగా లక్ష్యపెట్టుదుమో మరియు భూసంబంధమైన విషయాలపై కాకుండా పరలోక సంబంధమైన విషయాలకు

ఎంత ముఖ్యత్వమిచ్చుదుమో అంతగా మన జ్ఞానము పెరుగును. **R4894:6 (Hymn 81)**

## మే - 21

**"ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు...పాపక్షమాపణ పొందును" (అపొస్తలు. 10:43)**

పాపములు కప్పబడుట అనగా పాప క్షమాపణ ద్వారానే తప్ప వేరు ఏ ఇతర మార్గముల ద్వారా దేవుని సమీపించలేము. క్రీస్తు యొక్క శ్రేష్ఠమైన రక్తము నందు విశ్వాసముంచుట ద్వారానే తప్ప వేరు ఏ విధము చేతనైనను మన పాపములు కప్పబడవు. క్రీస్తు నందు విశ్వాసముంచక వేరు ఏ విధమునను రక్షణ కలుగదు. అన్యజనులును వారి అజ్ఞానముచేత క్రీస్తుని గురించి తెలుసుకొనకుండా రక్షణలోనికి రాలేరు. చరిత్ర నాయకుడగు క్రీస్తుని గూర్చిన జ్ఞానము లేకుండా వేరు ఏ తత్వముల ద్వారాను రక్షణను పొందుకొనలేరు. ఎటువంటి నీతిని నడిపించినను అది రక్షణ పొందుటకు చాలినదిగా నుండదు. దేవునిచే నియమింపబడిన ఒక్కడగు నూతన నిబంధన యొక్క మధ్యవర్తియగు క్రీస్తు లేకుండా రక్షణ పొందుకొనలేము అని పైన చెప్పబడిన వాక్యము నుండి గ్రహించవచ్చు. దేవుని యొక్క మొత్తం ప్రణాళిక దైవీక నీతి, జ్ఞానము, ప్రేమ, శక్తిని మాత్రము ఘనపరచునదిగా నుండక, యింకను తండ్రియైన దేవుని చేరుటకు మరియు నిత్యజీవమును పొందుకొనుటకు ఒకే మార్గము యేసుక్రీస్తేయని ఆయనను కూడా ఘనపరచుచున్నది. ఈ విధముగా మనలోని లోపాలన్నిటి దృష్ట్యా చూడగా మెస్సీయా గారి రాజ్యమునందు భవిష్యత్తులో మానవజాతి అంతయు ఈ జ్ఞానమును మరియు నిత్యజీవమును పొందుకొనుదురనియు గ్రహించుదురను తెలుపు పై వాక్యమిచ్చు అభయము ఎంతో ఆదరణ నిస్తున్నది. **R2997:4 (Hymn 103)**

## మే - 22

**"ఇంతగొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనముకూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు**

**పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మనయెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము..” (హెబ్రీ. 12:1,2)**

ప్రతీ ఒక్కరు తన సొంత హృదయ స్థితిని, తన సొంత బలహీనతలను ప్రభువును మినహాయించి ఇతరులు వాటిని ఎరుగుట కంటే వారికివారే బాగుగా ఎరుగుదురు, గనుక ఈ ఇరుకైన మార్గము నందు పురోగతికి సంబంధించి పరుగు పందెములో ఇతరులను కాకుండా ప్రతీ ఒక్కరు తనను తాను పరీక్షించుకోవాలి. మనలో ప్రతీ ఒక్కరు ఈ పరుగు పందెమందు తాను ఎక్కడ నిలిచియున్నాడని గమనించి, మొత్తానికి పరుగులో తాను నున్నందుకు సంతోషిస్తూ, ఈ విధముగా పిలువబడి ఈ పరుగులోనికి ప్రవేశించుటకు అధికారము పొందియుండుట ఒక గొప్ప ప్రత్యేక హక్కు అని భావించవలెను. నాలుగులో ఒక భాగమును మనము దాటి వచ్చామని కనుగొనినయెడల మనము సంతోషించుదుము, యింకను బలముతో ముందుకు సాగుదము. మనము రెండవ భాగమును కూడా దాటియున్నట్లు కనుగొనినయెడల అత్యధికముగా సంతోషించుదుము, అయితే మన పరుగును విడిచిపెట్టకూడదు. మనము మూడవ భాగమును కూడా దాటియున్నట్లు కనుగొనినయెడల చక్కగా అత్యధికముగ సంతోషించుచూ యింకను శక్తితో ముందుకు సాగుదుము, మరియు పరిపూర్ణ ప్రేమ యొక్క నాలుగవ భాగమును కూడా మనము చేరుకొనినట్లైతే, శత్రువులను కూడా ప్రేమించు స్థితికి చేరి గొప్ప సంతోషము కలుగుటకు కారణమగుదుము. ఇదేవిధముగా మనము చివరి వరకు నమ్మకముగా నుండినయెడల బహుమానము మనదే. అయితే, అపొస్తలుడు చెప్పినట్లుగా, **“సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకు”- (ఎఫేసీయులకు 6:13)** మరియు పరుగు పందెమందున్నంత వరకును మనకు విరోధముగా, మన గురి నుండి మనలను మళ్లించుటకు తేబడు వివిధ శోధనలలో పడునప్పుడు గొప్ప పరిశోధకుడును, ప్రతిఫలమిచ్చువాడునైన దేవుని ముందు **“భళా నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలుపొందుము” - (మత్తయి 25:21)** అని చెప్పునట్లుగా ఆయన నిలువబడుటకు సర్వాంగ కవచమును

ధరించుకొనవలెను. **R2755:5 (Hymn 164)**

## మే - 23

**"తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు". (రోమా. 4:7)**

ఈ విషయాన్ని అధ్యయనం చేయడంలో కొందరు అనుకొనుచున్నట్లుగా నూతన మనస్సు యొక్క పాపములను నీతి వస్త్రము కప్పివేయదను విషయమును మనస్సునందు ఉంచుట మంచిది. లేఖనముల ప్రకారము నూతన మనస్సును పొందుకొనినవారు పాపమే చేయకూడదు మరియు పడిపోయిన మాంసము యొక్క నీతి యందు పరిపూర్ణత లేదు. పొందుకొనిన నూతన మనస్సు దేవునికి విశ్వాసముగా నుండకపోయినట్లైతే, నీతి వస్త్రము ఈ అవిశ్వాస్యతను కప్పివేయదు; ఇది యికపై నూతన మనస్సుగా కొనసాగదు. (ఆదాము నుండి వారసత్వముగా పొందుకొనినటువంటి) మాంసము యొక్క బలహీనతలు ఎడతెగక కప్పివేయబడి యుండాలంటే, నూతన సృష్టియగు వారు తప్పక దేవునికి విశ్వాసము కలిగి నడుచుకోవాలి. లేకుంటే వారు రెండవ మరణానికి పాత్రులగుదురు. అందువలన, ఈ నూతన సృష్టియగువారు నూతన మనస్సు యొక్క నియంత్రణలో ఉన్న అపరిపూర్ణ శరీరములతో నున్నందున ప్రభువు ఎదుటను ప్రతీ ఒక్కరి ఎదుటను నిలువబడునట్లు వారికి దయచేయబడిన పెండ్లి కుమార్తె వస్త్రమును కలిగియుందురు. **R4842:4 (Hymn 120)**

## మే - 24

**"ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును. యెహోవా అతని చెయ్యి పట్టుకొనియున్నాడు గనుక అతడు నేల పడినను లేవలేక యుండడు." ( కీర్తనలు 37:23,24)**

ఈ తరగతికి చెందినవారియందు మానవ సంకల్పము పూర్తిగా మార్చబడును. మానవ సంకల్పమునకు బదులుగా దైవీక సంకల్పము అంగీకరించ బడునని పై వాక్యము వర్ణించుచున్నది. ఇటువంటి దేవుని బిడ్డ తాను

,ముందుగానే ప్రారంభించియుండినటువంటి నీతి మార్గములలో నడుచుటకు గట్టిగా ప్రయత్నించుచుండును. అంటే అతడు ప్రభువు యొక్క మార్గముల యందు నడుచుటకు వెదుకుచుండగా, అతని యొక్క అపరిపూర్ణమైన నిర్ణయము, అభిప్రాయముల వలన అతనికి ఏ హానియైనను కలుగవలసియుండగా, దేవుడు అనుమతించడు. అయితే అతని వ్యవహారాలను పర్యవేక్షిస్తాడు, అతడు తీసుకొను ప్రతీ నిర్ణయము, అది అతని సొంత సంకల్పముచేత తీసుకొనినప్పటికిని, అతని స్వబుద్ధిచేత తీసుకొనినప్పటికిని, అతని యొక్క ప్రతిష్ఠించబడిన సంకల్పముచేత తీసుకొనినప్పటికిని దేవుడు అతనికి మేలు కలుగునట్లు, క్రీస్తు నందు ఒక నూతన సృష్టిగా అతను అభివృద్ధియగునట్లు వాటిని అతిక్రమించి నియంత్రించును. ఒకవేళ అతడు తన నిర్ణయాలలో తప్పు చేసి, దాని పర్యవసానాలను తనపై వచ్చుటకు అనుమతించినట్లైతే, దేవుడు తన శక్తి మరియు జ్ఞానము చేత ఈ వాగ్దానము యొక్క అన్నీ నియమాలను నెరవేర్చగలడు మరియు అతని తప్పులు, బలహీనతలు అతని స్వభావమును బలపరచునట్లుగా చేయును, వాటి ద్వారా అతడు నీతి యందు స్థాపించబడునట్లు చేయును, వీటి ద్వారా మరియు ఇతర అనుభవముల ద్వారా ఫలములు, ఆత్మ ఫలాలు అతని యందు అభివృద్ధి చెంది, తద్వారా చివరికి రాజ్యమందు క్రీస్తుతోపాటు వారసత్వమును పొందుకొనుటకు తగినవిధముగా అతనిని సిద్ధపరచును. **R3156:6 (Hymn 145)**

## <u>మే - 25</u>

**"ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి." (ఎఫెసీ. 6:10)**

ఇక్కడ అన్నీ సమయాలలోను మరియు అన్నీ పరిస్థితులలోను దేవునికి ప్రజలకు అనువర్తింపదగిన లేదా సహాయకరమగు బుద్ధిపూర్వక బోధన మనకు ఉన్నది. ఇది సిమ్యోను దినములలో ఒక సహజ మనిషిగా, సేవకునిగా అతనికి వర్తింపబడెను మరియు ప్రస్తుతము క్రీస్తు యేసు నందలి నూతన సృష్టిగా మనకు సర్వోన్నతుని కుమారులుగా, సేవకులుగా వర్తించును. మనము సిమ్యోను, అపొస్తలుడు చెప్పినట్లుగా ప్రాచీనకాల పితరులందరిని వెనుకకు తిరిగి చూసినట్లైతే, వారి బలము యొక్క రహస్యం వారి గుణలక్షణాలేయని

గమనించవచ్చు, దాని ద్వారానే వారు సహించి, జయించి, దేవుని యందు మరియు వాగ్దానముల యందలి వారి విశ్వాసములో నిలిచియుండిరి. మనము తప్పక ఇలాగే యుండాలి. విశ్వాసము మరియు అవివేకముగా నమ్మేడు స్వభావమునకు వ్యత్యాసమున్నది, రెండవది శక్తిగల ఆత్మను ఇవ్వవచ్చు, అయితే అది సహించదు. మొదటిది దేవుని శక్తియై మనలను ప్రభువైన యేసు క్రీస్తు యొక్క మంచి సైనికులుగా, సత్యము మరియు నీతి యొక్క సైనికులుగా సమస్తమును భరించుటకు మరియు పాపము, తప్పులు, సమస్త దుర్మార్గతకు విరోధముగా పోరాడుటకు సమర్థులను చేయును. యింకను శత్రువైన అపవాది మనలను, మొత్తము ప్రపంచమును మోసపరచుచున్న తన కళాత్మకమైన తంత్రములను మరియు చీకటి యుగముల యందు దేవుని ప్రజల మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయుటకు వారిపై మోపినటువంటి మరియు దైవీక స్వభావమును తప్పుగా సూచించుచున్న సాతాను యొక్క దయ్యముల బోధలకు విరోధముగా పోరాడుటకు మనలను సమర్థులనుగా చేయును. ఇక్కడ అపొస్తలుడు 'మీ కొరకు నేను దేవునిని ఈలాగు ప్రార్థించుచున్నాను' అనెను– ఏలాగనగా **"ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను"** అనెను **(ఎఫెసీ 3:18,19).** ఈ ప్రార్థనకు అనుగుణంగా అత్యధికమైన వెలుగును చూచునట్లు దేవుని కృపయందు ప్రస్తుతము మన కన్నులు అత్యధికముగా తెరువబడియున్నది. **R4089:4 (Hymn 200)**

## <u>మే - 26</u>

**"యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును". (యెషయా 33:22)**

వాక్యము ప్రభువు యొక్క ప్రజలందరి హృదయాలపై లోతుగా ముద్రింపబడియుండవలసిన తాత్పర్యములలో ఒకటై యున్నది. ఈ ప్రపంచము "కైసరు తప్ప మాకు వేరే రాజు లేడు" అని చెప్పుకొనుచూ ఏడ్వవచ్చు, కానీ దీనికి వ్యతిరేకముగా నిజముగానే ఇశ్రాయేలీయులగు ప్రభువు యొక్క ప్రజలు **"యెహోవా మన రాజు"** అని భావించుదురు. ఆయన ఆజ్ఞలకు అనుగుణంగా

దైవీక నియమమునకు విరోధముగా నుండని ప్రతీ ప్రత్యేకమైన భూసంబంధమైన నియమములను మరియు భూసంబంధ రాజులను మనము గౌరవించుదుము. అయినప్పటికిని భూసంబంధ రాజులకు పైగా యెహోవా నియమించిన ఇమ్మానుయేలు రాజగు క్రీస్తు పట్ల మనము గౌరవము, మర్యాద మరియు విధేయత చూపవలెను. ఆయన మన హృదయాలలో సింహాసనాశీనుడై యున్నట్లైతే, మనము ఎక్కడ ఉండినను మన ప్రవర్తనలోను మన మాటలలోను ఆయనకు విశ్వాసము గలిగి జీవించుట మనకు సులభతరముగా నుండును. మనము ఆయనను నిరాకరిస్తే ఆయన మనల్ని కూడా తిరస్కరించును. కానీ మనము ఆయనను అంగీకరిస్తే ఆయన కూడ తండ్రి మరియు పవిత్ర దేవదూతల యెదుట మనలను అంగీకరిస్తాడు, చివరికి మనల్ని ఆయన రక్షిస్తాడు. ఆయన ముందుగానే వాగ్దానము చేసిన ప్రకారము ఆయన శరీరమును, సంఘమునగు మన ద్వారా భూమి యందలి సకల వంశములను ఆశీర్వదించును అను వాగ్దానమును అప్పుడు మనము స్వతంత్రించుకొని ఆయనతోపాటు భూమిని ఆశీర్వదించుదము. **R3219:4 (Hymn 290)**

## మే - 27

**“యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని.” (కీర్తన 122:1)**

నిజమైన ఆలయమగు దేవుని యొక్క గృహము, కుమారుల యొక్క గృహము నందు సభ్యులగు ఆహ్వానమును వినినవారు మరియు ఆ ఆహ్వానమును మంచి, నిజాయితీ గల హృదయములతో పొందుకొనినవారు నిజముగానే సంతోషించుదురు. ఆ **“శృంగధ్వనుల నెరుగు ప్రజలు ధన్యులు” - (కీర్తనలు 89:15).** పై వాక్యమును చెప్పిన అదే కవి ప్రవక్త ద్వారా చెప్పబడిన **“చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను” - (కీర్తనలు 23:6)** అను మరొక వాక్యమును కూడా దీనితో జతపరుస్తున్నాము. భూసంబంధమైన గృహములలో కాదు, భూసంబంధమైన దేవాలయములలో కాదు, మనము శాశ్వతముగా నివసించాలని ఆశిస్తున్నాం, అయితే పరలోక ఆలయమునందు సజీవ రాళ్లను మరియు ఆత్మీయ గృహము నందు సభ్యులగువారు ప్రస్తుతము

ఆలయముగా నిర్మింపబడుచూ నిజముగానే యెహోవా మందిరములో చిరకాలము నివసించెదరు. వారు దానిని విడిచి బయటికి వచ్చుట ఆ గృహ నాశనమును సూచించుచున్నది, అనగా వారి పిలుపును వారు పోగోట్టుకొనుటయే. ఎందుకంటే ప్రభువు చెప్పినవిధముగా వారు యెహోవా మందిరములో స్తంభాలుగాను, ప్రత్యేకమైన సభ్యులుగాను, ప్రజలందరికి ఆయన కృప మరియు సత్య సేవ చేయువారిగా నుందురు. మెస్సీయా గారి యుగము నందు ఈ వాక్యము లోక ప్రజలందరికిని వర్తిస్తుంది. అప్పుడు మానవజాతి అంతయు ఆరాధనలో ప్రభువును సమీపించుటకు, క్రీస్తు అను ఆత్మీయ ఆలయమును సమీపించుటకు మరియు క్రీస్తు ద్వారా తండ్రిని చేరుకొనుటకు ఆహ్వానించబడుదురు. యింకను, యేసుప్రభు పుట్టినప్పుడు **"ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము"** అని దూతల ద్వారా చెప్పబడినది నెరవేరునట్లుగా ఈ సువార్తను విని దానికి లోబడువారంద రును నిజముగానే సంతోషించెదరు. **R3284:4 (Hymn 54)**

## <u>మే - 28</u>

### "యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు". ( కీర్తన 40:4)

మనము ప్రభువు యొక్క ప్రజలగుటకు మరియు ఆయన యందలి యోగ్యమైన విశ్వాసమును కలిగియుండి, ఆయన చేతి క్రింద అనుభవమను పాఠములను పొందుకొనుటకు ఈ లోకమును విడిచినయెడల, ఫలితముగా పూర్తిగా ప్రతిష్ఠించుకొనుటకు, ప్రభువు చిత్తమును చేయుటకు మనలను పూర్తిగా సమర్పించుకొనుటకు త్వరపరచునట్టి సంసిద్ధతతో కూడిన మనస్సును పొందుకొనెదము, తద్వారా ఆయన మన కొరకు పెట్టిన స్వాస్థ్యమును స్వతంత్రించుకొనుటకు ఆయన నడుపుదలను అనుసరించుదము. మన విశ్వాసము సరైనదైతే, మనము ప్రవక్తతో కలిసి **"ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడైయుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీదండమును నన్ను ఆదరించును" - (కీర్తన 23:4)** అని చెప్పుదుము. ఇటువంటివారు మాత్రమే ప్రస్తుత సువార్త యుగములో ప్రభువు చేత నడిపించబడెదరు, ప్రస్తుతము మనము వెలిచూపు వలన కాక, విశ్వాసము ద్వారానే తప్పక నడుచుకొనవలెను. ఇటువంటివారు

మాత్రమే ప్రస్తుత కాలమందు లోపల మరియు బయట అనేకమైన వ్యతిరేకతలు ఎదురైనను వాటిని ఎదుర్కొని ముందుకు సాగే విశ్వాసమును కలిగియుందురు. ఇటువంటివారు చివరికి మెస్సీయా గారి యుగములో ప్రపంచమును ఆశీర్వదించుట యందు దేవుని యొక్క ప్రతినిధులుగా మరియు నాయకులుగా నుందురు. దేవుడు తానే ఈ గుణమును ప్రశంసించునని మనకు తెలియజేయుచున్నందున, విశ్వాసము మరియు నమ్మకమును గూర్చిన పాఠములను బాగుగా నేర్చుకుందాం, మనము ఎంత విశ్వాసమును కలిగియుందుమో, అంతగా ఆయన మనతో వ్యవహరించును, కావున మన సొంత అనుభవముల యందు మనలో స్థిరమైన నమ్మకమును విశదపరచువారిని ప్రోత్సహించి, వారికి సహాయకరముగా నుండుటకు మనము ఇష్టపడుటను మనము కనుగొందుము. **R3064:4(Hymn 174)**

## మే - 29

**"పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను" (రోమా 5:20)**

పైవాక్యమే మన నిరీక్షణలన్నిటికి కీలకమైనది. పాపము మన మొదటి తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా, వంశపారపర్యంగా వారి సంతతియంతటికి మరణము కలుగునంతగా విస్తరించెను. కానీ దేవుని కృప అందరిపట్ల మరింత ఎక్కువగా విస్తరించెను, క్రీస్తు ద్వారా పాపం మరియు మరణపు శిక్ష నుండి మానవాళి యంతటిని తిరిగి పొందడమేగాక, పునరుద్ధరించబడిన మరియు పరిపూర్ణ మానవజాతి ఏదేనులో పోగొట్టుకొనిన సమస్తమును పూర్తిగా పరిపూర్ణముగా మరియు శాశ్వతముగా పొందుకొనెదరు. అదనంగా, దేవుని కృప ప్రపంచం నుండి ఒక చిన్న మందను దేవుని వారసులుగా, యేసుక్రీస్తుతో ఉమ్మడి వారసులుగా తీసుకొనే స్థాయికి విస్తరించెను, వీరి స్వభావం మార్చబడాలి, తద్వారా వారు మానవ స్వభావమందు ఎక్కువకాలం ఉండటానికి బదులుగా దైవీక స్వభావంలో భాగస్వాములు అవుతారు, మరియు పెట్టబడిన ప్రతీపేరు కంటెను, శక్తులు, రాజ్యములు, దేవదూతల కంటే ఎక్కువైన స్థితికి అనగా దైవీక మహిమ, ఘనతయందు మరియు వారి ప్రభువగు యేసుతో అధికారమందు పాలుపంచు

కొందురు. మనము పాపులుగా నున్నప్పుడే మనయెడల విస్తరించబడిన మరియు క్రీస్తు నందు మరింత ఎక్కువగా మనయెడల విస్తరించుచున్న కనికరముగల కృప మరియు ప్రేమతోకూడిన దయ కొరకును, ప్రస్తుతము మనము ప్రియమైన క్రీస్తు నందు అంగీకరించబడియున్నాము, వీటికొరకు ప్రభువు యొక్క ప్రజలు నిరంతరం కృతజ్ఞతలు తెలియజేయాలి మరియు సమస్తమును మనల్ని చీకటి నుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచినవాని కీర్తిని స్తుతించుటకొరకే యుండునట్లుగా మనము ఏమి చేసినను, మాటలాడినను సమస్త కార్యములయందు మాటలు మరియు ప్రవర్తన యందు హృదయపూర్వక కృతజ్ఞతలు ప్రదర్శించబడునట్లుగా కృతజ్ఞతా గుణమును విస్తరింపనియ్యుడి. **R2842:4 (Hymn 68)**

## మే - 30

**"ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" (యోహాను 16:13)**

మన ప్రభువు యొక్క వాగ్దానమునకు అనుగుణముగా పరిశుద్ధాత్మ ప్రతిష్ఠించబడిన తరగతికి మరియు క్రీస్తు శరీరమగు నిజమైన సంఘమునందు నివసించుటకు మాత్రమే పంపబడి యున్నది, ఆయన సంఘమగు శరీరము యొక్క శిరస్సగు మన ప్రభువుతో మనమును ఇతరులందరును సహవాసము కలిగియున్నప్పటి నుండి తద్వారా మన ప్రత్యేక అధికారముగా మరియు మన న్యాయమైన భాగముగా పరిశుద్ధాత్మను పొందుకొని దానిచేత ప్రభావితుల మవుతున్నాము. ఈ ఆత్మ ద్వారా మనము ఆత్మీయ స్వభావము నందు జన్మింపబడి "క్రీస్తు శరీరము"నకు చెందిన అత్యున్నతమగు గొప్ప మరియు విలువైన వాగ్దానములన్నిటికి వారసులమయ్యాము. **R2820:3 (Hymn 91)**

## మే - 31

**"అయితే మనము నశించుటకు వెనుకతీయువారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగినవారమై యున్నాము". (హెబ్రీ. 10:39)**

ప్రభువును అనుసరించుటకు సమస్తమును విడిచిపెట్టిన వారందరికీ మా ఉపదేశమేమనగా మనము వెనుకకు చూడకూడదు, మనము నమ్మదగిన అద్భుతమైన నిబంధన చేసుకొనియున్నాము, దైవీక ఆమోదము కలిగి మన ప్రభువుతో కలిసి ఆయన యొక్క ఆశ్చర్యకరమైన పనిలో నమ్మదగిన అద్భుతమైన బహుమానమును పొందుకొనుటకు మనము మార్గములో నున్నామని ఎంచుచున్నాము. మనము మన ముందుంచబడిన పరుగు పందెములో ఓపికతో పరుగెత్తునట్లు విశ్వాసమునకు కర్తయగు  యేసును చూచుచు  ఆయన తానే దానిని మనలో పరిపూర్తి చేయువరకు ప్రతీ భారమును, చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టవలెనని అపొస్తలుడు మనలను ఎంతగానో కోరుకొనుచున్నాడు. సాధ్యమైనంత త్వరగా మన క్రైస్తవ అనుభవముల ప్రారంభములోనే గొర్రెపిల్ల యొక్క అనుచరులగుటకు మన చిత్తములన్నిటిని ఒక్కసారిగా విడిచిపెట్టెదము. సాధ్యమైంత తెలివిగా మన పరుగును తుదముట్టించుట కొరకు దీనికి సంబంధించి ఇతరుల యుక్తమగు అవసరముల కనుగుణముగా మన తాత్కాలికమైన వ్యవహారాలు మరియు ఆసక్తులను ఒక్కసారిగా క్రమపరచుకొని మరియు మన పరుగు ముగిసేవరకు నమ్మకముగా ఉందాము. **R3721:5 (Hymn 277)**

## జూన్ - 1

**"నీ భారము యెహోవామీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును" (కీర్తనలు 55:22)**

దేవుని యొక్క పరిశుద్ధులు ఎవరైనను ఇరుకైన మార్గమందు ప్రయాణపు అనుభవములను పొందుటలో కన్నీరు విడువవచ్చు, కానీ ఎవరును కూడా సణుగకూడదు, అలా చేసినట్లైతే క్షమింపదగినవారు కారు. ప్రతీ ఒక్కరు గురువుతో **"తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా?"** అని సంతోషముగా చెప్పవలెను. మోషే వలె దేవునియందు సరైన విశ్వాసముతో ఎవరైతే చేదు అను ఊటలను సమీపించుదురో వారికి జీవితపు శ్రమలనుండి చేదును తీసివేయు విలువైన వాగ్దానములను ప్రభువు తెలియపరచును. ఇశ్రాయేలీయులు చేదైన నీటి బుగ్గల నుండి ఏలీమునకు, దాని యొక్క నీడ మరియు విశ్రాంతికి నడిపించబడినట్లుగా దేవుని యొక్క ఆత్మీయ ఇశ్రాయేలీయులు కూడా వారు భరించగలిగినంత కంటే అధికముగా శోధింపబడరు మరియు పరీక్షింపబడరు. **R5278:6 (Hymn 112)**

## జూన్ - 2

**"మీరు యెహోవాకు నిత్యమైన దహనబలి రూపముగా ప్రతి దినము నిర్దోషమైన యేడాదివగు రెండు మగ గొఱ్ఱ పిల్లలను అర్పింప వలెను. వాటిలో ఒక గొఱ్ఱపిల్లను ఉదయమందు అర్పించి సాయంకాలమందు రెండవదానిని అర్పింపవలెను." (సంఖ్యాకాండము 28:3, 4)**

మన బలి ఎప్పుడును లోపాలతో కూడినదై, అపరిపూర్ణమైనదై యుండగా, మన విమోచకుని యొక్క యోగ్యత ద్వారా తండ్రికి మన బలిని సమర్పించినట్లైతే, అది పరిశుద్ధమును మరియు ఎటువంటి లోపాలు, మచ్చలు లేనిదిగా ఎంచబడును, మనము అర్పించు బలి ప్రభువు ద్వారా పరిశుద్ధమును మరియు అనుకూలమైనదైతే **(రోమా 12:1; 1 పేతురు 2:5)**, మన అర్పణ ఎంత చిన్నదైనను, బలికి కలుగు బహుమానము మనదే. అయుతే, మన బలి మన:పూర్వకముగా అర్పించు బలిగా ఉండాలి మరియు పూర్తిగా దహించబడిన

బలిగా ఉండాలి, బలిపీఠములో అగ్నిచేత కాల్చబడుతుండగా దానిలో నుండి ఒక చిన్న ముక్కనైనను వెనుకకు తీసుకొనకూడదు. గురువగు యేసు యొక్క ఆత్మను కలియున్నవారెవరును కూడా వారి యొక్క బలి మొత్తమును చాలా చిన్నదని గ్రహించినవారై దాని నుండి ఒక చిన్న భాగమునైనను వెనుకకు తీసుకొనుటకు ప్రయత్నించక, దీనికి బదులుగా వారు బలి అర్పించుట ఒక నగ కొరకు, గొప్ప విలువైన ఒక ముత్యము కొరకు పనికిమాలిన లేదా విలువలేనటువంటి పొట్టును అర్పించునట్లుగా నున్నదని నిజముగానే భావించుదురు. **R1133:1 (Hymn 325)**

## <u>జూన్ - 3</u>

**"పరిశుద్ధత...కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు." (హెబ్రీ. 12:14)**

మన జేబులలో వేసుకొనుటకు పరిశుద్ధత అనునది ఒక తాయెత్తు లేదా ఆభరణము కాదు, అప్పుడప్పుడు ధరించుకొనుటకు ఇది ఒక వస్త్రము కాదు. పరిశుద్ధత ఒక లోహపు ముక్కను అధికముగా పదునుపెట్టుటను పోలియున్నది. ఇది లోహమంతటను వ్యాపించి దాని యొక్క సాధారణ లక్షణములను తీసివేసి, దీని యొక్క సొంత స్వభావములోనికి మార్పు చెందును. నిజమే, మనము మొదటగా పాపము నుండి తొలగి, విమోచకుడగు యేసును అంగీకరించి, మనల్ని మనము దేవునికి సమర్పించు కొనినప్పుడు క్రీస్తు యొక్క నీతి యను వస్త్రము ప్రభువు ప్రజలగు మనలకు దయచేయబడిన స్థితి పరిశుద్ధతగా ఎంచబడెను, అయితే ఇది సరిపోదు. మనము కోరిన స్వభావమును పొందుకొనుటకు మనము తప్పక కష్టపడవలెను లేదా అపొస్తలుడు వ్యక్తపరచినట్లుగా ప్రభువు తన పరిశుద్ధ చిత్తమును మనలో నెరవేర్చుకొనుటకు మనము తప్పక అనుమతించవలెను మరియు అవకాశములు, సందర్భములు దొరికినప్పుడు ఆయన యొక్క పరిశుద్ధ సంకల్పము మనలో పరిశుద్ధ ప్రవర్తనను అభివృద్ధి చేయుటకు తప్పక అనుమతించవలెను. **R5739:3 (Hymn 219)**

## జూన్ - 4

**"చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు...విశ్వసించుచు... చెప్పనశక్యమును నైన సంతోషముగలవారై ఆనందించుచున్నారు." (1 పేతురు 1:8)**

క్రీస్తు నామమును భరించు మంచివారగు అనేకులు వారి భవిష్యత్తును గూర్చి దేవుని పట్ల ఒక నిరీక్షణను కలిగియుందురు, అయితే ప్రస్తుతకాల మందు తన రక్షణ గూర్చి చాలా తక్కువ ఆనందమును కలిగియుందురు. ఇటువంటివారు వారి యొక్క ప్రత్యేక అధికారమునకు తగినట్లుగా జీవించుట లేదు. వారు వారి సజీవమైన శిరస్సగు క్రీస్తులోనికి చక్కగా ఎదిగినవారు కారు. వారు తమ విశ్వాసమునకు ధైర్యము, జ్ఞానము, సహనము, దైవత్వము, సహోదరుల ప్రేమ, అందరిని ప్రేమించు గుణమును జతచేయుట ద్వారా వారి విశ్వాసమును పెంచుకొనవలెను. ఈవిధముగా క్రీస్తు యొక్క పాఠశాల నిబంధనలకు అనుగుణముగా ప్రవర్తించినట్లైతే, పాపము మరియు మరణమను నాశనకరమైన గుంటలో నుండి ప్రభువు వారి పాదములను లేవనెత్తి యేసు క్రీస్తు అను బండపై నిలిపెను అనియు అంతేగాకుండా **"మన దేవుని కృప అను క్రొత్త కీర్తనను ఆయన నా నోట నుంచియున్నాడు"** అని అత్యధికముగా చెప్పగలరు. **R3496:5 (Hymn 113)**

## జూన్ - 5

**"నా జనుల విశ్రమ స్థలమునందును ఆశ్రయ స్థానములయందును సుఖకరమైన నివాసముల యందును నివసించెదరు" (యెషయా 32:17)**

మనము ప్రభువుకు సమీపముగా నివసించినట్లైతే, మన విశ్వాసము గొప్పదిగా నుండును. మనము దైవీక మార్గదర్శకత్వమును లేదా మార్గమును ఎంత అధికముగా గ్రహించుదుమో, అంత అధికముగా ఆయన మనలను బలపరచుటకు, స్థిరపరచుటకు మనకు దయచేసిన కృపలను వినియోగించు దుము. మనము కష్ట సమయములో ఆయనను పిలువవచ్చుబీ మనము ప్రార్థనలో యొద్దకు వెళ్లవచ్చు, ఆయన యందు నమ్మకముంచిన వారిని మరియు అతడు నియమించిన మార్గమందు నడుచుటకు నిజాయితీగా కోరుకొని,

ప్రయత్నించువారిని ఆయన ఎన్నడును విఫలమవ్వ నివ్వడు. ఇది నిజము, మనము మన ప్రయాణములో పరిపూర్ణ నమ్మకము మరియు విశ్వాసము కలిగి ముందుకు వెళ్లుదము. ప్రభువునకు మన సమస్తమును ప్రతిష్ఠించుకొనిన మనము ఆయన యొక్క నడుపుదల కొరకు, మన జీవిత వ్యవహారములన్నిటిలోను ఆయన ప్రసన్నత మనతో నుండుటకు గట్టిగా కృషి చేయవలెను. **R5548:3 (Hymn 180)**

## జూన్ - 6

**"యెహోవాకు క్రొత్త కీర్తన పాడుడి. భక్తులు(పరిశుద్ధులు) కూడుకొను సమాజములో ఆయనకు స్తోత్ర గీతము పాడుడి. వారినోట దేవునికి చేయబడు ఉత్సాహస్తోత్రములున్నవి." (కీర్తన 149:1, 6)**

గతములో కంటే ప్రస్తుతము పరిశుద్ధులు మరింత జ్ఞానముగా మరియు పూర్తిగా దేవునిని స్తుతించగలరు. అజ్ఞానం, దురభిప్రాయము, మర్మములు మరియు చీకటి చాలా దూరంగా పారిపోయినందున మనము దేవుని యొక్క గుణలక్షణమును బాగుగా చూడగలుగుతున్నాము. దేవుని వాక్యము గతంలో కంటే మరింత ప్రకాశ వంతముగా ప్రకాశిస్తూ ఉంది. సహో. జాన్ కాల్విన్ ఆయన నోట అధికమైనటువంటి దేవుని గూర్చిన ఘనమైన స్తుతులను కలిగియుండెనని మనము చూడలేము, ఎందుకంటే మన దేవుడు వేలాది లక్షలమంది మానవులను నిత్యమైన వేదనకు అప్పగించునని ప్రకటించుట నిశ్చయముగా ఘనమైన స్తుతి కాదు. ఇదేవిధమైన భయంకరమైన సిద్ధాంతాన్ని ఈ దినమున బోధించుచున్న వారును వారినోట దేవుని గూర్చిన గొప్ప స్తుతులను కలిగియున్నారని చెప్పబడలేదు. ఈవిధమైన ఏదేని నమ్మకములు మరియు బోధనలకు సంబంధించినంత వరకు నిజమైన స్తుతులనేవి లేదు. దేవుని మాటలను సమీపముగా నుంచుకొనియున్న ఆయన యొక్క ప్రజలు ప్రస్తుతము దేవుని ప్రేమ, జ్ఞానము, నీతి మరియు శక్తిని గూర్చిన అద్భుతమైన కథను మునుపెన్నడును లేనివిధముగా ప్రచురించగలుగుతున్నారు. **R5804:4 (Hymn 96)**

## జూన్ - 7

**"సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను." (2 కొరింథీ 11:3)**

ప్రభువు యొక్క ప్రజలు క్రీస్తు నిమిత్తము అవమానము మొదలగునవి భరించుట విలువైనదని ఎంచుచు దాని నిమిత్తము సంతోషించుచు మరియు అన్ని విషయములయందును తండ్రికి ఎల్లప్పుడును కృతజ్ఞతలు చెల్లించుచూ సంతోషకరమైన జీవితమును జీవించుటకు గట్టిగా కృషి చేయుచున్నారు. అయితే అపొస్తలుడు తెలియజేయునట్లుగా మనము భయముతో సంతోషించుదుముబీ మన సంతోషము నిర్లక్ష్యముతో కూడినదిగా, స్వీయ-సంతృప్తితో కూడినదిగా నుండకూడదు, ఇటువంటిది మనల్ని చిక్కులలో బెట్టును. మనలను ప్రేమించినవాడును, మనలను కొనినవాడును, ఇప్పుడును ఎల్లప్పుడును మనతోపాటు నున్నవాడును, మన గొప్ప స్నేహితుడును మరియు నిజమైన మార్గదర్శకుడునైన వానియందు మన సంతోషించవలెను. మన సొంత బలము, ధైర్యము మరియు జ్ఞానమును తలుచుకొని మనము సంతోషంచకూడదు, అయితే మనకు ఒక రక్షకుడు ఉన్నాడు, ఆయన గొప్పవాడు, ఆయన ద్వారా తండ్రి యొద్దకు వచ్చుటకు అన్నిటి నుండియు మనలను విడిపించుటకు ఆయన సమర్థుడు. కావున ప్రభువు మన బలము, విశ్వాసము, మన కేడెము, డాలునైయున్నాడు. **R3886:3 (Hymn 93)**

## జూన్ - 8

**"తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు." (యోహాను 15:13)**

ప్రభువు మనకు చెప్పునదేమనగా క్రీస్తు శరీరము నందలి ఒక సభ్యుని కొరకు, ప్రతిష్ఠించబడిన ఒక విశ్వాసి కొరకు మనము ఏమి చేసినను అది ఆయనకే చేసియున్నామని ప్రభువు ఎంచును. అందువల్ల ప్రభువు యొక్క సేవలో మన జీవితాలను అర్పించుట మన బాధ్యత, మన ప్రత్యేకహక్కును మరియు మనకు ఆనందమునై యున్నది. మనము సహోదరుల పట్ల ఇటువంటి ప్రేమను తప్పక

కలిగియుండవలెను ఎందుకనగా వారు ఆయనవారైయున్నారు. ప్రభువు యెడల మన భక్తి, విశ్వాసమును ఆయనకు కనపరచు నిమిత్తము, ఆయన నిమిత్తమును ఆయనవారగు మన సహోదరుల కొరకు మన జీవితాలను అర్పించుటకు మనము సంతోషించెదము. సహోదరుల సేవలో, భౌతికమైన సేవలో మన శారీరక బలాన్ని, ఆరోగ్యాన్ని, జీవితాన్ని తప్పనిసరిగా అర్పించుటయని కాదు, అయినను ఇవి చాలా సందర్భాల్లో చాలా లాభదాయకముగా నుండును. ప్రభువు యొక్క అనుచరులు శరీరానుసారముగా సహోదరులు కాదు గానీ, ఆత్మానుసారముగా సహోదరులునైయున్నారు, కావున సహోదరుల కొరకు మీ ప్రాణములు పెట్టుడని ఆదేశించుట ముఖ్యముగా ప్రభువు ప్రజల యొక్క ఆత్మీయ అవసరతల విషయమై, ఆసక్తి గలిగి చేయు సేవలో మన భౌతిక ఆరోగ్యమును, బలమును, జ్ఞానమును, తలాంతులను వారి కొరకై అర్పించుటయే. ఉదాహరణకు, సత్యమును బోధించుట యందు, త్యాగాలు లేదా స్వీయ-తిరస్కరణలు చేయవలసి వచ్చినట్లైతే, మన బలమును కోల్పోవలసి వచ్చినట్లైతే, యిదియే క్రీస్తు శరీరమగు తోటి సభ్యులకొరకు, సహోదరులకొరకు ఒకని జీవమును అర్పించుటయగును. **R3932:6 (Hymn 191)**

## జూన్ - 9

**"సహోదర ప్రేమగలవారును, కరుణాచిత్తులును, వినయమనస్కులునై యుండుడి." (1 పేతురు 3:8)**

సహోదరుల పట్ల ప్రేమ కలిగియుండుట క్రీస్తు శరీరములో మనము సభ్యత్వము కలిగియున్నామనుటకు నిస్సందేహమైన ఒక రుజువుగా నున్నదని లేఖనాలలో వ్రాయబడియున్నది. ఒక్కొక్కరు వేర్వేరు స్థాయిలలో సహోదర ప్రేమను కలిగియుండవచ్చు, అయితే మనము ప్రభువువారమైనయెడల సహోదర ప్రేమను తప్పక కలిగియుండవలెను, ఎందుకంటే "ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడు కాడు"-(రోమా 8:9) అని వ్రాయబడియున్నది. అయితే, సహోదరుల కొరకైన ఈ పరిశుద్ధ ప్రేమ అను జ్వాల మన హృదయాలలో వెలిగింపబడినంత మాత్రాన సరిపోదు, అది జ్వలించుచూ, కాలుచూ మనలో ప్రేమ యొక్క వేడిమిని మాత్రమేగాక సహోదరులలో వివిధ

లోపములు, బలహీనతలను మాత్రము చూడక, వారిలోని ప్రతీ మంచి గుణమును జాగ్రత్తగా గమనించు స్వభావమును అభివృద్ధి చేయు అమితమైన ప్రేమను ఉత్పత్తి చేయును, అయితే ఈ ప్రేమ సహోదరుల పక్షమున జీవమును అర్పించుటకును సిద్ధముగానున్నది, ఎందుకంటే వీరు ఆయన కొరకు ప్రతిష్ఠించబడినవారై యున్నారు, వీరు ఎట్లయినను పాపము మరియు బలహీనతలకు విరోధముగా పోరాడవలెను. **R3932:2 (Hymn 218)**

## జూన్ - 10

**"ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును." (యోహాను 7:17)**

సత్యము పట్ల ప్రేమ లేకుండా ఎవరును కూడా ప్రస్తుత సత్య వెలుగును పొందుకొనుటకు అనుగ్రహప్రాప్తులుగా నుండరని మేము విశ్వసిస్తున్నాము. దీని కంటే అధికముగా మనము సత్యము కొరకైన నిష్కపటమైన ప్రేమను, నిజాయితీగల ఆలోచనలు మరియు క్రియలను గర్వము, వాంఛ, వ్యర్థమైన మహిమ లేదా ఏ ఇతర విషయము కొరకైనను త్యాగము చేసినట్లైతే, తత్ఫలితముగా ప్రస్తుత సత్యమును నష్టపరచుకొనెదరు. ప్రస్తుతము ఈ యుగ సమాప్తియందు ఆయన బలమైన వంచనను పంపునని మరియు ప్రేమగలిగి సత్యమును పొందుకొననివారు, అసత్యమందు సంతోషించువారందరును ఆ అబద్ధమును నమ్మి మోసపోవుదురనియు అపొస్తలుల ద్వారా మన ప్రభువు అందించిన సందేశమును ఎల్లప్పుడు మనము జ్ఞాపక ముంచుకొనెదము. ఎవరి దుర్వినియోగము వారికి నిశ్చయముగా ప్రమాదమును తలపెట్టుననియు ప్రభువు నుండి మనము ఎడబాయునట్లును, ఇకముందును, ప్రస్తుతమును ఆయన యొక్క సేవ నుండి మనము తిరస్కరింపబడునట్లు చేయును. **R3847:5 (Hymn 49)**

## జూన్ - 11

**"ఈ సంగతులకు మీరే సాక్షులు." (లూకా 24:48)**

అపొస్తలులు విమోచకుని యొక్క కన్యక పుట్టుకను గురించి మాత్రమేగాక,

ఆయన యొక్క పరిశుద్ధమగు, అంకింతం చేయబడిన జీవితము గురించి మాత్రమేగాక, మన ప్రభువు యొక్క పునరుత్థానము మాత్రమేగాక, ఆయన పరలోకమునకు ఆరోహణమాయెననుటకు మాత్రము సాక్షులుగా నుండక, ఈ వాస్తవములన్నింటితో పాటు ఆయన ధర్మశాస్త్రమంతటిని నెరవేర్చి, సరియైనటువంటి మరియు అన్ని అర్హతలను కలిగిన విమోచకుడైయున్నాడని మరియు ప్రస్తుతము ఆయన తన ద్వారా తండ్రియొద్దకు వచ్చువారికి సహాయము చేయుటకు ఎల్లప్పుడును జీవించుచున్నాడనియు తెలియజేయు టకును సాక్షులైయున్నారు. అపొస్తలులు ఎంత విశ్వాసము గలిగి వారి సేవను నిర్వర్తించారు! నిజముగానే, అపొస్తలుడైన పౌలు ప్రకటించినవిధముగ వారు దేవుని యొక్క మొత్తం ఆలోచనను ప్రకటించక ఏదియు మరుగుచేయలేదు. లోకపు జ్ఞానము ఒక నేరస్థుడిని తమ గురువు, బోధకుడిగా కలిగియుండుటకు తిరస్కరించును, మరియు వారి నాయకునికి అనుచరులను సమకూర్చు పనియందు వారిని పూర్తిగా అడ్డుకుంటుంది. కానీ, ఈ నమ్మకమైన సాక్షులగు అపొస్తలులు రక్త మాంసములకు ఏమి బోధించాలనే విషయమును ఆలోచించుకొనక, వారు కేవలం దాని వివరములన్నింటితోపాటు కథను తెలిపిరి, పేతురు యేసును ఎరుగననుటను, ఇస్కరియోతు యూదా ఆయనను అప్పగించుటను మరియు వారిలో ఎవడు గొప్పవాడను విషయమై వివాదము పెట్టుకొనుటను మొదలైనవాటన్నింటిలో దేనినైనను వారు చెప్పకుండా నిర్లక్ష్యపరచలేదు. దేవుడు బయలుపరచ ఉద్దేశించిన సత్యమంతటిని వారు బోధించారు, వాటికి రుజువుగా ఆ సత్యమంతయు వారిద్వారా పరిశుద్ధ గ్రంథమందు లిఖింపబడి మనకు లభించెను. **R3911:3 (Hymn 23)**

## జూన్ - 12

**"ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును." (ఫిలిప్పీ 2:10)**

మన యొక్క ప్రభువు, గురువును దేవుడు ఇంతగా హెచ్చించుటను తలచుకొనప్పుడు, ఈ సువార్త యుగమందు పిలువబడి,ఏర్పరచబడి,నమ్మకమైన పరిశుద్ధులను(పెళ్ళికుమార్తె) భార్య తరగతిలో సభ్యులుగా చేసి, ఆయన ఘనత, మహిమ, అక్షయత మొదలగువాటిలో తోటివారసులనగా చేయుచున్నాడు

అనునది మనము మరవకూడదు. దీనిని మనము మనస్సులో ఉంచినట్లయితే మనము క్రియలలో, మాటలలో, దైవభక్తిలోను ఎటువంటి వారుగాఉండాలి! భూసంబంధమైన సంతోషము, దుఃఖము, ఐశ్వర్యము దరిద్రత, బలహీనతయు, తగ్గింపును ఎంత అల్పమైనదిగా ఉండాలి! మహా గొప్పదైన మరియు విలువైన వాగ్దానములకు అర్హత కలిగినవారమగుటకు మన యొక్క పిలుపును,ఏర్పాటును నిశ్చయము చేసుకొనుటకు మనము తీవ్రముగా ప్రయత్నించెదము. **R3979:4 (Hymn 25)**

## జూన్ - 13

**"అయినను ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలముబీ దాని అంతము నిత్యజీవము." (రోమా 6:22)**

ఇవి నిజముగానే జీవమును గూర్చిన అద్భుతమైన మాటలు! ఇవి మనకు నిరీక్షణను కలిగించి స్ఫూర్తి నిస్తున్నది. దేవుడు మాంసపు కచ్చితమైన పరిపూర్ణతకు బదులుగా పరిపూర్ణ హృదయపు ఉద్దేశాలను అంగీకరించునప్పుడు నిజముగానే పరిపూర్ణత విషయమై ఆయన మనకొరకు నిర్ణయించిన స్థాయిని మనము చేరుకొనెద మను నిరీక్షణను కలిగియుందము. మనము ఆత్మానుసారముగా నడవగలము. మన మర్త్యమగు శరీరములకు సంబంధించినంత వరకు మనము ఆత్మీయ అవసరతలను తగినట్లుగా నడువలేము, కానీ మన మనసులు ఆత్మానుసారముగా నడువగలవు, మన ఉద్దేశములు పరిపూర్ణముగా నుండును మరియు మన పరలోకపు తండ్రి మనము పరిపూర్ణ ఉద్దేశమును కలిగియుండి, సాధ్యమైనంత వరకు మన శరీరముపై పరిపూర్ణ నియంత్రణను కలిగియుండాలని కోరుకొనుచున్నాడు. **R4869:5 (Hymn 267)**

## జూన్ - 14

**"కష్ట కాలమందు వారు యెహోవాకు మొఱ్ఱపెట్టిరి, ఆయన వారి ఆపదలలో నుండి వారిని విడిపించెను." (కీర్తన 107:13)**

ఇశ్రాయేలీయుల శ్రమ ప్రభావము వారి హృదయాలను ప్రభువు వైపు

మళ్ళించడమే కాక, వాగ్దానం చేయబడిన సహాయం కొరకు మొరపెట్టుటకు వారిని ప్రభావితం చేసెను, కావున ప్రపంచము, శరీరము, సాతాను, పాపము మరియు మరణము యొుక్క బంధకముతో మనము కలిగియున్న అనుభవములన్నియు తండ్రి యొుక్క వాగ్దానమును కలిగియున్న క్రీస్తు నందలి నూతన సృష్టియగువారు సహాయము కొరకు తండ్రికి మొరపెట్టునట్లు చేయును. ఇవన్నియు మనము సహాయము చేయు దేవుని కొరకు వేచియుండుటకు, పరలోకము నుండి ఆయన కుమారుని కొరకు వేచియుండుటకు మరియు కుమారుని రెండవ రాకడయందు మూలుగుచూ, ప్రసవవేదన పడుచున్న ఈ సృష్టి యొుక్క విమోచనను ఎదురుచూచుటకు అత్యధికముగా దారితీయును. కాబట్టి, మనం సరిగ్గా అభ్యాసము చేసినట్లైతే, ప్రస్తుత బాధలు మరియు కష్టాలన్నియు మనకు చాలా ఎక్కువైన మరియు శాశ్వతమైన మహిమ భారమును కలుగజేయుచున్నది అనేది నిజం కాదా? నిజమే. నిజమైన ఇశ్రాయేలీయులుగా అబ్రాహాము యొుక్క వాగ్దానమునందు మనకు విశ్వాసమున్నట్లైతే, అపొస్తలుడు వివరించినట్లుగా ఆ వాగ్దానములను మన ఆత్మలకు నిశ్చయమైన మరియు స్థిరమైన ఒక లంగరుగా మనము కలిగియుండి, మన యొుక్క మాదిరియగు యేసుక్రీస్తు మనకొరకు ప్రవేశించి మనకొరకు ప్రాయశ్చిత్తం చేసిన చోట అనగా తెరకు అవతల మనము ప్రవేశించి, ఆయన మనకు దయచేసిన ఆశీర్వాదకరమైన విడుదలను త్వరలో పునరుత్థాన మార్పు నందు మనమును అనుభవించుదమని నిరీక్షించుచున్నాము, అప్పుడు ఒక క్షణములో, ఒక రెప్పపాటున మనమును ఆయనవలె మార్చబడి, ఆయన యున్నట్లుగానే ఆయనను చూచుదుము మరియు ఆయన మహిమను పంచుకొనెదము. **R3983:6 (Hymn 56)**

## <u>జూన్ - 15</u>

**“యెహోవా కత్తి చేతను ఈటెచేతను రక్షించువాడుకాడని యీ దండువారందరు తెలిసికొందురుబీ యుద్ధము యెహోవాదేబీ ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునని చెప్పెను.” (1 సమూయేలు 17:47)**

పాత కాలపు ఈ కథ నుండి ప్రస్తుత కాలపు “క్రొత్త సృష్టి” పొదుకొనగల పాఠమేమిటి? దావీదు అను పేరునకు ప్రియమైనవాడని అర్థము, ఇది అనేక

విధాలుగా శిరస్సు మరియు శరీరమును కలిపి క్రీస్తుని సూచించుచున్నది. గొల్యాతుతో దావీదుకు కలిగిన అనుభవము మొదటగా అరణ్యమందు 40 దినముల యొక్క శోధన కాలమందు సాతానుతో మన ప్రభువునకు కలిగిన వివాదమును బాగుగా వివరిస్తున్నది. ఆ సందర్భములో సాతానుపై మన ప్రభువు సాధించిన విజయం, తండ్రికి ఆయన చూపిన విధేయత మరియు ఆయనకు అప్పగించిన పని, తన సొంత స్వీయ-త్యాగము, దేవునితో మరియు అతని ఏర్పాట్లకు అనుగుణంగా ఉండాలని కోరుకునే మానవజాతి అంతయు సాధించిన విజయం. **"భయపడకుడి, నేను లోకమును జయించియున్నాను"** అని ఆయన మనకు ప్రకటించలేదా? ఈ ప్రపంచ అధిపతియగు సాతానును జయించుట ద్వారా అదే సమయమున పాపపు సేవకులు మరియు దుష్ట సైన్యములన్నిటిపై ఆయన విజయము సాధించాడు. అతను దేవునికి మరియు ఆయనతో చేసుకొనిన తన నిబంధన సంబంధమునకు మరియు అతనికి ఇవ్వబడిన బాధ్యతకు నమ్మకమైనవానిగా నిలబడి, "ఇది వ్రాయబడియున్నది" అంటూ సత్యమను గులకరాళ్ళను సాతానుపై విసిరెను. గొల్యాతు దావీదు ముందు పడిపోయినట్లుగా సాతాను మన ప్రభువుచేత ఓడించబడ్డాడు, మన ప్రభువు **"సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని" - (లూకా 10:18)** అని ప్రకటించెను. తాను జయించినందున **"పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" - (మత్తయి 28:18)** అని కూడా ప్రకటించెను, అతని శిష్యులను ఆయన నామమందు ఇదేవిధముగా ఆయన బలముతో యుద్ధము చేయుటకు మరియు జయించుటకును పంపెను, వీరు చివరిగా అతని రాజ్యమందు **"భూమిలోని సకల వంశములను ఆశీర్వదించు" పనిలో ఆయనతో పాటు పాలుపంచుకొనెదరు. R4216:4 (Hymn App. G)**

## జూన్ - 16

**"మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు కలుగజేయక, పవిత్రతతోను జ్ఞానముతోను దీర్ఘ శాంతముతోను దయతోను పరిశుద్ధాత్మవలనను నిష్కపటమైన ప్రేమతోను..." (2 కొరింథీ. 6:4, 6)**

ఒకడు ఎంత పరిశుద్ధముగా నుంటాడో అంతగా నిశ్చయముగా గురిగా మారుతాడు. ఇతర పక్షులన్నిటి కంటెను వేటాడేవారికి మచ్చలుగల పక్షులే ఎక్కువ గురిగా నుండుటని మీరు గమనించవచ్చు. కావున ప్రభువు యొక్క యింటి పాత్రలను మోస్తున్నవారందరు దుష్టుని మండుతున్న బాణాలకు ప్రత్యేకమైన లక్ష్యముగా నుందురు. కావున మనము ప్రపంచమునకు, మాంసానికి, సాతానుకి వ్యతిరేకముగా తప్పక పోరాడవలెను. సరైన హృదయ స్థితిని కలిగినవారు, హృదయశుద్ధిగలవారును, దేవుని బిడ్డలుగా నుండుటకు కోరుకొనువారు వారి వస్త్రాలను శుభ్రముగానుండునట్లు చూచుకొనవలెను, అట్లు వారు చూడకపోతే, కచ్చితముగా వారి వస్త్రాలను మురికి చేసుకొనెదరు. సాతాను వారిని తాకడానికి ముఖ్యముగా ప్రయత్నిస్తున్నాడు, సాతాను ఎక్కడ తాకినను అక్కడ అపవిత్రత యున్నదని మనకు తెలుసు. దుష్టుడు ఎవరిని తాకినను వారు కొంత గాయపరచబడుదురు. దుష్టుడు ఒకనిని తాకకమునుపు వ్యక్తిగతముగా వారిలో కొంతవరకు అపరాధభావము ఉన్నది. **R5259:5 (Hymn 258)**

## <u>జూన్ - 17</u>

**"అంతట యేసు వారితోకూడ గెత్సేమనే అనబడిన చోటికి వచ్చి- నేను అక్కడికి వెళ్లి ప్రార్థనచేసి వచ్చువరకు మీరిక్కడ కూర్చుండుడని శిష్యులతో చెప్పి" (మత్తయి 26:36)**

ప్రస్తుత కోతకాలమందు ప్రభువు యొక్క ప్రజలుగానున్న మనము సంఘము యొక్క గెత్సేమనే అనబడిన ఘడియను సమీపించియున్నాము కామా? కావలసినంత మేరకు యిదివరకే మనము శోధించబడుట లేదా? శరీరము నందలి చివరి సభ్యులు లేదా అవయవములుగా నుండువారు బలిని పూర్తి చేయుటకు శిరస్సును త్వరగా అనుసరించుట లేదా? పరీక్షకు మనము ఎలా సిద్ధముగా నున్నాము? మనము నిద్రించుచున్నామా? లేదా నిద్రపోవువారు రాత్రివేళ నిద్రపోవుదురు, అయితే మనము పగటివారమై యున్నాము గనుక మత్తులమైయుండక మెలకువగా నుండి, ఈ చెడ్డ దినములలో నిలువబడుటకు సమర్థులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనవలెను, యిదివరకే మనము శోధింపబడుచున్నాము, యింకను సమీప భవిష్యత్తునందు

నిస్సందేహముగా కఠినమైన శోధనలు మనకు కలుగును అంటున్న అపొస్తలుని మాటలకు శ్రద్ధ వహిస్తున్నామా? అందరు ఆయనను విడిచి పారిపోయినట్లుగా సాధారణముగా మనమును చేయి విడువబడు సమయము వచ్చుచుండగా ఆ సమయమునకు మనము సిద్ధముగా నున్నామా? శోధన సమయములో మనము ఎంత ధైర్యముగా ఉంటామనేది గురువు యొక్క మాదిరిని మనము ఎంతగా అనుసరిస్తున్నాము అనేదానిపై మరియు మనము దైవీక ఆమోదాన్ని కలిగియున్నామను సానుకూల విశ్వాసమును పొందియుండుటపై ఆధారపడియున్నది. దేవుని చిత్త ప్రకారము గెత్సేమనే అనుభవము మనకు వచ్చినట్లైతే, దానిని మనము తప్పించుకొనకయుందము గాక, అయితే బలమైన ఏడ్పు, కన్నీళ్లతో మహిమాన్వితమైన మొదటి పునరుత్థానము ద్వారా మరణము నుండి మనలను రక్షించుటకు శక్తిమంతుడైన వానివైపు చూద్దాము మరియు మనకొరకు ఒక న్యాయవాదియు, ఒక సహాయకుడును ఉన్నాడని జ్ఞాపకముంచు కొనెదము. ఆ ప్రభువే మన దేవదూతయై తండ్రి యొక్క సందేశమును మనతో మాట్లాడుతూ, మనము ఆయన ప్రేమ యందు నిలిచియున్నట్లైతే అంతయు సవ్యముగా ముగియుననియు మరియు మనలను జయించినవారిగా బయటికి తీసుకొనివచ్చుటకును, ఆయన త్యాగబలి ద్వారా జయించినవారిగానేకాక అంతకంటే అధికముగా ఉన్నతస్థాయికి తీసుకొనివచ్చుటకు ఆయన సమర్థుడనియు, సిద్ధముగా నున్నాడనియు మనకు చెప్పుచున్నాడు. **R3886:6 (Hymn 120)**

## జూన్ - 18

**“మీరు సమ్మతించి నా మాట వినినయెడల మీరు భూమి యొక్క మంచిపదార్థములను అనుభవింతురు.” (యెషయా 1:19)**

మనము క్రమముగా దేవుని ప్రతినిధులుగా నుండి, తర్వాత ప్రపంచమును దేవుని అవసరతల కనుగుణముగా విధేయత చూపునట్లు నడిపించుటకొరకు మనఃపూర్వకముగా మనము దేవునికి పూర్తిగా విధేయులగునట్లు మనము నేర్చుకొనుటకు స్వీయ-నియంత్రణను గూర్చిన కొన్ని పాఠములను ఆయన మన కొరకు ఏర్పాటు చేసియున్నాడు. తాను విధేయత నేర్చుకొనకుండా ఇతరులను

పరిపాలించుటకు ఎవరికిని అర్హత లేదు అనునది సాధారాణాముగా అంగీకరించబడిన ఒక నియమము. మన ప్రభువైన యేసు తాను పడిన గొప్ప శ్రమల ద్వారా విధేయతను నేర్చుకొనెను. ఆయన సంతోషముగా తన్నుతాను దేవునికి పూర్తిగా సమర్పించుకొనెను. మెస్సీయా గారి యుగమునందలి పని అనగా భవిష్యత్తులో క్రీస్తు పని కొరకు మనము సిద్ధముగా నుండునట్లు ప్రస్తుతము క్రీస్తు యొక్క ఈ ఆత్మ మనలో ప్రత్యక్షపరచబడాలి మరియు అభివృద్ధి చెందాలి. **R5890:2 (Hymn 4)**

## జూన్ - 19

**"మీరు ఆపద్దినమందు...నిలువబడుటకు శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి." (ఎఫెసీ. 6:13)**

ఒకడు యుద్ధము చేయవలెనని ఎదురుచూడనంతవరకు ఎన్నడును కవచమును ధరింపడు. అతడు సిలువ యొక్క సైనికుడైతే, అతనికి "ఆత్మ ఖడ్గము" గొప్ప ఆయుధముగా నుండును, దీనితో అతడు తన బలమును మరియు విశ్వాసము, భక్తిని నిరూపించగలడు. సహోదరులు అతిపరిశుద్ధ విశ్వాసము నందు ఒకరినొకరు కట్టుకొనవలెను, మంచి పోరాటము పోరాడుచూ ప్రభువునకు మరియు సత్యమునకు వారి భక్తిని కనుపరచవలెను. **(యూదా 20, 1 తిమోతి 6:12)** ఎవరైతే చీకటి ప్రభావములకు లోబడుదురో, వారు కొత్త విషయాల క్రమానికి వారిని వారే అనర్హులుగా కనపరచుదురు, మరియు వీరు క్రీస్తు రాజ్యమందు ఆయనతోపాటు భాగస్థులుగా నుందురని ఎదురుచూడకూడదు, అయితే వీరు ప్రభువుచేత అనర్హులుగా తిరస్కరించబడిన వారిలో నొకరుగా నుందురు. **R5098:2 (Hymn 266)**

## జూన్ - 20

**"దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును, కాబట్టి దేవునికి లోబడియుండుడి." (యాకోబు 4:6, 7)**

భవిష్యత్తులో మనము పొందుకొనబోవు మహిమాన్వితమైన నివాసమును

గూర్చి ఎంతో ఆసక్తిగలిగి ఎదురుచూస్తుండగా, ప్రభువు యొక్క మహిమ ఆలయమును నింపునప్పుడు, "మనము ఎరుగబడిన ప్రకారమే ఎరుగుదుము", ఇట్లుండగా క్రీస్తు పాఠశాల యొక్క ప్రభావము ఆశించునట్లుగా మనము నిర్మింపబడుటకు విధేయత చూపనంతవరకు మనము తిరస్కరించబడి ప్రక్కన ఉంచబడుదుము. ప్రత్యేక పాత్ర నుండి మన పేర్లు తొలగించబడును మరియు మన కిరీటములు ఇతరులకు పంచిపెట్టబడును. ఇంత గొప్ప బహుమతిని కోల్పోయే అవకాశాల గురించి పూర్తిగా దృష్టిలో ఉంచుకొని అపొస్తలుడు "ఆయనయొక్క విశ్రాంతిలో ప్రవేశించుదుమను వాగ్దానము ఇంక నిలిచియుండగా, మీలో ఎవడైనను ఒకవేళ ఆ వాగ్దానము పొందకుండ తప్పిపోవునేమో అని భయము కలిగియుందము" అని వ్రాసెను. ఎంతమాత్రము అహంకారమును అభివృద్ధి చేయుట, అపవిత్రమైన ఆశయమును అభివృద్ధి చేయుట ప్రస్తుతము తయారవుతున్న జీవముగల రాళ్లగు సంఘమునకు గొప్ప ప్రమాదమును తలపెట్టును. ఇటువంటి అపరిపూర్ణతలను అభివృద్ధి చేసినట్లైతే అవి ఈ ప్రత్యేక పనికి మనలను అనర్హులనుగా చేయును. అవి మనలో మూర్ఖత లేదా అహంభావమును అభివృద్ధి చేసినట్లతే, ఇవి బహూశా అసూయ, పగ, ద్వేషము, కలహాలు, చెడు మాట్లాడటము, చెడు సందేహాలను కూడా మనలో అభివృద్ధి చేయవచ్చు, ఇవన్నియు క్రీస్తు ఆత్మకు విరోధమైనవి, ఇవి త్వరలో వారిని ఆయనవారిగా నుండుటకు అనర్హులనుగా చేయును. **R4297:5 (Hymn 198)**

## జూన్ - 21

**"నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు." (రోమా 7:18)**

నూతన సృష్టి నూతన తలంపులను పొందుకొనుచూ ఏర్పరచుకొను సమయంలో మాంసమును,మాంసపు క్రియలను చంపబడియుండాలి.దీనికి వ్యతిరేఖముగా మనము మాంసములో ఉన్నాము.కావుననే మాంసపు అలోచనలు మనలో తలెత్తకుండా ఉండునట్లు,వాటిని తిప్పికొట్టవలెను.విశ్వాససంబంధమైన మంచి పోరాటము పోరాడి జయించుటయే నూతన సృష్టి యొక్క

లక్ష్యముఅగును. ఈ పోరాటములో విజయమును చూడడమనేది ప్రభువు ప్రస్తుత సువార్తయుగమునందు సాక్షులుగా జీవించి జయించు ప్రతీ ఒక్కరికి అనుగ్రహించబోవు విలువైన విశేష ఘనతయు ఆశీర్వాదమునగు మాంసపు చింతలయొక్క మురికియైన ఉద్దేశ్యము స్వార్థమునకు చెందినదే. స్వార్థము అవమానమును కలిగించును. స్వార్థము తనను తానుగా బాహ్యముగా చూపించక, ధారాళమైన గుణముకలదిగా చూపించి తనను మరుగుచేయును. దీని ద్వారా అసూయ, దురాశ, వాంఛ మొదలగువన్నియు కలుగును. అపొస్తలుడు చెబుతున్నట్లుగా పైవంతయు మాంసపు క్రియలు, సాతాను క్రియలునై ఉన్నది. ఈ స్వార్థము తన యొక్క శరీర సంతోషమునే గొప్పదిగా ఎంచును. నూతన సృష్టి ఇటువంటి గుణలక్షణాలు అన్నింటిని ఎదిరించి పోరాడి, వాటిని చంపునదిగా ఉండవలెను. **R3986:2 (Hymn 103)**

## జూన్ - 22

**"దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయన వలన పొందియున్నాము." (1 యోహాను 4:21)**

పరిపూర్ణ ప్రేమ భయమును పోగొట్టును. దానితోపాటు చెడు చేయు ఆలోచనను కూడా తీసిపారవేయును. అందరిని ప్రేమించు కనికరముగల హృదయము ఇతరులు చేయు చిన్న తప్పులను పెద్దదిగా చేయదు. ఇతరులు నేరారోపణ చేసినను సహనముతో అంగీకరించెదరు. ప్రేమ అనేకమంది స్నేహితులను ఏర్పరచును. తనపై నేరారోపణ చేసినవారిని కూడ, వారిపై నేరము మోపక ప్రేమ అనేది వారికొరకు ప్రార్థన చేయును. ఇటువంటి నీతిని జరిగిస్తూ విరోధులను, నేరారోపణ చేయువారిని కూడ మన్నించి ప్రేమించువారు ఆశీర్వదింపబడినవారు. సత్యము నిమిత్తమై విశ్వాసము, వైరాగ్యము కలిగినవారు పేరుపొందినవారు. ఎందుకనగా పరలోకరాజ్యము అటువంటివారిదే. ఇటువంటి నీతి మార్గమున నడుచువారిని దేవుడు తానే దృష్టించి చూస్తున్నాడు. శత్రువులను శపించువారిని ఆశీర్వదించు గుణమును కలిగిన ఈ చిన్న మందను దేవుడు వెతుకుతూ వారికోసం చూస్తున్నారు. ఇట్లు నీతిగా నడుచుకొనువారిని దేవుడు ఏమాత్రమును చేయి విడువడు. మనము మన పిలుపును, ఏర్పాటును నిశ్చయము

చేసుకొనుటకై మనము ఎంతో జాగ్రత్త కలిగి పోరాడుదుము లేదా శ్రమ పడుదుము. **R3736:2 (Hymn 296)**

## జూన్ - 23

**"ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెను." (ఎఫెసీ 4:2,3)**

దేవుడు మన పట్ల చూపుచున్న దయకు మనం ప్రశంసలు తెలియజేయాలంటే, ఆయన గుణాలలోకి మారుటకు గట్టి శిక్షణతో ప్రయత్నిస్తూ, విశ్వాసగృహములోనికి చేరినవారిపట్ల అత్యధిక దయ మరియు ఉదార గుణము గలవారిగా మారాలి. మన ప్రియ సహోదరులపట్ల మనము కనికరము గలవారమైతే, నిజముగానే మనుష్యులందరిపట్లను ఉదారగుణము గలవారిగా నుందుము. మరొక మాటలో చెప్పాలంటే, మనము మన సొంత బలహీనతలు, లోపాలను జ్ఞాపకమునందుంచిన యెడల లేదా జ్ఞాపకముంచుకొన్నందున, ఈ విషయం మనలను మానవజాతి అంతటితోను మరియు సహోదరులతోను కనికరము గలగి ఉండునట్లు చేయును. దయ, ధారాళ గుణము, సానుభూతి వంటి గుణాలయందు దేవుడు సంతోషించును. ఇటువంటి ఆత్మఫలాలను అభివృద్ధి చేసినవారు, ప్రభువు దృష్టిలో సంతోషిస్తూ మరియు యేసుప్రభుతో, ఆయన మహిమగల సింహాసనము నందు భాగము పంచుకొనుటకు, వారిని సిద్ధపరచును. గొప్ప మెస్సీయాగారి సామ్రాజ్యము స్థాపించబడును. అప్పుడు వేలకొలది మానవులందరికి కనికరము చూపబడును. వీరందరును కూడ స్వచ్ఛమైన జ్ఞానము కలిగి దైవీక మేలులు మరియు ఆశీర్వాదమునకు తిరిగెదరు మరియు సహాయముతో కొనసాగెదరు. **R5135:2 (Hymn 63)**

## జూన్ - 24

**"కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి." (మత్తయి 24:42)**

తెలివి లేదా బుద్ధి గల కన్యకలందరు ఈ ఉపమానంలో ఆజ్ఞాపించబడిన వైఖరిని తప్పక కలిగియుండవలెను. వీరు వరుడు వచ్చుచున్నాడని గ్రహింపవలెను, తప్పక దీపము, సమృద్ధిగా నూనెను కలిగియుండవలెను, సిద్ధముగా నుండవలెను. "ఇదిగో పెండ్లికుమారుడు, అతనిని ఎదుర్కొన రండి" అను కేక వినబడినపుడు సిద్ధముగానున్నవారు భయపడరు మరియు ఆశ్చర్యపడరు. మనుష్య కుమారుని ప్రసన్నతతో మనం జీవిస్తున్నాము. ఈ సమయంలో మనుష్యకుమారుని ఎదుర్కొన సిద్ధపడియున్న బుద్ధిగల కన్యకలు పెళ్లి ఊరేగింపు వెళుతూ, అందులో ప్రవేశిస్తున్నారు. త్వరలో సంఘపు ఎన్నిక పూర్తయి తలుపు మూయబడును. హృదయపు వైఖరిని అన్నివిధాల కాచుకొంటూ, వారి హృదయాలలో ప్రభువు ఆత్మను పూర్తిగా కలిగియుండువారు పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడను సంగతి మెదటిసారి వినబడగానే వారు ఆకర్షింపబడుదురు. వీరు వారి దీపములను సరిచేసుకుంటూ దేవుని వాక్యములను పరిశోధించి తెలుసుకొని శబ్ధము వినబడినవెంటనే సిద్ధముగా నుండి బుద్ధి గల కన్యకలతో ప్రవేశించెదరు. ఇది బుద్ధి గల కన్యకలకు ఒక పరీక్షగా, దీపములో నూనె తగ్గిపోకుండా చూసుకొనవలెను. వరుని గురించిన కార్యములలో భక్తిని, ప్రేమను, కాచుకొనియుండుటలో ఓపికను చూపవలెను. ఇటువంటి గుణములను కలిగినవారినే పెండ్లికుమారుడు కోరుకొనుచున్నాడు. వీరే భవనములోనికి అనుమతించబడెదరు. **R3869:4 (Hymn 318)**

## <u>జూన్ - 25</u>

**"ప్రియులారా... పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలనని మిమ్మును వేడుకొనుచున్నాను." (యూదా 3)**

కొన్ని సమయాల్లో సత్యమును గురించి వివాదమేర్పడవచ్చును. అప్పుడు మనం మిక్కిలి జాగ్రత్త కలిగినవారిగా గర్వపడక సత్యప్రకారము నెమ్మదిగలిగి నేర్చుకొనవలెను. దేవుడు తన పరిశుద్ధులకు ఒక్కసారి అప్పగించిన విశ్వాసముపై గర్వము లేదా ఈర్ష్యను కలిగియుండకూడదు. ఇది స్వార్థములో భాగమే. నా అభిప్రాయమే సరియైనదని ఎప్పటికి ఎంచకూడదు. సొంత అభిప్రాయాలకు లేదా ఆలోచనలకు స్థలమివ్వకూడదు. దేవుడు అంగీకరించదగిన మార్గము, సత్యము

ఏమి బోధించుచున్నదని నేర్చుకొను ఉత్సాహమే ఎక్కువగా ఉండవలెను. నాలుకను లోబరచి మాట్లాడాలే కానీ, దాని యిష్టప్రకారము వదిలిపెట్టకూడదు. మన నడతలన్నిటిలోను ఆత్మఫలాలు బయలుపరచబడాలి. సహోదరుల పట్ల దయ, ప్రేమ మరియు శాంత గుణము కలిగి నడుచుకొనవలెను. ఎల్లప్పుడును సమస్త శాంతము, ఓపిక కలిగి నడుచుకొనినట్లైతే కోపము, అసహ్యము, పగ, కలహాలు వంటివి ఏర్పడవు. దీనికొరకు మనము అన్నివిధాల ప్రయత్నము చేయడం మాత్రమే కాదు, అందుకొరకు విశేషముగా ప్రార్థించాలి. **R5057:4 (Hymn 329)**

## <u>జూన్ - 26</u>

**"దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్త కార్యములను జరిగించు చున్నాడు." (ఎఫెసీయులకు 1:12)**

ఎందుకు దేవుడు క్రియలకంటే విశ్వాసమును ఎక్కువగా పరీక్షించాలి? అను ప్రశ్న సహజముగానే కలుగును? పనివాని సామర్థ్యముపైనే వాని సమస్త విధములైన క్రియలు ఆధారపడును మరియు ఆదాము యొక్క మొత్తము సంతతియు వారి మొదటి తల్లిదండ్రులు పాపములో పడిపోయినందున, పరిపూర్ణ క్రియలు చేయుటకు వారు అసమర్థులైపోయారు. ఎవరును కూడా పరిపూర్ణ నీతి, పరిపూర్ణ జ్ఞానము మరియు పరిపూర్ణ ప్రేమను కలిగియుండలేరు. మనము ప్రస్తుతము అపరిపూర్ణ స్థితిలో నున్నందున పరిపూర్ణులుగా నుండుట అసాధ్యము. కావున దేవుడు తన జ్ఞానము, ప్రేమలో దేని యందు మనము పూర్తిగా అసమర్థులైయున్నామో, దాని యందు ఆయన మనలను పరీక్షించుట లేదు, కానీ ఆయన వాగ్దానములయందు, ఆయన ప్రేమయందు మరియు ఆయన జ్ఞానమునందు కలిగియున్న విశ్వాసమును పరీక్షిస్తున్నాడు. ఆయన వాగ్దానములు, ప్రేమ మరియు జ్ఞానము నందు వేటినైనను సందేహించుట పునాదియగు మన నమ్మకమును బలహీనపరచుటయే. మనము పడిపోయిన స్థితిలో నున్నామని, మిగిలినవారివలె మనమును మరణించుదమని మనము గ్రహించుదుము. దేవుడు

ఒక రక్షకుని దయచేసెనని ఆయన మాటల ద్వారా మనము వినియున్నాము. ఇది మనవలన  కలిగినది కాదు, గానీ అంతయు దేవునివలనను, క్రీస్తువలనను కలిగియున్నది. ఆరంభములోనే అంతమును ఎరిగిన దేవుడు తన సొంత చిత్తప్రకారము సమస్తమును జరిగించును మరియు తగిన కాలమందు భూమిలో నీతిని స్థిరపరచునని మన విశ్వాసము మనకు నిశ్చయపరచుచున్నది. **R5115:2 (Hymn 197)**

## <u>జూన్ - 27</u>

**"ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి." (యెషయా 55:9)**

దైవీక ప్రణాళికలోకి మనము ప్రవేశించి వాటి గొప్ప విషయాలను గ్రహించినప్పుడు, పాపాన్ని నిర్మూలించి మరియు భూమిలోని కుటుంబాలన్నింటిని అతని మంచితనం యొక్క జ్ఞానంతో మరియు సంస్కరణకు అనుకూలమైన అవకాశంతో ఆశీర్వదించడమే దేవుని అంతిమ ఉద్దేశముగా నుండుటను మనం చూడగలము. యూదుల యుగము మరియు సువార్త యుగము యొక్క ఎన్నికలను మనము చూసినట్లైతే, అవి లోకమును ఆశీర్వదించే గొప్ప ముగింపునకు అర్థమైయున్నది. అప్పుడు  మనుష్యులమార్గము కంటే దేవుని మార్గములు, మనుష్యుల పథకాలకంటే దేవుని ప్రణాళికలు ఎంత ఎత్తుగా ఉన్నవో తెలుసుకొనుటకు ప్రారంభించుదుము మరియు దేవుని ప్రేమ యొక్క ఎత్తులు, లోతులు, పొడవులు, వెడల్పులను మరియు లోకమును ఆశీర్వదించుట కొరకు ఆయన చేసిన ఏర్పాటులను తెలుసుకొందుము. ఈ మహిమన్వితమైన దృశ్యమును మనము ఎంతగా చూచుదుమో, అంతగా ఆయన యొక్క బలముచేత అంతరంగ పురుషుని యందు బలపరచబడి, మన సంకుచితత్వము మరియు స్వార్థము మన నుండి తీసివేయబడి దేవుని యొక్క ప్రియ కుమారుని యొక్క పోలికగా తద్వారా పరలోకపు తండ్రి యొక్క పోలికగా అత్యధికముగా నిర్మింపబడుదుము. అప్పుడు మనమందరమును "ఎన్నుకోబడిన వారిగా" ప్రభువుచేత తెలుసుకొనబడినవారిలో ఒకరిగా నుందుము. చిన్న మందను ఎన్నుకొనుచున్న ఆయన యొక్క ప్రస్తుత

పనికి సంబంధించి ప్రస్తుతకాలమందు ఆయన ఉపయోగించుకొనువారు, భూమిలోని కుటుంబములన్నింటిని ఆశీర్వదించబోవు ఆయన గొప్ప పనియందును క్రమముగా ఉపయోగించబడుదురు. ఇటువంటి యొక భరోసాను కలిగి మనము ఎటువంటి శోధనలు, శ్రమలు, కష్టములు వచ్చినను వాటిని ఓపికతో సహించుదము. **R3964:4 (Hymn 58)**

## జూన్ - 28

**"నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పుటమువేయుబడిన బంగారమును...నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను."(ప్రకటన 3:18)**

క్రైస్తవునికి ఒక క్రొత్త శోధన వచ్చినప్పుడు, అతడు ప్రభువు యొక్క ఈ నియమమును జ్ఞాపకమునకు తెచ్చుకొనినట్లైతే, అది ధైర్యమును ఉత్తేజపరచి, ఓపికతో సహించుటకు బలమునిచ్చి, స్వీయ-త్యాగమునకు మనలను త్వరపెట్టును. **"అగ్నిలో పుటము వేయుబడిన బంగారము"!** ఆవర్తని (లోహములను కరిగించు మూస) మరియు మంట లేకుండా బంగారము ఎట్లు పుటము వేయబడును? లేనియెడల బంగారము నుండి పనికిరాని చెత్త ఎలా తొలగించబడును? వేరే మార్గము లేదు. అందువలన, **"వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి 1 పేతురు 4:12;** అగ్ని మండనియ్యుడ; చెత్తయంతయు దహించనివ్వుడిబీ మరియు ప్రియులారా, బలిపీఠములోని మంటల వేడిమిలో నుండి "జీవబలి"ని మీరు తీసివేయకుండా చూచుకొనుడి. గొప్ప కంసాలి యొక్క కన్ను మీపై ఉన్నదని గుర్తుంచుకొనుడిబీ బంగారమును శుద్ధిచేయువాడు మూసలోని లోహము తన ప్రతిబింబమును ప్రతిబింబింపజేయుట చూచునట్లుగా, గొప్ప కంసాలియగు ప్రభువు మీపై ఎట్లు ప్రతిబింబిస్తుందో చూచుటకు ఆయన దృష్టించుచున్నాడు. లేదా, సరళమైన భాషలో చెప్పాలంటే ప్రతీ శోధనయందు ఏ ప్రభావములు మన క్రియలను నియంత్రిస్తున్నది, అవి ప్రస్తుత ప్రయోజనము లేదా భూలోక సంబంధమైన విధానములు లేదా వ్యక్తిగత స్నేహము, భూసంబంధమైన ప్రేమలగు భర్త, భార్య, పిల్లలు మీద ప్రేమయా లేదా ఇండ్లు లేదా పొలములు, లేదా మనుష్యుల మధ్య గౌరవము లేదా తేలికైన ప్రేమ లేదా శాంతికరమైన ప్రేమ యొక్క ప్రభావములా అని ఆయన చూస్తున్నాడు. లేదంటే, ఇంకొకవిధముగా

సత్యము మరియు నీతి సూత్రములచేత మనము నియంత్రించబడుతున్నామా అనియు, శ్రమలు మరియు బాధలు కలిగినను శక్తితో, వైరాగ్యము లేదా ఉత్సాహముతో ఈ సూత్రములను కాపాడుకొనుచున్నామా అనియు ఆయన చూస్తున్నాడు, గనుక ఎటువంటి చేదైన అనుభవములు కలిగినను మరణము వరకు విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుదము. **R1944:5 (Hymn 93)**

## <u>జూన్ - 29</u>

**"కావున మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని పరిశుద్ధులై యుండుడిబీ నేను మీ దేవుడైన యెహొవాను. మీరు నా కట్టడలను ఆచరించి వాటిని అనుసరింప వలెను, నేను మిమ్మును పరిశుద్ధపరచు యెహొవాను." (లేవి. 20:7,8)**

మీరు మిమ్మల్ని దేవుని కొరకు ప్రత్యేకపరచుడని పైవాక్యము యొక్క అర్థము. మీరు దేవునికి ప్రధానముగా ముఖ్యత్వపరచినప్పుడు, దేవుడు మిమ్మల్ని ముఖ్యత్వపరచును. మనం మనల్ని పూర్తిగా సమర్పించిన యెడల, దేవుడు మనల్ని అంగీకరించి, ఆయనకొరకు మనల్ని ప్రత్యేకపరచును. తమకొరకు ఏర్పరచుకొనిన తర్వాత దానికి సూచనగా పరిశుద్ధాత్మను ఇచ్చును, ఆత్మలో జన్మింపబడుదుము. అప్పుడు క్రొత్త హృదయము, క్రొత్త గుణములు, క్రొత్త బుద్ధి లేదా ఆలోచన ఏర్పడుటను గ్రహించుదుము. ఇటువంటి తరగతికి చెందినవారిని గురించి అపొస్తలుడైన పౌలు **"ఇది దేవుని చిత్తము", అనగా "మీరు పరిశుద్ధులగుటయే... దేవుని చిత్తము" (1 థెస్స. 4:3)** అని చెప్పెను. ఎవరిని ఆయన పిలిచెనో, వారు పూర్తిగా ఆయనకు సమర్పింపగా ఆయన వారిని అంగీకరించి, ప్రతిష్ఠ చేసుకొని తమ పనికొరకు వారిని ప్రత్యేకపరచుకొనెను. **R5877:3 (Hymn 208)**

## <u>జూన్ - 30</u>

**"సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక."**

**(1 థెస్స. 5:23)**

పరిశుద్ధపరచడం, ప్రతిష్ఠ చేసుకోవడం అనే పదాలు ఒకే అర్థమిచ్చేలా కనిపించినప్పటికీ వాటి మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. కొన్నిసార్లు వీటిని మార్చి వాడుతుంటారు. ప్రతిష్ఠ అనునది సమర్పణను కలిగినటువంటిది. ప్రతిష్ఠ చేసుకొనుట అనగా పూర్తిగా సమర్పింపదగిన ఒక నిశ్చయమైన తీర్మానమును, ఒక నిశ్చయ క్షణకాలంలో తీర్మానించుటను సూచించును. అది మనయొక్క చిత్తమును, మన సమస్తమును దేవునికి సమర్పించుటయగును. ఇటువంటి నిశ్చయతతో తమ్మును పూర్తిగా అప్పగించనివారు ప్రభువుతో నిజముగా ప్రతిష్ఠ చేసుకోనివారుగా నున్నారు. దేవునియందు విశ్వాసముగల ప్రతీవారు పూర్తిగా ప్రతిష్ట చేసుకోకుండా ఉండరు. ఈ ప్రతిష్ఠను, దాని అర్థమును ఇతరులకు వివరించి చూపుటకు ప్రతిష్ఠ చేసుకొనుట తప్ప వేరు మాటలే లేవు. పరిశుద్ధపరచుట అనునది పూర్ణ మనస్సుతో చేసిన ప్రతిష్ఠతోపాటు, ఆగకుండా ప్రతిష్ఠ కొనసాగి మరణం వరకును క్రమముగా గుణలక్షణాలు పరివర్తన చెందుతూ మరియు రాజ్యమునకై సిద్ధపరచును. ఇది క్రైస్తవ జీవితమంతయు క్రీస్తు గుణాలు మనలో పూర్తిగా అభివృద్ధి చెంది పెరిగేంతవరకు కొనసాగును. ఇది ఆ మార్గము చివరి వరకు కచ్చితముగా నిర్వహించబడాలి. **R5876:6 (Hymn 196)**

## జూలై - 1

**"సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింప బయలువెళ్ళి..." (ఆది 24:63)**

దేవుని పిల్లలకు ప్రతీదినము అన్నీ కార్యములును దేవుని చేత మేలు కలుగుటకై జరిగింపబడుచున్నందున దేవుని దయను ధ్యానింపకఉండలేరు. కావున ఒక్కొక్క దినము అంతమందు తమకు కలిగిన మేలుల కొరకు కాపుదల సంరక్షణ కొరకును తప్పక కృతజ్ఞత చెప్పవలెను. ప్రతీ రోజు దేవుని యొక్క దివ్యమైన విలువైన  వాగ్దానముల ద్వారా కాపాడబడుచూ వస్తున్న ప్రతీ దేవుని దయ కొరకు మన మోకాళ్ళు వంచి మన యొక్క హృదయమును కూడా లోబరచి,విధేయత చూపుచూ కృతజ్ఞతలు తెలుపుదుము. **R799:3 (Hymn 274)**

## జూలై - 2

**"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము. అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహించబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది." (రోమా 5:1, 3-5)**

ఈ ఆలోచన నూతన సృష్టిగా మనకు చాలా విలువైనది. "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము" మన తలంపులు మరియు హృదయములను పరిపాలించి కావలియుండవలెను. బాహ్య పరిస్థితులు ఎలా ఉన్నను మనము సమాధానము కలిగియుందము. వర్షము మరియు తుఫాను, అటుతరువాత ఎండ వచ్చునట్లుగా ప్రభువు యొక్క ప్రజలకు జీవితములో కలుగు శోధనలు మరియు ఇబ్బందులు ఆనందాలతో కలగలిసి వచ్చును. వారు వారి నిబంధనకనుగుణముగా ఉండే అన్ని ధర్మబద్ధమైన ఆనందాలను అనుభవిస్తారు. వారు ఓపిక అనుభవమును (పరీక్షను), అనుభవము మనలను సిగ్గుపరచని

నిరీక్షణను అత్యధికముగా కలిగించుటకు క్రియ చేయును. **R5879:2 (Hymn 312A)**

## <u>జూలై – 3</u>

**"ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును." (హెబ్రీ. 10:30)**

ప్రభువు యొక్క ప్రజలు తగిన జాగ్రత్తలో లేనందున కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినట్లైతే, ప్రభువు వారికి కొన్ని అనుభవములనిచ్చును, ఆ అనుభవములను సరియైనవిధముగా స్వీకరించుకొనినట్లైతే, అవి వారికి మేలు కలుగజేయును. **"అయితే మనలను మనమే విమర్శించుకొనినయెడల తీర్పుపొందక పోదుము"(1 కొరింథీ 11:31)** అను అపొస్తలుని యొక్క హెచ్చరిక గలిగిన మాటలను మనము జ్ఞాపకము చేసుకొనెదము. దీనికి అర్థమేమనగా మనల్ని మనము తీర్పు తీర్చుకొనుటలో నిర్లక్ష్యము చేసినప్పుడు ఆయన మనలను తీర్పు తీర్చును. అప్పుడు పరలోక బహుమానమును మనము పొందుకొను నిమిత్తము మనము సరిచేయబడుటకు ఆయనచేత శిక్షింపబడుతున్నాము. మనము మరణము వరకు వినయము కలిగి నమ్మకముగా నున్నట్లైతే, ఆ బహుమానమును, కృప, దయ క్రీస్తునందు నూతనసృష్టియగు మన సొంతమగును. మనము వినయపు ఆత్మచేత నింపబడి ఎల్లప్పుడును దీనమనస్కులై యుండి, ప్రస్తుత ఘనతను, హెచ్చింబడు కోరికలను కోరుకొనకుండా, ప్రభువు మనలను హెచ్చించు మంచి సమయం కోసం పరిపూర్ణ సహనంతో ఎదురుచూసినట్లైతే, మనము హెచ్చింపబడు సమయము వచ్చును, అప్పుడు మనము మన రక్షకుని యొక్క సింహాసనమును మరియు ఆయన మహిమను శాశ్వతముగా పంచుకొనెదము. **R5890:5 (Hymn 67)**

## <u>జూలై – 4</u>

**"సత్యము నిమిత్తము ఎత్తి పట్టుటకై నీయందు భయభక్తులు గల వారికి నీవొక ధ్వజమునిచ్చియున్నాయు." (కీర్తనలు 60:4)**

మనము ఈ మహిమ కరమైన సందేశాన్ని ప్రచురించవలెను. మన

చర్యలో, మన మాటలలో, ముద్రించిన పేజీ ద్వారా, కంటికి కనుపించునట్లుగా చిత్రాల ప్రదర్శణల ద్వారా మరియు ప్రభువు మనకు అవకాశమును దయచేయు ప్రతి విదముగానూ ఈ సందేశాన్ని చెప్పవలెను. ఈ సంతోషకరమైన విషయాలను మనము చెప్పకుండా వుండినట్లయితే ఫలితముగా దేవుని పరిశుద్ధాత్మ యొక్క జ్వాల మన లోపలనే ఆర్పివేయబడుతుంది. సత్యము అనగా దేవుని సందేశమును కలిగియుండుట ద్వారా ఈ సత్యము మనకు గొప్ప బాధ్యతను తెచ్చిపెట్టును. దీనికి మనము నమ్మకమైనవారమని నిరూపించుదమా? దేవుడు రక్షన అను అతని అద్బుతమైన సందేశము మరియు కాల సమయములతో పాటు తన దివ్యమైన ప్రణాళికను గూర్చిన జ్ఞానమును మనకు దయ చేయుత ద్వారా ఆయన మనకు చూపిన ప్రేమ దయ కొరకు మన హృదయపూర్వక ప్రశంసలను ఆయనకు మనము చూపుదమా? **R5489:5 (Hymn 280)**

## <u>జూలై - 5</u>

**"ఇశ్రాయేలు కాపాడువాడు కునుకడు నిద్రపోడు." కీర్తనలు 121:4**

ఎప్పటికినీ విఫలమవ్వని జ్ఞాపక శక్తిని గురించి ఒక్క క్షణం ఆలోచించండి. ఎప్పుడునూ పొరపాటు చేయని తీర్పును వైఫల్యానికి అవకాశం లేకుండా నిత్యత్వమునకు ప్రణాళిక వేసే జ్ఞానం మరియు రాబోవు యుగాలకు అమోగమైన ఖచ్చితత్వంతో ప్రణాళిక వేసే సమయాలను గురించి ఒక్కసారి ఆలోచించండి చలించేదైనను చలనము లేనివైనను సరే వ్యతిరేకించు ప్రతి శక్తిని నియంత్రించి వాటిని తన గొప్ప ప్రణాళిక నెరవేరుటకు కలిసి పని చేయునట్లుగా చేయు శక్తి మరియు నైపుణ్యమును విశ్వం యొక్క సామ్రాజమును సంరక్షించుట నుండి ఎన్నటికి ఉపసమనం పొందని మరియు ఎన్నటికిని నిలిచిపోని అలసిపోని అప్రమత్తతను గురించి ఒకసారి ఆలోచించి చూడండి. ఈ విధంగా భద్రముగా కాపాడుచున్న దేవునియొక్క కన్ను ఎన్నడును నిద్రపోదు ఆయన చెవి ఎల్లప్పుడు తెరిచియున్నది ఆయన ఎప్పుడునూ అన్ని అవసరతను ఎరిగేయున్నాడు మరియు అతని విస్తృతమైన రాజ్యం యొక్క అన్ని ప్రయోజనాల యందు ఆయన ఎప్పుడునూ చురుకుగా నున్నాడు. **R1560:2 (Hymn 293)**

## జూలై - 6

**"నీవు దేవునికి మ్రొక్కుబడి చేసికొనినయెడల దానిని చెల్లించుటకు ఆలస్యము చేయకుము"** (ప్రసంగి 5:4)

ఎవరైతే తాను ప్రభువుకు ప్రతిజ్ఞలు చేస్తూ, తీర్మానాలు చేయవలసిన అవసరాన్ని ఎవరైతే చూడలేదో వారు క్రైస్తవ అభివృద్ధి యందలి మొదటి సూత్రాన్ని గుర్తించకయున్నారు. ఎవడైతే శత్రువులు దాడి చేయగా ఎక్కడ అతని గోడలు బలహీనముగా నున్నదో కనుగొని, సరిచేయగలిగినంత త్వరగా ఆ బలహీన ప్రదేశాలను మరమ్మత్తు చేయును, అదేవిధముగా మనము కూడా ప్రభువు కు ప్రతిజ్ఞ చేయుట ద్వారా మరియు తీర్మానము చేయుట ద్వారా బలహీన విషయాలను సరిచేయవలెను. తన స్వభావములో ఎలాంటి బలహీనతలను కనుగొననివాడు గ్రుడ్డివాడు మరియు **"దూరదృష్టిలేనివాడు"**. ప్రభువుకు తీర్మానాలు చేయడం, ప్రతిజ్ఞలు చేయడం ద్వారా తన బలహీనతలను సరిదిద్దడానికి ప్రయత్నించనివాడు, తనను అధిగమించే వ్యక్తిగా ప్రకటించే ముందు తప్పక పరిపూర్ణత సాధించవలసిన గుణలక్షణాల అభివృద్ధిని యింకను ప్రారంభించలేదు. **R4348:3 (Hymn 192)**

## జూలై - 7

**"అక్కడనుండి అతడు బయలుదేరి బేతేలుకు తూర్పుననున్న కొండకు చేరి గుడారము వేసి అక్కడ యెహోవాకు బలిపీఠమును కట్టి యెహోవ నామమున ప్రార్థన చేసెను" (ఆదికాండము 12:8)**

కనానీయుల అవినీతికరమైన ప్రభావాల నుండి విముఖులై యుండుటకు మరియు వీరి నుండి ప్రత్యేకించి తన ప్రజలనుంచుటకుగాను అప్పట్లో అబ్రాహాము అక్కడి నుండి బేతేలు సమీపములోని పర్వత ప్రదేశానికి తొలగించబడియుండు టలో సందేహమే లేదు. అక్కడ అతడు తన ఇంటిని స్థాపించుకొని యెహోవాకు ఒక బలిపీఠమును ఏర్పరచి ఆయనను ప్రార్థించెను. ఒక కుటుంబములో శిరస్సుగా నుండు ప్రతీఒక్కరు తమ అధీనమందున్న కుటుంబస్థుల విషయమై వేచిచూచుటకు ఆసక్తి కలిగి నుండినట్లైతే, ఆ ఆసక్తులు వారి సంక్షేమమునకు ప్రయోజనకరమైనదిగా నుండాలి. ప్రతీవారును వారి ఇంటిలోనే ప్రభువుకు ఒక

బలిపీఠమును కట్టి అక్కడనే ప్రార్థించుట ఎంత ఆవశ్యకమైయున్నదో అధికముగా గ్రహించుడి, తద్వారా అక్కడి నుండే ప్రార్థన ధూపము విమోచకుడగు యేసుక్రీస్తు యోగ్యత ద్వారా తండ్రికి చేరును. **R3936:3 (Hymn 153)**

## జూలై - 8

**"చివర వచ్చిన వీరు ఒక్కగంట మాత్రమే పనిచేసినను, పగలంతయు కష్టపడి యెండబాధ సహించిన మాతో వారిని సమానము చేసితివే" (మత్తయి 20:12)**

ఎవరల్లా ఆత్మచేత జన్మింపబడియున్నారో, వారు సువార్త యుగము నందలి ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము కొరకు పరుగెత్తగలరు మరియు దానిని ప్రశంసించగలరు, జారీచేయబడిన ఒకే పిలుపుచేతనే తాను పిలువబడియున్నాడని మరియు మనఃపూర్వకముగా అతడు తాను కలిగినవాటినన్నింటిని త్యాగము చేసినట్లైతే, అదే పరుగుపందెమందు పరుగెత్తుచున్న ఇతరులు బహుమానము పొందుకొనురీతిగా అతడును నిశ్చయముగా బహుమానము పొందుకొనునని తెలుసుకొనగలరు. ఇటువంటి యొక వైఖరియే సమయానుసారమైన యొక సమర్పణ మరియు అంగీకారమునకు మరియు దీనిద్వారా ఆత్మచేత జన్మింపబడుటకు ఒక రుజువైయున్నది. ప్రియమైన తోటి కూలీలారా మీరు కోత సమయమందు పొలములోకి ఇటీవలే ప్రవేశించియున్నను లేదా ముందుగానే ప్రవేశించిన వారైనను మనమందరము ఒకే విశ్వాసము కలిగి ఒకే ప్రభువును సేవించు చున్నాము మరియు ఆయన మరణములోనికి ఒకే బాప్తిస్మము పొంది యున్నాము, ఇటువంటివారందరి కొరకు ఆయన జీవ కిరీటమును ఏర్పాటుచేసియున్నాడు. ఈ గట్టి నమ్మకమును కలిగియుండుడి. **R1046:5 (Hymn 263)**

## జూలై - 9

**"యెహోవాకు నేనొక స్థలము చూచువరకు...నా కన్నులకు నిద్ర రానియ్యను నా కన్నురెప్పలకు కునికిపాటు రానియ్యను..." (కీర్తన 132:4, 5)**

దావీదు హృదయములో ఆలయాన్ని నిర్మించాలన్న కోరిక ఉండిఉన ప్రకారమే సహజముగానే ప్రస్తుతకాలమందు ప్రభువు యొక్క రాజ్యము స్థాపింపబడుటకు అవసరమైన పనులను చేయాలనే కోరిక ప్రభువు యొక్క ప్రజలకు కలుగును. బంగారము, వెండి, వెలగలరాళ్లు మొదలైన వివిధ వస్తువులను సేకరించుటకు సమయమిదే, వీటితో ప్రభువు యొక్క ఆలయము కట్టబడును. రాళ్లను త్రవ్వుటకే కాదు, గానీ దేవుని ఆలయములోని వాటి యొక్క వివిధ స్థానాలలో అవి అమర్చబడుటకు వాటిని చెక్కుటకు లేదా రూపొందించుటకును సమయమిదే. ప్రస్తుతము లేఖనాలు సూచించినట్లుగా, మనము ఆత్మ ద్వారా దేవునికి ఒక నివాసస్థలముగా కలిసి నిర్మింపబడునట్లు జీవము గల రాళ్లమై యున్నాము. **R4261:3 (Hymn 332)**

## <u>జూలై - 10</u>

**"యెహోవా, నెమ్మదితో పండుకొని నిద్రపోవుదును నేను ఒంటరిగా నుండినను నీవే నన్ను సురక్షితముగా నివసింపజేయుదువు." (కీర్తనలు 4:8)**

మనకొరకు ప్రభువు చింతించుచున్నాడని గ్రహించుచు మన చింత యావత్తును ఆయనపై వేయుటకు మనము ఆహ్వానించబడియున్నాము. ప్రస్తుత శోధనలు, శ్రమల మధ్యను వాడిపోని మహిమా కిరీటమును పొందుకొనెదమను ప్రోత్సాహకరమైన భరోసా మనకున్నది, స్థిరమైన ఆత్మ నిగ్రహము మరియు వినయము కలిగి భయముతోను, వణుకుతోను మన రక్షణకొరకు పాటుపడినట్లైతే, మొదటగా క్రీస్తు యొక్క విలువైన రక్తముతో విమోచింపబడి మరియు విశ్వాసము ద్వారా దాని మూలమున కలుగు విశేష అధికారమును పొందుకొనియుందుము. దేవుడు అహంకారులను ఎదిరించును మరియు వారును ఆయనను ఎదిరించుచుండగా ఆయన దీనులకు లేదా వినయము గలవారికి తన కృపనిచ్చును అను ఆశీర్వాదకరమైన భరోసాతో మనము శోధనల మధ్యను ఓదార్చబడుచున్నాము. **R1054:1 (Hymn 65)**

## <u>జూలై - 11</u>

**"అంధకారస్థలములలో ఉంచబడిన నిధులను రహస్యస్థలములలోని**

**మరుగైన ధనమును నీ కిచ్చెదను." (యెషయా 45:3)**

ఈ మరుగైన నిధుల కోసం వెతకడానికి లేదా వీటిలో దేనినైనను కనుగొనడానికి కూడా మనకు అవకాశం లభించే ముందు మనము త్యాగము ద్వారా నిజమైన సంఘముగాను, క్రీస్తు శరీర సభ్యులుగా ఆయనలోనికి తప్పక రావాలి. గొప్ప ప్రధాన యాజకుని యొక్క అడుగుజాడలలో నడుస్తూ, యాజకులుగా మన త్యాగపూరితమైన సేవలో మనము విశ్వాసముగా ముందుకు సాగినట్లైతే, అత్యధికమైన ఈ నిజమైన "కృపా ఐశ్వర్యము" నందు దినదినము మరియు సంవత్సర సంవత్సరమును మనము అభివృద్ధి చెందుటను మనము కనుగొందుము. అపొస్తలుడు కృప, జ్ఞానము, ఏర్పాటు చేసిన దైవీక మంచి విషయాల పరిజ్ఞానం మరియు ప్రస్తుతము ఆ ఆశీర్వాదములను అనుభవించు టకు, ఒక కొలతతో వాటిని కొలుచుటకు మనల్ని అనుమతించు దేవునితో సహవాసము అను ఈ సంపదలన్నియు క్రీస్తులో దాచబడి యున్నదని **"బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి" - (కొలొస్సీ 2:3)** అని ప్రకటించుచున్నాడు. **R2762:4 (Hymn 221)**

## <u>జూలై - 12</u>

**"యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను." (యోహాను 20:31)**

ఈ లోకపు ఆత్మ మాంసము సాతాను మనము జయించే ఒకటే మార్గము విశ్వాసమే.మనకు ముందుగా సువార్త యొక్క నాయకుడైన మెస్సీయా అయిన యేసును మాదిరిగా పెట్టుకొని మనము జీవించాలి. ఇవియే సువార్తలో మనకు ముందుంచబడిన నమ్మకము.యేసు తన విలువైన రక్తము ద్వారా లోకము రక్షించి తగిన సమయంలో ప్రతి సృష్టికి ఆ అశీర్వాదమును దయచేయును అనునదే లోకమునకు ఉంచబడిన ఒక నమ్మకము. దానికిగాను దేవుని గూర్చిన జ్ఞానమునకు లోబడుటకును వచ్చువారు రెండవ మరణమునకు పోవుదురు.తర్వాత నమ్మకము కలిగి మెస్సీయా అగు క్రీస్తును తప్పక వెంబడించువారికి ఆయన చేత పిలువబడి, ఏర్పరచబడి విధేయత కలిగిన విశ్వాస కూటమువారికి తమ గురువగు క్రీస్తుతో కూడా రాబోవు మహా గొప్ప రాజ్యములో

తోటి వారసులుగా మానవజాతి అంతటిని అశీర్వదించునట్టి భాగ్యమును ఇచ్చును. ఆయనపై ఇటువంటి విశ్వాసము నుంచిన ఎవడును ఆయన పరిశుద్ధైయున్న ప్రకారము తనకు పరిశుద్ధ పరచుకొనును. ఇదియే అపొస్తలులు చెప్పుచున్న యేసు ప్రభుగారి వెయ్యి సంవత్సరాల పరిపాలన యొక్క సంతోషసువార్త. **R3580:5 (Hymn 215)**

## జూలై - 13

**"మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను." (మత్తయి 18:35)**

మీ హృదయములలో క్షమా గుణము ఎల్లప్పుడును ఉండవలెను. మనము అందరి యెడలను మంచి మనస్సును మరియు క్షమా గుణమును కలిగియుండవలెను, వారు మనకు విరోధముగా ఎంతో తీవ్రముగా పాపము చేసియుండవచ్చు, అయినను వారి యెడల మనము క్షమా గుణమును కలిగియుండవలెనే తప్ప వేరే యితర భావములను కలిగియుండకూడదు, దానికి చోటివ్వకూడదు. ఒకవేళ మనకు విరోధముగా ఎవరైనను పాపము చేసినట్లైతే, పశ్చాత్తాపపడువారికి మన క్షమా గుణమును వ్యక్తపరచుటకు మరియు బాహ్యముగా క్షమా గుణమును అభ్యాసము చేయుటకు మనము ఆత్రుత కలిగి ఆశించుదము. అందువల్ల మనం పశ్చాత్తాపం చెందేవారి గురించి చాలా విస్తృతమైన ప్రతిపాదనలు చేయుటకై బలవంతపరచుటకు ప్రయత్నించము, కానీ చెడ్డ కుమారుని తండ్రివలే పశ్చాత్తాపపడేవారు వినయపూర్వకమైన వైఖరితో తిరిగి వచ్చుటను చూచుట ద్వారా మన హృదయములు క్షమాగుణముతో తాకబడి బయటికి పరుగెత్తికొనిపోయి వారిని కలుసుకొని క్షమించుటకు మనల్ని ప్రేరేపించుట ద్వారా ఆలాగు చేసి సోదరభావము మరియు పూర్తి సహవాసమను వస్త్రమును ధరించుకొనుడని ప్రోత్సహించుచున్నాము. **R2296:4 (Hymn 183)**

## జూలై - 14

**"మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరుకును." (యోహాను 16:24)**

దేవుడు కనుపరచిన ఆయన యొక్క మంచితనములన్నిటిని ప్రేమ పూర్వకముగా ప్రశంసించు, కృతజ్ఞత చెల్లించు మరియు స్తుతించు ఆత్మ యొక్క అభివృద్ధిలోనే క్రైస్తవుని యొక్క సంతోషకరమైన జీవితపు రహస్యమున్నది. అటువంటి ఆత్మను పెంపొందించుకోవటానికి, ఆయన దయగల, కృపగల కార్యములను మనం నిరంతరం గుర్తుంచుకోవడం అవసరం. అతని మంచితనం ఎలా జ్ఞప్తికి తెచ్చుకొన బడునో, ఆయన ప్రేమ మరియు సంరక్షణ యొక్క ప్రతీ మరపురాని రుజువులు ఎలా విశ్వాసమందు మరింత లోతుగా వేరుపారుటకు కారణమగుచున్నది మరియు ఎలా ఆయన ప్రసన్నతను, దయను అధికముగా పూర్తిగా గ్రహించునట్లు చేసెను మరియు అటువంటి అనుభవముల ద్వారా ఎలా మన ప్రేమ, సంతోషము అత్యధికముగా పెరుగుతాయని మన ప్రార్థనలలో మనము తరచుగా ఆయనకు చెబుతాము. ఆయన మనలను ముందుగా ప్రేమించెను గనుక మనము ఆయనను ప్రేమించుచున్నాము మరియు మనము నిజముగా ప్రశంసించు హృదయములను కలిగియున్నట్లైతే, ఆయన ప్రేమ, మన ప్రేమ యొక్క క్రొత్త గుర్తును చూసిన ప్రతీసారి, యింకను అత్యధికముగా అటువంటి హృదయములను కలిగియుండుటకు పిలువబడి ఎవరి ప్రసన్నతయందు సంపూర్ణ సంతోషమున్నదో, ఆ దేవుని యందు మనము సంతోషించుటకు తయారవుతాము. ఈ క్రమములోనే మన ప్రభువు తండ్రియైన దేవుని కృపకొరకు పెద్ద అభ్యర్థనలతో ప్రార్థనయందు దేవుని యొద్దకు మనము తరచూ రావడాన్ని ప్రోత్సహిస్తూ **"మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరుకును"** అని చెప్పుచున్నాడు. **R2031:5 (Hymn 115)**

## జూలై - 15

**"మీకు ఈయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్నది..." (అపొ. 13:38)**

మన ప్రభువు తాను శరీరధారియగుటకు ముందు ప్రధాన దూతగా నున్నప్పుడు చేసిన కార్యములను గూర్చియో లేదా తండ్రి సింహాసనము నందు

తండ్రితోపాటు ఆయన కూర్చొనియున్న నూతనమగు అత్యున్నతమైన స్థితిలో మరియు తండ్రి యొక్క దైవీక స్వభావమునందు భాగస్వామియైయుండి ప్రస్తుతము చేయుచున్న కార్యమును గూర్చి చెప్పుటలేదు గానీ, అందరి కొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనిన క్రీస్తు యేసను నరుడు **(1 తిమోతీ 2:5,6)** చేసిన కార్యమును గూర్చి అపొస్తలుడు ఇక్కడ చెప్పుచున్నాడు. ఈవిధముగా అపొస్తలుడు **"మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారనే మృతుల పునరుత్థానమును కలిగెను" (1 కొరింథీ 15:21)** అను వాస్తవమును మళ్ళీ నొక్కి చెప్పుచున్నాడు. అవును, ఇదియే సువార్త ప్రకటన యొక్క ముఖ్య సారాంశమైయున్నది, ఏమనగా మొదటి పరిపూర్ణ మనుష్యుని యొక్క వైఫల్యం క్రీస్తు యేసను మనుష్యుని యొక్క త్యాగం ద్వారా పూర్తిగా భర్తీ చేయబడెను, మరియు ఈ క్రమంలోనే మన ప్రభువు లోకము పుట్టక మునుపు తండ్రి యొద్ద తనకున్న మహిమను విడిచిపెట్టి పేదవాడిగా మారి (మన తక్కువైన మానవ స్వభావమును ధరించుకొని అనగా దాని అపరిపూర్ణతలు, లోపాలతోపాటు ధరించుకొనలేదు, అతడు పవిత్రుడును, నిర్దోషియు.. పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడు) మన తండ్రియగు ఆదాము తానుగా మరియు అతని సంతతియు కోల్పోయిన జీవితమునకు ఒక విమోచన క్రయముగా లేక సమమైన ధరగా తన మానవ స్వభావమును లేక జీవితమును అర్పించుట అవసరమైయుండెను. కృపతో తేబడు ప్రతీ బలికి కూడా ఈ యేసుప్రభుగారి బలియే ఆధారమైయున్నదని లేఖనములు సూచించుచున్నది. ప్రస్తుతము విమోచించు పనిలో తండ్రి యొక్క ప్రతినిధిగా నుండిన ఆయనయే విమోచింపబడిన వారందరును దైవీక దయకు తిరుగునట్లు వారిని తగిన అవకాశములతో "ఆశీర్వదించు" పనిలో కూడా తండ్రి యొక్క ప్రతినిధిగా నుండును. ఈ పనిలో మొదటి దశ ఏదనగా పాపములను క్షమించుటయే. **R2150:1 (Hymn 68)**

## <u>జూలై - 16</u>

**"శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి." (అపొస్తలు. 14:22)**

ఇక్కడ "ట్రిబ్యులేషన్"(అనగా శ్రమ) అను పదము లాటిన్ పదమగు ట్రిబ్యులమ్ నుండి ఉద్భవించినది, అనగా ప్రాచీనకాలములో గోధుమలను శుభ్రపరచుటకు, గోధుమల నుండి పై పొట్టును తొలగించుటకు ఉపయోగించే ఒక రోలరు(రాయి) లేదా నూర్పిడి యంత్రపు పేరు. లేఖనముల యందు గోధుమలద్వారా సూచించబడుచున్న ప్రభువు యొక్క ప్రజలకు ఈ ఆలోచన అనువర్తించినప్పుడు ఎంతో సరియైనదిగా నున్నది. మన నూతన స్వభావములు నిజమైన ధాన్యము, గింజయైయున్నదిబీ అయినను ఈ విలువైన సంపద (నూతన స్వభావము) భూసంబంధమైన పొట్టు(శరీరము)తో కప్పబడియున్నది. క్రమముగా గోధుమలు వినియోగించబడుటకు మరియు "ధాన్యాగారము"లో చేర్చబడుటకు చక్కగా సిద్ధపరచబడాలి, ఇక్కడ ప్రతీ ధాన్యము రోలరు (శ్రమల) గుండా దాటిపోవలసియున్నది, వాటి గుణములు వేరుపరచుటకు రోలరు(శ్రమలు) అవసరం. ఈవిధముగా మనము గోధుమలవలె వేరుచేయబడేంతవరకు ప్రభువుచేత మనము పిలువబడిన భవిష్యత్తు సేవకొరకు అసమర్థులమై యున్నాము. మనము ఎంతగా మన సొంత లోపాలను మరియు మనలను గూర్చిన దేవుని పరిపూర్ణ సంకల్పాన్ని గ్రహించగలుగుతామో అంతగా, మనమీదికి వచ్చుటకు ఏ శ్రమలు ఉత్తమమైనవో చూచి మన ప్రభువు తానే మనకు శ్రమను అనుమతించెనని గ్రహించి ఆ శ్రమలను మనము ఓపికగా సహించుటయే గాక, వాటి యందు సంతోషించుదుము. మనము **"శ్రమలయందును అతిశయ పడుదము" – (రోమా 5:4). R2213:5 (Hymn 67)**

## జూలై – 17

**"పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండిబీ దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి,...దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు." (మలాకీ 3:10)**

ప్రియమైన స్నేహితులారా, మనము బలియర్పణతో చేసుకొనిన నిబంధనకు ఎంతవరకు మనము నమ్మకముగా నున్నామని గమనించుటకు మన గురించి మనమే చూచుటకు మరియు ఇది ఒకరోజు బలి లేదా ఒక సంవత్సరబలి

కాదు గానీ, “మరణాంతము వరకు” చేయవలసిన బలియని గుర్తుంచుకొనుటకు ఈ వాక్యము మనకు తగినదిగా యున్నది. కొంతసేపటికి శోధనలు ముగిసిపోతాయి, అయితే ఆ కొంతసేపటి వరకు మనము శోధన సమయములోనున్నాము మరియు ఇదియే మనము కోరుకొనే మహిమకరమైన మేలులకు, దయకు, ప్రధాన ఆశీర్వాదమునకు, ఉమ్మడి వారసత్వమునకు మనము అర్హులమా లేదా అనర్హులమా అని రుజువుచేస్తున్నది. ఈ విషయాన్ని మనము అభినందిస్తున్నట్లైతే, దీనిని ప్రభువు వైపు నుండి వెదకుదాం. మన జీవితములోని ఇతర విషయాలను ఏమేరకు ప్రభువు కొరకు అర్పించుచున్నామో మనము చూచెదము. ఈ విషయాలను దేవుడు మన క్రియలు లేదా మన బలి యొక్క యోగ్యత ద్వారా కాదు గానీ, క్రీస్తు యొక్క యోగ్యత ద్వారా అంగీకరించును. మనము గడిచిన రోజులు మరియు గంటలను నిబంధన చేసుకొనిన విధముగా గడిపామా అని చూచుదుము. మనము గడిచిన క్షణాలు మరియు రోజులను చూచినట్లైతే, దైవీక వాక్యమునందు పేర్కొన్న విధముగా విధి యొక్క యుక్తమైన అవసరతలకు మించి ఏమేరకు సమయమును ఇతర విషయాల వలన వృధా చేసియున్నాము మరియు గడిచిన క్షణాలు మరియు రోజులను ఏమేరకు స్వార్థపూరితముగా గడిపియున్నామో గమనించుదము. ప్రభువునకు మనము చేసిన ప్రమాణాలను ఏమేరకు నెరవేర్చియున్నామో చూచుదము. దైవీక సేవలో మనము ఏమేరకు మన సమయమును లేదా ప్రభావమును లేదా ధనమును ఉపయోగించుచున్నాము మరియు ఇది మొత్తములో ఎంత శాతమును కలిగియున్నదని గమనించి చూచెదము. **R3685:5 (Hymn 177)**

## <u>జూలై - 18</u>

**“దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులు.” (లూకా 11:28)**

మనము ప్రభువు వాక్యాన్ని వినడం, లేఖనాలను శోధించడం, వాటిని బాగా మన స్వాధీనమందు ఉంచుకొని, మనలోని నిరీక్షణను సందేహించి దానికొరకు కారణమడుగువారికి జవాబు ఇవ్వగలగడం చాలా ముఖ్యం. వీటికి పైగా వాక్యము మనకు చాలా అవసరం. మన సామర్థ్యముకొలదీ వాక్యమునందు అభ్యాసము కలిగియుండుటకు మనము వాక్యమునకు లోబడవలసియున్నది. నిజమే, దేవుని

ధర్మశాస్త్రము పరిపూర్ణమైనదైయున్నందున, అది కోరుకొనుమేరకు మనము పరిపూర్ణతను కలిగియుండలేము కానీ, సంపూర్ణ హృదయ వైఖరిని కలిగియుండగలము. ఇట్లు దేవునియెదుట సంపూర్ణ హృదయ వైఖరిని కలిగియుండకపోతే ఆయనచేత అంగీకరించబడము. నీతిమార్గము నందు నడుచుటకు మన జీవితాలలో చేయు గట్టి ప్రయత్నాల ద్వారా పరిశుద్ధాత్మ యొక్క కృపలను మరియు ఫలములన్నిటిని ఆయనకు కనుపరచగలము మరియు కొంతమేరకు ఇతరులకు కూడా చూపగలము. మనము సమస్త జ్ఞానము మరియు ఉత్సాహము కలిగియుండి, విధేయత చూపు ఆత్మను కలిగియుండనట్లైతే, మనకు ప్రేమాత్మ లేదనుటకు లేదా కొరతగా నున్నదనుటకు యిది రుజువునైయున్నది మరియు పైనుండి వచ్చిన సందేశముద్వారా సరిగ్గా అభ్యాసమొందిన వారికి వాగ్దానము చేయబడిన దైవీక ఆశీర్వాదములను, కృపలను పొందుకొనుటకు మనము అనర్హులమని అది నిరూపించును. **R3678:4 (Hymn 267)**

## <u>జూలై - 19</u>

**"దేవుడు... క్రొత్త నిబంధనకు... పరిచారకులవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు." (2 కొరింథీ 3:5,6)**

మనుష్యులకు దేవుని కృపను, దయను మరియు క్రొత్త నిబంధన ద్వారా ఆయన చేసిన ఏర్పాట్లను గురించి, వారు కోరుకొనినట్లైతే, దీని ద్వారా అందరును ఆశీర్వదింపబడి మరియు కోల్పోయినవాటిని మరలా పొందుకొనెదమని వివరించేటువంటి దేవుని యొక్క ప్రతినిధుల స్థానములో మనమున్నాము. మన సందేశాన్ని ఆనందముతో పొందుకొని పాపమును విడిచి మన ప్రభువును అనుసరించుటకు ఆయనవైపుకు తిరుగు అనేకులు క్రీస్తు శరీరము నందు, మెస్సీయా శరీరము నందు, మధ్యవర్తి శరీరము నందు, గొప్ప ప్రవక్త శరీరము నందు, గొప్ప యాజకుని శరీరము నందు, మెస్సీయా యుగములోని గొప్ప రాజు యొక్క శరీరమునందు సభ్యులుగా మారుటకు ఆహ్వానించబడవచ్చును. కావున, మనము క్రొత్త నిబంధన ఒక నిబంధనగా నుండక, కేవలము ఒక వాగ్దానముగా ఉండినప్పటికీ, క్రొత్త నిబంధనకు పరిచారకులుగా ఉండి, దాని యందలి ఆసక్తి కలిగి, దాని యొక్క సేవలో మన జీవితాలను త్యాగము చేయుచున్నాము. మనము

మన జీవితాలను అర్పించడమే కాదు, అభిషక్తుడగు క్రీస్తు శరీరంలోని తోటి సభ్యులను వెతుకుచూ మరియు వారు కూడా వారి జీవితాలను ప్రభువునకు సమర్పించుకొనుటకు వారికి సహాయం చేయుచూ, ఈ మంచి త్యాగాలు మన గొప్ప శిరస్సగు క్రీస్తు చేత త్వరలో పూర్తవుతాయని మరియు మహిమలో మనము ఆయనతో నుందుమను వాగ్దానమును కలిగియున్నాము. **R4332:2 (Hymn 148)**

## జూలై - 20

**"అయినను నేను దేవునివలననైన సహాయము పొంది నేటివరకు నిలిచియుంటిని." (అపొస్తలు. 26:22)**

అపొస్తలుడైన పౌలు తన జీవితాన్ని పరిరక్షించడాన్ని సూచిస్తూ, యెరూషలేములోనున్న రక్షకదళాధిపతియగు లూసియ పేరును ప్రసిద్ధిచేస్తూ ఆయనను ఘనపరచలేదు కానీ, ఆయన దేవుని సహాయమును పొంది, దేవునిచేతనే కాపాడబడి ఈ సమయమందు నిలువబడి మాటలాడుచున్నానని తెలియజేసెను. ఇందులో ప్రభువు ప్రజలందరికి మంచి పాఠమున్నది. ప్రభువు యొక్క పరిశుద్ధులు ఆయన సంరక్షణలో ప్రత్యేకించబడినవారై, ప్రభువు యొక్క దేవదూత వారి చుట్టూ శిబిరము వేసి వారిని విడిపించి కాపాడుచున్న వాస్తవమును గ్రహించలేక అనేకులు తాము "అదృష్టము" కొద్దీ లేదా "అవకాశము" వలననో లేదా "మనుష్యుల సహాయము" వలననో కాపాడ బడ్డామని చెప్పుకొనుచూ వాటికి ఘనతనిచ్చుట ఎంతవరకు సరి? **R3197:3 (Hymn 61)**

## జూలై - 21

**"తీగ ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనేగాని తనంతటతానే యేలాగు ఫలింపదో, ఆలాగే నా యందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు." (యోహాను 15:4)**

అధికముగా ఫలించడమనేది పూర్తిగా మనపైనే ఆధారపడదని మరియు ప్రభువు నందు ఫలములిచ్చు కొమ్మలుగా మనముండినను ఆ ఫలము యొక్క

నాణ్యత మరియు పరిమాణము అనునది మన మనస్సుల ముందు మనము కలిగియుందు సరైన ఆదర్శాలచేత మరియు వాటిని నెరవేర్చాలని నిజాయితీగా కోరుకోవడం ద్వారా అభివృద్ధి చెందెను అని మన ప్రభువు తెలియజేయుచున్నాడు. కావుననే, ఆయన **"నా యందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింప బడును" (యోహాను 15:7)** అని చెప్పెను. ఇక్కడ తెలియజేయునదేమనగా పరలోక కృపాసనము నొద్ద తండ్రిని కోరడం మరియు అడగడం ద్వారా మనము ద్రాక్షవల్లిలో ఫలాభివృద్ధికి అవసరమగు కణద్రవ్యమును అనగా పరిశుద్ధాత్మను అత్యధికముగా పొందెదము మరియు ఆత్మఫలాలను అభివృద్ధి చేయుటకు సమర్థులమగుదుము. ఇక్కడ భూసంబంధమైన మంచి విషయాలను కోరుకొనడం మరియు వెతకడం గూర్చి చెప్పబడలేదని గమనించవచ్చు. ఈ విషయాలను పూర్తిగా ప్రభువు యొక్క జ్ఞానం మరియు నడుపుదలకు విడిచిపెట్టవలెను, మరియు భూసంబంధమైన తల్లిదండ్రులు వారి బిడ్డలకు ఇచ్చు మంచి యీవుల కంటే అధికముగా పరలోకమందున్న తండ్రి తమ ప్రజలకు పరిశుద్ధాత్మను ఇచ్చుటకు అధికముగా కోరుకొనుచున్నాడు, గనుక ద్రాక్షావల్లిలోని నిజమైన తీగలగు ఆయన ప్రజలు పరిశుద్ధాత్మను కోరుతూ, దానిని వెదకవలెను. **R2466:2 (Hymn 91)**

## <u>జూలై - 22</u>

### "క్రియలు లేని విశ్వాసము నిష్ఫలము..." (యాకోబు 2:20)

ఈ వాక్యము ప్రకారము స్వీయ-పరీక్ష చేసుకోవడం చాలా సరైనది. మనము దేవుని కృపను గూర్చి విని, కళ్లతో చూసి, రుచి చూసి మరియు ఆనందముతో అనుభవించియు కృపాసమృద్ధి గల తండ్రికి సేవచేయుటకు లేదా మనము అనుభవించిన అదే ఆశీర్వాదములను మనవలే ఇతరులును పొందుకొనుటకు సహాయము చేయుటకు కోరనట్లైతే, ఇవి మన ఆత్మీయ శక్తి చాలా బలహీనమై మరియు నశించు ప్రమాదములో నున్నదని వ్యక్తపరుస్తున్నది. అయితే దీనికి విరుద్ధముగా ప్రభువు యొక్క గొప్ప రక్షణ ప్రణాళికను గూర్చిన ప్రశంసలతో, ఆయన కొరకైన ప్రేమోద్రేకముతో మన మనస్సులు కాలుచుండి

నట్లైతే మరియు ఇతరులు కూడా ఆశీర్వాదము పొందుకొని, బలపరచబడుచూ, కట్టబడుచూ మరియు దైవీక విశ్వాసములో పాల్గొనుచుండునట్లుగా వారికి సువార్తను చెప్పవలెనను కోరికతో మన మనస్సు మండుచుండినట్లైతే, ఇది మనలను ప్రోత్సహించును. అపొస్తలులలోను ఉత్సాహపూరితమైన, బలమైన, శక్తిగలిగిన పేతురు, యాకోబు, యోహాను మరియు పౌలును కూడా యేసుప్రభు విశేషముగా మెచ్చి ప్రేమించును అని మనము గమనించగలము. **R4377:6 (Hymn 210)**

## జూలై - 23

**"యెహోవా ఉత్తముడు, శ్రమ దినమందు ఆయన ఆశ్రయదుర్గము, తనయందు నమ్మికయుంచువారిని ఆయన ఎరుగును." (నహూము 1:7)**

ప్రపంచము నందలి గొప్ప శ్రమలు, ఉపద్రవముల మధ్య మన పరలోకపు తండ్రిచేత మనకు దయచేయబడిన సంరక్షణ, ఆదరణ, ప్రోత్సాహము నందు ఆయన ప్రజలుగా మనకు చూపబడిన ప్రత్యేక ప్రేమ మరియు కాపుదలను చాలా కృతజ్ఞతతో అభినందిస్తున్నప్పుడు, మనము లోకప్రజల పాపములకు వ్యతిరేకమైన దేవుని నీతికరమైన కోపము అను మేఘాల వెనుక కప్పబడినటువంటి లోకమంతటి కొరకు ఆయన కలిగిన గొప్ప ప్రేమను మరచి ఈ విషయమును స్వీయ ఆత్మ తృప్తితో పరిశీలించినట్లైతే, ఆయన ఆత్మను పోగొట్టుకొనెదము. ఈ నీతికరమైన కోపము జ్ఞానముతో బలమైన విసరుతో లోకమును తాకి వారి విగ్రహములన్నిటిని పడగొట్టి నేలమట్టమునకు వారి గర్వమును అణచును. దేవుడు లోకముకొరకు తన ఏకైక కుమారుని ఇచ్చునంతగా లోకమును ప్రేమించి యున్నట్లైతే, ఆయన యింకను వారిని ప్రేమించుచున్నాడు మరియు వారి దిద్దుబాటు కోసము కర్రను ఉపయోగించుచున్నది ఆయన ప్రేమయే. ఆయన తన న్యాయతీర్పులను తన ప్రజలు గమనించునట్లుగా చేయును, ఆయన ప్రజలు ఆయన ఆశీర్వాదములను సూర్యకాంతి యందు సంతోషిస్తుండగా వారు లోకము నందు తన ఆత్మను పంచుకొనునట్లుగా చేయును. ఆయన న్యాయమైన కోపముతో దండించబడినప్పుడు మనుష్యుల విపత్తులు లేదా ఆపదలకు గల కారణాలను గుర్తించేలా సరిచేయును. ఇది మాత్రమే పరిష్కార మార్గముగానున్నది. **R1787:3**

**(Hymn 171)**

## జూలై - 24

**"అపొస్తలులు బహుబలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా ఉండెను." (అపొస్తలు. 4:33)**

పై వాక్యము అపొస్తలులు యేసుప్రభుగారి పునరుత్థానమును గూర్చి శక్తితో, గొప్ప బలముతో సాక్ష్యమిచ్చారని తెలుపుతున్నది. రాజకీయాలు, సామాజిక ప్రశ్నలు, పరిణామ సిద్ధాంతాలు లేదా అధిక విమర్శనాత్మక సిద్ధాంత వ్యాసాల గురించి చెబుతూ రెండవదిగా ప్రభువు యొక్క పునరుత్థానమును గూర్చి చెప్పడం లేదు. ఇది పైవిషయాలకు ఏవిధముగాను సంబంధం లేని అపొస్తలుల సిద్ధాంతమైయున్నది, కావున మనకు సంబంధించినదైయున్నది. దైవీక ప్రణాళిక ద్వారా ప్రభువు యొక్క పునరుత్థానము యొక్క విలువను, ప్రాముఖ్యతను సంఘమునకు మరియు లోకమునకు వివరించుటయే మన సాక్ష్యమందు ప్రముఖమైనదిగా నుండాలి. అపొస్తలులు వారి మాటలు మరియు తార్కిక ప్రదర్శనల ద్వారా మాత్రమే సాక్ష్యమివ్వలేదు కానీ, వారు జీవించిన జీవితాలు కూడా సాక్ష్యమిస్తున్నాయి. **"మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరేకారా?" (2 కొరింథీ 3:2)** అని అపొస్తలుడు చెప్పిన ప్రకారమే ఆదికాల సంఘ సభ్యుల జీవితాలు ప్రభువునకు ప్రత్యేక సాక్ష్యముగా నున్నది. వారి జీవితాలకు మరియు సత్యమునకు, ప్రభువునకు వారు చేసుకొనిన నిబంధనకు పొందిక లేకుండా బోధించు సందేశము అనాసక్తి కలదై, అర్థములేనిదిగా నుండును. ఈ విషయాలను మనము ఈరోజు పొందుకొనియున్నాము. దేవుని మాటలు బోధించడం మంచిది. ఇంకను వాటి ప్రకారము జీవించడం మరిముఖ్యమైయున్నది. అయితే సత్యమునను సరించి జీవించుచు సత్యమును బోధించుట ఆదర్శవంతముగా నున్నది. **R4391:1 (Hymn 267)**

## జూలై - 25

**"ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు**

**తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను." (1 పేతురు 2:21)**

ఈ వాక్యము ప్రత్యేకముగా మనకు తగినదియు మరియు ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొన వలసినదియునైయున్నది, తీవ్రమైన హింసలు లేదా శ్రమలలో మాత్రమే కాదు గానీ, చిన్న శ్రమలలోను జ్ఞాపకముచుకొనవలెను, మీరు ప్రభువునకు, ఆయన మాటకు మరియు నీతి సూత్రములకు విశ్వాసముగా నున్నందున మీపై అబద్ధముగా సమస్త విధములైన తప్పుళ్ళను వారు మోపునప్పుడు, మనుష్యులు వారి సమూహము నుండి మిమ్మల్ని వేరు చేసినప్పుడు, మన పేర్లు చెడ్డవని కొట్టివేయ బడునప్పుడు కూడా ఆయన మాటను జ్ఞాపకముంచుకొనవలెను. ఈ వాక్యమును జ్ఞాపకముంచుకొనుడి, ఈ వాక్యముతోను, ఇతరమైన ప్రభువు యొక్క మాటలగు ప్రకటనలతోను వాటికనుగుణంగా ఈ వ్యతిరేక అనుభవములన్నింటిని మీ అత్యున్నత సంక్షేమం కొరకు పనిచేయునట్లు చేయడానికి, అవి మీకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమా భారమును కలుగజేయునట్లుగా చేయుటకు ప్రభువు సిద్ధంగా ఉన్నాడని మీ హృదయమునకు భరోసా ఇవ్వుడి. పరలోకరాజ్య తరగతికి చెందినవారు వారి స్వభావము పరీక్షించబడుటకు మరియు అభివృద్ధియగుటకు ఇటువంటి కొన్ని అనుభవముల గుండా దాటిపోవలసియున్నది. **R3617:4 (Hymn 299)**

## <u>జూలై – 26</u>

**"చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి." (అపొస్తలుల. 8:4)**

కొంతమంది ప్రియమైన క్రైస్తవులు సామాజిక శాస్త్రము, ప్రకృతి అందాలు, లోక విషయాలను బోధిస్తూ పొరపాటు చేస్తున్నారు. ఇతరులైతే తప్పుగా ప్రసంగం చేసే యితర సంఘపువారిని గూర్చి లేదా వారి తప్పులను గూర్చి నిరంతరం మాట్లాడుతూనే ఉండిపోతారు. ఆ విషయాలు సత్యముతో సంబంధం కలిగినటువంటిదిగా ఉండవచ్చు. కానీ ఎవరైతే ప్రభువును సేవించెదరో, వారందరు క్రీస్తు సువార్తను ప్రకటించడానికి మాత్రమే నియమింపబడ్డారని గుర్తుంచుకోవాలి. ఇతరులు కూడా ఆశీర్వాదము పొందునట్లు, క్రీస్తు మరియు

ఆయన సందేశాల ద్వారా మన మనస్సులలోనికి వచ్చిన వెలుగును మనము ప్రకాశింపనివ్వాలి. చీకటి వెలుగును ద్వేషిస్తుంది మరియు వెలుగునకు విరోధముగా పోరాడుతుంది, కానీ వెలుగు ప్రకాశిస్తూనే ఉండాలి. కావున మన ప్రభువు "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి"(మత్తయి 5:16) అని చెప్పెను. ఈ వెలుగు కేవలము మన నోట నుండి వచ్చే సందేశముగా మాత్రము నుండక, మన అనుదిన జీవితాలలో వెలువడే ప్రభావముగా ఉండవలెను. హృదయశుద్ధిగలవారు మాత్రమే ఆయన సందేశము(సువార్త)ను మోయవలెననునదియే ప్రభువు యొక్క చిత్తమైయున్నది. యెహోవా సేవోపకరణములను యోయువారలారా, మిమ్మును మీరు పవిత్రపరచు కొనుడి. **R4330:5 (Hymn 154)**

## జూలై - 27

**"యెహోవా మీద పాడుడి, ఆయన నామమును స్తుతించుడి అనుదినము ఆయన రక్షణసువార్తను ప్రకటించుడి. అన్యజనులలో ఆయన మహిమను ప్రచురించుడి సమస్త జనములలో ఆయన ఆశ్చర్యకార్యములను ప్రచురించుడి." (కీర్తనలు 96:2, 3)**

సత్యము ద్వారా పుట్టినవారందరూ సత్యాన్ని విందురు, మరియు సత్యానికి సాక్ష్యమివ్వడానికి ఇష్టపడతారు. మన గురువుగారి విషయములో లాగానే, మన విషయములోను లోకము మనలను ఎరుగదు. లోకము ఆయనను ఎరుగదు గనుకనే మనలను కూడా ఎరుగదు. ప్రపంచము అనగా ప్రత్యేకముగా క్రైస్తవ మత ప్రపంచము ఆయనను సిలువవేసినట్లుగా మనలను కూడా సిలువవేయుటకు మానసికముగా సంసిద్ధముగా నున్నది. మనము నాగరికత బాగా అభివృద్ధిచెందిన కాలములో నివసిస్తున్నాము. శాస్త్రులు, పరిసయ్యులు మరియు ధర్మశాస్త్ర ఉపదేశకులు మన జీవితాలను నాశనము చేయుటకు ప్రజల్ని రెచ్చగొట్టుటకు పాతకాలములో కంటే ప్రస్తుతము అధిక కష్టముగా కనుగొందురు, అధికముగా ప్రజలను ప్రేరేపించుదురు. "అప్పుడెవడును పనిచేయలేడు" అని చెప్పబడిన చీకటి రాత్రులు వచ్చువరకు దేవుని కృపచేత మనము సత్యమునకు

నిరంతరము సాక్ష్యమిచ్చుచూనే ఉండవలెను, అప్పటివరకు మనము కాపాడబడెదము. **R5898:6 (Hymn Appendix H)**

## జూలై - 28

**"నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి." (యోహాను 6:63)**

ఈ వాక్యము మన ప్రభువు యొక్క బోధనలు ఎట్లు గూడమైనవిగా మరియు ఉపమానములతో నున్నదని చూపుతున్నది. అయినను, సరిగ్గా అర్థం చేసుకొనినట్లైతే ఆయన సందేశము ఆత్మీయముగా సహాయకరముగా నుండును మరియు అర్థం చేసుకోగలిగిన వారికి అది జీవమునిచ్చునదిగా నున్నది. ప్రభువు సందేశము యొక్క ఈ గుణమే విశ్వాసములేని వివిధ వర్గాలన్నిటినుండి బైబిలు యొక్క విశ్వాసమును వేరుచేయును. ఇది జీవపు సందేశముతోపాటు పరిశుద్ధతను గూర్చిన సందేశమునై యున్నది. ఇది పాపక్షమాపణను గూర్చిన సందేశముతోపాటు ఖండించు సందేశమునై యున్నది. ఇది ప్రేమగల సందేశమును అదేసమయమున న్యాయమును గూర్చిన సందేశమైయున్నది. జీవమును గూర్చిన అతని అద్భుతమైన మాటలు మనోహరమైనవి, అందమైనవి, శక్తివంతమైనవి! మనము ఆయన మాటలను సంవత్సరములు తరబడి చదివినను వాటిలో మరింత అందమును చూడగలము. గురువుగారి యొక్క ఆత్మ యందు, జ్ఞానము నందును, కృప యందును ఎంతగా ఎదుగుదుమో అంతగా, ఆయన మాటలలోని లోతైన ప్రాముఖ్యతను గ్రహించగలము. **R4644:6 (Hymn 49)**

## జూలై - 29

**"ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి." (రోమా 12:12)**

ప్రార్థన అనగా దేవునితో సహవాసము కలిగియుండుట లేదా సంభాషించుట. ఇది మన ఆత్మీయ సంక్షేమానికి తప్పనిసరిగా అవసరము. అత్యున్నతుడగు తండ్రియైన దేవునితో మరియు మన రక్షకునితో సహవాసము కలిగియుండు ప్రత్యేక హక్కు (ప్రార్థన)ను ప్రశంసించుట లేదా అలాంటి

ప్రశంసలు లేకపోవటం అనునది ప్రభువు కార్యములకు సంబంధించి మన ఉత్సాహాన్ని లేదా చల్లదనాన్ని తగినవిధముగా స్పష్టముగా సూచిస్తాయి. ప్రజలు తమ సొంత ప్రణాళిక లేదా మానవ వ్యవస్థలు, సిద్ధాంతాలను గూర్చిన ప్రణాళికలను అందించడంలో ఉత్సాహంగా ఉండవచ్చు మరియు ప్రార్థన పట్ల తక్కువ ఆసక్తి కలిగియుండవచ్చు. అయితే వేడిగల, ఆసక్తిగల హృదయముతో ప్రభువుని, ఆయన సత్యాన్ని సేవించువారు వారి సొంత అపరిపూర్ణతలను మరియు దైవ సేవలో తమ సొంత అసమర్థతను గ్రహించుదురు, ప్రభువు యొక్క సేవలో ఆయన నడుపుదల మరియు మార్గదర్శకత్వమును కోరుకొనుచూ నిరంతరముగా వాటిని వెదకుదురు. **R2213:6 (Hymn 239)**

## <u>జూలై - 30</u>

**"నీతో సముడైన దేవుడున్నాడా? ఆయన కనికరము చూపుట యందు సంతోషించువాడు గనుక నిరంతరము కోపముంచడు." (మీకా 7:18)**

అన్యుల దేవుళ్ళు ప్రతీకారము తీర్చుకొంటారు. పరిశుద్ధ గ్రంథ దేవుడు ఒక్కడు మాత్రమే ప్రేమగల దేవుడని **"ఆయన కృప నిరంతరముండును"** అని కీర్తనలలో ఒకటిగా మరలా మరలా చెప్పబడుతున్నది. అయ్యో! జ్ఞానము, నీతి, ప్రేమ మరియు శక్తితో నిండుకొనియున్న మన దేవుడు ఈ లోకమునకు, సంఘమునకు ఎంతో భయంకరమగు వాడిగా ఆయన సృష్టియగు అధికమందిని శాశ్వతమైన హింస(నరకము)లో వేసి, దానియందు సంతోషించు దేవుడిగా తప్పుగా తెలియబరచబడియున్నది. ఒకవేళ ఈ ఏర్పాట్లని దేవుడు వారి కొరకు చేసాడనుకొన్నట్లైతే, ఆయన ఆరంభము నుండే ముగింపును ఎరిగియున్నాడు గనుక ఆయన ఉద్దేశపూర్వకముగానే వారికి హింసలు కలిగించి వాటియందు సంతోషించుచున్నాడను అర్థము వచ్చును. కానీ దేవుని మాటల యొక్క సరైన వివరణను గ్రహించునట్లు మన కన్నులు తెరవబడినప్పుడు ఆయన యొక్క సద్గుణాలతో కూడిన స్వభావము మన కన్నులయెదుట గొప్పదై దైవీక భక్తిని మరియు ప్రేమను కనుపరచునట్లు చేయును. అపొస్తలుడు చెప్పినట్లుగా మనల్ని విధేయులుగా నమ్మకమైనవారిగా ఉండునట్లు నిర్బంధించు దైవీక ప్రేమ యిదియే. **R4892:3 (Hymn 296)**

## జూలై - 31

**"నీ భక్తులు నిన్ను సన్నుతించుదురు.ఆయన రాజ్య మహోన్నత ప్రభావమును ఆయన బలమును నరులకు తెలియజేయుటకై నీ భక్తులు నీ రాజ్య ప్రభావమును గూర్చి చెప్పుకొందురు నీ శౌర్యమును గూర్చి పలుకుదురు." (కీర్తన 145:10-12)**

దేవుని పరిశుద్ధులందరును రాజ్యము గూర్చి ప్రకటించు మన దేవుని నామమును ఘనపరచు ప్రత్యేక హక్కును కలిగియున్నారని ప్రవక్త తెలియజేస్తున్నాడు. ప్రస్తుతం దేవుని ఈ మాటలు నెరవేరుచున్నట్లు తెలుస్తోంది.ప్రభువు తన పరిశుద్ధులు అందరి దృష్టికి ప్రస్తుత కాల సత్యమును తీసుకొని వస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నిశ్చయతతో వారి మార్గములందు దీని వెలుగును కలిగియుండి ఆయన యొక్క యుగముల గొప్ప ప్రణాళికయందలి జ్ఞానము ద్వారా మన దేవుని మహిమకరమగు గుణాతిశయములను అందరికి స్పష్టముగా వ్యక్తమగును. అంతేకాక ప్రభువు తన పరిశుద్ధులందరిలోను ఆయన నామమును మహిమపరచుటకు ఇతరులకు సత్యము చెప్పుటకు కావసిన శక్తిని ఉంచియున్నాడని తెలుస్తోంది.ఆయన కొందరికి ప్రసంగించు నేర్పును,దానిని ఉపయోగించు అవకాశమును కల్పించి ఈ విధముగా ఆయనకు స్తుతులు చెప్పునట్లు దయచేసెను.కొందరికి వ్యక్తిగత సంభాషణల ద్వారా ఆయన రాజ్యము గూర్చి చెప్పుటకు మరియు ఆయన మహిమకరమైన ఘనతను చెప్పునట్లు వినగలిగిన చెవులు గలవారికి ఆయన ప్రణాళికలను తెలియునట్లు చేయు నేర్పును దయచేసెను.ఇంకను కొందరికి వ్రాత ప్రతులను ముద్రించి పంచడం ద్వారా ఆయన సందేశములను ప్రకటించు నేర్పును దయచేసెను.కొందరికి ఈ విధమైన అన్నిరకాల పద్దతులను ఉపయోగించి మోషే మరియు గొర్రెపిల్ల పాటను పాడు అవకాశములను దయచేసియున్నాడు. ప్రస్తుత కాలములో ప్రభువు యొక్క పరిశుద్ధుల గుంపులో లేనివారు ఆయన మంచితనము తెలుసుకొనలేరు.మరియు వినగలిగిన చెవులు గలిగిన వారందరికి గొప్ప సంతోషమునిచ్చు మంచి సువార్తను చెప్పుటకు వారికి కోరిక ఉండదు ఎవరైతే సందేశములను ప్రకటించుట యందు అధికమైన దృఢ సంకల్పము మరియు ఉత్సాహమును కలిగియుందురో వారు నిశ్చయముగా వారి సొంత హృదయాలలో మరియు అనుభవములలో

ఆశీర్వాదము కలిగియుందురు మరియు ప్రేమలో, జ్ఞనములో, కృపలో అభివృద్ధి చెందుదురు. **R2714:6 (Hymn 118)**

## ఆగష్టు - 1

**"ఒకడు నన్ను సేవించినయెడల నన్ను వెంబడింపవలెను." (యోహాను 12:26)**

నిజమైన రాజ్యము స్థాపించబడు సమయమిది. ఈ రాజ్యము చాలా సమీపముగా నున్నది. ప్రభువు యొక్క ప్రజలు సాతాను యొక్క ఈ సాధనాలకు బంధీలుగానున్న ఉపమానముగా చెప్పబడిన బబులోను యొక్క ప్రతీ జిల్లా నుండి, ప్రతీ ప్రాంతము నుండియు ఎన్నుకోబడ్డవారిని సమకూర్చు సమయమిదియే. క్రీస్తు మనలను విమోచించినందున స్వేచ్ఛను మరలా చాటుకొను సమయమిది. ప్రభువు యొక్క ప్రజలు ఆయనను వారి ఏకైక రాజుగా మరియు దర్శకుడిగా గుర్తించాల్సిన సమయమిది. **"తన నాసికారంధ్రములలో ప్రాణము కలిగిన నరుని లక్ష్యపెట్టకుమీ వానిని ఏవిషయములో ఎన్నిక చేయవచ్చును?" (యెషయా 2:22)** అను మాటలను విను సమయమిది. ప్రభువు నిజముగా ఆయనవారగువారికి ప్రయోజనకరమగువిధముగా, తనకు ప్రియమైన విధముగా తన సొంత పనిని చేసి ముగించుటకు ఆయన పూర్తిగా సమర్థవంతుడని ఆయన ప్రజలు గ్రహించాల్సిన సమయమిది. ప్రభువు ఆత్మీయ ఇశ్రాయేలునందు ఏ విషయాలను, ఎటువంటి సత్యమును, ఎటువంటి మంత్రిత్వసేవను అందించెను మరియు ప్రస్తుతము ఎటువంటి సత్యమును అందిస్తున్నాడని వారు ప్రభువువైపు చూడాల్సిన సమయమిది. స్థితిని మనం గ్రహించినట్లైతే పోపులు, కార్డినల్స్, బిషప్పులు మొదలగువారిని అంగీకరించుట దైవీక ఏర్పాటునకు విరుద్ధముగా నున్నది మరియు విరోధమైన కార్యముగా నున్నదని మనం కనుగొందుము, అయితే నామమాత్రపు ఇశ్రాయేలు నుండి విలువైన ప్రభువు యొక్క సంపాద్యమునకు ఎన్నుకోబడిన నిజమైన ఇశ్రాయేలీయులను సమకూర్చు ప్రభువు యొక్క కార్యము ఆటంకపరచబడలేదు మరియు ఆటంకపరచుటకు అనుమతించబడలేదు. ప్రభువు యొక్క ఈ కార్యము, సాధారణముగా మనుష్యులు చేయు పనులతో సంబంధం లేకుండా క్రమంగా కొనసాగుచున్నది. **R3217:3 (Hymn 312)**

## ఆగష్టు - 2

**"నా ప్రాణమా, నీవేల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడు**

**చున్నావు? దేవుని యందు నిరీక్షణ యుంచుము, ఆయనే నా రక్షణకర్త నా దేవుడు ఇంకను నేనాయనను స్తుతించెదను." (కీర్తన 42:11)**

విశ్వాసముంచువారెవరైనను క్రీస్తు నిమిత్తమై కలుగు శ్రమ, ఉపద్రవముల యందు సమాధానమును కోల్పోవుదురా? అట్లు కోల్పోతుంటే, దీనికి కారణమేమనగా క్రీస్తుతో శ్రమపొందుచూ మరియు తమ సిలువను ఎత్తుకొని ఆయన యొక్క అడుగుజాడలను అనుసరించేవారికి వాగ్దానము చేయబడిన అత్యున్నతమైన గొప్ప విలువైన వాగ్దానములను పట్టుకొనుటకు మీకు విశ్వాసము లేకపోవడమే. అయితే, మీరు శ్రమ, బాధ లేకుండా సమాధానమును కలిగియుండి, మనుష్యులందరు మీ గురించి బాగా మాట్లాడుతున్నట్లైతే, జాగ్రత్త! అది ఒక నిద్రయందు కలుగు సమాధానము. ఎట్లనగా ఒకడు తాను తలపై కిరీటము ధరింపజేయబడి మరియు ఆభరణములతో నింపబడియుండునట్లు కలగని మేలుకొనగా తాను ఏమియులేక ఖాళీగా యుండుటను కనుగొనినట్లుగా ఇది సముద్రము మీది ఒక మృతుని యొక్క ప్రశాంతతయై యున్నది. **R347:6 (Hymn 106)**

## <u>ఆగష్టు - 3</u>

**"చాలాకాలము క్రిందట యెహోవా నాకు ప్రత్యక్షమై యిట్లనెను శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీయెడల కృప చూపుచున్నాను." (యిర్మీయా 31:3)**

ప్రపంచమంతయు సంతోషమును వెదుకుచూ, దాని కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరైతే నిజముగా యేసుప్రభుని కనుగొని, ఆయనకు వారి హృదయాలను పూర్తిగా సమర్పించియున్నారో మరియు ఎవరికి ఆయన జీవ జలముల నిచ్చియున్నాడో ఆ కొద్దిమంది మాత్రమే ఈ ప్రపంచము వ్యర్థముగా ఇతర మార్గములలో వెదుకుచున్న సంతోషమును కనుగొనియున్నారు. వారు హృదయ సంతృప్తిని కనుగొనియున్నారు, ఇది ఇతర వర్గాలనుండి కలుగు నిరుత్సాహాలు, ఇబ్బందులు, దు:ఖములు మరియు పరీక్షలను వారు అధిగమించుటకు శక్తినిచ్చును. ఈ శ్రమలంతయు మహిమ కొరకేనని గ్రహించగలరు. వారి అనుభవములన్నియు క్రమముగా గొప్ప మాహిమా

ఐశ్వర్యమును పొందుకొనుటకు వారిని సిద్ధపరచుచూ, దానికి పొందుకొనుటకు వారు అర్హులని రుజువుపరచుచూ, వారికి ప్రయోజనము చేకూర్చుటకేయని గ్రహించగలరు. **R3496:4 (Hymn 129)**

## ఆగష్టు - 4

**"మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను." (ఎఫెసీ. 1:22)**

ప్రియాతిప్రియమైనవారలారా! సమయము చాలా తక్కువగా ఉన్నది, మనము వెదుకు బహుమానము చాలా దగ్గరగా నున్నది, మనము చేరుకొనవలసిన గుణలక్షణాల ప్రమాణము లేదా గుర్తు మన ముందు స్పష్టముగా ఉంచబడియున్నది మరియు ప్రభువునకు పూర్తి సమర్పణ చేసుకోవాల్సిన ఆవశ్యకతను తెలుపు ఉదాహరణలు లేదా దృష్టాంతాలతో దేవుని వాక్యములు ప్రకాశిస్తున్నవి, దీనికి అర్థం స్వీయ-మరణమని మనకు చూపుతున్నది. దేవుని కృపచేత (క్రీస్తు కానటువంటి) వేరు శిరస్సు మరియు ప్రతీ అధికారమును పూర్తిగా నరికివేయబడి పారవేయబడుటను మనము చూచుట లేదా? ఇకనుండి **"నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే" (ఫిలిప్పీ 1:21)** అని అపొస్తలుడు వ్యక్తపరచిన విధముగా ఆయన దయచేయు మాటలు, ఉదాహరణల ద్వారా తెలుసుకొన్న ప్రకారము క్రీస్తు శరీరములో ఒక సభ్యుడిగా ఆయన చిత్తము ద్వారా నడిపించబడుట లేదా? ఇది మన ప్రభువును పోలిన గుణలక్షణముల పరిపూర్ణత యొక్క మరొక చిత్రమైయున్నది. ఆయన అతని సొంత నాయకత్వమును, అతని సొంత చిత్తమును తండ్రి యొక్క చిత్తమునకు పూర్తిగా విడిచిపెట్టలేదా? ఆయన ఎంతో నిశ్చయముగా తండ్రి చిత్తమునకు విడిచిపెట్టెను మరియు ఆయన పూర్తి సమర్పణ తండ్రిచేత బహుకరించబడెను, కావున మన పూర్తి సమర్పణయు మన శిరస్సగు ప్రభువు ద్వారా ఆయన రాజ్యమందు పూర్తిగా బహుకరించబడునను అభయమును పొందియున్నాము. ఇక్కడ పూర్తి సమర్పణ అనగా దాని కంటే తక్కువైన ఏ బలియు అంగీకరించబడదని గుర్తుంచుకొనవలెను. **R2846:1 (Hymn 326)**

## ఆగష్టు - 5

**"నమ్మకమైనవానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనైయున్నాను." (1 తిమోతీ. 1:13)**

అవును, మన ప్రతీ మాట, ప్రతీ పని గురించి ప్రభువునకు తెలుసు మరియు యింకను మన మాటలు, మన పనుల నుండి మనలను కొంచెం భిన్నమైనవారిగా, కొంత శ్రేష్ఠమైనవారిగా ఎంచుటకు అతడు సంతోషిస్తున్నాడని తెలుసుకోవడం మనకు ఎంత ఒక ఆనందకరమైన సంతృప్తిగా నున్నది! మన మాటలు ఎల్లప్పుడు మన హృదయాల పూర్తి మనోభావాలను సూచించవు, మన ప్రవర్తన ఎల్లప్పుడు దేవునికి ప్రియమైన స్థాయిలో ఉండదు. మాటలు మాటలాడిన తర్వాత, పనులు చేసిన తర్వాత బహూశా మన సామర్థ్యము కొలదీ చేసినను అవి దేవుని మహిమకు తక్కువగాను, మన సొంత ఆదర్శాలు, కోరికలు మరియు ప్రయత్నాలకు తక్కువైనవిగా నుండుటను మనము గ్రహించుదుము. మన అపరిపూర్ణమైన పని క్రీస్తు ద్వారా దేవునికి అంగీకారమగునని తెలుసుకొనినప్పుడు ఇది మనకు ఎంత ఓదార్పునిస్తున్నది. ప్రభువు మన ఉద్దేశాల ప్రకారమే, మన ఇష్ట ప్రకారమే మనలను లెక్కించును. ఆయన నామమును స్తుతించుడి! ఆయన అంగీకరించే పరిపూర్ణత యొక్క ఏ స్థాయిని కూడా మనము చేరుకొనగలమను నిరీక్షణ లేకయుంటిమి, అయితే మన విమోచకుని యొక్క పరిపూర్ణత మరియు బలి ద్వారా మన అపరిపూర్ణతలు కప్పివేయబడియున్నవి, మన క్రియలు మన హృదయ కోరికలు, ఉద్దేశాల ప్రకారము అంగీకరించబడుచున్నవి. ఇది ఆయన యొక్క దివ్యమైన ఏర్పాటు కాదా! **R3002:1 (Hymn 125)**

## ఆగష్టు - 6

**"ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును." (సామెతలు 14:12)**

ఈ వాక్యము అందరిచేత జ్ఞాపకముంచుకొనబడుటకు అర్హమైనది. ఈ వాక్యము బోధించు పాఠమేమనగా మన సొంత వ్యవహారములను తీర్మానించుటకు మరియు నడిపించుటకు మనము సమర్థులము కాము, మనకు దైవ సలహా అవసరం. సంపూర్ణ జ్ఞానముతో మానవుడు తీర్పు తీర్చినను అది నమ్మదగినది

కాదు, అయితే మన జ్ఞానము మరియు తీర్పు నందలి లోపాల దృష్ట్యా మానవునికి అనేక మార్గములు చాలా స్పష్టముగా సరైనదిగా తెలివైనదిగా ప్రయోజనకరము గాను కోరదగినదిగాను అనిపించును. వాటిని అనుసరించినపుడు అవి నిరుత్సాహమునకు, మనోవ్యధకు, చివరిగా మరణమునకు, రెండవ మరణమునకు దారితీయును. అందరికి తెలివైన, సరైయైన మార్గమేదనగా మన సొంత లోపాలను, అవివేకమును గ్రహించి వాటిని గుర్తించి మన గొప్ప సృష్టికర్త యొక్క నడుపుదల కొరకు చూడవలెను. **"నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" (ప్రసంగి 12:2)** అను లేఖనముల ఆజ్ఞలయందు లక్ష్యముంచువారు సంతోషించుదురు. బాల్యమందే ఈ సరైన మార్గమున నడవడము ప్రారంభించియుండినట్లైతే, జీవితములో అన్నివిధములుగా మంచి ఫలితాలను చూడగలము మరియు మన చిత్తాలను ప్రభువు యొక్క చిత్తమునకు సమర్పించడం సులభతరమగును. ప్రభువు యొక్క నడుపుదల ద్వారా మనకు కలుగు పాఠములు, తృప్తి మరియు సమాధానము ఎంతో విలువైనదిగా ఉండును. హృదయము, జీవితము మరియు మన ప్రయోజనాలన్నింటిని ప్రభువునకు పూర్తిగా సమర్పించుట ద్వారా ఆయన చిత్తము మనలో అన్నీ విషయాలలోను చేయబడుతుంది, సమర్థించబడిన ప్రతీ విశ్వాసిని సంఘమగు క్రీస్తు శరీరములో సహవాసములోనికి తీసుకురావడానికి ఇలాంటి ఒక సమర్పణ అవసరము. **R3241:1 (Hymn 12)**

## <u>ఆగష్టు - 7</u>

### "మీరు లోకమునకు వెలుగైయున్నారు." (మత్తయి 5:14)

పరిశుద్ధాత్మను అధిక మొత్తములో కలిగియుండవలెనంటే మనము తప్పక ప్రభువునకు సమీపముగా నుండాలి. ఆయన నుండి మనము దూరముగా వెళ్లినట్లైతే వెలుగు మన నుండి బయటకు వెళ్లును. ప్రభువును గూర్చి ఆలోచింపక యుండుట ద్వారా ఆయనతో సహవాసము కలిగియుండుటను నిర్లక్ష్యపరచినట్లైతే, లేఖనాల ధ్యానించుటను లేదా ప్రార్థించు ప్రత్యేక సౌకర్యమును మనము నిర్లక్ష్యపరచినట్లైతే, ఆత్మ ప్రకాశము (వెలుగు) క్రమముగా తగ్గును. మరొకవైపు ఎంతగా మన సొంత లోపాలను మరియు ప్రభువునకు చేసుకొనిన నిబంధనను

గ్రహించుదుమో అంతగా పరిశుద్ధాత్మ యొక్క వెలుగు ప్రకాశవంతముగా మారును. దీనిని మనము ఆయన మాటలలో వ్యక్తపరచినట్లుగా ఆయన చిత్తమును ఆసక్తితో ధ్యానించుట ద్వారా మరియు ఆ చిత్తమును మన జీవిత వ్యవహారాలలో ఆచరణలో పెట్టుట ద్వారా వ్యక్తపరచగలము. మనము వీటన్నింటిని చేయుట ద్వారా మన దీపము ప్రకాశవంతముగా మండునట్లు కావలసిన నూనెను సరఫరా చేయవచ్చునని అర్థము. **R5129:3 (Hymn 230)**

## <u>ఆగష్టు - 8</u>

**"పుట్టించినవానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టినవానిని ప్రేమించును." (1 యోహాను 5:1)**

తండ్రిని ప్రేమించువాడు తండ్రి యొక్క వ్యక్తపరచు స్వరూపమును మరియు తండ్రి యొక్క దివ్యమైన స్వభావమును తన సొంత మాంసములో మనకు ప్రత్యక్షపరచిన కుమారుని కూడా తప్పక ప్రేమింపవలెను. కుమారుడు తండ్రిని ప్రేమించినట్లుగా, తండ్రిని ప్రార్థించినట్లుగా మరియు తాను తండ్రి పనులను తప్పక చేయవలెనని భావించి, తండ్రి చిత్తమును అనగా తండ్రి ఏ పని చేయుటకు తనను పంపియున్నాడో ఆ పనిని నెరవేర్చడంలో చివరకు మరణించాడు. అదేవిధముగా మనము కూడా చేయవలెనని మన శిరస్సగు మన ప్రియ విమోచకుని ఆత్మతో మనలను నింపెను. ఆయన సభ్యులుగా మనము ఇక్కడ పేర్కొనబడిన ప్రకారము తండ్రి పట్లను మరియు ఆయన చిత్తము కొరకును ఇటువంటి యొక భయభక్తులతో కూడిన గౌరవమును తప్పక కలిగియుండ వలెను. ఇశ్రాయేలు దేశము తన పూర్ణ హృదయముతో, పూర్ణాత్మతో, పూర్ణ బలముతో ప్రభువును ప్రేమింపలేకపోయెను. ఈ బుద్ధి బోధన వ్యక్తగతముగా ప్రతీ ఒక్కరికి అర్థమయి ఉండాలి. అదేవిధముగా ఆత్మీయ ఇశ్రాయేలగు సంఘము తన హృదయముతో, ఆత్మతో, బలముతో ప్రభువును ప్రేమించుటకు పిలువబడలేదు, అయితే వ్యక్తిగతముగా ప్రభువు యొక్క ప్రజలు ప్రతీయొక్కరును ఎవరైతే ఆయనను ఆనందింపజేయ గోరుదురో ఆయనకు సేవచేయ గోరుదురో, ఆయన చిత్తమునకు లోబడుట యందు మరియు దైవీక ఉద్దేశాలను ముందుకు తీసుకువెళ్లడంలో వారి జీవితాలను సైతము సమర్పించుకొనుటకు పనముగా

పెట్టుటకు కోరుదురో, ఇటువంటివారు ఆలాగు చేయుటకు పిలువబడెను. **R4052:2 (Hymn 240)**

## ఆగష్టు - 9

**"లోతు భార్యను జ్ఞాపకము చేసుకొనుడి." (లూకా 17:32)**

మన ప్రభువుచేత సూచనగా చెప్పబడిన ఈ సంఘటన యొక్క దృష్టాంతమును ప్రస్తుతము కొందరు శ్రద్ధపెట్టి గమనించాల్సిన ఆవశ్యకత ఉన్నది. దైవీక శిక్ష విధింపబడినవారితో ఐక్యమత్యము కలిగియుంఅదులుగాడుటకు సానుభూతి చూపుటకు ఒక సంఖ్య పూర్తిగా తీసిపారవేయబడెను. సొదొమ పట్టణాము యొక్క నాశనము సూచన లేదా **"దృష్టాంతముగా ఉంచబడెను" (యూదా 1:7)** అని పరిశుద్ధుడగు యూదా ద్వారా మనకు చెప్పబడియున్నది. ప్రభువు కంటే అధిక దీర్ఘశాంతమును లేదా గొప్పగాను తమ్మును ఎంచుకొనువారు విరోధులై, నీతినియమాల ననుసరించు విధ్యార్థులుగా నుండుటకు బదులుగా యెహోవాకు బోధకులుగా మరియు న్యాయము తీర్చువారగుదురు. చక్కని వైఖరి కలిగిన హృదయము దేవుని నిర్ణయాలను తెలివైనవిగా మాత్రమేగాక తమ సొంత నిర్ణయాల కంటే ఎక్కువ సరియైనవిగా అంగీకరించును. ప్రస్తుత సత్యవెలుగు నందు ఆనందించినవారు ఎవరైనను ప్రభువుచేత వదిలివేయబడి బయటికి చీకటిలోనికి వెళ్లినట్లు చూసినయెడల మొదటగా మనము వారు విడిచివేయబడక మునుపు **"జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసము లేని దుష్ట హృదయము" (హెబ్రీ. 3:12)** వారిలో తప్పకుండా ఉండియుండెనని తెలుసుకొనవలెను. **R5948:3 (Hymn 161)**

## ఆగష్టు - 10

**"సహోదరులారా, ఆ దినము దొంగ వలె మీమీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారుకారు." (1 థెస్సలోనీక 5:4)**

ప్రియమైన సహోదరులారా! మన ప్రస్తుత వైఖరి దేవుని పట్ల గొప్ప కృతజ్ఞతాభావమును కలిగినదిగా ఉండాలి, ఆయన మనకు దయచేసిన అందమైన

సత్యమును మరియు దానిని చూచునట్లును దానితో గుర్తించబడునట్లును దయచేసిన ప్రత్యేక హక్కును గూర్చిన ప్రశంసలను పెంచునదిగా నుండాలి, ఇతరుల గ్రహించునట్లుగా సత్యమును తీసుకువెళ్లుటకు సహాయము చేయడంలో ఆసక్తిని పెంచునదిగా నుండాలి. అదే సమయములో మన మనోనేత్రాలు సర్వశక్తిమంతుడగు దేవుని యొక్క మహాదినమునందు జరుగు యుద్ధము ప్రస్తుతము జరుగుచుండుటను స్పష్టముగా కనుగొనవలెను, మన విశ్వాసము దేవుని మాటలద్వారా మన మనోనేత్రములకు దారిచూపుటతో మనము రాబోవు దివ్యమైన మెస్సీయా గారి రాజ్యమును చూడగలము. యింకను కోత పని ఎంత కాలము కొనసాగునో తెలియక దైవీక నియామకం ద్వారా సమస్త విషయాలను తన ఆధీనములో ఉంచుకొనియున్న మన గొప్ప నాయకుడు ఎంతో జ్ఞానము గలవాడు, ఏమాత్రమును పొరపాటు చేయడు మరియు మనము ఆయనను ప్రేమించినట్లైతే, ఆయన సంకల్పము చొప్పున పిలువబడి, మన పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసుకొనుటకు ప్రయత్నిస్తున్నట్లైతే, మన అనుభవము లన్నియును మనకు మేలు కలుగుటకై సమకూడి జరుగుచున్నవని ఆయన వాగ్దానము చేసియున్నాడని మనము పూర్తిగా సంతృప్తి చెందవచ్చు. **R5951:4 (Hymn 289)**

## <u>ఆగష్టు - 11</u>

**"శృంగధ్వనుల నెరుగు ప్రజలు ధన్యులు. యెహోవా, నీ ముఖకాంతిని చూచి వారు నడుచుకొనుచున్నారు." (కీర్తనలు 89:15)**

సూచనలో మన ప్రభువు విశేషముగా మనకొక వాస్తవమును తెలియజేయుచున్నాడు, ఏమనగా సువార్త యుగము యొక్క అంత్య దినములలోని ఆయన కృపా సందేశము సాధారణముగా అంగీకరించిన సందేశాలకంటే చాలా వ్యత్యాసముగా ఉండును, ఇది సువార్తయని తప్పుగా పేరు పెట్టబడెను, ఇది మోషే యొక్క పాత పాటగా నుండినప్పటికీ సరియైనవిధముగా ఒక క్రొత్తపాటగా పిలువబడాలి, ఇది మోషే రచనలు మరియు ధర్మశాస్త్రం యొక్క అన్నీ ఆచారములచేత సూచించబడిన ఆశీర్వాదకరమైన సందేశము, ఇది "లోకపాపమును తీసివేయుట"లో **(యోహాను 1:29)** దేవుని గొర్రెపిల్లయగు

యేసుప్రభుగారిచే నెరవేర్చబడు గొప్ప కార్యమును గూర్చి అపొస్తలులందరు ఇచ్చిన సాక్ష్యమునైయున్నది. ప్రస్తుత సత్యజ్ఞానముతో దేవుడు ఎవరిని ఆశీర్వదించెనో వారిద్వారా మాత్రమే ఇదే పాట ఇప్పుడు పాడబడుచున్నది. ఆశీర్వదించబడిన ప్రజలు మాత్రమే తెలుసుకొనగల లేదా పాడగలిగిన "శృంగార (సంతోషకరమైన) ధ్వనులు" ఇదియే. శృంగార ధ్వనులను తెలుసుకొను ప్రజలుగా నుండాలంటే దేవుని యొక్క ముఖకాంతిలో నడవలసిన అవసరమున్నదని మన వాక్యము సూచించుచున్నది. లేదా వాక్యమును ముందు వెనుకకు త్రిప్పినట్లైతే, దేవుని ముఖవెలుగులో నడుచువారందరు ఆయనచే ఆశీర్వదించబడిన ప్రజలుగా నుండి, శృంగార ధ్వనుల నెరుగుదురు. **R2569:6 (Hymn 315)**

## <u>ఆగష్టు - 12</u>

**"కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము." (రోమా 5:1)**

నిబంధన చేసుకొననివారు, అంగీకరించబడనివారు మరియు ఆవరణము ద్వారా మాత్రము సమీపించేవారికి ఈ వాక్యము వర్తించదు. అయినను వారు ఎంతగా ముందుకు సమీపించుదురో అంతగా సమాధానము కలిగియుందురు. పాపము విడిచి, దేవునికి సమీపముగా ఉండుటకు ప్రయత్నించడం ద్వారా దేవునివైపుకు తిరుగుటకు ఒక మార్గము ఉన్నదని కనుగొనుట ద్వారా వీరికి కొంత సమాధానముండును. కానీ ఈ వాక్యములో అపొస్తలుడి ద్వారా తెలుపబడిన సంఘము యొక్క సమాధానము దేవుని కుమారుల స్థితిలోనికి వచ్చినవారికి మాత్రమే వర్తించును. వేరెవ్వరితోను దేవుడు సమాధానము కలిగియుండడు. **R5960:1 (Hymn 182)**

## <u>ఆగష్టు - 13</u>

**"మా విశ్వాసము వృద్ధిపొందించుమని అపొస్తలులు ప్రభువుతో చెప్పెను." (లూకా 17:5)**

మనము ఈ సువార్త యుగము యొక్క కోతసమయములో నున్నామని, కోతపని జరుగుతున్నదనియు, మనము అందులో పాల్గొనుచున్నామని నమ్ముచున్నట్లైతే, గొప్ప ప్రధానుడై పంట కోయువాడు ఆయన సేవలో మనల్ని వినియోగించుటకు మరియు మనల్ని ఆశీర్వదించుటకు ఆయన పూర్తిగా సమర్థుడని కూడ నమ్ముదాం; మనలో ప్రతీ ఒక్కరు తాను అనేకులను రాజ్యములోనికి తీసుకొనివచ్చుటకు సమర్థుడైనను, సమర్థుడిగా లేకపోయినను, ఆలాగు చేయుటకొరకై అతని ప్రేమ, ఆసక్తి మరియు ప్రయత్నమును గూర్చియైనను రాజు సాక్ష్యము కలిగియుండాలని తీర్మానించుకొని, మనలో ఎవరును మేఘాలను మరియు నిరుత్సాహాములను చూడక, విశ్వాస కంటితో మన నాయకుడగు "యేసువైపు చూచుచూ" తన చేతికి వచ్చిన పనిని తన బలముకొలదీ చేయుదము. **R2513:4 (Hymn 232)**

## <u>ఆగష్టు - 14</u>

**"అంతట అపవాది ఆయనను విడిచిపోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి." (మత్తయి 4:11)**

మన ప్రభువు తన పరిచర్య చేయుటకు తండ్రి సూచించిన ఇరుకు మార్గమైన స్వీయ - త్యాగమను మార్గమును తప్ప ఇతరమైన ప్రతీ మార్గమును పూర్తిగా తిరస్కరించడమే నిజముగా ఒక గొప్ప విజయము. ఆయన యెహోవా యొక్క ఆత్మకు మరియు ప్రతీ మాటకు పూర్తిగా విధేయుడైయున్నాడు గనుక, సాతాను తాను పట్టుకొనుటకు లేదా తన కార్యము నెరవేర్చుకొనుటకు ఆయనలో ఎటువంటి పొరపాటును లేకుండుటను కనుగొని ఆయనను విడిచిపోయెను. అప్పుడు ఆ శోధన ముగిసినవెంటనే పరిశుద్ధ దేవదూతలు వచ్చి ప్రభువునకు సేవ చేసారు, నిస్సందేహముగా వారు ఆయనకు అలసటతీర్చి బలపరిచిరి, ఎందుకనగా ఆయన దైవీక శక్తిని తనకోసం వినియోగించుకొనుటకు తిరస్కరించెను. ఇలాంటివాటిని మన ప్రభువు యొక్క అనుచరుల అనుభవాలుగా మనము గుర్తించవచ్చు అనగా జయముతోపాటు ప్రభువు నుండి ఒక ఆశీర్వాదము, ఆత్మ యొక్క సహవాసము, హృదయ ఉత్తేజమును, దైవీక మేలుల యొక్క గ్రహింపును వచ్చునని గుర్తించవచ్చు. ఇవి మనలను తర్వాత వచ్చు

పరీక్షలకు బలపరచును. **R2568:4 (Hymn 65)**

## ఆగష్టు - 15

**“యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము...వచ్చేయున్నదిబీ తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడుబీ” (యోహాను 4:23)**

ఆత్మతోను సత్యముతోను ఆరాధించుట అనునది వినయముతోకూడిన ప్రార్థన, స్తుతి మరియు కృతజ్ఞతలు చెప్పుటకు మాత్రము వర్తించదు. ఇది వీటన్నింటికిపైగా ప్రేమను, హృదయమును పట్టుకొనును, కావున ఒక “ఆరాధించు పనిని” ప్రాముఖ్యపరచుట లేదు, కానీ, దీనికి బదులుగా ఒక ఆరాధనయగు జీవితమును అనగా పరిశుద్ధాత్మ ద్వారా జన్మింపబడుట చేత, దైవీక ప్రణాళికను గూర్చిన జ్ఞానము ద్వారా వ్యక్తిగతముగా దేవునితో ఒక్కటై, దేవుని యొక్క నియమముతో మరియు దేవుని ప్రణాళిక యొక్క లక్షణాలన్నింటితో ఏకీభవించుట. మన ప్రభువు యొక్క మాటలయందు తండ్రి చిత్తము చేయుటయే అతనికి ఆహారమును పానమునైయున్నదని చెప్పుచున్నాడు. ఇదియే ఆత్మతోను సత్యముతోను ఆరాధించుట. ఇది వ్యక్తిగత ప్రార్థనలో, కుటుంబ ప్రార్థనలో మరియు విశ్వాసగృహముతో కలిసి చేయు ప్రార్థనలోను తండ్రిని సమీపించుటకు భయభక్తులతో కూడిన క్రమమైన పద్ధతిలో వంగిన మోకాలి యందు వ్యక్తపరచబడును మరియు జీవితములోని అన్నీ క్రియలయందు, మాటలయందు కూడా వ్యక్తపరచబడును. ఆకర్షింపబడిన హృదయము శరీరములోని ప్రతి ప్రతిభను లేదా తలాంతును దేవుని యొక్క చిత్తమునకు, క్రీస్తు యొక్క చిత్తమునకు పూర్తిగా సమర్పించుటకు ప్రయత్నిస్తుంది. ఇదంతయు దేవుడు కోరుకునే ఆరాధన. నిశ్చయముగా ఈవిధముగా హృదయ పూర్వకముగా ప్రభువువైపు ఆకర్షించబడినవారు మరియు ఆత్మతోను సత్యముతోను ఆయనను సేవచేసేవారు మరియు వారి హృదయాలలో, మాటలలోను, ప్రవర్తనలోను ఆయన చిత్తాన్ని చేయటానికి ప్రయత్నిస్తున్నవారు మాత్రమే నిజముగా ప్రభువు కోరుకొను యథార్థముగా ఆరాధించువారిగా నుందురు, **“చిన్నమంద”గా, నమ్మకమైన “రాజరిక యాజక సమూహము”**గా నుందురు. **R2071:6 (Hymn 202)**

## ఆగష్టు - 16

**"యెరూషలేము యొక్క క్షేమము కొరకు ప్రార్థన చేయుడి." (కీర్తనలు 122:6)**

భూసంబంధమైన యెరూషలేమువలే ఉన్నత యెరూషలేమునకు మరియు ఆమె పిల్లలకు సమాధానము అవసరమైయున్నది అని సూచించు ఈ మాటలు వారి పట్ల నిజమైయున్నది. ఆయన కారణాన్ని బట్టి ప్రభువు యొక్క ఆశీర్వాదము కొరకు ప్రార్థించువారు దాని కొరకు సేవ చేయుటకు ప్రయత్నిస్తున్నారు, వీరు ఎంతగా దేవునిసేవ చేయుదురో అంతగా ఆశీర్వదించబడుదురు. సీయోను సంక్షేమము మరియు ప్రభువు యొక్క చిత్తమును గూర్చి ఉదాసీనముగా నుండువారు ప్రస్తుతము జారెడు స్థలములో నిలబడి పడిపోయే ప్రమాదములో నున్నారు. మన అవసరతలను గుర్తుంచుకొనేటప్పుడు అది మనలను వినయముగలవారిగా నుంచును, మన ప్రార్థనలకు జవాబిచ్చుటయందు అతని ఆశీర్వాదమును కుమ్మరించుటకు ప్రభువు సిద్ధముగా నుండుటను మరియు ఆయన తగినవాడు(సమర్థుడు) అని మనము గుర్తుంచుకొనినప్పుడు ఈ విషయం మనలను బలపరచును. ప్రభువునకు, ఆయన మాటలకు మనము విధేయులై యున్నందున నిరంతరంగా మనకు దాడిచేయు సాతాను, చాలా శత్రువులుండగా మన హృదయాలకు అంటుకొనియున్న ఈ ప్రార్థనలు మరియు దైవీక శక్తియే వారికి విరోధముగా మనకొక బురుజు(రక్షణ)గా నున్నది. **R2576:2 (Hymn 18)**

## ఆగష్టు - 17

**"చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము." (1 యోహాను 3:18)**

ఇది ఒక వ్యక్తిగత విషయము. మనలో ప్రతీ ఒక్కరును ఈ విషయమై పరీక్షింపబడుచున్నారు. ఇంతవరకు పరీక్షింపబడకపోయినట్లైతే, త్వరలో లేదా ఆలస్యముగానైనను నిస్సందేహముగా సహోదరుల ప్రయోజనాల కొరకు త్యాగము చేయు ఈవిధమైన మనస్సు మనలో ప్రతీఒక్కరు కూడా వారు చేసుకొనిన నిబంధనకు విధేయులై, నమ్మకమైనవారిగా నున్నారా లేదా దీనికి విరోధముగా అపనమ్మకస్థులైయున్నారా అని రుజువు చేయును. సహోదరుల

పట్ల ప్రేమ కలిగి, వారికొరకు మన మన జీవితాలను సయితము త్యాగము చేయు విషయమును ఒక వ్యక్తిగత ధ్యానముగా చేసుకుందాం మరియు మన హృదయాలకు, మనస్సులకు, ఆలోచనలకు, మాటలకు, క్రియలకు ఆచరణాత్మకంగా అన్వయించుకుందాం. ఒకరికొకరు ప్రార్థన చేయుచూ, ఒకరికొకరు బుద్ధి చెప్పుకుందాం, ఈవిధముగా మన గురువుగారి ఆత్మతో నింపబడియుండుటకు గట్టిగా ప్రయత్నించుదాం. **R5948:5 (Hymn 166)**

## ఆగష్టు - 18

**"ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి." (2 పేతురు 3:17)**

దైవీక ప్రణాళికను ఇతరులకు నేర్పించుటకు కోరుకొనువారు విచిత్రమైన శోధనలకు గురవుతారు. కావున ప్రభువునకు అతని ప్రజలకు సేవచేయు ఘనత కొరకై పెద్ద పరిమాణములో పరిశుద్ధాత్మ మరియు జ్ఞానమను కృపలు అవసరము. జ్ఞానము యొక్క ఉద్దేశమును అపొస్తలుడు ఎత్తిచూపుతున్నదేమనగా అది ఉత్తనే ఉప్పొంగును, వ్యర్థముగా గర్వించునట్లు చేసి, సాతాను యొక్క శోధనకు లోనగునట్లు చేసి శిష్యులను తమ వెంట ఈడ్చుకొనిపోవును. **(అపొస్త. కార్యములు 20:30)** కావున ఎవరైతే ఇతరులకు భోధకుడుగా నుందురో, ప్రభువుకొక నోరుగా నుందురో వారెవరైనను దీనమనస్సుతోపాటు పరిశుద్ధాత్మ యొక్క నానావిధము లగు కృపలను అభివృద్ధి చేసుకొనవలెను. ఈవిధమైన దీనమనస్సు, ప్రేమతో కూడిన జ్ఞానముకలిగి బోధించువాడు తనను తాను కట్టుకొనుచూ, తాను పరిచర్య చేయువారిని కూడా కట్టును. **"జ్ఞానము (ఒక్కటి మాత్రముండిన) ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును." (1 కొరింథీ. 8:1) R2219:5 (Hymn 200)**

## ఆగష్టు - 19

**"దేశములోనున్న సమస్తజనులారా, ధైర్యము తెచ్చుకొని పని జరిగించుడి;**

**నేను మీకు తోడుగా ఉన్నానుబీ ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు." (హగ్గయి 2:4)**

ప్రభువు నందు నమ్మకము కలిగినవారందరు ఆయన ఉద్దేశాలను విజయవంతముగా పూర్తి చేయుటకు అవసరమగు అన్నీ కార్యములను ఆయన జరిగించుచున్నాడను ఆయన వాగ్దానముపై ఆధారపడవచ్చు. **"ప్రభువు తనవారిని ఎరుగును" (2 తిమోతి 2:19)** కావున ఈ వాక్య భాషయందు దేవుడు మనకు తోడుగా నున్నందున అందరు ధైర్యముగా నుండి పని చేయుదము. మనము ఆయనతో సహ–పనివారము మాత్రమే. ఆయన తాను వాగ్దానము చేసిన గొప్ప పనిని నిశ్చయముగా పూర్తి చేయును. అనగా ఆత్మీయ ఆలయము నిర్మించబడును; అయితే మనము ఆయనతో సహపనివారముగా పూర్తి విశ్వాసమును, పూర్తి ఆసక్తిని కలిగి ఎంతగా బలపడియుందుమో అంతగా ఆత్మీయ ఆలయమునకు సంబంధించిన మన వ్యక్తిగత ఆశీర్వాదమును ఉండును. **R2521:4 (Hymn 210)**

## <u>ఆగష్టు - 20</u>

**"నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకు...ఆయన నన్ను పంపియున్నాడు." (యెషయా 61:1–3)**

అభిషేకించబడిన ప్రతీఒక్కరును లోక సంబంధమైన కఠిన హృదయులను మనస్సు మారునట్లు చేయుటకు ప్రయత్నించడములో వారి సమయాలను గడపవలదు. ఇది వారి పనిలో నొక భాగము కాదు. ఇక్కడ చెప్పు సందేశమేమనగా **"విరిగిన హృదయముగలవారిని దృఢపరచుటయే"**. భూమిపై మనము చేయాల్సిన ఈరకమైన పని ఎంత ఉన్నది! లోకముతో నిరాశ చెంది, మాంసముచేత శత్రువుచేత విసుగుచెంది బాధింపబడి, పశ్చాత్తాపపడి మృదువైన హృదయము కలిగి, ఆత్మ విషయములో దీనులైనవారు ప్రపంచములో ప్రతీ నాలుగవ వంతు ఉండి మన దగ్గరిలోనే కనబడుదురు. కావున పరిశుద్ధాత్మ అభిషేకమును పొందుకొనినవారు వారికి ఇవ్వబడిన పరిశుద్ధాత్మ శక్తి యొక్క సహాయము అవసరమగు ప్రజలకు దైవీక వాగ్దానములను ద్రాక్షారసమును నూనెను పోయుటకును ధైర్యపరచుటకును ఆదరించుటకును మరియు ఆశీర్వదించుటకు

పరిశుద్ధాత్మ ఇవ్వబడెనని తప్పక గ్రహించవలెను మరియు రాజ్యములో ప్రభువు అంగీకరించుటకు కోరుకొనుచున్న ఉమ్మడి-వారసత్వమును పొందుకొను కొద్దిమంది తరగతికి చెందినవారగుటకు సిద్ధపడుడి. **R2580:2 (Hymn 73)**

## <u>ఆగష్టు - 21</u>

**"ఊరకుండుడి నేనే దేవుడనని తెలిసికొనుడి, అన్యజనులలో నేను మహోన్నతుడనగుదును భూమిమీద నేను మహోన్నతుడనగుదును." (కీర్తన 46:10)**

ఈ "ఊరకుండుడి" అను ఆదేశము ఎలీయా విన్న చిన్న స్వరమునకు సమమైయున్నది. దృష్టాంతముగా చెప్పబడిన ఎలీయావలే మనము యిప్పుడు దేవుని మాటల నుండి వినుచున్నాము. అదేమనగా భూసంబంధమైన బలము లేదా భూసంబంధమైన శక్తిచేత ప్రభువు అతని పరిపాలనను స్థాపించడు గానీ రాబోవు కాలములో తన రాజు సీయోనులో పరిపాలించును, భూమిలో తీర్పు తీర్చును నీతిమంతుని బహుకరించును దుర్మార్గుడిని శిక్షించును, దీని ఫలితముగా చిన్నవారి నుండి పెద్దవారివరకు అందరును దేవుని గూర్చిన జ్ఞనము పొందుకొనెదరు. సముద్రము జలములతో నిండియున్నట్లుగా భూమి అంతయు దేవుని గూర్చిన జ్ఞానముతో నిండియుండును. **(హబక్కూకు 2:14)** ఇంకను ప్రభువు యొక్క నోరు వాగ్దానము చేసిన ప్రకారము ప్రభువు యొక్క ఆత్మ మాంసమగు సర్వజనుల మీద కుమ్మరించబడును. **(యోవేలు 2:28, అపొస్త. కార్యములు 2:17). R3414:6 (Hymn Appendix R)**

## <u>ఆగష్టు - 22</u>

**"క్రీస్తు...విషయములలో ఎదుగుదము.ఆయన శిరస్సయియున్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలో నున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది," (ఎఫెసీ 4:15,16)**

ఇక్కడ అపొస్తలుడి ఆలోచన ఏవిధముగా నున్నదని చూస్తే ప్రతీ ఒక్క నూతన సృష్టియు క్రీస్తు యొక్క పూర్తి సభ్యుడిగా ఎంచబడుచుండగా, ప్రేమ యొక్క ఆత్మతో అన్నీ భాగములు (అందరును) తన సొంత గుణలక్షణాలలో (క్రీస్తు వలె) పూర్తిగా మృదువుపరచబడియున్నట్లుగా నున్నది. వీటితోపాటు నూతన సృష్టియగు అందరును తమ్మునుతాము, ఒకరినొకరు క్రీస్తు శరీరములో సభ్యులుగా, సంఘముగా గుర్తించవలెను. ప్రభువు చిత్తమునకు లోబడియుండుటలో వారి యొక్క వివిధ ప్రయత్నాలు లేదా కృషి ద్వారా ఒకరికొకరు సహకరించవలెను. ఇటువంటి ప్రేమ, తైలాభిషేకము, మృదుత్వముతో కూడిన గుణాలు సంఘర్షణలను నిరోధించి క్రీస్తు శరీరమంతయు కృపలయందు దాని సొంత నిర్మాణమునకు సహకరించేలా చేయును మరియు దాని సొంత పరిపూర్తికి సహకరించును. **R2227:5 (Hymn 198)**

## <u>ఆగష్టు - 23</u>

**“మనము ఆత్మననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము.” (గలతీ. 5:25)**

అపొస్తలుడైన పౌలు క్రీస్తు యొక్క అనుచరులుగా మారినవారు మాంసము(శరీరము)ను దాని ఇచ్ఛలు, కోరికలతోపాటు సిలువవేసియున్నారని వివరిస్తున్నాడు. పడిపోయిన మాంసము(శరీరము) యొక్క కోరికలు, భావోద్వేగాలకు విరోధముగా మేము జీవిస్తామని వారు తామే స్వచ్ఛందముగా అంగీకరించియున్నారు. మనము ఆత్మననుసరించి జీవించినట్లైతే, అదే ఆత్మననుసరించి నడుచుకుందామని ఆయన ప్రోత్సహిస్తూ త్వరపెట్టుచున్నాడు. మనలను వేగవంతం చేసినది మరియు చివరికి మనల్ని పరిపూర్ణులుగా చేయునదియు దేవుని ఆత్మయే. అయితే దేవుని ఆత్మ ద్వారా మనము నడిపించబడి మరియు దాని మార్గములలో నడిచినప్పుడు మాత్రమే ఇది మనలను పరిపూర్ణులుగా చేయును. లేనియెడల దేవుని రాజ్యములో మనకు నిర్ణయింపబడిన ఒక స్థలమునకు తగినవారముకాక దేవుని ఏర్పాటులో వేరే ఏదైనా స్థానమును కలిగియుందము. గర్వము క్రైస్తవునిపై దాడిచేయు అత్యంత ప్రమాదకరమైన భావనలలో ఒకటి. ఇది మరింత ఇబ్బందులకు దారితీస్తుంది, సాధారణముగా

నుండుదానికంటే అధిక తగాదాలను అసూయలను రేకెత్తిస్తుంది. మనము మన గురువు యొక్క ఆత్మననుసరించి నడుచుకొనినయెడల వ్యంగ్యముగా నుండుటకు బదులుగా దీనమనస్సును విధేయతను పొందుకొని బోధించగలవారముగా నుందుము. కేవలము ఇటువంటివారు మాత్రమే చివరికి మన ప్రభువును రక్షకుడునగు యేసుక్రీస్తు రెండవ రాకడలో దేవుడు నమ్మకమైనవారికి ప్రసాదించే మహిమ, ఘనత మరియు అమరత్వమునకు సిద్ధముగా నుందురు. **R4688:4 (Hymn 91)**

## ఆగష్టు - 24

**"ఆయన కోపము నిమిషమాత్రముండును, ఆయన దయ ఆయుష్కాల మంతయు నిలుచును. సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును." (కీర్తన 30:5)**

తెల్లవారబోయే ఆ అద్భుతమైన రోజు యొక్క ఈ జ్ఞానము దృష్ట్యా ఆ దినమున రాజ్య వారసులమగుటకు ఆశిస్తున్న మనము యిప్పుడు మనలను ఎట్లు ఉపేక్షించాలి? మనము ఎట్లు జీవించాలి? ఆ! అపొస్తలుడైన పౌలు ఇలా అంటున్నాడు – **"మనము 'పగటి సంబంధులమైనయెడల' దానిని నిరూపించి చూపాలి".** మనము దేవుని యొక్క ప్రతినిధులము మరియు రాయబారులము. త్వరలో వచ్చి క్రమముగా భూమియంతటిని నింపబోవుచున్న దేవుని వెలుగు, జ్ఞానము మరియు మహిమను గూర్చి మనము ప్రజలకు చెప్పాలి. మనము భవిష్యత్తులో నుండు మహిమకరమైన పరిస్థితులతో ప్రస్తుత పరిస్థితులను భేదములతో పోల్చుటకు వారికి సహాయము చేయాలి. తద్వారా వెలుగును ప్రేమించువారందరు దేవుని మాటలకు జాగత్త కలిగి ఆ రాజ్యవారసులలో సభ్యులుగా నుండుటకు సిద్ధపడవచ్చును. మనము ప్రాచీన దైవ విధానానికి చెందినవారము కాము, నూతన దైవ విధానానికి చెందినవారమని జ్ఞాపకముంచుకొనెదము. కావున మన పౌరసత్వమునకు అనుగుణముగా, వెలుగు రాజు పట్ల మన బాధ్యతలకు అనుగుణముగా జీవించాలి మరియు చీకటి రాజునకు, అతని కార్యములకు, అతని మార్గములకు విరోధముగా జీవించాలి. **R5339:5 (Hymn 289)**

## <u>ఆగష్టు - 25</u>

**“యెహోవాను స్తుతించుట మంచిది. మహోన్నతుడా, నీ నామమును కీర్తించుట మంచిది.” (కీర్తన 92:1, 2)**

ప్రపంచములో దేవుని యొక్క అద్భుతమైన ప్రణాళికను గూర్చి ఎన్నడును వినని ప్రజలు మిలియన్ల కొలదీ ఉన్నారుబీ కావున మన నోళ్లను దేవుని స్తుతించుటకు వినియోగించవలెను. మనము మంచము మీదనున్నను లేదా ఎక్కడనున్నను మన విశ్రాంతి క్షణాలన్నింటిలో నిరంతరం ప్రభువును స్మరించుకోవాలి. దేవుని యొక్క గొప్పదైన మరియు పరిశుద్ధ నియమాలే ఆయనను వ్యక్తీకరించుచున్నది. నియమాల యందును గుణముల యందును నీతి, ప్రేమ, దయ, జ్ఞానముతో నిండియుండు దేవుని గురించి మనము ఆలోచించాలి. ఈ ఆలోచన ఆయనవలే నుండుటకు మనల్ని ప్రేరేపించును. మనము ఎంత ఎక్కువగా ఒక గొప్ప స్వభావమును ప్రశంసించుదుమో అంత ఎక్కువగా దానిని అనుకరించుటకు కోరుకుంటాము. మనము ఎంత ఎక్కువగా ప్రకృతిలో దేవుని యొక్క శక్తివంతమైన కార్యములను మరియు మన పట్ల ఆయన చూపిన కరుణలను చూచెదమో అంత ఎక్కువగా మన హృదయలు, పెదవులు ఆయనను స్తుతించును. ఈ వాక్యమునకు సంబంధించిన ఒక ప్రవచనాత్మక ఆలోచన ఉన్నట్లైతే, అది చీకటి యుగములయందంతటను, ఈ యుగపు రాత్రికాలమందతటను దేవుని యొక్క విశ్వాసము కలిగిన ప్రజలందరును ఆయనను స్తుతించుచూ ఉందురనునదియే. అతని యొక్క నిజమైన ప్రజలందరు ఆయనను స్తుతించుచున్నారు, సంతోషకరమగు పెదవులతో స్తుతించుదురు. ఇలా చేయనివారు ఈ తరగతికి చెందినవారు కారు. కావున మనము మన దేవుని స్తుతించాలి. ఆయన యొక్క పరిశుద్ధ చిత్తమును, మార్గములను అత్యధికముగా మనము ధ్యానించాలి, మనలను నిశ్చయము చేసుకొనుటకు గట్టిగా ప్రయత్నించాలి. ఈవిధముగా మనము పరలోకమందున్న మన తండ్రివలె అత్యధికముగా మారుతాము. **R5785:5 (Hymn 235)**

## <u>ఆగష్టు - 26</u>

**“క్రీస్తు యేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా**

**అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనపరచు నిమిత్తము...." (ఎఫెసీ. 2:6)**

బలహీనమైన పరిశుద్ధుడు ఎవరైతే తన పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసుకొనుటకు తన సొంత సామర్థ్యమును నమ్ముకొనక, మంచి సైనికునివలె కష్టమును భరించుటకు రోజూవారి శక్తి కొరకు వినయముతో దేవుని వైపు చూచెదరో వారు కృపా, మహిమల ఈ సమృద్ధినంతటిని పొందగలరు. ఏ మనుష్యుడైనను తన సొంత బలముతో దీనిని చేయుటకు ప్రయత్నించినయెడల నిశ్చయముగా విఫలమగును. ఎందుకనగా ప్రతీ ఒక్కరిని శోధించుచున్న అగ్నివంటి పరీక్షలు శరీరానుసారమైన మనస్సును చాలా ఎక్కువగా కలిగియుండుటను రుజువు చేయును. అయితే నిబంధన చేసుకొనినవారిలో తన చిత్తమును చేయుటకు ఆయనే క్రియ చేయును. ఆయన యొక్క మంచి ఆనందకరమగు చిత్తమును చేయుట ద్వారా ఆయన కృపపై ఆధారపడువారు కీర్తనకారునితో కలిసి **"నాకు బలము ధరింపజేయువాడు ఆయనే..." - (కీర్తన 18:32), "నీ సహాయమువలన నేను సైన్యమును జయింతును. నా దేవుని సహాయమువలన ప్రాకారమును దాటుదును" - (కీర్తన 18:29)** అని మరియు పౌలుతో కలిసి **"నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను"- (ఫిలిప్పీ 4:13)** అని చెప్పగలరు. **R2154:3 (Hymn 261)**

## <u>ఆగష్టు - 27</u>

**"నీవు నీయింటివారియొద్దకు వెళ్లి, ప్రభువు నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమనెను." (మార్కు 5:19)**

ఓ! మనమందరము దేవునికి నమ్మకమైన నిర్వాహకులుగాను మరియు మన గొప్ప విమోచకుని యొక్క నమ్మకమైన ప్రతినిధులుగా నుండుటకు ఎంత శ్రద్ధ వహించినవారమై యుండాలి! మన పెదవులతో సాక్ష్యమివ్వడమే కాదు, జీవితము యొక్క అన్నీ విభాగాలలోను లేక అన్నీ స్థితులలోను అనగా ప్రస్తుతము మనము బుద్ధిస్థిరత్వము కలిగి వివేకముగా నున్నామని మరియు మనోస్థిరత్వముగల ఆత్మను కలిగియున్నామని, సరియైన, నిజమైన, గొప్పవగు మంచి విషయాలను

ప్రేమించుచున్నామని మరియు ప్రభువు మనస్సునకు, నీతి మార్గములకు విరోధమైన విషయాలను, పాపకరమగు విషయాలను ద్వేషించుచు, వీటికి విరోధముగా జీవించుచున్నామని ఎంతగా మనము సాక్ష్యమివ్వవలెను! **R3773:5 (Hymn 118)**

## ఆగష్టు - 28

**"మా దేవా యెహోవా, మాకు సహాయము చేయుము, నిన్నే నమ్ముకొని యున్నాము." (2 దినవృత్తాం. 14:11)**

లోకము దాని పోరాటమును పోరాడనివ్వండి: దేవుడు సమస్తమును పర్యవేక్షించును, చివరికి ఫలితాలు మహిమకరముగా నుంటాయి. నూతన దేశమునకు, నూతన సామ్రాజ్యమునకు చెందినవారనగా ఈ లోకపు సంబంధులు కానివారు శరీర సంబంధమగు ఆయుధాలను ఉపయోగించక ఆత్మఖడ్గమును ఉపయోగించుదము- విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుదము, మన ముందుంచబడిన శ్రేష్ఠమైన విషయములను పట్టుకుందాము మరియు మనము నిలబడటమే కాదు, అదే ఆత్మతో జన్మింపబడినవారును మరియు అదే పరలోక సంబంధమైన ప్రత్యేక సైనిక దళము, సేన యొక్క సభ్యులందరికి సహాయము చేయుచు, మన రక్షణకర్తయు, సంఘమగు శరీరమునకు శిరస్సగు యేసుక్రీస్తు నందు పరిపూర్ణుల మగుదము. ఆయన ప్రియ కుమారుని యొక్క దివ్యమైన రాజ్యములో దేవుని యొక్క సృష్టియావత్తు మీదను ఆయన కలిగియున్న ప్రేమతో కూడిన సంరక్షణ అందరికి క్రమముగా ప్రదర్శింపబడును, అది వారిని ఆశీర్వదించి, పరిపాలించి, బోధించి, మానవజాతిని సాధారణ స్థితిలో నుండి ఉన్నతస్థితికి పైకెత్తును. అప్పుడు ప్రసవ వేదన పడుచున్న సృష్టి దుర్నీతి యొక్క బంధకముల నుండి విమోచింపబడి దేవుని కుమారుల యొక్క దివ్యమైన స్వాతంత్ర్యమును పొందుకొనెదరు. అప్పుడు వారిలో అనేకులు ఆశీర్వాదమును పొందుకొనెదరు. అప్పుడు దేవుడు లోకమును ఎంతో ప్రేమించెనని అందుకే మనకొరకు తన ఏకైక కుమారుని మరణమునకు అప్పగించి తద్వారా ఆయన రాజ్యపు ఆశీర్వాదములను మార్గమును తెరచెనని అందరు చూచి తెలుసుకొనెదరు. **R3393:5 (Hymn 164)**

## ఆగష్టు - 29

**“మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్పూర్తిగా చేయుడి.” (కొలొస్స. 3:24)**

ప్రభువు తన ప్రజలు తమంతటతామే రోజు రోజుకు వారి శరీరాలను సజీవయాగముగా సమర్పించాలని ఉద్దేశించి వారిని నిర్బంధములు, బెదిరింపులు మరియు బలవంతముల నుండి విముక్తి చేసి స్వేచ్ఛను ఇచ్చియున్నాడు. ప్రస్తుతము (వెచ్చగా నుండక) చల్లగా ఎదుగువారెవరైనను అతడు తన బలిని నిలిపివేయవచ్చును, అయితే అతడే నష్టపోవును. దేవుడు పాపమును ఖండించుచుండగా, ఈ విషయములలో అతని ప్రజలకు స్వాతంత్ర్యము ఇవ్వబడలేదు, అయితే వారి సామర్థ్యము కొలదీ పాపమును ఎదుర్కొని నిలబడుటకు వారు బద్ధులైయున్నారని మనము మన మనస్సులయెదుట ఎంతో స్పష్టముగా నుంచుకొనవలెను, ఇది బలి విషయములో భిన్నముగా ఉందని కూడా మన మనస్సులయెదుట స్పష్టముగా ఉంచవలెను. మనము మన:పూర్వకముగా ఇష్టముగా సమర్పణలు చేయుటకే ప్రభువు పిలుచుచున్నాడు మరియు హృదయపూర్వకముగా మంచి సంకల్పముతో చేయబడని ఏ బలియు, ఉత్సాహపూరితమైన కోరికతో, వైరాగ్యముతో చేయబడని బలియు అలానే ఉంచబడును, అయితే గురువు యొక్క ఆత్మను అనుకరించువారికి వాగ్దానము చేయబడిన బహుమానములను మరియు అతని ఉత్సాహమును కోల్పోవుదురు. **R3009:2 (Hymn 299)**

## ఆగష్టు - 30

**“యెహోవాయందు నమ్మికయుంచి మేలు చేయుము, దేశమందు నివసించి సత్యము ననుసరించుము.” (కీర్తనలు 37:3)**

దేవుడు తన సొంత తగిన సమయమందు సాధారణముగా లోకమునకు వాగ్దానము చేయబడిన తన మంచితనమును గూర్చి మనము క్రమముగా మధురముగా ఆలోచిస్తున్నట్లుగా, మరియు పితరుల కాలములో ఆయన యందు నమ్మికయుంచిన వారి పట్ల ఆయన చూపిన గొప్పదైన దయ, సంరక్షణను గూర్చి మనము వెనుకకు తిరిగి చూసినప్పుడు ప్రాచీనకాలములోని వారికంటెను, రాబోవు

యుగములోని వారికంటెను అన్నివిధాలుగా చాలా ప్రయోజనము కల్గియు న్నటువంటి మరియు ఇందులోను ఆయన యొక్క దివ్యమైన ప్రణాళికను గూర్చిన జ్ఞానము నందు ప్రభువు యొక్క ప్రత్యేక దయ, ఆశీర్వాదమును కలిగి ఆయన కుటుంబములోనికి దత్త పుత్రులముగా స్వీకరించ బడినటువంటి ఈ సువార్త యుగములోని  మనలను గురించి మనము ఏమి చెప్పుదుము? ప్రాచీన కాలమందు తమవారిని జాగ్రత్తగా సంరక్షించిన దేవుడు, భవిష్యత్తులో ఆశీర్వాదములు అనుగ్రహించుట యందు సంతోషించు దేవుడు ప్రస్తుతము ఆశీర్వాదములు పొందుకొనుటకు మనకు గల కోరిక మరియు విశ్వాసము మేరకు తమ బిడ్డలుగా ఆశీర్వాదములను, ప్రత్యేకముగా ఆత్మీయ బిడ్డలుగా మనలో ప్రతీఒక్కరికి ఆత్మీయ ఆశీర్వాదములను కుమ్మరించుటకు ఆయన ఎంతగానో కోరుకొనుచూ సిద్ధముగా నున్నాడను విషయమును మనము విశ్వసించక లేదా అర్థము చేసుకొనకయున్నామా? ఇంకను మనము పాపులముగా ఉన్నప్పుడే దేవుడు మనలను ఎంతగానో ప్రేమించియుండగా, ఇప్పుడైతే మనము క్షమింపబడి, దత్తత ద్వారా ఆయన కుటుంబములోనికి దత్తపుత్రులముగా స్వీకరించబడి మరియు భవిష్యత్తులో మన యేసుప్రభువుతో సహవారసులముగా చేయబడబోవుచుండగా ప్రస్తుతము మనలను అత్యధికముగ ప్రేమించును గదా! ఆయన మన కిచ్చుటకు ఎంతగానో సమ్మతించిన మరియు మనకు హామీ ఇచ్చుచున్న ఆశీర్వాదములను, దయను ప్రతీరోజు, నిరంతరముగా ప్రభువు నుండి ఆశించకూడదా? ఎంతో నిశ్చయముగా ఆశించవచ్చు. ఏమి జరిగినను విశ్వాసము కలిగినవారు నిశ్చయముగా ఆయనను నమ్ముదురు! ప్రస్తుతము ప్రభువు అతని సేవకులు, పరిచారకుల మీద అతని ఆత్మను కుమ్మరించు చుండగా వారు ప్రభువుచేత నింపబడునట్లు తాము ఖాళీ పాత్రలుగా నున్నారా అని చూసుకొనవలెను, దేవుని ఆత్మతో అత్యధికముగా వారు నింపబడునట్లు వారు అత్యధికముగా ఖాళీ చేయబడి విస్తారమైన పాత్రగా నున్నారా అని చూసుకొనవలెను. **R3431:5 (Hymn 313)**

## <u>ఆగష్టు - 31</u>

**“దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొనియుండుడి.” (యూదా 1:21)**

దేవుని అంచనాలో నేను వట్టిగా(ఏమియులేక) నున్నానా లేక ఒక పాత్రగా నున్నానా అనునది నా జ్ఞానము లేక నా కీర్తి లేక నా వాక్చక్తిని బట్టి కొలువబడదు, గానీ ఆయనపట్లను, ఆయన సహోదరుల పట్లను, ఆయన లక్ష్యము పట్లను, సాధారణముగా ప్రపంచము పట్లను మరియు నా శత్రువుల యెడలను నేను కలిగియున్న ప్రేమను బట్టియే కొలువబడును. ప్రేమ గల పరిశుద్ధాత్మ ద్వారా జన్మింపబడకుండా ఒకరికి దేవుని లోతైన మర్మములను గూర్చిన జ్ఞానము గలదని మనము అర్థము చేసుకొనకపోయినను దేవుని యొక్క ఆత్మ ద్వారానే తప్ప వేరు ఏవిధముగాను ఏ మనుష్యుడును దేవుని లోతైన విషయాలను తెలుసుకొనలేడు. ఒకడు ఆత్మ ద్వారా తనకు తేబడిన జ్ఞానమును కోల్పోయే మునుపు ఆత్మను కోల్పోవును. స్వభావమును కొలుచుట యందు మొదటి స్థానం ప్రేమకు ఇవ్వాలి మరియు ప్రభువునకు సమీపముగా నుండుటకు మరియు ఆయనచేత అంగీకరించబడుటకు ముఖ్యముగా వచ్చు పరీక్ష ప్రేమయేనని మనము పరిగణలోకి తీసుకొనవలెను. **R4917:6 (Hymn 166)**

## సెప్టెంబరు -1

**"కాగా విశ్వాసము,నిరిక్షణ,ప్రేమ ఈ మూడునునిలుచును, వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే." (1 కొరింథీ. 13:13)**

ప్రేమను వర్ణించుట అసాధ్యముగా నున్నట్లు తెలుస్తుంది, ఈ అద్భుతమైన గుణమును ప్రేమలేకుండా మనము ఏమి చేసినను, అది దేవుని దృష్టిలో అంగీకార యోగ్యముగా నుండదు. అపొస్తలుడు ప్రేమను నిర్వచించుటకు ప్రయత్నించుట లేదు కానీ,దాని యొక్క ఆవిర్బములో లేదా వ్యక్తీకరణలలో కొన్నింటితో ప్రేమలేని విషయాలను వివరిస్తున్నాడు. ప్రేమను కలిగియున్నవారు ఆ గుణలక్షణాలతో దానిని ప్రశ్నించగలరేగానీ వారు ఏ విధముగానూ ప్రేమను వివరించలేరు. జీవము మరియు వెలుగు వంటి వాటివలె ప్రేమను నిర్వచించుట కష్టము అనునది వాస్తమైయున్నది. దీనిని అవగాహన చేసుకొనుట మనము చేయు మంచి ప్రయత్నము ఏవనగా ప్రేమను చుపడం ద్వారా కలుగు దాని ప్రబావములే అగును. ఇది దేవుని యొక్క గుణమై యున్నది. ఇది హృదయాలలోనూ మాటలలోనూ చేతలలోనూ,తలంపులలోనూ దైవతుల్యము లేదా దివ్యమైనదై యుండి మానవుని గుణములన్నింటిని పర్యవేక్షిస్తూ, వాటిని నియంత్రించుటకు ప్రయత్నించును. ప్రేమ లేకుండు చోట ఫలితాలు కొద్దిగా లేదా ఎక్కువగా చెడుగా నుండును. ప్రేమ ఎక్కడ నుండునో అక్కడ ప్రేమ ఎంతగా నుండునో అంతగా ఫలితాలు మంచిగా వుంటాయి. **R4917:2 (Hymn 165)**

## సెప్టెంబరు - 2

**"ప్రేమ...దయ చూపించును." (1 కొరింథీ 13:4)**

జీవితములోని ప్రతీకార్యము నందును దయగలిగియుండవలెనని ఎరిగియుండి, ఈ విధముగా అధికముగా చేయవలసియున్నదని ఎరిగియు నేను నా పద్ధతులయందు దయగలిగియున్నానా?, నా రీతిని మరియు నా దోరణిని కాచుకొనుటకు కోరుకొనుచున్నానా? నా ఆలోచనలు, మాటలు మరియు నా క్రియలయం0దు వ్యాపించునంతగా నేను ప్రేమగలిగియున్నానా? నేను ఇతరుల గురించి ఆలోచిస్తున్నానా? మరియు వారి గురించి విచారిస్తున్నానా? నేను

మాటల యందును, చూపు యందును, క్రియల యందును వారి పట్ల దయగలిగి యున్నానా? మరియు వారి పట్ల దయను ప్రదర్శిస్తున్నానా? వీటన్నింటికి మించి ఒక క్రైస్తవుడు తన యింటి యందును, తాను పనిచేయు స్థలముయందును, సంఘమునందును మరియు ప్రతిచోటా దయ గలిగి, మర్యాద గలిగి, శాంతముగా నుండాలి. ఏమేరకు పరిపూర్ణప్రేమను పొందుకొని యున్నామో, ఆమేరకు హృదయం యొక్క నిరంతర ప్రయత్నము ప్రేరేపించు ఆలోచనవలె ప్రతీ మాట, ప్రతీ క్రియను ప్రేరేపించుచు వాటి యందు సంపూర్ణ సహనము మరియు దయను కలిగియుండునట్లు చేయును. **R4918:1 (Hymn 44)**

## <u>సెప్టెంబరు - 3</u>

### "ప్రేమ మత్సరపడదు" (1 కొరింథీ 13:4)

నేను మత్సరములేని ఔదార్యముగల ప్రేమను కలిగియున్నానా? దీని ద్వారా నా సొంత కార్యములు శ్రేయస్సుగా నుండని సమయములో కూడా ఇతరుల శ్రేయస్సును చూచి, వారితో సంతోషించగలుగుతున్నానా? అటువంటి సందర్భములో మనము సంతోషించాలి. ఇదియే నిజమైన ఔదార్యము. ఇది చెడుగా అన్వయించుకొనిన స్వభావము నుండి కలుగు అసూయ, ఓర్వలేనితనమునకు వ్యతిరేకమైనది. స్వార్థము మత్సరమునకు వేరైయున్నది. ప్రేమయను వేరు నందు మత్సరము పెరుగదు. ప్రతీ మంచి మాట మరియు మంచి కార్యము యొక్క విజయము నందు సంతోషించువారితో ప్రేమ సంతోషించును మరియు క్రైస్తవ కృప యందలి అభివృద్ధి యందును, దేవుని ఆత్మ చేత నియంత్రించబడువారందరును చేయు దైవీక సేవ యందును ప్రేమ సంతోషించును. **R4918:2 (Hymn 112)**

## <u>సెప్టెంబరు - 4</u>

### "ప్రేమ డంబముగా ప్రవర్తింపదుబీ అది ఉప్పొంగదు;" (1 కొరింథీ. 13:4)

నేను డంబముగా ప్రవర్తింపని మరియు ఉప్పొంగని వినయపూర్వకమైన ప్రేమను కలిగియున్నానా? హెచ్చించుకొనని బడాయిచేయని మరియు వినయమును కోరుకొను ప్రేమను నేను కలిగియున్నానా? సత్కార్యములు

చేయునట్లు ప్రేరేపించు ప్రేమను కలిగియున్నానా? మరియు మనుష్యులు చూచునట్లు కాకుండా, ఎవ్వరూ చూడకపోయినను లేదా తెలుసుకొనకపోయినను దేవుడు మాత్రము చూస్తున్నాడని గ్రహించి సత్కార్యములను చేయునటువంటి ప్రేమను నేను కలిగియున్నానా? తన జ్ఞానము లేదా తన కృపలను గూర్చి గొప్పలు చెప్పుకొనక ప్రతీ మంచి యీవియు, పరిపూర్ణమైన బహుమానమును తండ్రి యొద్ద నుండే వచ్చునని వినయముతో గుర్తించి అంగీకరించు ప్రేమను కలిగియున్నానా? పొందుకొనిన ప్రతీ కృపకొరకై వాటిని మరలా దేవుని ప్రేమ మరియు సేవ యందు ఆయన కొరకు వినియోగిస్తున్నానా? **R4918:2 (Hymn 224)**

## <u>సెప్టెంబరు - 5</u>

**"(ప్రేమ) అమర్యాదగా నడువదు." (1 కొరింథీ 13:5)**

నేను అమర్యాదగా ప్రవర్తించని మర్యాద గలిగిన ప్రేమను కలిగియున్నానా? గర్వము అను వేరు నుండియే అమర్యాదతో కుడిన ప్రవర్తన, మోటుతనము అధికముగా పెరుగును, బుద్ధిపూర్వకముగా లేదా ఆర్థికముగా నైనను తమ్మును తామే గొప్పగా ఎంచుకొనువారియొద్ద సహజముగానే ఈ గుణాలక్షణాలు ఉండును. అల్పమైన లేదా చిన్న విషయములయందును ప్రేమ కలిగియుండుటను మర్యాదగా మరియు వినయముగా నిర్వచించవచ్చును. ఉపరితలమును సానబెట్టుట లేదా హృదయమందు ప్రేమ గలిగియుండుటయే మర్యాదపూర్వకమైన స్వభావం యొక్క రహస్యమైయున్నది. క్రైస్తవులముగా మనము హృదయమందు ప్రేమను కలిగియుండాలి. ఈ ప్రేమ విశ్వాసగృహ ములోని వారిపట్ల మాత్రమేగాక, మన ఇంటిలోను, లోకముతో మనము జరుపు వ్యవహారములలోను మనము దయగలిగి మర్యాదగలిగి నడుచుకొనునట్లుగా మనల్ని ప్రేరేపించును. **R4918:2 (Hymn 267)**

## <u>సెప్టెంబరు - 6</u>

**"(ప్రేమ) స్వప్రయోజనమును విచారించుకొనదు." (1 కొరింథీ. 13:5)**

స్వప్రయోజనమును విచారించని నిస్వార్థమైన ప్రేమను నేను కలిగియున్నానా? మరియు ప్రత్యేకముగా తన సొంత హక్కులు కొన్నింటిని ఇతరుల కొరకు త్యాగము చేయుటకు సిద్ధముగానున్న ప్రేమ నాకున్నదా? దీనికి విరోధముగా ప్రతీ సమయమందును నా సొంత హక్కులనే గొప్పగా ఎంచుకొనుచూ, అంతేగాక ఇతరుల హక్కులు, సౌకర్యము మరియు సౌఖ్యముతో సంబంధం లేకుండా నాకే ప్రధానమైన హక్కు కావలెను అనేటువంటి స్వార్థమైన ప్రేమను నేను కలిగియున్నానా? ఇటువంటి ప్రేమను కలిగియుండుటకు ఇతరుల న్యాయమైన హక్కులను దోచుకొనకుండునట్లు మనల్ని అవినీతి నుండి కాచుకొనవలెను. నిస్వార్థమైన ప్రేమ ఇతరుల పట్ల తప్పుగా నడుచుకొనుట కంటే ఆ తప్పును తానే సహించును మరియు అవినీతి కార్యములు చేయుట కంటే తనకు తానుగా అవినీతిని సహించును. **R4918:3 (Hymn 191)**

## <u>సెప్టెంబరు - 7</u>

### "(ప్రేమ) త్వరగా కోపపడదు." (1 కొరింథీ 13:5)

ఇతరులకు కోపము తెప్పించేటువంటి తేలికగా రెచ్చగొట్టే స్వభావమును కలిగియుండక, మంచి శాంత గుణముతో కూడిన ప్రేమను నేను కలిగియున్నానా? ఒక ప్రశ్న లేదా ఒక సమస్య వచ్చినప్పుడు దాని యొక్క రెండు వైపులను చూచునట్లు చేయు ఇటువంటి ప్రేమను నేను కలిగియున్నానా? మంచి తెలివన మనస్సును లేదా ఆత్మను దయచేయునటువంటి నెమ్మదితో కూడిన ప్రేమను నేను కలిగియున్నానా? ఆగ్రహము మరియు ఉగ్రమైన కోపము తగనివిధముగా లేదా అమర్యాదగా నుండుటయేకాక అంతకంటే చెడ్డదై ఎవరిపట్ల ఈ కార్యములు జరిగింపబడునో వారికి హాని చేయును, అంతేకాక తత్ఫలితముగా నా సొంత హృదయమునకు, శరీరమునకు కూడా హాని చేయునని గ్రహించునట్లు చేయు నెమ్మదితోకూడిన ప్రేమ నాకున్నదా? **R4918:3 (Hymn 18)**

## <u>సెప్టెంబరు - 8</u>

### "(ప్రేమ) అపకారమును మనస్సులో ఉంచుకొనదు." (1 కొరింథీ 13:5)

అపకారమును మనస్సులో ఉంచుకొనని నిష్కపటమైన ప్రేమను నేను కలిగియున్నానా? చెడుగా అనుమానించని లేదా ఇతరులలో లోపాలను చూడని, చెడు అభిప్రాయలను వారికి ఆరోపించని ప్రేమ గలిగిన ఆత్మను నేను కలిగియున్నానా? ఇతరుల ప్రవర్తనను ఎల్లప్పుడూ క్షమా గుణముతో అర్థము చేసుకొనుటకు ప్రయత్నించేటువంటి మరియు హృదయపు ఉద్దేశాలను తప్పుపట్టుట కంటే తీర్పు తీర్చుటయందు సాధ్యమైనంతమేరకు బలహీనతల వలన కలుగు తప్పులను ధారాళముగా మన్నించు ప్రేమా గుణమును నేను కలిగియున్నానా? పరిపూర్ణ ప్రేమ మంచి ఉద్దేశమును కలిగియుండును. ఈ ప్రేమ సాధ్యమైనంతమేరకు ఇతరుల మాటలను, వారి ప్రవర్తనను అదే మంచి ఉద్దేశముతో దృష్టించుటకు ప్రయత్నించును మరియు ఇష్టపడును. ఇది శత్రుత్వాలను, అనుమానాలను హృదయమున ఉంచుకొనదు, వాటిని కూడబెట్టదు, స్వల్ప విషయాల నుండి చెడు ఉద్దేశాల యొక్క సందర్భోచితమైన రుజువులతో గొలుసును తయారుచేయదు. **"ప్రేమ తగ్గిన చోట పొరపాట్లు లేదా తప్పులు పెద్దవిగా కనబడును"** అనునది చాలా తెలివైన సామెత. **R4918:5 (Hymn 109)**

## సెప్టెంబరు - 9

**"(ప్రేమ) దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును." (1 కొరింథీ 13:6)**

తప్పిదము వలన కలుగు లాభము ఎంతటిదైనను ప్రేమ దానిలో పాలుపంచుకొనదు, కీడు వలన కలుగు బహుమానమును కోరుకొనదు. కానీ ఇది సత్యమునందు ఆనందించును, ప్రత్యేకముగా దైవీక ప్రకటన యొక్క సత్యమునందు ఆనందించును. ఈ సత్యము ఎంత ప్రజాదరణలేనిదైనను, దీనిని గూర్చిన న్యాయవాదన వలన ఎంత బాధలు కలిగినను, ఈ లోకపు స్నేహమును మరియు ఈ యుగ సంబంధమగు దేవత ద్వారా గ్రుడ్డితనము చేయబడినవారి స్నేహమును ఎంతగా నష్టపోవలసి వచ్చినను ప్రేమ సత్యమందు సంతోషించును. ప్రేమ గలిగిన ఆత్మ సత్యముతో ఎటువంటి అనుబంధం కలిగియున్నదంటే దాని నిమిత్తము ఎటువంటి నష్టము, బాధలు, కష్టములు కలిగినను లేదా సత్యమునకు

దాని సేవకులకు వ్యతిరేకముగా ఏమి వచ్చినను ఆ కష్టాలలో పాలుపంచు కొనుటకు సంతోషించును. ప్రభువు అంచనాలో ఇవంతయు ఒకటే, ప్రభువు నిమిత్తమైనను లేదా ఆయన మాటల నిమిత్తమైనను మనము సిగ్గుపడినట్లైతే ఆయన కూడా తన పరిశుద్ధులతో మహిమతో వచ్చునప్పుడు మనలను గూర్చి సిగ్గుపడునని తెలియజేయుచున్నాడు. **R4918:6 (Hymn 261)**

## సెప్టెంబరు - 10

### "(ప్రేమ) అన్నిటికి తాళుకొనును." (1 కొరింథీ 13:7)

అన్నింటినీ భరించే ప్రేమ నాకున్నదా? అనగా చెడు యొక్క దాడులకు వ్యతిరేకమైన దృఢమైన ప్రేమ నాకున్నదా? చెడు, అపవిత్రత, పాపమును మరియు ప్రేమకు విరోధమగు ప్రతీకార్యమును వ్యతిరేకించు ప్రేమ నాకున్నదా? దేవుని నిమిత్తము నిందలు, చీవాట్లు, అవమానాలు, నష్టాలు, అపనిందలు మరియు చివరికి మరణమునైనను సహించు శక్తిగలిగిన ప్రేమ నాకున్నదా? **"లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" ( 1 యోహాను 5:4)** జీవమును మరియు దీనికి కేంద్రమైయున్న విశ్వాసము ప్రభువు పట్లను మరియు ఆయనవారి పట్లను కలిగిన ప్రేమయగు పరిశుద్ధాత్మయై యున్నది మరియు లోకము యెడలను కనికరముగల ప్రేమాత్మయై యున్నది. పరిపూర్ణ ప్రేమ ఎటువంటి పరిస్థితులైనను సహించుచు దేవుని కృపద్వారా మనకు జయమును తెచ్చును, **"మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము." (రోమా 8:37) R4919:1 (Hymn 209)**

## సెప్టెంబరు - 11

### "(ప్రేమ) అన్నిటిని నమ్మును." (1 కొరింథీ 13:7)

అన్నింటినీ విశ్వసించే ప్రేమ నాకున్నదా? నిస్సందేహమైన సాక్ష్యాలద్వారా బలాత్కారము చేసినప్పుడు తప్ప ఇతరులపై చెడు మోపుటకు సమ్మతించని ప్రేమ మరియు ప్రతీవారిని గురించి చెడు కంటే మంచినే నమ్ము ప్రేమ నాకున్నదా? చెడు వినడంలో ఆనందించక దానిని గట్టిగా వ్యతిరేకించు ప్రేమ నాకున్నదా? పరిపూర్ణ

ప్రేమ అనుమానించదు, దీనికి విరుద్ధముగా అన్నిటిని నమ్ముటకు సంసిద్ధముగా నుండును. ఒక అనుమానాస్పద బుద్ధితో చెడపబడి జీవితకాలమంతయు గడుపుట కంటే మరియు ఒక మనుష్యునినైనను అన్యాయముగా నిందించడం లేదా అనుమానించడం కంటే నమ్మి, అవసరమైతే నూరు సార్లైనా మోసపోవుట మంచిది అనే సూత్రము పై ప్రేమ ఆధారపడి క్రియ చేయును. ఆలోచనలకు అన్వయించదగిన కరుణగల స్వభావం యిదియే. దీనిని గూర్చియే మన గురువు "కనికరముగలవారు ధన్యులుబీ వారు కనికరము పొందుదురు **(మత్తయి 5:7)** అని చెప్పెను. **R4919:1 (Hymn 267)**

## <u>సెప్టెంబరు - 12</u>

**"(ప్రేమ) అన్నిటిని నిరీక్షించును." (1 కొరింథీ 13:7)**

ప్రేమ యొక్క ఈ నిరీక్షించు గుణము పరిశుద్ధుల నిరంతర కృషిలో ప్రముఖమైన లక్షణాలలో ఒకటి. ఈ గుణము మంచి సైనికులవలె వారు కష్టమును భరించునట్లు చేయును. ఈ నిరీక్షించు గుణం తేలికగా మనస్తాపం చెందకుండా లేదా ప్రభువు పనిలో తేలికగా ఆగిపోకుండా అడ్డుకుంటుంది. ఇతరులు సహింపలేక నిరుత్సాహపరచబడి పారిపోయినను ప్రేమాత్మ ఓర్పునిస్తుంది, తద్వారా మనము ఒక మంచి పోరాటము పోరాడగలము మరియు మన రక్షణకర్తయగు ప్రభువును సంతోషపరచగలము. ప్రేమ యొక్క నిరీక్షించు గుణము నిరాశ చెందదు. ఎందుకనగా అది లంగరు వేయబడి, దాని లంగరు తెరకు అవతల ప్రవేశించి యుగముల బండతో దృఢముగా బిగించబడియున్నది. **R4919:4 (Hymn 201)**

## <u>సెప్టెంబరు - 13</u>

**"ఇది మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞానవిషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును" (2 పేతురు 1:8,11)**

పరిశుద్ధాత్మ ద్వారా జన్మింపబడియున్న దేవుని ప్రజలందరు తండ్రి యొక్క ఆత్మ, ప్రేమాత్మ, నీతి మరియు విధేయత యొక్క ఆత్మతో ప్రేరేపించబడియున్నారు. కానీ ఈ ప్రేమాత్మ జీవితము యొక్క కార్యములన్నిటియందు ఎంతమేరకు వ్యాపించి పుష్కలంగా విస్తరించియున్నది? ప్రభువు యొక్క ఈ ప్రేమాత్మ మనలో పుష్కలంగా విస్తరించినయెడల ఇది మన వ్యాపారము, ఆనందము, గృహములు, పనిచేయు స్థలములు, వంట గదులు, భోజనపు గదులు, మనము నిద్రించు గదులను మరియు మన ప్రతీ ఆలోచనలను ప్రభావితము చేయును. ఇది విపరీతమైన/అత్యధికమైన ప్రేమయైయున్నది, ఇది జీవితాలయందంతటను వ్యాపించుచున్న మన ప్రభువు యొక్క శక్తియైయున్నది మరియు మెస్సీయా గారి రాజ్యములో వధువు తరగతి సభ్యులుగా సమృద్ధిగా ప్రవేశము కలిగియుండ వలెనని కోరుదురో వారు వారి జీవిత వ్యవహారాలన్నిటియందు ఈ విపరీతమైన ప్రేమను కలిగియుండవలెను. ఇది అవసరమైయున్నది. **R4929:3 (Hymn 1)**

## <u>సెప్టెంబరు - 14</u>

**"మనకు సహాయము చేయుటకును మన యుద్ధములను జరిగించుటకును మన దేవుడైన యెహోవా మనకు తోడుగా ఉన్నాడు." (2 దినవృత్తాంతములు 32:8)**

ఈ దినమున ఆత్మీయ ఇశ్రాయేలగు ప్రభువు యొక్క ప్రజలందరికీ ఇక్కడ ఏమి ఒక పాఠము ఉన్నది! గర్వము గలిగిన, బలమైన మన శత్రువులు మనపై ఎక్కువగా విజయం సాధించినట్లు కనబడినప్పుడు, వారు ప్రభువును మరియు ఆయన వాగ్దానములను ఖండించినప్పుడు అదే సమయమున మనము గొప్ప విశ్వాసముతో ప్రభువు యొక్క వాగ్దానాలను గట్టిగా పట్టుకొనవలెను. నిజముగానే ఎవరైతే చాలా గట్టిగా పరిపూర్ణముగా పాతుకుపోయి స్థిరపరచబడియున్నారో, ఎవరి విశ్వాసములు ఖచ్చితముగా తెరలోపలికి లంగరు వేయబడినదో వారు చాలా ప్రయత్నపూర్వక అనుభవాలను ధృవీకరించినవారు, ఆధారపడుటకు భూసంబంధమైన ఎటువంటి సహాయము లేనప్పుడు వీరు సహాయము కోసము అత్యంతముగా ప్రభువును పిలవడానికి సందర్భం కలిగియున్నారని వీటిని మా యొక్క అనుభవాలుగా ముందు పెడుతున్నాము. భూసంబంధమైన సంబంధాలను

విచ్ఛినం చేయడమంటే ఆత్మీయ సంబంధాలను బలోపేతం చేయడమని మరియు లోకమును, సాతానును వ్యతిరేకించడమంటే ఆత్మీయ కృపను వృద్ధి చేయడమేనని ఎంతమంది కనుగొన్నారు, ఎందుకంటే **"మనకు వ్యతిరేకముగా నున్నవారందరి కంటే మన పక్షమున వున్నవాడు గొప్పవాడు". (1 యోహాను 4:4) R3582:6 (Hymn 301)**

## <u>సెప్టెంబరు - 15</u>

**"మీ మనో నేత్రములు వెలిగింపబడినందున ఆయన మిమ్మును పిలిచిన పిలువువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టిదో...మీరు తెలిసికొనవలెను" (ఎఫేసీ. 1:17, 18)**

ఎన్నుకోబడినవారిని దేవుడు దయచేసిన అద్భుతమైన ఇటువంటి ఆశీర్వాదమును క్షణికదృష్టి పొందుకొని విస్తరింపజేయుటకు హృదయమునకు, తలకు(మనస్సు) సమయము అవసరం. అయితే ఎవరైతే సంఘము పట్ల దేవుని యొక్క అనుగ్రహమును గూర్చిన గొప్పతనమును క్షణమాత్రమున పొందుకొనినవారు కూడా దేవుడు ఎంతో ఉదారమైన మనస్సుతో దైవీక ప్రణాళిక యందు 19 శతాబ్దాలుగా పరిశుద్ధులు పిలువబడి, శిక్షింపబడి(సరిచేయబడి) మరియు మెస్సీయాతో సహవారసులుగా వారు పిలువబడిన భవిష్యత్తులోని గొప్ప మహిమకరమైన పనికొరకు పరిశుద్ధులను పరిపూర్ణులనుగా చేయబడు చుండుటకు దేవుడు అనుమతించినందుకు ఆశ్చర్యపరచబడరు. దేవుడైన మన యెహోవా పిలిచుచున్న మరియు ఎన్నుకోబడిన రాజ్యతరగతికి చెందిన పరీక్షించెడు సభ్యులుగా అంగీకరించబడుచున్నవారు వారిని పరీక్షించుచున్న అగ్ని వంటి శోధనలను గూర్చి వింతగా ఆలోచింపరు. మన ప్రభువైన యేసు పరలోక న్యాయస్థానాలలో అతని యొక్క అనుభవములన్నింటితోను తాను పొందిన శ్రమలద్వారా విధేయతను తప్పక నేర్చుకొని మరణమువరకు విశ్వాసము కలిగియుండుట ద్వారా తండ్రిపట్ల అతను కలిగిన విధేయతను నిరూపించు కొనవలసి అవసరమైయుండగా పాపులగు మునుపటి చరిత్రను కలిగిన అతని అనుచరులు ప్రభువుపట్ల తమకు గల విధేయతను నిరూపించుటకు ఎంత అధికముగా శోధించబడి మరియు పరిపూర్ణముగా పరీక్షించబడాలి అని వారు

తెలుసుకొని దానికి తగినట్లుగా సిద్ధపడియుండాలి. **R3168:1 (Hymn 291)**

## సెప్టెంబరు - 16

**"చిన్నపిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి." (1 యోహాను 5:21)**

చెడు కపటమైనది, దైవీక మార్గమును విడిచిపెట్టు ప్రతీ విషయము మరియు దాని మార్గముల నుండి వేరగు ప్రతీ విషయమును నీతి నుండి కొంతమేరకు వేరగుటను సూచించును, దానిని మనము ఆరంభములో అంచనా వేయలేము. అనుసరించదగిన, కేవలము సురక్షితమైన మార్గము ఏమనగా ప్రభువునందు నమ్మికయుంచి, మనకొరకు సూచించబడినటువంటి ఆయన దయచేయునదేదైనను వాటియందు సంతోషపడుటకు మరియు ఆయన చిత్తమునకు విరోధముగా నున్నవేవైనను అవి ఎంత కోరదగినదైనను, మానవ ఆశను తృప్తిపరచు ఎంత సంతోషకరమైనదైనను వాటిని తిరస్కరించుటకు నేర్చుకొనెదము. ఆశించుట ప్రమాదకరమైన విషయం మరియు ప్రత్యేకముగా మన ప్రస్తుత అపరిపూర్ణ స్థితియందు మన న్యాయతీర్పులు పడిపోయిన స్థితియందుండగా మన జ్ఞానము అపరిపూర్ణమైనవైయుండగా సాతాను ఈ సందర్భాన్ని వినియోగించుకొని చీకటిని వెలుగుగా మరియు వెలుగును చీకటిగా కనబరచును అను పాఠమును నేర్చుకుందాము. యేసుక్రీస్తునందు నూతన సృష్టిగా మనము సురక్షితమగు నేలపై ఉండాలంటే మన ఆశలు మరియు ప్రతీ ఆలోచనయు క్రీస్తు నందు దేవుని చిత్తమునకు లోబడియుండవలెను. **R3386:4 (Hymn 272)**

## సెప్టెంబరు - 17

**"యెహోవా పర్వతమునకు ఎక్కదగినవాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగినవాడెవడు? వ్యర్థమైనదానియందు మనస్సు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులును శుద్ధమైన హృదయమును కలిగియుండువాడే." (కీర్తన 24:3, 4)**

ఎవరైతే వారి హృదయమును ప్రభువునకు పూర్తిగా సమర్పించియున్నారో, ప్రేమ నియమం ప్రకారం అట్టివారు హృదయమందు శుద్ధిగలవారు. అయితే వారు హృదయాల యందు, వారి ఉద్దేశాలయందు, వారి సంకల్పముల యందు శుద్ధి కలిగియున్నప్పటికిని ప్రేమ యొక్క రాజరీక నియమమును నెరవేర్చుటకు యుద్ధము చేయవలసియున్నది. వారసత్వముగా సంక్రమించిన పాపముద్వారా దిగజారిన వారి సభ్యుల యొక్క నియమము స్వార్థము యొక్క బలమైన నియమమైయున్నది మరియు వారు తమకు తాముగా నెరవేర్చుదమని ప్రతిజ్ఞ చేసుకొనిన క్రొత్త నియమమునకు అనగా ప్రేమా నియమమునకు వ్యతిరేకముగా నున్నది. అయినప్పటికీ ఆ క్రొత్త నియమము యొక్క అవసరతలకనుగుణంగా జీవించలేని వారి అసమర్థతకు చిత్తము లేకపోవడమో, పరిశుద్ధ ఉద్దేశం లేకపోవడమో, నమ్మకమైన హృదయం యొక్క ఉద్దేశం లేకపోవడమో కారణముగా నుండకూడదు. వారు వాగ్దాన ప్రకారము నడవలేక ఎటువంటి వైఫల్యము పొందినను, విజయము పొందుట యందు కొరత గలిగిన సమయములలోను ఇది వ్యక్తిగతముగా మాంసము యొక్క బలహీనతలను మరియు సాతాను ముట్టడించుటను వారి శుద్ధ హృదయము వ్యతిరేకించుటకు విఫలమగుటయే కారణమైయున్నది. ప్రభువు వారి బలహీనతలు మరియు దౌర్బల్యము ఎరిగియున్నాడు మరియు దెయ్యం యొక్క తంత్రములను లోకాత్మ యొక్క ప్రభావమును ప్రేమాత్మకు విరోధముగా నున్నదని ఆయన ఎరిగియున్నాడు అను ఆయన యొక్క వాగ్దానాలు వారికి అభయమిచ్చుచూ సహాయకరముగా ఉన్నాయి. వారు స్వేచ్ఛగా పరలోక కృపాసనము నొద్దకు వెళ్లవచ్చుననియు మరియు వారి హృదయములు గుర్తించిన స్థాయి మరియు వారు నడుచుటకు గట్టిగా ప్రయత్నిస్తున్న ఉన్నత ప్రమాణాలకనుగుణంగా జీవించడంలో వారి వైఫల్యాలకు సంబంధించి దయను అచ్చట పొందవచ్చుననియు ఆయన వారికి చెప్పుచున్నాడు. అవసరమైన ప్రతీసారీ కూడా సహాయముచేయు కృపను వారు పొందవచ్చునని ఆయన వారికి భరోసా ఇచ్చుచున్నాడు. **R5123:4 (Hymn 150)**

## సెప్టెంబరు - 18

**"ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసికొనియుండగా యేసు వచ్చి మధ్యను నిలిచి – మీకు సమాధానము కలుగునుగాక అని వారితో చెప్పెను." (యోహాను 20:19)**

అనేకులు వారివలే దివ్యమైన విశ్వాసమును కలిగినవారితో తరచుగా కూడుకొని వారి హృదయాల కోరికలను తృప్తిపరచుకొనుటకు మరియు వాగ్దానములగు దేవుని మాటల యొక్క మంచి విషయాలను మాట్లాడుకొనుటకు వీలులేని పరిస్థితిలో నున్నారు. ఇద్దరు లేదా ముగ్గురిని ఆయన సంధించునని ప్రభువు యొక్క మాటలు సెలవిస్తుండగా ఒంటరిగా నున్నవారికి ఇటువంటి వాగ్దానము చేయబడలేదు కనుక ఒంటరిగానున్నవారు నిరుత్సాహపడకూడదు. వారు సంతోషముగా వారి గురించి ప్రభువు ఏవిధమైన ఏర్పాటు చేసియున్నాడని చూడాలి. అందువలన కనీసం ఇద్దరిగానైనా కూడుకొని ఆయన మాటలను చర్చించవచ్చు. కలుసుకొనుటకును, కలిసి మాట్లాడుటకును అవకాశముండియు వాటిని వినియోగించుకొనుటకు విఫలమగువారు వారి గొప్ప రక్షణయందు ఆసక్తి లేకుండుటను ప్రదర్శిస్తునారు మరియు అటువంటివారు వారికి గల కొంచెము ఆసక్తిని కూడా నష్టపరచుకొని వారికి ఇవ్వబడిన దేవుని ఆజ్ఞలను పాటించుటలో విఫలమగుచూ దేవుడు తమ కొరకు సమకూర్చుకొను ఆభరణములుగా లేద స్వకీయ సంపాద్యముగా నుండుటకు కూడా విఫలముగుదురు. దీనికి విరుద్ధముగా పరలోక విషయములయందు కొంచెముగా ఆసక్తికలిగి దైవీకప్రణాళిక మరియు దాని వాగ్దానములను తక్కువ చర్చించుచూ లోక కార్యములు, వ్యాపారము మొదలగువాటి గురించి సంభాషించేటప్పుడు మాత్రమే సంతోషిస్తున్నట్లైతే యిది యొక బాధాకరమైన లేక ప్రతికూలమైన సూచన. అటువంటివారిని ప్రభువు సమీపించడు, వారికి తమ మాటలను బయలుపరచడు, సత్యమును గూర్చిన ఆకలిదప్పులు గలవారికి తమ మాటలను బయలుపరచుటకు నిశ్చయముగా సంతోషించును. **R2802:1 (Hymn 329)**

## సెప్టెంబరు - 19

**"సహోదరులారా, మాకొరకు ప్రార్థన చేయుడి." (1 థెస్స. 5:25)**

ప్రతిపక్షమందు మన హక్కుల గురించి గట్టిగా అరవడం, బలప్రయోగం చేయడం మనము చేయకూడదు. సిలువ యొక్క సైనికులుగా మారుటయందు ఆయన యొక్క హక్కులన్నింటిని అతని నుండి మరణం వరకు కూడా తీసివేయుటకు అనుమతించిన మన రక్షణకర్తయగు యేసుప్రభువుతో భాగస్వాములుగా ఉండటానికి మనము భూసంబంధమైన హక్కులన్నింటిని స్వచ్ఛందంగా లేదా తమకుతాముగా వదులుకున్నామని గుర్తుంచుకోవాలి. యేసు యొక్క అనుచరులుగా లోకానికి మరియు దేవదూతలకు ఒక వేడుకగా మారినందున ప్రభువుపట్లను ఆయన యొక్క సందేశంపట్లను వారు కలిగిన ఆసక్తి మరియు ప్రేమచేత అతిపరిశుద్ధ విశ్వాసమునందు ఒకరినొకరు కట్టుకొనుటకు మరియు బలపరచుటకు వారు అనుమతించబడియున్నారు. ఇలాంటి పరిస్థితులలో మనం ఒకరికొకరము ప్రార్థించే మన ప్రత్యేక హక్కును బాగా గుర్తుంచుకోవచ్చు. ఈ మార్గములో మనకు లేదా ఇతరులకు శ్రమలు లేదా పరీక్షలు కలుగకుండా అడ్డుకొనుమని ప్రభువుకు మనము ప్రార్థించకపోవచ్చు, ఎందుకంటే మనకు అవసరమైనదానిని దైవీకజ్ఞానం నిర్ణయించును, కానీ మనకొరకు లేదా ఒకరికొకరము ప్రార్థించడం మరియు అవసరమైన ప్రతీసారీ సహాయము చేయునట్లు దయచేయుదునని ఆయన వాగ్దానము చేసిన కృప కొరకు ప్రార్థించడం మన ప్రత్యేక హక్కునై యున్నది. **R5928:5 (Hymn 115)**

## <u>సెప్టెంబరు – 20</u>

**"పరలోకమునుండి దిగివచ్చి, లోకమునకు జీవము నిచ్చునది దేవుడనుగ్రహించు ఆహారమై యున్నది." (యోహాను 6:33)**

ఎక్కువమంది ప్రజలు భూసంబంధమైన విషయాలతో సంతృప్తి చెందుతారు, వారు పరలోక విషయాలపట్ల తక్కువ మొగ్గు చూపుదురు మరియు మనము పరలోక విషయాలతో ఎక్కువగా సంతృప్తి చెందుతాము, భూసంబంధమైన విషయాలపట్ల తక్కువ మొగ్గు చూపుదుము. పాత స్వభావమును ఎంతగా ఖర్చు చేయుదుమో లేదా తీసివేయుదుమో అంతగా క్రొత్త స్వభావము వృద్ధి చెందును మరియు క్రొత్త ఆశయాలు, నిరీక్షణలు, కోరికలు వృద్ధి చెందును. అదేవిధంగా పాత స్వభావము అభివృద్ధి చెందుతున్నప్పుడు క్రొత్త స్వభావము జీవిత

వ్యవహారాలన్నిటిలోనూ తీసివేయబడును లేదా ఖర్చు చేయబడును. కాబట్టి నశించిపోయే ఆహారం మరియు దైవీక ఆశీర్వాదములను నిత్యజీవమును తెచ్చు ఆహారం మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలుసుకుందాం. రెండోదాన్ని ఎన్నుకుందాం, ప్రభువును మరియు ఆయన మాటల ద్వారా అత్యధికముగా పోషించబడుదము మరియు ప్రభువుయందును, ఆయన బలము యొక్క శక్తియందును బలపడుదము మరియు లోకము, దాని ఆత్మ, ఆశలు, ఆశయాలను అత్యధికముగా విసర్జించుదము. మనము ఒక పరలోకపు దేశమును, పరలోకపు రాజ్యమును, పరలోకపు స్వభావమును మరియు పరలోకపు గుణలక్షణాలను కోరుదము, ఆ పరలోక స్వభావముకొరకు అమర్చబడి తయారుచేయబడుదము. పరలోకము నుండి ఈ రొట్టెను సరఫరా చేయగల మరియు జీవమునిచ్చు గొప్ప దేవుని మనము కనుగొన్నాము. ఈ రొట్టెను పంపిణీ చేసేవారు కావడం మన గొప్ప ప్రత్యేక హక్కునైయున్నది. **"మీరే వారికి భోజనము పెట్టుడి." (మత్తయి 14:16), "చెవిగలవాడు వినునుగాక." (ప్రకటన 2:7) R3334:4 (Hymn 96)**

## <u>సెప్టెంబరు - 21</u>

**"మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి." (ఎఫేసీ. 6:11)**

దేవుని పిల్లలు పాపములోను, పాపసేవలోను మోసపోకుండా చూసుకోవాలి; ఆమేరకు వారు తమ రంగులను విడిచిపెట్టి, ప్రభువు యొక్క ప్రత్యర్థులుగా తమ వైఖరిని తీసుకుంటారు. క్రైస్తవులు సాతానుకు మరియు అతని కుతంత్రాలకు వ్యతిరేకంగా నిర్ణయాత్మక వైఖరిని తీసుకున్నప్పుడు వారు అతని దాడుల నుండి విముక్తి పొందుతారు – సాతాను తనకు హాని కలుగుతుందనే భయంతో వారి నుండి పారిపోతున్నాడని కాదు, కానీ అతను వారిని విడిచి పెడుతాడు. ఒక సైన్యాధిపతి ఒక నగర ద్వారములు బలంగా సంరక్షించబడి యుండుట కనుగొని దానిపై దాడిచేయుట వలన ప్రయోజనం లేదని కనుగొని ఆ నగరం నుండి వెనుదిరుగునట్లుగా సాతాను వెనుదిరిగిపోవును. ఒకడు బాగా సంరక్షించబడి మరియు ఒక దృఢమైన సంకల్పముతో సాతానును వ్యతిరేకించుట సాతాను కనుగొనినట్లైతే, అతడు ఒకేసారి వెనుదిరిగిపోతాడు. కానీ పాపముతో

ఏదైనా సంధి వున్నట్లయితే, ఏదైనా ఒక విషయం పాపముగా అగుపడినప్పుడు దానని పరిగణలోనికి తీసుకునే ధోరణి వున్నట్లయితే, విరోధికి ఒకేసారి ప్రవేశం కల్పించబడును, విరోధి మరలా క్రొత్తగా దాడిచేయుచు, ఆ విషయాన్ని నొక్కి దానిని అత్యంత ఆకర్షణీయమైన వెలుగులో నుంచుతూ క్రమముగా తాను నియంత్రణను తీసుకొని బలహీనతను కనుగొన్న హృదయములోనికి ప్రవేశించును. అందువల్ల దేవునిబిడ్డ తాను చెడుకి ప్రలోభపెట్టబడుతున్నాడని గ్రహించినప్పుడు సానుకూలమైన్ మరియు సత్వర నిర్ణయం తీసుకోవడం చాలా ముఖ్యమైయున్నది. ఒక క్షణం ఆలస్యం లేదా సంకోచం చాలా ప్రమాదకరం. ఎవరైతే ప్రభువు కొరకు నిలబడుదురో, ఎవరైతే తమనుతాము పూర్తిగా మరియు దాచకుండా ఆయనకు సమర్పించుదురో, అటువంటివారిని ఆయన రక్షించడానికి అంగీకరించాడు. ఆయన కొంతకాలం వారిని శోధించుటకు అనుమతించవచ్చు, కానీ వారు నమ్మకంగా మరియు నిజాయితీగా వున్నంతకాలం ఆయన వారిని విడిపించును మరియు ఈ శోధనల ఫలితముగా వారు బలపరచబడుదురు. **R5896:6 (Hymn 44)**

## <u>సెప్టెంబరు - 22</u>

**"అప్పుడు మోషేయు ఇశ్రాయేలీయులును యెహోవాను గూర్చి ఈ కీర్తన పాడిరి....యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను. ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమ నుతించెదను." (నిర్గమకాండము 15:1, 2)**

ఇశ్రాయేలీయులు తమను ఈజిప్టు బానిసత్వం నుండి విడిపించినందుకు దేవుని మహిమపరచుట సరియైనదని మనమందరం అంగీకరించినట్లయితే, ఆత్మీయ ఇశ్రాయేలీయులుగా మనము మన పాపముల కొరకు మరణించిన దేవుని గొర్రెపిల్ల యొక్క రక్తము ద్వారా పాపపు బానిసత్వము నుండి, సాతాను యొక శక్తి నుండి మనకు దయచేసిన గొప్ప విడుదలను యింకను ఎక్కువగా గుర్తించడం ఎంత సరియైనదిగా వుండును. సుదీర్ఘకాలం బానిసత్వంలో వుండిన మరియు ఈ సువార్త యుగం యొక్క ప్రయోజనాలను పొందుకోని నిరక్షరాస్యులైన ప్రజలు దేవునికి వెంటనే కృతజ్ఞతలు తెలుపుటకు సిద్ధపడినయెడల, ఆయన యొక్క

మంచితనమును రుచి చూసిన మనము చీకటి నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలిచిన దేవునికి ఎంత ఎక్కువగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలెను! **(1 పేతురు 2:9)** కాబట్టి ప్రతిచోటా లేఖనాలు ప్రభువు యొక్క ప్రజలను సత్యమునకు పరిచారకులు, సేవకులుగా పేర్కొంటుండగా ప్రభువు మన పాదాలను భయంకరమైన గొయ్యి, మరణం మరియు పాపమనే బురద, బంకమట్టి నుండి పైకెత్తడమే కాకుండ మన నోట ఒక క్రొత్త పాటను అనగా దేవుని యొక్క శాశ్వతమైన దయగల ప్రేమ అను పాటను కూడా దయచేయుట ఎంత ఆశ్చర్యం! **(కీర్తన 40:2, 3) R3998:6 (Hymn 79)**

## <u>సెప్టెంబరు - 23</u>

**"నీవు నిబ్బరముగలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగానుండి..." (యెహోషువ 1:7)**

ప్రస్తుతకాలము కంటే మంచి గుణలక్షణాలతో కూడిన అధిక బలమును, అధిక ధైర్యమును అవసరమయ్యే సమయం మునుపెన్నడూ లేదు. మనము ప్రభువు నందు బలపడి మరియు ఆయన శక్తియందు బలపడాల్సిన అవసరమున్నది. మనకు కలుగు కొన్ని పరీక్షలు, శ్రమలు ఏ రూపంలో వస్తాయో మనకు తెలియదు. అయితే ఈ "చెడ్డ దినము" నందు యింకను ఈ రోజు యొక్క అంతమందు యింకను చివరి "శోధన గడియ"లలో జీవిస్తున్న మనము ఖచ్చితంగా దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకోవాలి. మనము మన నడుమునకు సత్యమను దట్టీ కట్టుకోవాలి; మన మనస్సులు, తలంపులు, ఆలోచనలు ఆపదలో పడకుండా రక్షించడానికి రక్షణ అను శిరస్త్రాణం (హెల్మెట్) మనకు అవసరంబీ మనకు నీతి అను మైమరువు లేదా కవచం అవసరంబీ విశాలమైన మరియు రెండు ప్రక్కలా పదును గలిగిన ఆత్మ ఖడ్గం మనకు అవసరం; **"సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సను జోడు"** (చెప్పులు) మనకు అవసరం. మన సొంత హృదయములో నున్న కనానీయులను అధిగమించడానికి మరియు చుట్టుప్రక్కలనున్న అన్ని అడ్డంకులను అధిగమించడానికి పైన పేర్కొన్న వన్నియు మనకు అవసరం. **R5707:5 (Hymn 300)**

## సెప్టెంబరు - 24

**"క్రొవ్వు మెదడు నాకు దొరికినట్లుగా నా ప్రాణము తృప్తిపొందుచున్నది. ఉత్సహించు పెదవులతో నా నోరు నిన్ను గూర్చి గానము చేయుచున్నది కాగా నా జీవితకాలమంతయు నేనీలాగున నిన్ను స్తుతించెదను నీ నామమునుబట్టి నా చేతులెత్తెదను." (కీర్తనలు 63:5, 6)**

ఎవరికైతే ధ్యానించుటకు సమయమున్నదో వారు రాత్రిజాములయందు దేవునిని ధ్యానించుచూ వారి ఆలోచనలు సర్వశక్తిమంతుడగు దేవునివైపు త్రిరుగునట్లును ఆయన యొక్క మంచితనమును గుర్తించునట్లును, దేవుని యొక్క అనేకమైన కృపలన్నింటికి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు కోరుకొనుదురో వారు గొప్ప ఆశీర్వాదము పొందుకొనెదరు. గుణముల యందును మరియు నియమముల యందును నీతి, ప్రేమ, దయ, జ్ఞానముతో వ్యక్తీకరించబడిన దేవుని గురించి ఆరీతిగానే మనము ఆలోచించాలి. ఈ ఆలోచన ఆయనవలె నుండుటకు మనలను ప్రేరేపించును. మనము ఎంతగా ఒక గొప్ప స్వభావమును ప్రశంసించుదుమో అంతగా దానిని అనుకరించుటకు కోరుకొనెదము. మనము ప్రకృతిలోని దేవుని యొక్క శక్తివంతమైన కార్యములను మరియు మనపట్ల ఆయన చూపిన దయా కనికరములను ఎంత ఎక్కువగా చూచెదమో, అంత ఎక్కువగా మన పెదవులు, హృదయములు ఆయనను స్తుతించును. **R5785:5 (Hymn Appendix A)**

## సెప్టెంబరు - 25

**"యెహోవా కొరకు నేను కనిపెట్టుకొనుచున్నాను నా ప్రాణము ఆయనకొరకు కనిపెట్టుచున్నది, ఆయన మాటమీద నేను ఆశపెట్టుకొనియున్నాను కావలివారు ఉదయముకొరకు కనిపెట్టుటకంటె ఎక్కువగా నా ప్రాణము ప్రభువుకొరకు కనిపెట్టుచున్నది కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుట కంటె ఎక్కువగా నా ప్రాణము కనిపెట్టుచున్నది." (కీర్తనలు 130:5, 6)**

ప్రతి దుఃఖము, అమితమైన బాధలోను, బాధపరచునటువంటి అసమ్మత్తులతో అధికముగా శ్రమపడునప్పుడు, మానసికముగా బాధ కలిగించు

కలత లేదా చీదరలయందు, హృదయము నుండి రక్తస్రావమగునట్లు చేయు గాయముల యందూ, ఆత్మను హతమార్చునట్లు చేయు బెదిరింపులయందును దేవుని బిడ్డలు 'ఆయన ఎరుగును, ప్రేమించును మరియు సంరక్షించునని జ్ఞాపకముంచుకొనవలెను, ఆయనను సేవించు దేవదూతలు ఎల్లప్పుడు మనకు సమీపముగానున్నారని గుర్తుంచుకొనవలెను మరియు ఏ శోధనయు అధిక తీవ్రమగునట్లు అనుమతింపబడదని గుర్తుంచుకొనవలెను. లోహాలను కరిగించు మూస, కొలిమి యొద్ద మన ప్రియమైన గురువు నిలిచి వేడిమి అధిక తీవ్రమగునట్లును, ఆ అధికమగు వేడిమి అమూల్యమైన బంగారము వంటి మన స్వభావములను నశింపజేయునట్లు, యింకను గాయపరచునట్లు ఎన్నడును అనుమతించడు. ఆయన కృప ద్వారా ఈ అనుభవములు మనకు మేలుకరముగా నుండనియెడల వాటిని తీసివేయును. అనవసరమగు బాధ, అనవసరమగు కష్టమును ఆయన అనుమతించడు, ఎందుకనగా ఆయన మనలను బాగుగా ప్రేమించుచున్నాడు. **R5802:6 (Hymn 12)**

## <u>సెప్టెంబరు - 26</u>

**"కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి." (మత్తయి 28:19)**

విత్తే పనిని జాగ్రత్తగా పర్యవేక్షించువాడు నిశ్చయముగా కోత పనిలో తక్కువ ఆసక్తి, తక్కువ జాగ్రత్త కలిగియుండడు. మనము ప్రభువైన యేసుక్రీస్తుని సేవంచుచున్నామని గుర్తుంచుకొని, కోతకు మనము బాధ్యులము కాము కానీ, మనము కనుగొనుచున్న "గోధుమ" పంటను సమకూర్చుటయందు మన యొక్క శక్తికి మాత్రమే మనము బాధ్యులమని గుర్తుంచుకొని ధైర్యముతో, శక్తితో సత్యమను కొడవలిని ముందుకి త్రోసి పంటను కోయుదము. గోధుమ పంట యందు కొన్ని ధాన్యములను కనుగొనుటకే గొప్ప శ్రమపడవలసి వస్తే, మనము కనుగొన్న వారిలోనే అధికముగా సంతోషించి, తక్కువైన మరియు విలువైన వాటినే అధికముగా ప్రేమించి, ప్రశంసించుటకు నేర్చుకొనవలెను. ప్రభువు సేవలో మన జ్ఞానమంతటిని ఉపయోగించినప్పుడు, ఆయన పనిలో ఒక భాగము మనకు ఇచ్చినయెడల, అది అధికమైన పనిగా నుండకపోయినను, లేదా మనము దాని నంతటిని చేయలేకపోయినను, ఎంతగా శ్రమపడుదుమో అంతగా ఆశీర్వాదము

పొందుకొనెదమని జ్ఞాపకము చేసుకొనెదము. ఏమియు ఆశించక స్వచ్ఛందంగా చేయు పనిలో నియమింపబడిన ప్రియులకు యిది ప్రోత్సాహకరమైన ఒక ఆలోచన అవుతుంది. వారు చాలా నిరుత్సాహాలను ఎదుర్కొంటూ, చిన్న ఫలితాలను కనుగొనుచున్నట్లైతే, మన ప్రభువును గురువునగు యేసుక్రీస్తు తనవారిని ఎరిగియుండి, తన నిమిత్తము చేయబడిన ప్రతీ నిజాయితీగల ప్రయత్నాలు లేదా కృషిని ఎరిగియుండి వాటిని ప్రశంసించును. ఈ మార్గమందు సహోదరుల కొరకు మన ప్రాణాలు సయితము త్యాగము చేయుటకు బలహీనులైనవారికిని మనకును బలమును, ధైర్యమును ఇచ్చును. **R2811:4 (Hymn 309)**

## <u>సెప్టెంబరు - 27</u>

**"నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును." (యోహాను 14:3)**

ప్రియమైన సహోదరులారా, మన గురువును, ప్రభువుగారి రెండవ రాకడను గూర్చి ఆయన చేసిన వాగ్దనమును ముఖ్యముగా (పరోసియా %--% కంటికి కనిపించని ప్రసన్నత) ఆయన వచ్చియున్న ఈ కాలంలో మన ఆత్మీయ కన్నుల ముందు నిలుపుదము గాక! దీని పూర్తి ప్రభావము మన ప్రతీ మాట, క్రియ మరియు ఆలోచనలన్నిటి మీదను ఉండును గాక! మనము త్వరలో మన పునరుత్థాన మార్పును పొందబోవుచున్నాము, మన ప్రియ విమోచకుని వలె మార్చబడి, ఆయన యున్నట్టుగానే ఆయనను చూడబోవుచున్నాము, గొప్ప (ఎపిఫనియా) పండుగలో ఆయన మహిమను పంచుకోబోతున్నాము లేదా రాజ్య మహిమయందు దేవుని యొక్క బిడ్డలుగా ప్రకాశించుదుమని నిరీక్షించుదుము. ఈ నిరీక్షణ మనలకు ఆసక్తి కలిగించును గాక! మన గురువును, విశ్వాస గృహమునందలివారికి సేవ చేయుటకుగాను ప్రతీ అవకాశమును, హక్కును, పనిని చేయుటకుగాను ఈ నిరీక్షణ మన హృదయములను ఉత్తేజపరచును గాక, మన పెదవులు సాక్ష్యమిచ్చునట్లు చేయును గాక, మనలను బలపరచును గాక! ఎన్నో శతాబ్ధాలుగా ప్రభువు యొక్క ప్రజలకు ఈ నిరీక్షణ ఒక లంగరు వలె నుండినట్లైతే, ప్రస్తుతము ఆయన యొక్క ప్రసన్నత కాలంలో నివసించుచున్న

మనకు ఎంత అధికముగా నుండును, ఆయన యొక్క (అపోకలప్సిస్) ప్రత్యక్షత కొరకు కాచుకొనియున్న (రాజ్యం యొక్క మహిమ యందు) మనకు ఈ నిరీక్షణ ఎంత అధికముగా బలపడుటకు తోడ్పడును? **R3193:3 (Hymn 30)**

## సెప్టెంబరు - 28

**"అంతఃపురములో నుండు రాజుకుమార్తె కేవలము మహిమ గలది. ఆమె వస్త్రము బంగారు బుట్టాపని చేసినది." (కీర్తన 45:13)**

ఎవరైతే పూర్ణ ఆత్మలతోను, పూర్ణ బలముతోను మరియు పూర్ణ మనస్సులతోను ప్రభువుని ఆరాధించుదురో అటువంటివారిని ఆయన వెదుకుతున్నాడు. హృదయపూర్వకముగా లేద పరిపూర్ణ ఆత్మతో ఆయనను సేవించు వీరే ప్రభువు ప్రత్యేకముగా వెదుకుచున్నటువంటి మెస్సీయా గారి సామ్రాజ్యపు రాణిగా, పెండ్లి కుమార్తెగా, గొర్రెపిల్ల యొక్క భార్యగా మరియు ఆయనతో సహవారసులుగా నుండు తరగతికి చెందినవారు. **"దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారుప్యముగలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" - (రోమా 8:29)** అని చెబుతూ అటువంటివారు మాత్రమే రాజరిక కుటుంబములో సభ్యులుగాను మరియు దైవీక స్వభావము నందు పాలిభాగస్థులుగాను ఉండాలని ఆయన ముందుగానే నిర్ణయించాడు. వీరికి ఆయన కృప మరియు మహిమను ఇచ్చును, వారు యధార్థముగా నడుచుదురు గనుక ఎటువంటి మంచి యీవులను వారికి దయచేయకుండా ఉంచుకొనడు. **R4256:1 (Hymn 78)**

## సెప్టెంబరు - 29

**"ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసినయెడల మీరు ధన్యులగుదురు." (యోహాను 13:17)**

మనము మాంసములో నుండగా ఆలోచన, మాటలు మరియు క్రియలయందు ఎన్నటికిని మనంతట మనమే పూర్తిగా చెందలేముబీ కాబట్టి ఇతరులకు కూడా మనం పూర్తిగా సంతృప్తికరంగా ఉండలేము; కానీ మన

హృదయములకు సంబంధించినంత వరకు దేవుని కృప ద్వారా వీటన్నింటిని మనము సాధించగలమని, సాధించాలని, తప్పక సాధించుదమని ప్రతీ ఒక్కరు తీర్మానించుకుందాం. దీనికంటే తక్కువైనదేదియు ప్రభువునకు అనగా మనం సద్గుణాలు కలిగిన కన్యక తరగతికి చెందిన సభ్యులుగా ఎవరితోనైతే నిశ్చితార్థం చేసుకొన్నామో ఆ మన ప్రభువునకు సంతృప్తికరముగా నుండదు. సహేతుకమైన, సాధ్యమగు స్థాయిని చేరుకొనుటకు మనము విఫలమైతే, వధువు సమూహముగా ఒక స్థలమునకు పిలువబడిన మన పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసుకొనుటకు విఫలమవుతాము. కానీ మనం ఈ పనులు చేసినట్లైతే, మన హృదయమందు ఈ స్థాయిని చేరుకొనినట్లైతే, మన సామర్థ్యం మేరకు జీవించడానికి అనుదినము ప్రయత్నిస్తున్నట్లైతే, మన పరలోక వరుడు తనచే ఎన్నుకోబడిన సభ్యులుగా మనల్ని తన సొంతం చేసుకొనుటకు ఆనందించును. ఆ, ఈ పాఠము మనం నేర్చుకోవడంపై ఎంత ఆధారపడి యున్నది! **R4460:6 (Hymn 109)**

## <u>సెప్టెంబరు - 30</u>

**"యెహోవా త్రోవలో వారిని నడిపించుటకై పగటివేళ మేఘ స్తంభములోను, వారికి వెలుగిచ్చుటకు రాత్రివేళ అగ్నిస్తంభములోను ఉండి వారికి ముందుగా నడచుచు వచ్చెను." (నిర్గమ 13:21)**

దేవుని యొక్క మార్గదర్శకత్వము ద్వారా మాంసిక ఇశ్రాయేలీయుల యందు అనుదినము చేయబడిన కార్యములన్నియు అదేవిధముగా క్రమబద్ధతతో ఆత్మీయ ఇశ్రాయేలు నందును జరుపబడును. విశ్వాసులుగా అగుపడు వారందరును, ఇశ్రాయేలీయులు అందరును నిజముగానే ప్రతీ ఉదయమును జీవితమను యాత్రకు, జీవిత పోరాటమునకు వెళ్లుచూ, మార్గమందు కలుగు పరీక్షలు మరియు శోధనల ద్వారాను వారి రక్షణకర్తయగు ప్రభువువైపు అనగా ఎవరి ద్వారా మాత్రము సాతానును మరియు అతని సైన్యమును ఓడించబడుదురో మరియు ఎవరి ద్వారా మాత్రమైతే మనము జయము పొందగలమో ఆ ప్రభువువైపు చూచుటకు తప్పక నేర్చుకొనవలెను. దిన అంతమందు దేవుని యొక్క మంచితనమును మరలా గుర్తుతెచ్చుకొనకుండా మరియు రాత్రి అంతయు ఆయన

యొక్క ఎడతెగని దయను సంరక్షణను కోరుకొనకుండా ఏ ఆత్మీయ ఇశ్రాయేలీయులు ఉండగలరు? **R4039:1 (Hymn 110)**

## అక్టోబరు - 1

**"మనుష్యుడు ఏమివిత్తునో ఆపంటనే కోయును." (గలతీ. 6:7)**

ప్రతీ క్రైస్తవుని జీవితములో తన ప్రతీ ఆలోచన, ప్రతీ మాట, ప్రతీ క్రియ అంతిమ ఫలితాలపై ప్రభావం చూపుతుంది. ఏదేమైనను, ప్రతీ ఆలోచన, మాట మరియు క్రియ ఒకటి మంచి లేదా చెడుకు దారితీయును(దాని యొక్క నిర్ణయించే భారమును కలిగియుండదు). మనము ఎంత ఎక్కువ విశ్వాసము కలిగి విధేయులై యుందుమో, ఎంత ఎక్కువ నమ్మకమైనవారిగా నుందుమో, అంత తక్కువగా మనం పొరపాటులు చేయుదుము. **"మహిమను బట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకును భేదముకలదు గదా, మృతుల పునరుత్థానమును ఆలాగే" - (1 కొరింథీ 15:41,42)** అని అపొస్తలుడు తెలియజేసినట్లుగా మనం ఎంత ఎక్కువగా మన వివేచకునివలె ఉందువో, అంతగా మన బహుమానమును ప్రకాశవంతముగా నుండును. అప్పుడు లోకసంబంధు లగువారు మెస్సీయా గారి రాజ్య ఏర్పాటు యందు వారి యొక్క ప్రతీ మంచి లేదా చెడు క్రియ జీవము లేదా మరణము కొరకైన వారి ప్రయత్నాలకు సంబంధించి వాటి మీద ప్రభావము చూపును అని గ్రహించుదురు. క్రీస్తుతో జీవించునట్లు ఆయనతో చనిపోవుటకు, క్రీస్తుతో ఏలునట్లు ఆయనతో శ్రమపడుటకు ఒక నిబంధనలోనికి ప్రవేశించిన ప్రతీ క్రైస్తవుడును, ఇటువంటివారందరును ప్రతీ మాట, ప్రతీ ఆలోచన, ప్రతీ క్రియ కూడా చివరకు దానికి తగిన గొప్ప ఫలితాలను ఇచ్చును అని తెలుసుకొనవలెను. అపొస్తలుడు చెప్పినట్లుగా అటువంటివారందరు దేవుని సంతోషింపజేయు విషయాలను తెలుసుకొనుటకును, వాటిని చేయుటకును ప్రయత్నిస్తూ, ఉన్నతమైన బహుమానమును పొందుకొనుటకు జీవితములో జాగ్రత్తగలిగి వివేకముగా నడుచుకొనవలెను. **R5226:5 (Hymn Appendix O)**

## అక్టోబరు - 2

**"ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకనినొకరు క్షమించుడి." (ఎఫె. 4:32)**

క్రీస్తు యొక్క పుణ్యము ద్వారా దేవుని కుమారులుగా అంగీకరించబడిన నూతన సృష్టియైన ప్రతీఒక్కరు వారి సొంత బలహీనతలకు వారే బాధ్యులగుదురు. అయితే వాటిని మన్నించుమని వారు చేయు అభ్యర్థన, చూపు అంగీకారము ద్వారా ప్రార్థన చేయునప్పుడు క్రీస్తు కారణముగా ఈ బలహీనతలను ఉచితముగా కొట్టివేయుటకు దైవీక శక్తి దయచేయబడెను. అయితే **"మీరు హృదయపూర్వకముగా ఒకరి అపరాధముల నొకరు క్షమించనియెడల పరలోకమందున్న మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు" - (మత్తయి 6:15)** అని చెప్పబడినట్లుగా దేవుని బిడ్డల యొక్క ఈ అపరాధములు క్షమించబడుట అను విషయము వారు సహోదరుల పట్ల ఎటువంటి మన్నించు ఆత్మను కలిగియున్నారో దానిపై ఆధారపడియున్నది. **"మీరు తీర్పు తీర్చు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచు కొలత చొప్పుననే మీకును కొలువబడును" - (మత్తయి 7:2).** దైవీక ఏర్పాట్లు ఎంత ఆశ్చర్యకరములు! రాజ్యము కొరకు మనం సిద్ధపడుట యందు దైవీక ఏర్పాట్లు ఎంత ఆశీర్వాదకరముగా, ఎంత ప్రయోజనకరముగా, మనకు ఎంత సహాయకరముగానున్నది! **R5135:4 (Hymn 198)**

## <u>అక్టోబరు - 3</u>

**"నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమ యందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నాప్రేమయందు నిలిచియుందురు." (యోహాను 15:10)**

ప్రియాతి ప్రియమైనవారలారా! ప్రస్తుతం ప్రభువు వాక్యాన్ని గౌరవించుట యందు ఎప్పటికన్నా ఎక్కువగా జాగ్రత్త కలిగియుందము. నిర్లక్ష్యపరచుట ద్వారా మన ప్రేమ క్షీణించుటకు రుజువు నివ్వకయుందము. తండ్రి చిత్తమునకు విధేయత చూపుట వలననే తాను తండ్రి ప్రేమలో మంచి ప్రియమైన కుమారునిగా నిలిచియుండి కొనసాగించగలిగెనని ప్రభువు ఎత్తి చూపుతున్నాడు. అదేవిధముగా మనం ఆయన ప్రేమలో నిలిచియుండి ఆయన యొక్క సింహాసనమును, మహిమను పంచుకోవాలంటే, మనము ఆయనకు తప్పక విధేయులమై యుండాలని ఆయన కోరుచున్నాడు. మన ప్రభువు యొక్క సూచనలు, ఆజ్ఞలు

మనలను భయపెట్టడానికి లేదా మన సంతోషాన్ని కోల్పోవడానికి ఉద్దేశించబడినవి కావు. దీనికి విరుద్ధముగా **"మీ యందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను." – (యోహాను 15:11)** అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు. ప్రభువుకు సమీపముగా జీవించుచున్నామని నిశ్చయాత్మకంగా రుజువు చేయువారు ప్రభువు యొక్క మాటలకు విధేయులై దీనితోపాటు ఆయన యందు, ఆయన ప్రేమయందు నిలిచియుండుటయే గొప్ప సంతోషమని, ఇది లోకము ఇచ్చు అల్పమైన సంతోషములన్నిటిని అధిగమించిన సంతోషమని బాగుగా తెలుసుకొందురు. ఇదియే సమస్త జ్ఞానమునకు మించిన సంతోషము మరియు సమాధానము. ఇది హృదయములో పాలించుచు దానితోపాటు **"యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను... ప్రయోజనకరమగును"(1 తిమోతి 4:8)** అను వాగ్దానమును, భరోసాను ఇస్తున్నది. **R5082:6 (Hymn 172)**

## <u>అక్టోబరు – 4</u>

**"పగలున్నంతవరకు...క్రియలు మనము చేయుచుండవలెనుబీ రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు." (యోహాను 9:4)**

నేను ఏమి చేస్తున్నాను? అని మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. అప్పుడు భారములను మరియు అడ్డుగానున్న అవరోధాలను ప్రక్కనపెట్టి, దేవుని కార్యములను గూర్చిన మీ ప్రయత్నాలను అధికము చేయుడి. ఇప్పుడు తెరచిన అనేక మార్గాలలో కొన్నింటియందు మీరు సత్య సేవకుడిగా లేకపోయినట్లైతే, మీరు దానికి అర్హులు కారు, దానిపై మీ పట్టును కోల్పోతారు అని రూఢిగా మీకు మీరే చెప్పుడి, ఎందుకంటే ఇదియే కోత సమయము మరియు ఇదియే పంటను జల్లించుచు, వేరుపరచు సమయము. అనేక విషయాలు సత్యము నుండి మిమ్మల్ని దూరము చేస్తాయిబీ తండ్రులు, తల్లులు, కుమారులు, కుమార్తెలు, సోదర సోదరీమణులు వ్యతిరేకించి సత్యము నుండియు, దాని సేవ నుండియు మిమ్మల్ని వేరుపరచుటకు ప్రయత్నిస్తారు. కోత అనగా సమాధానపరచుటకు సమయం కాదని ప్రభువు చెప్పిన మాటలను మీరు తప్పక గుర్తుంచుకోవాలి, కానీ దీనికి

విరుద్ధముగా కోతకాలము నిజమైన గోధుమలకు మరియు మిగిలినవాటికి(గురుగులకు) మధ్య విభజనను విరోధమును నిశ్చయముగా ఉత్పత్తిచేయును. ఈ విషయమును గూర్చిన ఆయన మాటలను చూడుడి మరియు వాటిని నిధివలె భద్రముగా ఉంచుకొనుడి. **(మత్తయి 10:30-39; లూకా 18:28-30) R969:5 (Hymn 309)**

## <u>అక్టోబరు - 5</u>

**"నన్ను బలపరచువాని (క్రీస్తు) యందే నేను సమస్తమును చేయగలను." (ఫిలిప్పీ 4:13)**

చాలా ఎక్కువ లేదా తక్కువ ఆత్మగౌరవంతో జన్మించినను, దేవుని యొక్క కుటుంబములోనికి వచ్చేవారు క్రీస్తు యొక్క పాఠశాలలోనికి వచ్చి బోధింపబడి, సరిదిద్దబడి మరియు దైవీక ప్రమాణాలకు అనుగుణంగా సరిచేయబడవలెను. సహజముగానే స్వీయ - అహంకారము గలవారు సమ్మతించినట్లైతే బోధనలద్వారా లేనియెడల అనుభవములద్వారా సాత్వికమును తప్పక నేర్చుకొనవలెను మరియు వారు అవమానకరమైన అనుభవాలయందును ఆనందించుటకు నేర్చుకొనవలెను. ఈ అనుభవములు దేవుని యొక్క శక్తి వారి వ్యవహారాలను పర్యవేక్షించుచు, దేవుని రాజ్యము కొరకు వారిని సిద్ధపరచు చున్నదనుటకు రుజువులుగా నున్నవి. సాత్వికము, వినయము కలిగియుండని వారెవరును కూడా ఆ రాజ్యమునకు అర్హులు కాలేరు. స్వీయ అహంకారులుగా నుండువారు దేవుని నమ్ముటకు తప్పక వినయమును నేర్చుకొనవలెను. ఆత్మ గౌరవమును కాకుండా దేవుని యందలి విశ్వాసమును మరియు స్వీయ నమ్మకమును కాకుండా ఆయన వాగ్దానము చేసిన **"సమయోచితమైన సహాయము కొరకు కృప"**పై **(హెబ్రీ 4:16)** నమ్మకమును అత్యధికముగా కోరదగినవి. ఇది కోరదగిన వినయమును, సాత్వికమును కలిగింపజేసి, యింకను "నన్ను బలపరచు క్రీస్తు యందే సమస్తమును చేయగలను" అను అపొస్తలుల మాటల ద్వారా సూచించబడిన ధైర్యము, బలమును ఇచ్చును. మరలా పౌలు **"మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది" - (2 కొరింథీ 3:5)** అని తెలియజేయునట్లు మనమును తెలియజేయగలము. **R5113:3 (Hymn 93)**

## అక్టోబరు - 6

**"సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగము గలవారై, ఘనత విషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి." (రోమా 12:10)**

సత్యము బలహీనుల యందు నిలిచియుండక బలమైన స్వభావము లేదా గుణములు గలవారి యందు నిలిచియుండును. మునుపటివారు ఇతరులనేకుల కంటే వారి మాంసమందు అధికమైన నిశ్చయము, ధైర్యము, స్పష్టత మరియు పోరాటము కలిగియుందురు, ఈ బలమైన స్వభావము గలవారు చాలా తేలికగా వంగునట్టివారై, గాఢమైన కోరిక కలిగి, మిక్కిలి పలుచనైనవారై (స్వభావము నందు బలవంతులై) జయించువారగు "చిన్నమంద" యొక్క సభ్యులుగా అంగీకరింపదగినవారై యుండవలెను. ఈ గుణము మనలను ప్రభువు అంగీకరింపదగినరీతిగా తయారుచేయును మరియు అధిగమించే స్థాయి యొక్క ఒక అర్హతగా నున్నది. వీరిలో నొకరు సంఘముగా కలిసి వచ్చునప్పుడు ఈ గుణమే కొన్ని విషయాలలో తీవ్రమైన ప్రతికూలతగా నున్నదని మనము చూస్తున్నాము. వజ్రమైనను మట్టిచేత కప్పబడియుండగా దేనిని కత్తిరించలేదు, కోయలేదుబీ అయితే ఒక వజ్రముతో ఒక డజను వజ్రములు కలిపి వాటి యందు మట్టిని తొలగించిన గట్టిగా పట్టుకొని, రుద్ది శుభ్రము చేసి లేదా మెరుగుపెట్టి కోసినట్లైతే దేనినైనను కోయగలము. ప్రభువు యొక్క ఆభరణములగు సంఘము విషయములో కూడా ఇదేవిధముగా జరుగును. వారు అధికముగా కలిసి వచ్చినప్పుడు, వారు అధికముగా మేల్కొల్పబడి, రాపిడి లేదా సంఘర్షణకు అధిక అవకాశములు కల్పించబడును. అందరును పరిపూర్ణముగా పొదగబడి నూనెవలె మృదువైన మరియు జిడ్డుగా నుండు పరిశుద్ధాత్మచేత కప్పబడవలసిన గొప్ప అవసరత ఉన్నది, తద్వారా సంఘర్షణను నివారించగలదు. **R4995:5 (Hymn 23)**

## అక్టోబరు - 7

**"మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును సంశయములును మాని,**

**సమస్త కార్యములను చేయుడి. అట్టి జనము మధ్యను మీరు...లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు." (ఫిలిప్పీ. 2:14, 15, 16)**

మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క అడుగుజాడలను అనుసరించుట యందు, సువార్త యందు మనముందుంచబడిన గొప్ప బహుమానము కొరకు పరుగెత్తుట యందు, మార్గమందు దాని జడత్వము(ఇరుకు) మరియు ఇబ్బందుల వలన తప్పులు కనుగొంటూ మనము సణుగకూడదు, దాని గూర్చి వివాదములు పడకూడదు మరియు దైవీక శక్తి మనకొరకు సూచించిన మార్గమును విడిచి వేరే ఏ ఇతర మార్గమును కోరుకొనకూడదు, క్రీస్తు యొక్క పాఠశాలయందు మన అభివృద్ధి కొరకు ఏయే అనుభవములు అవసరమైయున్నదో ప్రభువునకు సరిగ్గా తెలియునని గ్రహించవలెను. దేవుని చిత్తమునకు తగినట్లుగా నడుచుకొనువారిగా, లోబడి నడుచుకొనువారిగా సహనముతో ఇరుకు మార్గమున ముందుకుసాగవలెను. దేవుని ఆత్మ తగ్గనివారిగా ఎటువంటి ఇబ్బందులు, ఉపద్రవములు వున్నను సహనముతో సహించువారిగా ఉంటే జీవకిరీటమను బహుమానమును పొందగలము. **R4929:5 (Hymn 197)**

## అక్టోబరు - 8

**"ఆయన మీకొరకు ఎన్ని గొప్ప కార్యములను చేసెనో అది మీరు తలంచుకొని, మీరు యెహోవాయందు భయభక్తులు కలిగి, నిష్కపటులై పూర్ణ హృదయముతో ఆయనను సేవించుట ఆవశ్యకము." (1 సమూయేలు 12:24)**

మన ఆత్మీయ జీవితములో మనము ఆసక్తి కలిగి జీవించుటకు సహాయకరముగా నుండునట్లు మనకు దేవుడు దయచూపిన గొప్ప ఆశీర్వాదములను మనము ఎడతెగక గుర్తు చేసుకొనవలెను. ప్రభువు యొక్క మేలులను ప్రశంసించుటకు నేర్చుకొనినయెడల, ఆలాగు చేయుటకు మానసికముగా సంసిద్ధముగా నుండినట్లైతే, దాని ప్రభావము మనల్ని బలపరచవలెను మరియు ఆయనకు అత్యధికముగా నమ్మకముగా నుండునట్లు చేయవలెను. దేవునితో నిబంధన బంధములోనికి ప్రవేశించి, ఆయన ప్రజలుగా మారి ప్రస్తుత జీవితములో ఆయన యొక్క మేలులు మరియు ఆశీర్వాదములను పొందుకొని, యింకను రాబోవు జీవితములోను పొందబోవు ఆశీర్వాదములను

ఆయన వాగ్దానముల ద్వారా పొందుకొనిన తర్వాత మన పూర్ణహృదయముతో దేవుని యొక్క సేవ చేయుటకు, కోరుకొనుటకును మనస్సు లేనియెడల లేదా విఫలమైనయెడల అది దుర్మార్గమగును. అది అలాగే కొనసాగుతూ నిశ్చయముగా నాశనమును తీసుకొనివచ్చును, దేవునికి నమ్మకముగా నుండుటయే మన కోరికగా నుండవలెను. **R3224:4 (Hymn 243)**

## <u>అక్టోబరు - 9</u>

**"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము, ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు." (కీర్తనలు 103:2, 3)**

మన ఆత్మీయ జీవితములో మనము ఆసక్తి కలిగి జీవించుటకు సహాయకరముగా నుండునట్లు మనకు దేవుడు దయచూపిన గొప్ప ఆశీర్వాదములను మనము ఎడతెగక గుర్తు చేసుకొనవలెను. ప్రభువు యొక్క మేలులను ప్రశంసించుటకు నేర్చుకొనినయెడల, ఆలాగు చేయుటకు మానసికముగా సంసిద్ధముగా నుండినట్లైతే, దాని ప్రభావము మనల్ని బలపరచవలెను మరియు ఆయనకు అత్యధికముగా నమ్మకముగా నుండునట్లు చేయవలెను. దేవునితో నిబంధన బంధములోనికి ప్రవేశించి, ఆయన ప్రజలుగా మారి ప్రస్తుత జీవితములో ఆయన యొక్క మేలులు మరియు ఆశీర్వాదములను పొందుకొని, యింకను రాబోవు జీవితములోను పొందబోవు ఆశీర్వాదములను ఆయన వాగ్దానముల ద్వారా పొందుకొనిన తర్వాత మన పూర్ణహృదయముతో దేవుని యొక్క సేవ చేయుటకు, కోరుకొనుటకును మనస్సు లేనియెడల లేదా విఫలమైనయెడల అది దుర్మార్గమగును. అది అలాగే కొనసాగుతూ నిశ్చయముగా నాశనమును తీసుకొనివచ్చును, దేవునికి నమ్మకముగా నుండుటయే మన కోరికగా నుండవలెను. **R3224:4 (Hymn 243)**

## <u>అక్టోబరు - 10</u>

**"క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమాన మును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను." (ఫిలిప్పీ. 3:14)**

గురిని చేరుకొనుటకు దీర్ఘఆలస్యం అగుచున్నదని ఏ క్రైస్తవుడును సంతృప్తి చెందదు. వాక్యమను పాలను పొందుకొని, దాని బలముతో ఆత్మీయ చూపును, ఆత్మీయ శక్తిని పొందుకొని వెంటనే అనుసరించాలి, దైవీక సత్యమగు బలమైన ఆహారముతో క్రైస్తవుని స్వభావములోనికి పూర్తిగా మారవలెను. ఒకసారి క్రీస్తు గుణాలను పొందుకొనిన తర్వాత మనకు విరుద్ధముగా సాతాను, లోకము, మాంసము తీసుకొనివచ్చు ఇబ్బందులు మరియు శోధనలన్నింటిని ఏవిధముగానైనను జయించవలెను. ఒకసారి మనము గురిని చేరిన తర్వాత దేవుని సేవను అలక్ష్యము చేయునట్లును, మన బలి ఇచ్చుటకు శోధనలును, దయ లేకుండా, కరుణ లేకుండా, ప్రేమ లేకుండా సహోదరులతో వ్యవహరించు నట్లును మరియు మన పొరుగువారితో అన్యాయముగా నడుచునట్లును, మన శత్రువులతో ఔదార్యము లేకుండా మిక్కిలి నొప్పించువిధముగా నడుచునట్లు తీవ్రమైన శోధనలు వచ్చును. మన నిత్యజీవమును, ఆయన రాజ్యములో మన విమోచకునితో సహవాసమును మరియు సహ–వారసత్వమును మనము వాగ్దానముగా పొందియున్నందున పై శోధనలను ఎదుర్కొనవలెను. ఈ విషయాన్ని స్పష్టముగా ఆత్మీయ కళ్లతో చూచినవారు ఒక క్రైస్తవుడిగా తన ప్రేమను, ఆసక్తిని, ధైర్యమును, విధేయతను చక్కగా పరీక్షించేటువంటి ఒక గొప్ప నిర్ధారణయగు వాక్యముతో సమస్యను ఎదుర్కొనవలెనని తప్పక గ్రహించవలెను. సాతాను ముట్టడి చేయునప్పుడు తాము ధైర్యము చెడక, దిగులు చెందక జయించునట్లు సమయోచితమైన సమయము నందు సహాయము చేయు ప్రభువు యొక్క ఆదరించు కృప యొక్క వాగ్దానములను జ్ఞప్తికి తెచ్చుకొనవలసిన అవసరమున్నది. **R4470:5 (Hymn 4)**

## <u>అక్టోబరు - 11</u>

**"యెహోవా, నీవే నా ఆశ్రయము అని నీవు మహోన్నతుడైన దేవుని నీకు నివాస స్థలముగా చేసికొనియున్నావు. నీకు అపాయమేమియు రాదు." (కీర్తన 91:9, 10)**

ఈ దుర్దినములో నిజముగా నిబంధన చేసుకొనినవారు మాత్రము తొట్రిల్లి పాపములో పడక, భద్రపరచునట్లు దేవుడు అలా ఏర్పాటు చేసియున్నాడు. మన

మనోనేత్రాలను అభిషేకించిన మరియు దైవీక వాక్యము, దైవీక ప్రణాళికలోని అందమును, దానిలోని అంతర్గత శక్తిని చూచుటకు అనుమతించిన దైవీక కృపలను అత్యధికముగా ప్రశంసించుటకు ప్రతిదినము నేర్చుకొనుచున్నాము. ఇట్లుండగా దైవీక కృప ద్వారా మనము ప్రభువు నందు బలపరచబడి, వేల మంది వారి విశ్వాసము నుండి, స్థిరత్వము నుండి పడిపోయినను మనము దృఢముగా నిలబడగలుగుతున్నాము, గనుక భయము కలిగి సంతోషించుదము. నేను బలముగా, బాగుగా నిలబడియున్నానని తలంచువాడు **"గర్వింపక" (రోమా 11:20), "పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను"(1 కొరింథీ 10:12).** ప్రభువు పట్ల గల వినయము, ఆసక్తి ద్వారానే మనము చివరి వరకు విశ్వాసము కలిగియుండి ఈ మర్త్యమైన శరీరమును విడిచి మార్పు చెంది మహిమ రూపములోనికి మారగలము, మన బలహీనతల యందు మనల్ని బలపరచుటకు ఎటువంటి కృప మనకు దేవుడు చూపెను. **R4926:5 (Hymn 120)**

## <u>అక్టోబరు - 12</u>

### "బుద్ధిమంతులు గ్రహించెదరు." (దానియేలు 12:10)

ప్రియాతి ప్రియమైనవారలారా! మనము అద్భుతమైన విషయాలను ఆస్వాదించడానికి అనుమతించబడియున్నాము. మనకు మాత్రమేగాక ఒకప్పుడు మన తల్లిదండ్రులకును మర్మములైయున్న విషయముల యొక్క అర్థమును చూచుటకు దేవుని కృప ద్వారా మనం ప్రత్యేక హక్కును కలిగియున్నాము. బబులోనులో కొంతమంది అవిశ్వాసములోనికి వెళుతుండగా, కొంతమంది బబులోను నుండి బయటికి వచ్చి ఆత్మీయముగా బలపడుచూ నిరీక్షణ ద్వారా లేదా విశ్వాసముతో తెరలోపలికి ప్రవేశిస్తున్నారు. క్రీస్తు మనకు మాదిరియైన యెడల మనము ఆయనతో అక్కడకు ప్రవేశిస్తాము. ఆలాగు చేయుటకు అర్థమేమనగా సూచనగా చూపబడినట్లు మెస్సీయాతో పాలిభాగస్థులుగా మారుటయే. నిజమైన సంఘము క్రీస్తు రాజ్యములో ఆయనతోపాటు భాగస్వాములగుదురు. అప్పుడు **"భూమి యొక్క సకల వంశములకు"** వాగ్దానము చేయబడిన ఆశీర్వాదములు వస్తాయి. యుగముల దైవీక ప్రణాళిక యొక్క స్థిరత్వాన్ని మనము గ్రహించినప్పుడు మన హృదయాలు కృతజ్ఞతాస్తుతులతో నిండుకొని దేవుని స్తుతించును. క్రొత్త దైవ

విధి **"ఎన్నటికిని కలుగనంత ఆపద"** సమయంతో **(దానియేలు 12:1)** ప్రారంభవుతుందని మనము చూస్తున్నాము. ఈ ఆపద కాలము వేరేవిధముగా ప్రవచనము ద్వారా **"చాలా మంది నలుదిశల సంచరించినందున తెలివి అధికమగును" - (దానియేలు 12:4)** అప్పుడు ఒక ఆపద కాలము వచ్చును. అయితే **"బుద్ధిమంతులు గ్రహించెదరు."** ఎక్కడి నుండి బుద్ధిమంతులు వారి సూచనలను పొందుకొనెదరు? పై నుండి వచ్చు జ్ఞానము ద్వారా వారు గ్రహించెదరు, వినయముతో దైవీక మాటలను అంగీకరిస్తూ, ఆలాగు చేయుట వలన ఆశీర్వదంచబడెదరు. **R5092:6 (Hymn 333)**

## <u>అక్టోబరు - 13</u>

**"మీరు బ్రదుకునట్లు కీడు విడిచి మేలు వెదకుడి." (ఆమోసు 5:14)**

ప్రస్తుత సమయమందు దేవుని పరిశుద్ధుల యొక్క ఎన్నుకోబడిన లేదా ఏర్పరచబడిన సమూహములో నుండుటయే గొప్ప భాగ్యము. ఈ కూటమునకు ప్రవేశించుటకు విశ్వాసము మరియు విధేయత అవసరం. ఆ విశ్వాసం యేసుని పాపము మోయుచున్న దేవుని గొర్రెపిల్లగా తప్పక గుర్తించాలి మరియు ఆయనే ఉదాహరణగా, మాదిరిగా నున్నాడని గుర్తించాలి. ఆయన ఆత్మను, ఆయన యొక్క స్వభావమును కలిగినవారికి మరియు ప్రస్తుత జీవితములో ఆయన అడుగుజాడలయందు నడుచుకొనువారికే ఆ బహుమానము ఇవ్వబడును. అటువంటివారే చివరికి ఆయనతోపాటు మహిమ, ఘనత, అమరత్వమును, రాజ్యమును పొందుకొనెదరు. ప్రస్తుత కాలమందు వారు లోకమునకు ప్రతికూల పరిస్థితులతో నున్నట్లు కనబడుతూ మాంసము, లోకము, సాతానుకు విరుద్ధముగా ఒక యుద్ధము చేయవలసియున్నది. వారు వారి చిత్తాన్ని దేవుని చిత్తానికి పూర్తిగా సమర్పించుకొనుట వలన, తత్ఫలితముగా ప్రభువు యొక్క ఆత్మను పొందుకొనుట వలన నిజముగా వారు అనుభవిస్తున్న ఆనందము మరియు ఆశీర్వాదమును ఈ లోకము గ్రహించజాలదు. అయితే కేవలం వీరు మాత్రమే ఈ లోకము ఇవ్వలేని, తీసివేయలేని ఆశీర్వాదమును, ఆనందమును, సమాధానమును కలిగియుందురు. ఇతరులు వెదుకుచున్నదానిని మరియు కనుగొనలేక విఫలమగుచున్న సంతోషమును దేవుని యొక్క పరిశుద్ధులు అనుభవిస్తున్నారు. **R5243:5**

(Hymn 123)

## అక్టోబరు - 14

**“నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను.” (1 కొరింథీ 9:27)**

ఈ వాక్యము మనకు గొప్ప పాఠము. అపొస్తలునివలె మనమును యేసుక్రీస్తు నందు నూతన సృష్టిగా నున్నాము, మనకును “పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను” అని మనం గ్రహించవలెనన్న వాస్తవమును ఈ వాక్యము మన దృష్టికి తీసుకువస్తుంది. నూతనసృష్టిగా మనము పాత స్వభావము, దాని కోరికలు, దాని ఆప్యాయతలను ఎడతెగక పర్యవేక్షిస్తూ నూతనసృష్టికి అనుగుణముగా నిరంతరముగా లోపరచవలెను, ఉన్నతమైన నియమాల ద్వారా క్రమముగా దానిని పూర్తిగా లోపరచవలెను. మొదటి పునరుత్థానమందు నూతన సృష్టి, నూతన మనస్సు లేదా సంకల్పము మహిమకరమగు ఆత్మీయ శరీరమును ధరించుకొనవలెనని నిరీక్షించుచూ ప్రార్థిస్తుండవలెను. ఈవిధముగా శరీరమును నలగగొట్టి లోపరచుకొనవలెననగా మనము ఏమి తినుచున్నాము, ఏమి త్రాగుచున్నాము, ఏమి ధరించుకొనుచున్నాము అంటూ మన ప్రతీ ఆలోచన, మాట, క్రియను జ్ఞానముతో పర్యవేక్షిస్తూ, వాటియందు నియంత్రణను కూడ కలిగియుండవలెను. **R4289:1 (Hymn 150)**

## అక్టోబరు - 15

**“మీలో ఉన్న నిరీక్షణను గూర్చి హేతువు అడుగు ప్రతివానికిని సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి.” (1 పేతురు 3:15)**

ఈ నిరీక్షణ యొక్క సువార్తను ప్రకటించుటకు మనము మన గురువును మరియు అపోస్తలులను అనుసరించుచున్నాము. వారు నిరీక్షణ, నమ్మకము, విశ్వాసము, ప్రేమ, సంతోషము మరియు సమాధానము అను ఆత్మను అత్యధికముగా కలిగియున్నందున శ్రమల యందును ఆనందించగలిగారు. క్రీస్తు శ్రమల యందు పాలివారగుట భాగ్యమని ఎంచినందున వారు శ్రమలలోను దేవుని స్తుతించి పాడగలిగారు. కావుననే రాబోవు ఆయన యొక్క మహిమ యందును పాలివారగుదురు. ప్రియమైన సహోదరులారా, ఈ లోకము కన్నీళ్లతో

అమితమైన దుఃఖము మరియు అపారమైన భయముతో నిండుకొని యున్నదని గ్రహించుడి. ఈ బీద లోకమును దాని యొక్క మానసికమైన బాధ నుండి ఉపశమనం కలిగించుట యందు మన సమయము, బలము, ప్రతిభలు మరియు సంతోషాలను అత్యధికముగా వినియోగించెదము. **"ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును"- (ప్రకటన 21:4), "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు" - (మత్తయి 5:48)** అను యేసు ప్రభు గారి మాటలను ఆలకించుము. భవిష్యత్తులో క్రీస్తు, సంఘము ద్వారా దేవుడు భూలోక ప్రజలందరి కన్నీళ్లను తుడిచివేసే గొప్ప పనిని చేయబోతుండగా మనము ప్రస్తుత కాలమందే ఆ పనిని ఆరంభిద్దాం! కొంతవరకు వారి కన్నీళ్లను తుడిచి వేద్దాం! లోకము మరలా దేవునితో సహవాసము కలిగియుండుటకు మార్గమును సిద్ధపరచుటకు, ప్రస్తుత కాలమందు విశ్వాసులు యేసు ప్రభు యొక్క అడుగుజాడల యందు జాగ్రత్తగా నడచుటకు మంచి మార్గమందు నడుచునట్లు ఒకరినొకరు ఉత్సాహపరచుటకు మనము సహాయపడవలెను. **R5214:4 (Hymn 280)**

## <u>అక్టోబరు - 16</u>

**"మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనిన వారై..." (రోమా 13:14)**

మన హృదయములు ఇదివరకే ప్రభువునకు ప్రతిష్టించబడియున్నది. ఆయన పరిశుద్ధాత్మ మూలముగా జన్మించడం ద్వారా మనము ఆయన కుటుంబములోనికి ఇదివరకే స్వీకరించబడ్డాము. కానీ మన యొక్క శరీరము (మాంసము) అపరిపూర్ణమైనది, మనం విడిచి వేయవలసిన పాత స్వభావము యొక్క అనేకమైన వస్త్రాలను ఎడతెగక ప్రేమించును. మనము క్రమముగా వీటికి బదులుగా పరలోకపు నీతి వస్త్రములగు కొత్త వస్త్రాలను ధరించుకొనవలెను. దీని ద్వారా బాహాటముగా మరియు వృత్తి చేతను మనలను చూచువారందరు మనము దేవుని పిల్లలు, క్రీస్తు యొక్క సహోదరులు మరియు దేవుని వారసులు, మన ప్రభువైన యేసుక్రీస్తుతోడి వారసులమని తెలుసుకొనవలెను **(రోమా 8:17).** యేసు ప్రభువును ధరించుకొనవలెననగా ఏదో ఒక క్షణం లేక గడియనో, ఒక నెల కాలమో లేక ఒక సంవత్సర కాలమో ఆలాగుండుట కాదు

కానీ, మనము జీవిత కాలమంతయు క్రీస్తును ధరించుకొనవలెను. ఆలాగు మనము క్రీస్తును ధరించు కొనకపోతే పరిపూర్ణులుగా మారలేము. నిజానికి మనము క్రీస్తు యొక్క గుణ లక్షణాలను పూర్తిగా ఎన్నటికిని ధరించుకొనలేము అనునది నిశ్చయము. పాత స్వభావమును తీసివేయుటకు, మాంసిక క్రియలను తీసివేయుటకు మరియు ఆయనతో సంబంధము కలిగియుండుటకు తగిన నీతి వస్త్రములను ధరించుకొని యుండుటకు మనము చేయు ప్రయత్నాలు, బలమైన పోరాటమును ప్రభువు చూచుచున్నాడు. ఈ ప్రత్యేకమైన దుస్తులు మనలను లోకమునుండి వేరు పరచి మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవుని కొరకు పరిశుద్ధపరచబడినవారముగా చేయును. **R4402:3 (Hymn 82)**

## అక్టోబరు - 17

**"లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు చున్నవి." (యోహాను 5:39)**

పై వాక్యము సూచించునట్లుగా ప్రభువు పరిశుద్ధమగు దేవుని వాక్యములయందు బయలుపరచబడును, ఆయనను తెలుసుకొనగోరువారు దేవుని వాక్యముల నుండి పరిశోధించవలెను. దేవుని ఏర్పాటు ప్రకారము వాక్యములను పరిశోధించుటకు అపోస్తలులు, ప్రవక్తలు మరియు బోధకులు అత్యంత అవసరం. అయితే దేవుని మాటలకు బదులుగా ఏ మనుష్యుని మాటలను అంగీకరించకూడదు. దీనికి విరోధముగా ఏ మనిషిని ప్రసంగం అయినను, ఆయన మాటలు దేవుని వాక్యములతో సామరస్యము లేదా పొందిక కలిగి ఉన్నప్పుడు మాత్రమే వాటిని అంగీకరించవలెను. ఆ సామరస్యమును గుర్తించుటకు పరిశుద్ధాత్మ అవసరం. వేద వాక్యములకొరకు పరిశోధించవలసినదే. అయితే మన హృదయమును సామరస్యం కలిగి శిక్షణ తీసుకొనుటకు అనువైన స్థితిలోనికి తీసుకొని వచ్చిన తర్వాతే, పూర్తి అర్పణతో పరిశుద్ధాత్మను పొందుకొనిన తర్వాతనే దైవిక సందేశమును మనం అర్థం చేసుకోగలము. తద్వారా ప్రభువు చేత బోధింపబడి, నడిపించబడి, వాగ్దానము చేయబడిన నిత్యజీవమును పొందగలము. **R4334:4 (Hymn 296)**

## అక్టోబరు - 18

**"దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను." (యోహాను 4:24)**

దేవుడు సర్వశక్తిగలిగిన ఒక ఆత్మస్వరూపి అయినందున ఆయన మన హృదయముల తలంపులను, ఉద్దేశాలను చదవగలడు లేదా ఎరిగిన వాడనియు మరియు ఆయన అంగీకరించినట్లుగా మనము చేయు ఆరాధనైనను లేదా సేవ అయినను నిజాయితీ గలిగిన హృదయముతో ఆత్మతోను మరియు సత్యముతోను చేయవలెను అను ఆలోచనను బాగుగా మనము మన మనసులో ఎడతెగక ఉంచుకొనవలెను. తనను ఆరాధించుటకు దేవుడు ఇటువంటి వారిని మాత్రమే వెదుకుచున్నాడు, ఈ తరగతికి చెందినవారు ప్రస్తుత కాలమందు తక్కువగా ఉన్నారు. కృప యొక్క నిబంధన విశ్వాస గృహమంతటి నుండి రాజరిక యాజక సమూహమును, లేవీయులకు దృష్టాంతముగానున్న గొప్ప సమూహమును సమకూర్చిన తరువాత, దేవుని దయ విస్తరించునట్లుగా క్రొత్త నిబంధన ద్వారా లోకములోని వేవేలమంది నీతిని అనుసరించునట్లుగా దేవుని ద్వారా ప్రేరేపించబడుదురు. అందరును దేవుని ప్రేమను చూచి అనుభవించినవారై, నీతి యొక్క ఆశీర్వాదములను రుచి  చూడగలుగుతారు మరియు అందరును తమ హృదయమందు దేవునితో సామరస్యము కలవారై మరలా నష్టపోయిన వాటిని పొందికొనిన అనుభవము గలవారై దైవిక నియమమును మరలా వారి హృదయమందు వ్రాయబడిన వారిగా నుందురు. అయినను చివరిగా లోకమందు కూడా దేవునిని ఆత్మతో, సత్యముతో ఆరాధించువారు మాత్రమే అంగీకరించబడి, మెస్సీయా గారి యుగము గడిచిన పిమ్మట నిత్య జీవమును పొందుకొందురు. **R4410:6 (Hymn 65)**

## అక్టోబరు - 19

**"వెదజల్లి అభివృద్ధిపొందువారు కలరు తగినదానికన్న తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు. ఔదార్యముగలవారు పుష్టినొందుదురు. నీళ్ళు పోయువారికి నీళ్ళు పోయబడును." (సామెతలు 11:24, 25)**

మనము దేవుని గూర్చి కలిగిన జ్ఞానముకొలది మరియు ఆయన యొక్క

ఔదార్యముగల గుణముకొలది మన యొక్క ఔదార్య గుణమును హృదయము మరియు మనసు నందు అభివృద్ధి చేసుకొనవలెనని ప్రభువు కోరుచున్నాడనుటకు రుజువుతో కూడిన పాఠము ఈ వాక్యమందు కలదు. దేవుని బిడ్డలు పూర్తిగా లేమిలో వదిలివేయబడుదురని లేఖనములు ఎక్కడను తెలుపుట లేదు, వారు గడిచిన జీవితకాలములో సౌకర్యము వుండియు దానియందొక భాగమును దేవుని సేవ కొరకు వినియోగంచలేదనియు తెలుపుట లేదు. అయితే పైన పేర్కొనబడిన స్ఫూర్తినిచ్చు వాక్యములు ఈ పాఠమును మనకు ఇచ్చుచున్నది. మొత్తం మీద పైవాక్య రుజువును మన హృదయమందుంచుకొని, దేవుని యొక్క ప్రతి బిడ్డయు దేవుని యొద్ద నుండి ప్రతిదినము మనకు వస్తున్న ఆశీర్వాదములన్నిటియందును మిక్కిలి జాగ్రత్త కలిగి, ప్రార్థనతో, ప్రేమ కలిగి దేవుడు మనకిచ్చు జ్ఞానము మరియు న్యాయతీర్పు ప్రకారం ఆయన సేవయందు విత్తనము వేయబడి నాటబడునట్లుగా జాగ్రత్తకల్గి వాటిని వినియోగించుటయే ప్రయోజనకరమైయున్నది. **R5927:2 (Hymn 226)**

## <u>అక్టోబరు - 20</u>

**"నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు. పరలోకరాజ్యము వారిది." (మత్తయి 5:10)**

ఈ వాక్యం **"అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెను"** అని మన ప్రభువు స్పష్టముగా చెప్పిన సాధారణ నియమమునకు సంబంధించినది. శ్రమల ఉపద్రవములు, శ్రమలయందు దైవీక శక్తి మనకు కవచముగా ఉండి రక్షించలేకపోవుట వలన, మన ప్రభువు మన సంక్షేమమందు ఆసక్తి కలిగియుండకపోవుట వలన శ్రమలను అనుభవించాలని అర్థము కాదు, కానీ ఎందుకంటే దీనికి పూర్తిగా విరుద్ధముగా సంఘముపై వుంచబడిన దైవీక పరీక్షల ప్రకారం కేవలము పరీక్షలు, శోధనల ద్వారా మాత్రమే నూతనసృష్టి అభివృద్ధి పరచబడును, శిక్షణ పొందును, స్పష్టీకరించబడును, దీని ద్వారానే ప్రభువునకు విధేయత, భక్తి కలిగియుండుటచేత మాంసములోని తమ విశ్వాసగృహ సభ్యుల పట్ల దీర్ఘశాంతము కలిగి ఓర్చుకొనును. ఈ పరీక్షలు విశ్వాసము, విధేయత, ఓర్పు, ప్రేమ మొదలగు విషయాలలో వచ్చును. అయితే

జయించువారికి మాత్రమే బహుమానము వాగ్దానము చేయబడియున్నది. అయితే మనకు అవసరమైనప్పుడు సహాయము చేయుటకు కృప వాగ్దానము చేయబడియున్నది, దేవునికి కృతజ్ఞతలు. మనము దేవునికి మన హృదయముల యందు నమ్మకమైనవారై, మన శక్తికొలదీ కృషి చేస్తే మిగిలినవాటన్నింటిని దేవుడే చూసుకొనును. **R4326:1 (Hymn 222)**

## అక్టోబరు - 21

**"దేవుడైన యెహోవా సూర్యుడును కేడెమునై యున్నాడు. యెహోవా కృపయు ఘనతయు అనుగ్రహించును యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన యే మేలును చేయక మానడు." (కీర్తన 84:11)**

దావీదు తరగతివారును, ప్రియమైనవారును, అభిషేకించబడినవారగు క్రీస్తు అవయవములగు సభ్యులకు ఒక గొప్ప ప్రోత్సాహము, ధైర్యమునిచ్చు వాక్యమిది. ఇటువంటివారికి దేవుడైన యెహోవాయే సూర్యుడు మరియు కవచమునైయున్నాడు, ఆయన వారికి వెలుగును అనగా గొప్ప జ్ఞానమునిచ్చుట మాత్రమేగాక, ఆయన వారికి ప్రసాదించు ఆశీర్వాదముల ద్వారా వారు గాయపడునట్లు వారిని బాధించడు. ఆయన వారిని శత్రువులు మరియు ఏవిధము చేతనైనను వారికి హానిచేయు అన్నీ కార్యముల నుడియు కవచమువలె రక్షించును. ఆయనను ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి **(రోమా 8:28).** ఇటువంటి ఆశీర్వాదకరమైన వాగ్దానములతో నమ్మకమైనవారికి దేవుడు వాగ్దానముచేసిన గొప్ప ఆశీర్వాదములు లేదా మేలులలో ఒక భాగమును కలిగియున్నామని నమ్ముచూ, విశ్వాసముతో, సంతోషముతో మనము మన భవిష్యత్తును చూస్తూ ముందుకు సాగగలము. **R4219:6 (Hymn 273)**

## అక్టోబరు - 22

**"అయినను దేవుడు కరుణాసంపన్నుడై యుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడ బ్రదికించెను."(ఎఫెసీ. 2:4, 5)**

దేవుని ప్రేమ మరియు క్రీస్తు ప్రేమ ఎంతో అద్భుతమైనది! దాని యొక్క పొడవు, వెడల్పు, లోతు, ఎత్తులను కొలవడం మనకు ఎంతో అసాధ్యమైనదిగా అనిపిస్తుంది. ఎవరైతే ప్రభువుని వారి విమోచకుడిగా అంగీకరించి, ఆయనతో నిబంధన సంబంధములోనికి ప్రవేశించి, వారికి కలిగిన కొంచమంతటిని ఆయనకు ఇచ్చుచూ మరియు ఆయన వారికి దయచేయు ఆశీర్వాదములన్నిటిలో భాగస్వామ్యం కలిగియుండుటకు అంగీకరిస్తున్నారో వారు, బలహీనత లేక వ్యతిరేకతలు ఎదురైన కారణముగా కొన్ని స్సమయాలలో పడద్రోయబడినను లేక అట్లుకాకపోయినను సరే దేవుడు మనపై కలిగిన గొప్ప ప్రేమను మరియు కుమారుడు పంచుకొనిన ప్రేమను అనగా మనము యింకను పాపులుగానుండ గానే మనలను విమోచించుట మాత్రమేగాక, గొప్ప ఆశీర్వాదములు మరియు ప్రత్యేక అధికారమును పొందుకొనునట్లును, యింకను మన ప్రభువైన క్రీస్తుతో మనము శ్రమపడినయెడల ఆయనతోపాటు సహ–వారసులనుగా చేయుటకు మనలను పిలిచిన ప్రేమను మనం తప్పక జ్ఞాపకమునకు తెచ్చుకొనవలెను. **R3553:5 (Hymn 296)**

## <u>అక్టోబరు - 23</u>

**"ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుచు...." (యూదా 20,21)**

కొందరికి ఏ సమయమందును ప్రార్థన చేయుటకు విసుగుగా, మందముగా, బద్ధకముగా ఉండును, అయితే నిజమైన క్రైస్తవునికి ప్రార్థన అనేది దేవుని దయచేయు గొప్ప ఆశీర్వాదములలో ఒకటిగా నుండును. అవసరమైన ప్రతీ సమయము నందు సహాయము చేయుటకు కృప కొరకు మరియు దయ పొందుకొనుటకు పరలోక కృపాసనమును చేరుట ఒక ప్రత్యేకమైన భాగ్యము లేదా హక్కు, ఈ ప్రార్థన యొక్క విలువ అత్యున్నతమైనదిగా ఎంచబడుట లేదు. ఈ ఆశీర్వాదకరమైన ప్రార్థన చేయు ప్రత్యేక సౌకర్యము దేవుని యొక్క కుటుంబమునకు చెందినది, ఎందుకనగా వారు ఆయనవారైయున్నారు, వారి విమోచకుడునగు గొప్ప మధ్యవర్తి ద్వారా మాత్రమే ఎడతెగక ఆయనను సమీపించగలరు. **R4419:2 (Hymn 241)**

## అక్టోబరు - 24

**"నా యందు విశ్వాసముంచు ప్రతివాడు చీకటిలో నిలిచియుండ కుండునట్లు నేను ఈ లోకమునకు వెలుగుగా వచ్చియున్నాను." (యోహాను 12:46)**

పరిశుద్ధాత్మయే సంఘమునకు వెలుగైయున్నది, దీని ద్వారానే మనము ప్రత్యేకముగా సత్యములోనికి నడిపించబడుచున్నాము. **"ఇంత కంటె స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది... ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నదిబీ దానియందు మీరు లక్ష్యముంచినయెడల మీకు మేలు" - (2 పేతురు 1:19)** అని అపోస్తలుడైన పేతురు మనకు చెప్పుచున్నాడు. ఆ వెలుగు నీతిమంతుల మార్గమందు **"పట్టపగలగువరకు వేకువ వెలుగు తేజరిల్లునట్లు... అంతకంతకు తేజరిల్లును" - (సామెతలు 4:18).** మనము యింకను చీకటిగల స్థలమందు ఉన్నను, పగలు ఉదయించువరకు ప్రకాశించు దీపముగా నుండవలెను, మరియు ఉదయము సమీపించియున్నది. **"పగలు సమీపించి" వేకువచుక్క ఉదయించువరకు - (2 పేతురు 1:19)** మనకు స్థిరమైన ప్రవచన వాక్యము అవసరమైయున్నదని పేతురు చెప్పుచున్నారు. కాబట్టి ఒక వాక్యము వేరొక వాక్యమును వివరించుటకు, అర్థము చేసుకొనుటకు సహాయపడుచున్నదని మనము కనుగొనుచున్నాము. **R5339:1 (Hymn 260)**

## అక్టోబరు - 25

**"యెహోవా, నీవు దోషములను కనిపెట్టి చూచినయెడల ప్రభువా, ఎవడు నిలువగలడు? అయినను జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు నీ యొద్ద క్షమాపణ దొరుకును." (కీర్తనలు 130:3, 4)**

మనము మన బలహీనతలను, నీతి యొక్క పరిపూర్ణ నియమాలను పూర్తిగా నెరవేర్చలేని మన పూర్తి అసమర్థతను గ్రహించి బాధాకరముగా నున్న సమయాలలో పైన పేర్కొనబడిన హామీలు ఎంతో విలువైనవిగా నున్నది! మన హృదయములు నమ్మకమైనవై నిజాయితీ గలవైనప్పుడు మన మంటి ఘటముల యొక్క తప్పించరాని లేదా అనివార్యమైన బలహీనతలను మనకు విరోధముగా

దేవుడు వాటిని గుర్తించకుండా క్షమించునని గ్రహించుట ఎంత ఆశీర్వాద కరముగా నున్నది! మనము ప్రతిరోజు పరిశుద్ధపరచబడుటకు మన విమోచకుని యొక్క పుణ్యముల ద్వారా దేవుని యొద్దకు వచ్చినయెడల, మన పాపమరకలు, తప్పిదములు మనపై ఆరోపించబడకుండా యింకను ఉచితముగా క్షమించబడి కడిగివేయబడును. మన విమోచకుని యొక్క పరిపూర్ణమైన నీతియే మనకు గొప్ప మహిమకరమైన వస్త్రము. దీనిని ధరించుకొనుట ద్వారానే వినయముతో కూడిన ధైర్యముతో మనము దేవుని యొద్దకు అనగా ప్రభువులకు ప్రభువును, రాజులకు రాజునగు గొప్ప యెహోవా యొక్క ప్రసన్నతలోనికి మనము రాగలము. **R5802:5 (Hymn 213)**

## అక్టోబరు - 26

**"రాత్రి యందు పండుగ నాచరించునట్లుగా మీరు సంగీతము పాడుదురు." (యెషయా 30:29)**

ఎవరైతే ప్రభువు దయగలవాడని రుచిచూసారో మరియు ఏ మనుష్యుడును వారి నుండి తీసివేయలేని సంతోషమును పొందుకొనియున్నారో, ఎవరతే క్రీస్తు నందలి దేవుని కృపను రుచిచూసారో, వారు సంతోషించి నేరుగా వారి పెదవులతో సంగీత పాటలు పాడడమేగాక దేవునికి కృతజ్ఞత కలిగి, వారి జీవితమే దేవునికి ఒక స్తుతి కీర్తనగా నుండునట్లు జీవించుదురు. ఎక్కడల్లా వినగల చెవులను కనుగొందురో ఆ ప్రతీచోట ఈ పాట నదీప్రవాహం వలె పొంగిపొర్లును. కావున పరిశుద్ధపరచబడిన, సమర్థించబడిన మరియు ప్రతిష్ట చేసుకొనిన హృదయము పూర్తిగా దేవుని యొక్క మంచితనమును ప్రశంసించును. **R2232:5 (Hymn 179)**

## అక్టోబరు - 27

**"తన్ను ఆశ్రయించువారియెడల యెహోవా దయాళుడు తన్ను వెదకువారియెడల ఆయన దయచూపువాడు. నరులు ఆశ కలిగి యెహోవా అనుగ్రహించు రక్షణ కొరకు ఓపికతో కనిపెట్టుట మంచిది." (విలాపవాక్యములు 3:25, 26)**

మనము తప్పు చేయకుందుము గాక! పరిశుద్ధపరచబడిన వారిమధ్య ఇది వారసత్వమునకు లేదా వారసత్వముకానిదానికి సంబంధించిన ఒక ప్రశ్న. తాత్కాలికముగా మరియు ఆత్మీయముగా ఆయన దయచేసిన ఆశీర్వాదములకు సంబంధించి ఆయన మేలులన్నింటిని అంగీకరించి మరియు ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుతూ కొంచెములో నమ్మకముగా నుండువారు నిరంతర ఉత్సాహముతో ఎదురుచూచుటకు సిద్ధముగా నుందురు, అదేప్రకారముగా కాపరి యొక్క సంరక్షణను పొందుకొనెదరు. మరొకవైపు “తగిన కాలమందు” దేవుడు దయచేయు “మాంసము”(ఆహారము)ను **(కీర్తన 145:15)** మరియు కోత సమయమందు దయచేయబడుతున్న ప్రత్యేకమైన ఏర్పాట్లు లేద మేలులను అభినందించనివారు సిద్ధపరచబడరు మరియు మోసము చేసి వీరిని తమ ప్రక్కకు లాగడానికి ప్రయత్నించువారి ద్వారా మోసపరచబడుదురు. **R4459:6 (Hymn 257)**

## అక్టోబరు - 28

**“నా ప్రార్థన ధూపమువలెను నేను చేతులెత్తుట సాయంకాల నైవేద్యమువలెను నీదృష్టికి అంగీకారములగును గాక.” (కీర్తనలు 141:2)**

ప్రతిదిన అంతమందు దేవునితో అతని యొక్క కృపాసనము నొద్ద మన రోజువారి లెక్కను అప్పగించుదుము, ఆ దినమున దేవుడు దయచేసిన అవకాశములను ఎంత మేరకు సమర్థవంతంగా వినియోగించియున్నాము మరియు ఏమేరకు వాటిని నిర్లక్ష్యపరచియున్నాం, ఆ దినమున పొందిన విజయములు లేదా ఓటములు, ఆ దినమున చేసిన స్వీయ-త్యాగములు లేదా స్వార్థపూరితముగా దుర్వినియోగపరచిన అవకాశములను గూర్చి విచారించుదము, అవసరమైన సమయంలో సహాయముచేసిన దేవుని కృపకొరకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుచూ చేసిన తప్పిదములు మరియు వైఫల్యాలన్నింటి నిమిత్తము క్షమించమని మన రక్షకుని నామమున ఆయన యొక్క యోగ్యత ద్వారా క్షమాపణ కోరుచూ దేవుని కృపచేత మరుసటి దినమున గొప్ప విశ్వాసమును ఆసక్తిని కలిగి పరుగెత్తదని హామీ ఇచ్చుచూ ఆవిధముగా నడుచుకొనుటకు గట్టిగా ప్రయత్నించెదము. **R2240:4 (Hymn 161)**

## అక్టోబరు - 29

**"జక్కయ్య నిలువబడి - ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నానుబీ నేనెవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను." (లూకా 19:8)**

ఈ రోజుల్లో చాలామంది జక్కయ్య చేసినవిధంగా పూర్తిగా పాటించరు, ఈ విషయమై చాలామంది పొరపాటు చేస్తున్నారని మేము విశ్వసిస్తున్నాము, ఈ విషయమై వారు నిజముగ, న్యాయముగా మరొకరికి చెందినదానిని పట్టుకొని నిరంతరంగా వారి యొద్దనే ఉంచుకొనుచున్నారు మరియు రెండవదిగా వారు తమ డబ్బు లేదా సంపద లేదా ఆస్తి లేదా సమయం లేదా ప్రతిభ (తలాంతు)లను ఎక్కువగా ప్రభువునకు సమర్పించరు. జక్కయ్య ఒక యూదుడు, ధర్మశాస్త్రం యొక్క అవసరతల ప్రకారం అతని వార్షిక ఆదాయ పెరుగుదలలో పదవవంతును ఇచ్చుట మతపరమైన విషయాలకు సంబంధించి అతని బాధ్యత. కానీ అతను దీనిని మించిపోయి తన వార్షిక ఆదాయంలో సగం మాత్రమే కాకుండా, తన వద్ద ఉన్న అన్నింటిలోను డబ్బు మరియు ఆస్తి మరియు వస్తువులన్నిట్లోను సగం మొత్తాన్ని ఇచ్చుచున్నాడు. కొందరు ఒక క్రైస్తవుని యొక్క యుక్తమైన బాధ్యత ఏమిటి? అని మమ్మల్ని విచారించారు. మా జవాబు ఏమిటంటే మన యుక్తమైన బాధ్యతగా నిశ్చయముగా యూదుల యొక్క పదియవ వంతు కంటే ఎక్కువగా ఇవ్వాలి. మనం అర్థం చేసుకొన్నంతవరకు జక్కయ్య కూడా ఒక పూర్తి లేదా పరిపూర్ణ త్యాగమును చేయలేదు. **R3849:4 (Hymn 8)**

## అక్టోబరు - 30

**"కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి." (అపొస్తలు. 8:4)**

ప్రియమైన సహోదరులారా, ఆదికాల సంఘముతో ఉండి, వారికి మార్గదర్శకమై వారిని నడిపించిన ప్రభువు అదేశక్తి కలిగి మనతో కూడ ఉన్నాడు. ఆ (యూద యుగ) కోత కాలమందు వారిని నడిపించిన ఆయనే ప్రస్తుతము మనల్ని కూడ నడిపించుచున్నాడు మరియు అంతమువరకు ఆయన పని

చేయుటకు నిరంతరము మనల్ని నడిపించును. అప్పట్లో యూదా, రాగిపనివాడైన అలగ్జాండరు, యన్నే మరియు యంబ్రేయ వారి యొక్క ఒకేవిధమైన స్వభావము గలిగిన అనుభవమును మనము కలిగియుండవచ్చు. కానీ వాటన్నింటిని మన మేలుకొరకై పనిచేయునట్లు చేయుటకు ప్రభువు సమర్థుడు, వీటన్నిటి ద్వారా అతని గొప్ప వాగ్దానములను నెరవేర్చుటకు ఆయన సమర్థుడు. ఆయన మనకు వేధింపులు, హింస, ఉపద్రవములు, నిర్బంధాలను లేదా వ్యత్యాసమైన విషయాలను అనుమతించవచ్చు, అయితే ఎన్నడును మనము మన ప్రభువు యొక్క ప్రసన్నత మరియు శక్తిని సందేహింపక యుందుము. ప్రస్తుతము మనకు శోధనలు, ఇబ్బందుల వలన కలుగు బాధ కంటే మనం పొందబోవు మహిమకరమైన గొప్ప ఆశీర్వాదములు ఎంతో అధికముగా నుండును. 'విశ్వాసముకలిగినవారు ఎలాంటి పరిస్థితులు ఎదురైనను, చంపివేసినను కూడా ఆయనను దృఢముగా నమ్ముదురు'. **R4337:5 (Hymn 200)**

## <u>అక్టోబరు - 31</u>

**"మీరు నా తట్టు తిరిగిన యెడల నేను మీతట్టు తిరుగుదునని ...యెహోవా సెలవియ్యగా..." (మలాకీ 3:7)**

లేఖనాల్లో ప్రతిచోట కూడ ఉంచబడిన ఆలోచన ఏమిటంటే దేవుని కృప నిరంతరము ఉండును, ఇది హెబ్రీ భాషలో "ఓలం" అనగా "పూర్తిగా" అని చెప్పబడియున్నది. ప్రస్తుత కాలమందు ప్రపంచమునందలి మానవజాతిలో ఒక చిన్న భాగము నీతిమంతులుగా తీర్చబడి మరియు దైవీక ఆశీర్వాదముల యందు భాగస్థులుగా చేయబడునంతగా దైవీక దయను పొంది మరియు ప్రస్తుత కాలమందే దేవుని కృపలను పొందుకొనియున్నారు. వీరితో ఆయన జరుపు వ్యవహారములన్నింటి యందు దేవుడు చాలా దయగలవాడైయున్నట్లుగా, పాపపు మార్గములను విడిచి తిరిగివచ్చు వారియెడలను దయగలవాడైయున్నాడు మరియు యింకను ప్రేమాత్మ, క్షమించు ఆత్మ యందు కొరతగల వారియెడలను ఆయన ఎంతో సహనము కలిగి వారి యొద్దకు వచ్చి వారు తన యొక్క గొప్ప ప్రణాళిక మరియు ఏర్పాటు నందు చేరుమని వారికి దయచూపెను. ప్రస్తుత కాలమందు విశ్వాసులకు దయచేయబడిన ప్రేమతోకూడిన కృప ప్రభువు యొక్క

ఆత్మను వివరిస్తుంది. ఈ విషయమే తగిన సమయమందు భూమిలోని వంశములన్నియు ఆయన యొక్క మంచితనమును గూర్చిన జ్ఞానమును పొందుకొనెదరు మరియు ఎవరిని గూర్చి సరిగ్గా తెలుసుకోవాలో, ఎవరిని సరిగ్గా ప్రశంసించాలో ఆయనను గూర్చి తెలుసుకొనుటకు ఒక అవకాశమును అనగా నిత్యజీవమును దేవుని ద్వారా పొందుకొనెదరను ఆయన యొక్క వాగ్దానము నెరవేరుననుటకు మనకు ఒక హామీగా మారిపోయింది. **R3836:4 (Hymn 226)**

## నవంబరు - 1

**"పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు, సమాధానవిషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు." (యెషయా 54:10)**

ఎంత ఆశ్చర్యకరముగా దేవుడు తన ప్రజలను నడిపించెను! అతని పిల్లలు అతని నిరంతర సంరక్షణలో నున్నారు. ఏ మంచి విషయాలను వారికి దయచేయక ఆయన ఉంచుకొనలేదు మరియు వారు ఆయనకు విధేయులైన యెడల సమస్తమును వారికి మేలు కలుగుటకై సమకూడి జరిగించును. చాలా సంవత్సరాలుగా దేవుని నమ్ముకొనినవారు ఎండ మరియు నీడ ద్వారా, చిరునవ్వు మరియు కన్నీళ్ల ద్వారాను, వర్షము ద్వారా, వరదలు మరియు తీవ్రమైన తుఫాను ద్వారాను నడిపించబడి సకల విధములైన ఆయన యొక్క విలువైన వాగ్దానములను మరియు ఎడతెగని విశ్వాస్యతను నిరూపించలేదా! నిశ్చయముగా **"మీ దేవుడైన యెహోవా మీ విషయమై సెలవిచ్చిన మంచి మాటలన్నిటిలో ఒక్కటియైనను తప్పియుండలేదు" - (యెహోషువ 23:14).** మన జీవితములలో జరుగు ప్రతీ అల్పమైన మరియు గొప్పదైన కార్యమునందును ఆయన మన ప్రయోజనాలకొరకు అక్కర కలిగి చూచుచున్నాడు. ప్రతీ ఒక్క మేఘము (శ్రమ) నందు ఒక బంగారు గీత ఉన్నది. **R5538:3 (Hymn 63)**

## నవంబరు - 2

**"భూలోకమంతయు నిమ్మళించి విశ్రమించుచున్నది జనములు పాడసాగు దురు." (యెషయా 14:7)**

కదిలించబడలేని రాజ్యమును వాగ్దానము చేసినందున దేవునికి కృతజ్ఞతలు తెలుపుడి, దాని యొక్క రాజు నీతిని బట్టి రాజ్యపరిపాలన చేయును మరియు దాని రాజులు న్యాయము చేయుదురు. (నా వలన రాజులు ఏలుదురు అధికారులు న్యాయమును బట్టి పాలన చేయుదురు - **యెషయా 32:1, సామెతలు 8:15**) మరియు ఈయన రాజ్యము నందు భూలోకమంతయు నిమ్మళించును **(యెషయా 14:7). "జనులందరును కోరుకొనిన"** రాజ్యమని నిజముగా ఈ

రాజ్యమును గూర్చియే ప్రవక్త ప్రకటించెను, ఇది ఒకసారి స్థాపించబడిన తర్వాత ఆశీర్వాదములు ప్రారంభమగును మరియు వీటిని లోకప్రజలందరును గ్రహించెదరు. అవును, నిజముగా అందరును కోరుకొను ఆ రాజ్యము త్వరలో స్థాపించబడును. అది జీవము, ఆరోగ్యము, సమాధానము, శ్రేయస్సు మరియు మంచి ప్రభుత్వము మొదలగు ఆశీర్వాదములను తెచ్చును. **R3053:4 (Hymn 156)**

## <u>నవంబరు - 3</u>

**"సాయంకాలమున ఉదయమున మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొఱ్ఱపెట్టుకొందును ఆయన నా ప్రార్థన నాలకించును." (కీర్తన 55:17)**

దానియేలు చేసిన ప్రకారము ఎవరైతే క్రమముగా మోకాళ్లు వంచి ప్రార్థన చేయుదురో, వారే ఈ ప్రపంచములో ఉత్తమ పురుషులు మరియు స్త్రీలు. ఇందులో సందేహమే లేదు. (ఇట్టి శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను అతడు తన యింటికి వెళ్లి, యథాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్లూని, తన యింటి పైగది కిటికీలు యెరూషలేము తట్టునకు తెరువబడియుండగా తన దేవునికి ప్రార్థన చేయుచు ఆయనను స్తుతించు చువచ్చెను - **దానియేలు 6:10**). భూసంబంధమైన వ్యవహారాల నుండి ప్రార్థన చేయుటకు తీసుకోబడిన క్షణాలు సరియైనవిధముగా గడపబడి మరియు అతడు చేయవలసిన అన్నీ కార్యములమీదను ఒకే రకమైన ఆశీర్వాదమునేకాక సకల విధములైన ఆశీర్వాదములను తీసుకొని వచ్చుననుటలో సందేహము లేదు. ప్రార్థనను నిర్లక్ష్యము చేయుచూ ఒక నిబంధన జీవితమును జీవించుట అసాధ్యమనుటలో సందేహమే లేదు. **"నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు" - (1 యోహాను 2:1)** అని పూర్తిగా గ్రహించుట ద్వారా ప్రతీ క్రైస్తవునికి ఈ ప్రార్థించు ప్రత్యేక హక్కు లేదా భాగ్యము మరింతగా విస్తరించబడుచున్నది. అందరిని అంగీకరించునట్లు చేయు ఈయన (యేసుక్రీస్తు) నామముననే అవసరమైన ప్రతీ సమయమునందును సహాయము చేయుటకై కృపను కనుగొనుటకును, దయ పొందునట్లు ధైర్యముగా పరలోక కృపాసనము నొద్దకు మనము సమీపించగలము. **R4875:4 (Hymn 97)**

## నవంబరు - 4

**"ఇదిగో పెండ్లికుమారుడు..." (మత్తయి 25:6)**

ఈ విషయమును గూర్చిన సత్యము లేదా ప్రకటన అనేది ప్రభువు యొక్క నమ్మకమైన కన్యకలు వారి పాత్రలలో నూనెను కలిగియున్నారా అని, వినయము, ఓపిక, ప్రేమ, విశ్వాసము గల ఆత్మను మరియు వరుని యొక్క కార్యముల యందు ఆసక్తిని కలిగియున్నారా అని రుజువు చేయుటకు నిజముగానే ఒక పరీక్షయై యున్నది. ఇటువంటివారినే వరుడు కోరుకొనును లేదా వీరు మాత్రమే లోపలికి ప్రవేశించుటకు అనుమతించబడుదురు. ఈ దృష్ట్యా ప్రస్తుతకాలమందు మన యొక్క పని పెండ్లికుమారుడు వచ్చెను అని ప్రకటించుట మాత్రమేగాక వారి పాత్రలలో నూనె కలిగినవారు తమ దీపములను సరిచేసుకొనుటకు లేదా వెలిగించుటకు సహాయము చేయవలెను అనుటకు ఇది రుజువునైయున్నది. ఇదివరకే నూనె కొనుటకు చాలా ఆలస్యము కానియెడల, యిక త్వరలో నూనె కొనలేని కాలము వచ్చును. కావున ప్రభువాత్మ అను నూనెను కలిగియున్నవారి పట్ల మన ప్రత్యేక శ్రద్ధ తప్పక ఉండాలి, అయితే యింకను నిద్రిస్తూ లేదా నీరసముగా నున్నవారికి మనము ఆయన వచ్చియున్నాడని దయతో, ఓపికతో విడువకుండా పట్టుదలతో ప్రకటించుట అవసరం. **R3869:5 (Hymn 230)**

## నవంబరు - 5

**"రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును." (రోమా 10:10)**

మూగ విశ్వాసి ఎన్నటికిని అతని పిలుపును, ఏర్పాటును నిశ్చయము చేసుకొనలేడని ఈ వాక్యము సూచిస్తుంది. సహజముగానే మూగయైనవారిని గూర్చి మనము చెప్పుట లేదు, అయితే "నోరు" అనే పదమును అర్థము చేసుకొనుడి, అనగా మన హృదయమను "చెవులు" మరియు "మన మనోనేత్రాలను" గూర్చి మాట్లాడుచున్నాము. దేవుని కృపను గూర్చి విని, చూసి నిజముగానే దానిని గ్రహించి అంగీకరించిన హృదయము, తగిన సమయమందు అది వినిన మరియు చూసిన విషయములతో ఉత్సాహభరితమై, ఆ సత్యము వలన కలుగు సంతోషము, సమాధానము, నిరీక్షణ, నమ్మకము మరియు కృతజ్ఞతతో కూడిన మనసును బహిరంగముగా తెలియపరచక యుండలేదు, అందువలననే

**"మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని" అపొస్తలులు తెలియపరిచారు - (అపొస్తలుల కార్యములు 4:20).** సత్య వెలుగును పొందుకొనినటువంటి, దైవీక ప్రణాళిక యందు దేవుని యొక్క కృపను చూసినటువంటి, దేవుడు దయగలవాడని రుచి చూసినటువంటి, మన ప్రభువు బోధించుటచేత ఆరంభమై...వినినవారిచేత మనకు దృఢపరచబడిన అట్టి గొప్ప రక్షణ **(హెబ్రీ 2:3,4)** గూర్చిన ఆశ్చర్యకరమైన సంగతులను వినినటువంటి క్రైస్తవులందరు తప్పక నిశ్శబ్దముగా ఉండకూడదు, ఉండలేరు మరియు వారి దీపమును వెలిగించి కుంచము క్రింద పెట్టరు. ఒకవేళ వారు ఆలాగు చేసినట్లైతే, వారి దీపమును ఆర్పివేయుచున్నారు అనగా ఆత్మీయముగా ఎదుగుటను నిలిపివేయుదురు మరియు ఆలాగే కొనసాగినట్లైతే చివరికి రెండవ మరణమునందు వారు నశించుదురు. ఎవరైతే దేవుని యొక్క వెలుగును, సత్యమును స్పష్టముగా గ్రహించిన తర్వాత ఆయనను గూర్చియు, ఆయన మాటలను గూర్చియు సిగ్గుపడుదురో వారు రాజ్యమునకు అనర్హులుగా మారడమే కాకుండా, ప్రభువు కూడా వారిని గూర్చి సిగ్గుపడును మరియు అటువంటివారిని అంగీకరించడు. **R2966:5 (Hymn 261)**

## నవంబరు - 6

**"రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడబడు మీకొరకు (ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది)." (1 పేతురు 1:5)**

జీవితంలో ప్రతిరోజు మన ప్రయాణంలో తప్పుగా వినియోగించబడిన పరిస్థితులు, స్థలాలు మన మొత్తం నిబంధనను దేవుని యొక్క సహవాసము మరియు సంబంధము నుండి ఆయనకు విరోధముగా పాపములో నడుచునట్లు చేయును. క్రైస్తవుడు తన జీవితములో కొన్ని సంక్షోభాలలో రెండు స్వరాలు, అందులో ఒకటి ఏదేమైనను దేవునికి వినయవిధేయతలు చూపుటకు ఇష్టపడుటయు, మరొకటి గర్వము ద్వారా స్వీయ-సంకల్పమునకు మద్దతునిస్తూ, తనతో మాటలాడునట్లు అనిపించుటను గ్రహించుట లేదా? మనము క్రైస్తవ జీవితములో ఎదుగుచూ ముందుకు సాగుతున్నట్లైతే, అనేక విజయాల ద్వారా

సాధించిన ఒక స్థితినందు సాతాను యొక్క ముట్టడి అరుదుగా నుండును, అక్కడ మనము యింకా జాగ్రత్తగా ఉండాలి మరియు చాలా తెలివిగల విరోధి మనకున్నాడని గుర్తుంచుకోవాలి, మంటి ఘటములో అనగా ఏ పరిపూర్ణతయు నివసించని మన మాంసము(శరీరము) నందు కొత్త మనస్సు అను నిధిని మనము కలిగియున్నామని గుర్తుంచుకోవాలి. ఈ జ్ఞాపకాలు మనల్ని చాలా వినయముగా మార్చును, ప్రభువుతో సన్నిహితంగా ఉండటానికి దారితీయును మరియు ఏ కొంచెమాత్రమైనను దైవ చిత్తానికి విరుద్ధముగా నగుపడు ఆలోచనయైనను, ప్రవర్తన యొక్క ఏ వైఖరియైనను దానిని అసహ్యించుకొని, దాని గూర్చి భయము కలిగియుండునట్లు చేయును. **R4233:6 (Hymn 183)**

## <u>నవంబరు - 7</u>

**"సహోదరుడు సహోదరుని మరణమునకు అప్పగించెదరు." (మత్తయి 10:21)**

దేవుని ప్రేమ ఏ సమయమందైనను మనల్ని నిర్బంధించుటకు విఫలమై, మనము ఆయన ప్రేమ మరియు సహవాసము నుండి తిరుగుట మాత్రమేగాక, సహోదరులను నరుకుటకు ఖడ్గమును ఉపయోగించబడునట్లు వచ్చును. ఈ చిత్రము మన మనసునందు గురుతు వేయబడి మరియు రాబోవు దినములలో సహోదరుడు సహోదరునికి విరోధముగా లేచునప్పుడు ఆత్మీయ ఇశ్రాయేలగు మన హృదయముల యందు ముద్రింపబడునట్లు చేసెను. ప్రభువు తన రాజ్యమును స్థాపించుటకు కొంచెం ముందుగా సహోదరులు విరోధముగా లేచు కార్యమును అనుమతించును. ఇతరులు ఎంతగా పోరాడినను మన ఆయుధములు లేదా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావు మరియు మన పోరాటము దేవునితో నిబంధన చేసుకొనిన ప్రభువు యొక్క ప్రజలతో కాదు గానీ, గొప్ప శత్రువగు అపవాదికి విరోధముగా ఉండాలి అని స్పష్టము చేసుకొనెదము. శరీరానుసారమైన ఆయుధములనగా తుపాకీలు, కత్తులు మాత్రమే కాదు గానీ, ఇతరులను గూర్చి తప్పుగా మాట్లాడుటకును మరియు గాయపరచుటకును ఉపయోగించే నాలుక మరింత హానికరమైన ఆయుధమై మరణ వ్యవహారమై యున్నది. దేవుని స్తుతించు మన నాలుకలతో ఏ మనుష్యునికైనను యింకను ప్రత్యేకముగా విశ్వాసగృహమునందలి సహోదరునికైనను హాని

కలిగించుటను దేవుడు అనుమతించక నిషేధించెను. **R4235:5 (Hymn 333)**

## నవంబరు - 8

**"సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోకరీతిని జ్ఞానులైనను, ఘనులైనను, గొప్ప వంశమువారైనను అనేకులు పిలువబడలేదు." (1 కొరింథీ 1:26)**

ఎంత వింతగా ఉంది! ఇంకను ప్రభువువలె సొంత నీతి మరియు గర్వమును దాటిపోవలెను, తమ్మును తాము తగ్గించుకొనువారు మాత్రమే హెచ్చించబడుదురు మరియు తమ్మును తాము హెచ్చించుకొనువారు తగ్గించబడుదురు అని ప్రకటించడం ఎంత వింతగా ఉంది! దేవుడు ఎవ్వరిని అంగీకరించడు గాని వినయమనస్కుల్ని అనగా ఆయన సందేశములను వినయముతో పొందుకొనిన ప్రధానముగా దీనమనస్కులు మరియు అజ్ఞానులను అంగీకరించును. ఇటువంటివారు మాత్రమే వినయ మనస్కులై, క్రీస్తు పాఠశాలలో బోధింపబడి మరియు ప్రభువు యొక్క ప్రమాణానికి చేరుకొనుటకు ధైర్యముతో శక్తిని కూడదీసుకొను మరియు దేవునిచేత అంగీకరించబడిన అల్పమైనవారిని అంగీకరించు మనసు కలిగియుందురు. వీరు దేవునిచేత అంగీకరించబడుదురు. అల్పమైనవారిని ప్రేమించుట అనగా మనం వారిని దైవ దృష్టి నుండి చూడాలి, దేవుడు వారిని ప్రేమించునట్లుగా మనమును వారిని తప్పక ప్రేమించాలి, వారి అజ్ఞానము, అల్పబుద్ధిని బట్టికాక, ఇవి యున్నప్పటికీ దేవుని పట్లను, నీతి పట్లను వారు కలిగిన హృదయపు కోరికలను బట్టి మనము వారిని ప్రేమించవలెనని సూచిస్తుంది. ఇటువంటి నియమాల కొరకు నిలబడి, గట్టిగా ప్రయత్నిస్తున్న వారందరిని ప్రేమించి అభినందించుటకు మనము వచ్చినందున, వారు నీతిని ప్రేమించి దుర్నీతిని ద్వేషిస్తూ, వారి ఆదర్శాలకనుగుణంగా గట్టిగా ప్రయత్నిస్తున్న యెడల, వారు బలహీనముగా మార్గము తప్పినయెడల మన స్థితిని దేవుని దృష్టికి తీసుకెళ్లి, దైవీక దృష్టి నుండి పరిస్థితిని చూసి వారిపై దయ గలిగి మనవలననైనంత సహాయము వారికి చేయవలెను. **R4269:4 (Hymn 194)**

## నవంబరు - 9

**"సమాజముగా కూడుట మానక..." (హెబ్రీయులకు 10:24)**

దావీదు ప్రత్యక్ష గుడారమునకు సమీపముగా దేవునికి దగ్గరగా నుండుటకు ఆశించినట్లుగా మనమును ప్రియమైన సంఘ సభ్యులుగా దేవునితో కలిసి నడుచుటకు మరియు ఆయన ఏర్పాటుచేసిన యేసుక్రీస్తు అను కృపాసనమునకు సమీపముగా నుండుటకు అధికముగా ఆశ కలిగియుండవలెను, అనగా సంఘమునకు, క్రీస్తుయేసు శరీరములో అవయవములగు సభ్యుల దగ్గరగా, వారితో సహవాసం కలిగియుండుటకు కోరుకొనవలెనని ఈ విషయము సూచిస్తున్నది. ఎందుకనగా, ఈవిధముగా వారితో సహవాసము కలిగియుండు స్థితి ప్రత్యక్ష గుడారము యొక్క పరిశుద్ధ స్థలమునందుండుటను సూచిస్తున్నది మరియు ఈ స్థితికిని, ఆ మహిమకరమగు స్థితికిని (అతిపరిశుద్ధ స్థలము) మధ్య ఒక తెర మాత్రమే నున్నది, తెరకు అవతల మనం గొప్ప మహిమకరమగు స్థితిని పొందబోవుచున్నాము. ప్రభువునకు మరియు ఆయనతో సహవాసము కలిగియుండువారికి సమీపముగా నుండుటకు కోరుకొనువారు నూతన స్వభావము ప్రకారం, ప్రభువు నందు, ఆయన వెలుగు, జ్ఞానము, ప్రేమ యందు వారు కలిగియున్న విశ్వాసము, నమ్మకమును మరియు సహోదరుల కొరకైన వారి ప్రేమను వ్యక్తపరచడం ద్వారా ఆయనకు స్తుతులు తెలుపుటకు జాగ్రత్తపడుదురు. **R4260:5 (Hymn 329)**

## నవంబరు - 10

**"నా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగు చున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నామీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుదును." (2 కొరింథీ 12:9)**

ఇక్కడ అపొస్తలుడు ఈ బాధను కలిగియుండుట వలన మరింత దైవిక కృప దొరుకుట వలన, నేను ఈ బాధను బట్టి సంతృప్తి చెందుతున్నాను మరియు దీనిని విడుచుటకు దుఃఖపడుచున్నాను. ప్రియమైన మిత్రులారా, మన కష్టాలను,

హింసలను, ఇబ్బందులను మన మంచి కొరకు దైవిక అనుమతి వలన కలిగినవిగా చూద్దాం, మనల్ని కుమారులని పిలిచినవాడు, తన ఆత్మతో మనల్ని జన్మింపజేసినవాడును మరియు ప్రేమ బంధములలో మనల్ని అంగీకరించినవాడు మన అత్యున్నత ప్రయోజనాలపట్ల శ్రద్ధలేనివాడు కాడు మరియు అటువంటి అనుభవములన్నింటిని మన అత్యున్నత సంక్షేమమునకు అనుగుణంగా పనిచేయునట్లుగా చేయునే తప్ప వాటి ద్వారా మనము బాగా శోధించబడి, ప్రలోభాలకు గురి అగునట్లుగా చేసి మనలను బాధించడు. **R4356:6 (Hymn 43)**

## నవంబరు - 11

**"ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువుతట్టు తిరిగిరి." (అపొస్తలులు 11:21)**

హస్తము అనే పదం శక్తి మరియు మార్గదర్శకత్వమును సూచించు ఒక గురుతుగా ఉన్నది. దైవిక ఆమోదం పొందేటువంటి విజయవంతమైన క్రైస్తవుని యొక్క పనులన్నింటి యొక్క నిజమైన రహస్యము ఇక్కడ ఉన్నది. ప్రతీ వ్యక్తిగత క్రైస్తవుడు మాట్లాడుటకు ప్రభువు యొక్క చేతివేలుగా నున్నారు. మనము దేవుని యొక్క ప్రతినిధులు, రాయబారులుగా వినియోగించబడి మరియు ఉపయోగ కరంగా ఉండాలంటే, మనము ఆయన ద్వారా ప్రేరేపించబడి నడిపించబడుటకు కోరుకొనవలెను. మనము లేఖనాల ద్వారా ఆయన స్వరాన్ని వినాలి, సత్య ఆత్మతో ఆయన యొక్క బలపరిచే శక్తిని మనం గ్రహించాలి. ఈ సందర్భములో మాదిరిగా అధిక సంఖ్యలో మన ప్రయత్నాల యొక్క విజయాన్ని మనము అంచనా వేయలేము, ఇది చాలా అసాధారణమైనది. ఏది ఏమైనప్పటికీ, మన శ్రమకు కొంత ఫలాన్ని ఎదురుచూస్తాం, బహూశా ఒకవేళ సందేశాన్ని అందించే మన పద్ధతుల్లో తెలివి లేకపోవుట వలన "దేవుని రాయబారులు"గా మన ప్రభావాన్ని కోల్పోతే, మనము గొప్ప జ్ఞానము అను పాఠమును అభినందించుటకు ప్రయత్నించాలి మరియు మన అనుభవ పాఠములను ఆచరణలో పెట్టుటకు ఉపయోగపడే ఇతర మార్గాలలో లేదా ఇతర ప్రదేశాలలో సేవ చేయుటకు ప్రభువు అనుమతి కొరకు ఆయనవైపు చూడాలి. **R4357:2 (Hymn 275)**

## నవంబరు - 12

**"నిశ్చయముగా నేను నీకు తోడైయుందును." (నిర్గమకాండం 3:12)**

వాక్యము ద్వారా దేవుని పిలుపును లక్ష్యపరచి ప్రభువు యొక్క పనిలో ఏ భాగమునైనను సక్రమంగా చేయుటకు ప్రయత్నిస్తున్నప్పుడు ప్రతీ చోటను, ప్రతీ సమయమునందును ప్రభు ప్రజలకు పై వాక్యమే ప్రేరణ కలిగించును. దేవుడు మనకొరకును మనకు తోడైయుండగా చివరికి మనకు విరోధముగా ఎవరు విజయం సాధించగలరు? అనేకములైన ఇబ్బందులు, శ్రమలు, బాధలు మరియు నిరుత్సాహముల మధ్య మోషేతోను, అతని సేవయందును తోడైయుండిన దేవుడు తామే మనకు తోడైయుండును ఎందుకంటే మంటి ఘటములలో నూతన సృష్టి అను ఐశ్వర్యమును మనము కలిగియున్నాము, మనలోని బలహీనతలు, లోపములు మరియు మన హ్రస్వదృష్టి (మనము ముందు జాగ్రత్తలేనివారము) మొదలగు వాటి వలన మనకు నిశ్చయముగా ఇబ్బందులు, నిరుత్సాహాలు కలుగును. అటువంటి సందర్భములలో మనము ఎవరి యొక్క ప్రతినిధులుగా మరియు రాయబారులముగా నున్నామో, ఎవరిని సేవించుచున్నామో ఆయనవైపు మన నేత్రములను త్రిప్పుటయు మరియు **"నిశ్చయముగా నేను నీకు తోడైయుందును"** అనే ఆయన వాగ్దానమును గుర్తుకు తెచ్చుకొనుటయు మన కర్తవ్యమైయున్నది అనగా మనము ఊహించని, మనం ఎరుగని తిన్నగా లేని మార్గముల ద్వారా అయినను చివరికి మనం జయం కలుగును. ఎటువంటి సందర్భములు ఎదురైనప్పటికిని అవి చివరికి మనకు ప్రయోజనకరముగాను, మన గురువు యొక్క మహిమార్థముగాను ఉన్నదని రుజువు చేయబడును. **R2910:1 (Hymn 126)**

## నవంబరు - 13

**"మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి." (ఆమోసు 4:12)**

దేవుని సంధించుటకు మరియు గుణలక్షణాలను గూర్చిన ఆయన తీర్మానాలను వినుట కొరకు సిద్ధపడుటకు సరియైన మార్గమేదనగా సాధారణముగా ఎదురుచూచునట్లుగా కాదు, మనకు వ్యాధి లేదా మరణము సమీపించుచున్నదని అనిపించినప్పుడు లేదా గొప్ప ఆపద కలిగినప్పుడు దైవభక్తి

కలుగునట్లు నడుచుకొనవలెను. మనం క్రీస్తులో విశ్వాసులుగా మారిన క్షణం నుండి, పాపము విడిచి, క్షమాపణ కోరి, దేవుని అనుగ్రహానికి అర్హులుగా మారినప్పుడు, ఆయనకు మన శరీరములను సజీవయాగముగా సమర్పించుటకు ప్రేరేపించబడినందున సహవాసము కలిగియుండునట్లు ఆయన ఆత్మను ఆయన యొద్ద నుండి పొందుకొనెదము. ఇది క్రమంగా క్రీస్తు యొక్క పాఠశాలకు ప్రవేశ మార్గము యిదియే అని రుజువు చేస్తుంది, అక్కడ వారు దేవుని కుమారులుగా బోధించబడతారు, తమ విమోచకుడైన క్రీస్తు యొక్క మహిమకరమైన రాజ్యము నందు ఆయనతో కలిసి గొప్ప పని చేయుటకై సిద్ధపరచబడుదురు. వారు కృప యందు, జ్ఞానమందు పెరిగేకొద్దీ దైవిక అనుగ్రహమును ప్రశంసించుటకు ఎదుగుదురు, ఇటువంటి హృదయ వైఖరిని కలిగినవారు ఏ సమయమందైనను వారి దేవున్ని సంధించుటకు సిద్ధముగా ఉందురు. నిజమే, ఆయనను వారు సంధించుట యిప్పటికే ఆరంభమాయెను, మరియు ఈ పని యొక్క ఆనందమైన కొనసాగింపును అడ్డగించు ఏ కార్యమైనను నిజముగానే గొప్ప ఆపదలో ముగియును. **R4234:5 (Hymn 162)**

## <u>నవంబరు - 14</u>

### "చూడక నమ్మినవారు ధన్యులని..." (యోహాను 20:29)

ప్రస్తుతము, చీకటిగా నున్నప్పుడు, నీతి సూర్యుడు అతని స్వస్థపరచు కిరణాలతో ఉదయించుటకు మునుపే, అన్నీ సందేహాలను, భయములను మరియు అవరోధాలను తరిమివేయుటకు దేవుడు విశ్వాసముపై ఒక బహుమతిని పెట్టెను. ఆ దృఢమైన విశ్వాసమును కలిగి, అభ్యసించినవారు మాత్రమే ఫలానా బహుమతులు, ప్రత్యేక అధికారములు, అవకాశములు మరియు ఆశీర్వాదములను పొందుకొనెదరు. ఈ సువార్తయుగపు చిన్నమందను గూర్చి మనము **"వెలిచూపు వలన కాక విశ్వాసము వలననే నడుచుకొనుచున్నాము" - (2 కొరింథీ 5:6)** అని వ్రాయబడియున్నది. మనము **"అదృశ్యుడైనవాని చూచుచున్నట్లు"** ఓర్చుకొనుచున్నాము **- (హెబ్రీ 11:27);** విశ్వాసకంటితో మాత్రమే చూడగల యొక కిరీటము మరియు సింహాసనము కొరకు మనము పరుగెడుతున్నాము. పరలోకము నుండి మాట్లాడు ఆయన స్వరమునకు మనము

విధేయులైయున్నాము, అయితే ప్రస్తుతము అతని స్వరము ఇంకను స్వల్పముగా నున్నది, దీనిని కొద్దిమంది మాత్రమే అనగా దృఢమైన విశ్వాసము కలిగినవారు మాత్రమే వినగలరు, దానిని అంగీకరించి, గ్రహించి అభినందించగలరు. క్రమముగా ఒక కాలము వచ్చుచున్నది. అప్పుడు ఈ స్వల్ప స్వరం భూమిని కంపింపచేయును, తద్వారా సమస్త భూమియు దేవుని గూర్చిన జ్ఞానముతో నిండును. అప్పుడు అందరు చక్కగా విధేయత చూపి, ఆశీర్వాదము పొందుకొనెదరు. అయితే ప్రస్తుతము విధేయులై, మనకు మాదిరిగా యుంచిపోయిన యేసుప్రభుగారి అడుగుజాడలను అనుసరించుచూ దానికొరకు భూసంబంధమైన సౌలభ్యము లేద వసతులను, ఆసక్తులను లేదా దేనినైనను త్యాగముచేయువారు గొప్ప ఆశీర్వాదమును పొందుకొనెదరు. ఈ ఆశీర్వాదము ప్రస్తుత జీవితమునకు సంబంధించినది మాత్రమేగాక, రాబోవు యుగముల యందును మహిమ, ఘనత మరియు అమరత్వమును తెచ్చును. **R2804:5 (Hymn 46)**

## <u>నవంబరు - 15</u>

**"కుంటికాలు బెణకక బాగుపడు నిమిత్తము మీ పాదములకు మార్గములను సరళము చేసికొనుడి." (ఆమోసు 4:12)**

అపొస్తలుడు చెప్పుచున్నదానికి అర్థమేమిటి? మనము నిజముగానే ఒక మార్గమును సరళము చేయుటను లేదా నేరుగా మన పాదములను గూర్చి ఆయన చెప్పుట లేదని అందరు అంగీకరించుదురు. స్పష్టముగా అపొస్తలుడి బోధ ఏమిటంటే, ప్రభువు యొక్క ప్రతీ గొర్రెయు ఎక్కువ లేదా తక్కువ భూసంబంధమైన లోపము (అపరిపూర్ణత)ను కలిగియున్నది, దీనినే కుంటితనముగా చెప్పుచున్నాడు, దీని కారణముగా అతని(గొర్రె)కి మన ప్రభువు యొక్క అడుగుజాడలలో స్థిరమైన పురోగతి సాధించడం కష్టమవుచున్నది. శారీరకముగా మరియు మానసికముగా మన బలహీనతలేమిటో మనము కనుగొనినప్పుడు, మన జీవన విధానాన్ని తదనుగుణంగా రూపొందించడానికి ప్రయత్నించాలని, తద్వారా మార్గంలోని ఇబ్బందులను మరియు విరోధి యొక్క చిక్కులను అధిగమించగలుగుతామని ఆయన కోరుచున్నాడు. అనవసరంగా మన బలహీనతలను తీవ్రతరం చేసి

మరియు ఉత్తేజపరచి తద్వారా మనల్ని మరింత మందకొడిగా మార్చకుండా ఇటువంటి ఒక ఇవిధానమును ఎంచుకొనుటకు ద్వారా మనము మార్గములను సరళము చేయుదుము. మనము కుంటితనము (మందకొడి)ని అధిగమించడానికి ప్రయత్నించాలి, అలా చేయాలంటే, "శోధనలో మమ్మును విడిచిపెట్టకుము" అని ప్రార్థించడమే కాక, అన్నివిధాలా శోధనను తప్పించుకొనుటకు ప్రయత్నించాలి. దీన్ని మనం ఎలా చేయాలి? మన సంకల్పము లేదా నిర్ణయాల అభ్యాసము ద్వారా అనగా మానసిక తీర్మానాల ద్వారా లేదా మరొక మాటలో చెప్పాలంటే, సరైన మార్గాన్ని చేపట్టుట కొరకైన మన తీర్మానాలను గూర్చి ప్రభువుకు ప్రతిజ్ఞలు లేదా గంభీరమైన వాగ్దానాలు చేయుట ద్వారా మనం చేయవచ్చునని మేము జవాబిస్తున్నాం. కావున, ఎవరైనా మన వాక్యంలో అపొస్తలుడు చెప్పిన ఆజ్ఞను అనుసరించి, ప్రభువుకు ప్రతిజ్ఞలు చేసినట్లైతే, అతడు ఒక విజయమును మరియు దైవిక ఆమోదమును పొందుకొనవలెనంటే, అతడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుటలో నమ్మకముగా ఉండాలి. **R4348:2 (Hymn 135)**

## <u>నవంబరు - 16</u>

**"దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు." (ప్రకటన 15:4)**

వధువు తరగతి సభ్యులుగా మరియు క్రీస్తుతో ఉమ్మడి వారసులుగా నుండ ఆశిస్తున్న మనము దేవుని దాసుడగు మోషే కీర్తనయు మరియు గొఱ్ఱెపిల్ల కీర్తనను పాడుటకు నేర్చుకొని యుండవలెను, ఎందుకంటే **"గొఱ్ఱెపిల్ల శక్తియు, ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడు".** ఈ కొత్త కీర్తన ప్రజలందరికి కలుగబోవు గొప్ప సంతోషము నిచ్చే సువార్త అని మనము తెలుసుకొని, ఎంతమేరకు దానిని నేర్చుకొనియున్నాము, ప్రస్తుతం ఏమేరకు పాడగలుగుతున్నాము అని తెలుసుకొనుటకు ఆసక్తి కలిగియున్నాము. ఈ పాఠము నేర్చుకొనుట ఒక జీవితకాల ధ్యానమని మనము నిజముగా కనుగొనుచున్నాము. వినడానికి చెవులుగలవారికి దేవుని సాక్ష్యము నిచ్చుట వలన నిందలు, ఇబ్బందులు, వ్యతిరేకతలు వచ్చినను దేవుని గూర్చి సాక్ష్యమిచ్చు ప్రత్యేక హక్కు యందు మనము సంతోషించుచున్నాము. మన

విశ్వాసం మరియు సహనమును కొనసాగించవలెను, మనము అందముతో కూడిన దేవుని రాజ్యము కొరకు మరియు ఆశీర్వాదకరమైన విషయాల కంటే మరింత సమర్థవంతంగా ఇతరులకు చెప్పుటకు మనలో మహిమకరమైన "మార్పు" కొరకు మనము వేచియుండాలి. **R4236:5 (Hymn 79)**

## నవంబరు - 17

**"యేసుక్రీస్తు నిన్ను స్వస్థపరచుచున్నాడు..." (అపొస్తలుల 9:34)**

అపొస్తలుడగు పేతురు లుద్దలో ఐనెయా అను పక్షవాత రోగిని కనుగొని ఈ వాక్యము చెప్పి స్వస్థపరిచెను. ఈ ఐనెయా పరిశుద్ధులలో ఒకడని మాకు చెప్పబడలేదు, అనుమానమే. అయితే ఇతను పరిశుద్ధులలో కొందరికి స్నేహితుడైయున్నాడు, కావుననే అపొస్తలుల దృష్టి అతని వైపు ఆకర్షించబడింది. అదడు 8 సంవత్సరాలుగా మంచము పట్టబడి నిస్సహాయ స్థితిలో ఉండెను. స్వస్థత చేకూరుట ఒక అద్భుతమని నిరూపించబడెను. తద్వారా ఈ విషయము పలు ప్రాంతాలలో వ్యాపించెను, ఫలితముగా అనేకులు ప్రభువు వైపుకు త్రిప్పబడి, సంఘమునకు వచ్చుటకు ఈ విషయము ఒక కారణంగా ఉండెను. కావున దేవుడు సంఘమును స్థాపించి ఎవరైతే హృదయమందు సరియైన వైఖరిని కలిగియున్నారో, వారిని సంఘమునకు తీసుకొనివచ్చుటకు అప్పుడు అద్భుతాలను ఉపయోగించెను, ఇప్పుడైతే వేరే పద్ధతులను దేవుడు వినియోగిస్తున్నాడు. ఈ అద్భుతాలు చాలా కాలముగా కొనసాగలేదు, అపొస్తలులతోనే నిలిపివేయబడెను, ఎట్లనగా వీరు రోగులపై తమ చేతులు ఉంచుట ద్వారా మాత్రమే స్వస్థపరచు వరములు మొదలగునవి అనుమతించబడెను, ఈ పన్నెండు మంది అపొస్తలులకు వారసులు లేరు - పరలోకపు యెరూషలేము పన్నెండు పునాదులను తప్ప వేరే పునాదులను కలిగియుండలేదు, వాటి యందు 12 మంద్ అపొస్తలుల పేర్లు తప్ప వేరే ఎవరి పేర్లును రాయబడియుండలేదు. **R2987:5 (Hymn 264)**

## నవంబరు - 18

**"నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు." (ఆదికాండము 12:2)**

ఈ వాక్య నెరవేర్పు యిదివరకే మన హృదయాల్లో ప్రారంభమైంది, కానీ అది ముగింపు కాదు, సంపూర్ణత కాదు, వాగ్దానాల యొక్క అంతిమ అర్థం కాదుబీ ఈ పరిశుద్ధ దేశం (సంఘమగు క్రీస్తు శరీరము) దేవుని మహిమగల రాజ్యంగా దైవిక ఆశీర్వాదం మరియు దైవిక శక్తితో నింపబడినప్పుడు నిజముగానే గొప్పగా ఉంటుంది. ప్రభువు తన ఆత్మ ద్వారా మన హృదయాలలో ప్రకాశవంతంగా వెలిగించిన వెలుగును ఇతరులపై ప్రకాశింపజేయడం మన ఆశీర్వాదకరమైన హక్కుగా నుండగా, మనం గొప్ప ఆశీర్వాదం ఇచ్చు సమయం ఇంకా భవిష్యత్తులో ఉంది. **"నీ రాజ్యము వచ్చునుగాక. నీ చిత్తము భూమి యందును నెరవేరునుగాక"** అని మనము ప్రార్థించుచున్న కాలానికి చెందినది. మన పేరు ప్రస్తుతం చెడుగా కొట్టివేయబడినను, శరీరమగు సంఘ శిరస్సు మీద పడిన నిందలు అతని సభ్యులగు మనపై కూడా పడవచ్చు, అయినప్పటికి క్రీస్తు పేరు భూమి యందంతట గొప్పగా ఉండవలసిన సమయం ఖచ్చితంగా త్వరలో వచ్చును మరియు మన పెండ్లి కుమారుని పేరు అతని వధువుగా మరియు ఉమ్మడి వారసులుగా మనకును పేరుగా నుండును. ఇప్పుడు పరిశుద్ధ దేశం చాలా తప్పుగా అర్థం చేసుకోబడి, విచిత్రమైన ప్రజలుగా పరిగణించబడుతుండగా అది పేద, గ్రుడ్డితనముగా నున్న, సాతాను చేత మోసపరచబడిన ప్రపంచమునకు మరియు శరీరము, శిరస్సగు క్రీస్తు మీద మోపిన చెడు అంతటికిని నామమాత్రపు సంఘమునకును ప్రతిగా వారిని ఆశీర్వదించడం ద్వారా, చెడుకి ప్రతిగా అత్యధికముగా మంచి చేయడం ద్వారా అనగా దైవిక అనుగ్రహానికి తిరిగే వారందరికి బోధించడం మరియు ఉద్ధరించడం ద్వారా తిరిగి చెల్లించు సమయము కొరకు సంతోషముతో మనము ఎదురు చూస్తాము. **R2847:2 (Hymn 310)**

## <u>నవంబరు - 19</u>

**"జయించువాడు వీటిని స్వతంత్రించుకొనునుబీ నేనతనికి దేవుడనైయుందును అతడు నాకు కుమారుడై యుండును." (ప్రకటన 21:7)**

ఇక్కడ చెప్పబడినవారు సువార్తయుగము నందు ఎన్నుకోబడిన వధువు సంఘము కాదు, కానీ మత్తయి 25వ అధ్యాయంలో చెప్పబడిన గొర్రెల తరగతికి

చెందినవారే. అటువంటి మానవులందరు మెస్సీయా గారి యుగము నందు ప్రభువు గొర్రెలుగా మారి, అతని స్వరమునకు విధేయులగుదురు. మెస్సీయా గారి యుగాంతమునందు తండ్రి యొక్క ప్రణాళిక ననుసరించి ప్రభువు మాటలకు విధేయులైనవారితో ఆయన **"నా తండ్రి చేత ఆశీర్వదింపబడినవారలారా, రండిబీ లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" - (మత్తయి 25:34)** అని చెప్పును. వారు మనకొరకు సిద్ధపరచబడిన రాజ్యము అనగా పరలోకరాజ్యమును స్వతంత్రించుకొనుటకు, ప్రభువుతో సహవారసత్వము కలిగియుండుటకును పిలువబడలేదు. అయితే కొనబడిన స్వాస్థ్యమగు భూమిని వారు స్వతంత్రించుకొందురు. అవిధేయత ద్వారా ఆదాము తానును, తమ బిడ్డలును కోల్పోయిన మంచిదగు భూలోక ఆశీర్వాదములన్నిటిని, యేసు ప్రభు తన విలువైన స్వరక్తముచేత విమోచించినందున వాటన్నిటిని పొందుకొనెదరు, యేసుక్రీస్తు మెస్సీయా యుగాంతము నందు తాను దయచేయు గొప్ప సత్యమును కృపను అంగీకరించిన ఆదాము పిల్లలందరిని మరలా మొదటి స్థితికి తీసుకొనివచ్చును, ఆయన ద్వారానే వీరందరును పునఃస్థితిని పొందుకొనెదరు, మరియు దేవుని కుమారులగుదురు, దేవుడు తామే వారి దేవుడుగా మరియు తండ్రిగా నుండును. **R2833:5 (Hymn 214)**

## <u>నవంబరు - 20</u>

**"యెహోవాకొరకు కనిపెట్టుకొని యుండుము." (కీర్తనలు 27:14)**

మనలో కొందరు ఏ విషయమందైనను దేవునికి ముందుగా వెళ్లుటకు ప్రయత్నించడం ప్రమాదకరమని అనుభవపూర్వకముగా నేర్చుకొనియున్నాము. మన స్వబుద్ధితో నడుచుకొనుటకు మనకు మనమే మార్గదర్శకముగా నుండుటకు కావలసిన వివేకము మన యొద్ద లేదు. నిజముగానే కవి వ్యక్తపరచినట్లుగా, "అధికముగా చిక్కులో బెట్టు విషయాల జోలికి వెళ్లటానికి మనము భయపడుతాము." కొన్ని సమయాల్లో మన యొక్క బలహీనమైన స్థితిని మనము గుర్తించగలిగినట్లైతే, ఈ విషయము మనలను అణకువగలవారిగాను యింకను ముందు జాగ్రతగలవారిగా మార్చును. మన సొంత ప్రయోజనాలు మరియు నిత్య

మహిమ మాత్రమేగాక, క్రీస్తు శరీరములోని ఇతర తోటిసభ్యుల ప్రయోజనాలు కూడా ప్రమాదంలో అనగా పందెంలో పెట్టపడియున్నది. నిర్లక్ష్యము లేదా తొందరపాటుతో కూడిన యొక మాట, ఆలోచింపక చేయు ఒక క్రియ, ఏ విషయమందైనను ఆలోచనలేమి హృదయమునకు ప్రతికూలమైన పరిస్థితులను ఏర్పరచును. మనము వాగ్దానము పొందుకొనియున్నను దేవుడు మనల్ని శోధన మూలముగా నడిపించి, వాటిని అనుగ్రహించును. **R4235:2 (Hymn 313)**

## <u>నవంబరు - 21</u>

**"నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులలో నుండి లెమ్ము, క్రీస్తు నీమీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నాడు." (యోహాను 20:29)**

విశ్వాసించి, మారుమనస్సు పొంది, ప్రతిష్ట చేసుకొని, ఆత్మతో జన్మించినప్పుడు నిద్రించుచున్న "నూతన సృష్టి" మేల్కొల్పబడెను, లోకము యొక్క నిజమైన పరిస్థితులను చూడటానికి మరియు తాను క్రీస్తులో ఒక నూతన సృష్టి అని గ్రహించడానికి అవగాహన చేసుకొను కన్నులు మరియు చెవులును తెరువబడెను, దీని తర్వాత అతని యొక్క బాధ్యత "లేవడము". అతడు మృతులలో నుండి లేవడమనగా కొత్త మనసు, కొత్త ఆలోచన కలిగి అతని మరణించునట్టి శరీరమును నూతన సృష్టికి తగినవిధముగా నియత్రించి, నిర్దేశించడమగును, దీనికి గట్టిగా ప్రయత్నించవలెను, అనగా నూతన సృష్టి యొక్క శక్తినంతటిని వినియోగించాలి, మరియు ఒకడు మేల్కొల్పబడిన తర్వాత పడుకొనుటకు లేదా నిద్రించుటకు ఎటువంటి ప్రయత్నము అవసరం లేదు కానీ, లేచుటకు అన్ని కండరాల వ్యాయామం అవసరం. లేవడమనేది ఒక తక్షణ చర్య కాదు గానీ, పూర్తిగా సాధించేవరకు ఒక కదలిక తర్వాత మరొక కదలిక అవసరమయ్యే ప్రక్రియ మరియు నూతన సృష్టి పాపం యొక్క మరణ స్థితి నుండి, పరిశుద్ధత, సత్యము మరియు నీతి నియమములకు విరోధముగా నడుచుకొనుట నుండి లేచేటువంటి ప్రక్రియ. దీనికి గాను అతడు అన్నీ విధాల ప్రయత్నించవలెను, ఇది సమయముతో కూడుకున్న పని. నిజముగానే మృతులలో నుండి లేవవలెనను అపొస్తలుని ఆజ్ఞను అనుసరించిన అనుభవజ్ఞులైన క్రైస్తవులందరును పైకి లేచు ప్రక్రియకు కొన్ని రోజులు, కొన్ని నెలలు, కొన్ని సంవత్సరముల శక్తివంతమైన

ప్రయత్నం అవసరమని కనుగొందురు, లోకములోని మానవాళికంతటికి సాధారణమైన తన సొంత మాంసము లేదా శరీరము యొక్క పడిపోయిన దోరణులను జయించుటకు శక్తివంతముగా ప్రయత్నించాలి. అతను పూర్తిగా పైకి లేచిన తరువాత కూడా తాను ఉద్దేశపూర్వకంగా పాపాన్ని ఆచరించడు లేదా ఏ కోణములోనైనను ఏ స్థాయిలోనైనను దానిని సమర్థించడని అతడు కనుగొనును. అయినప్పటికీ యింకను జాగ్రత్తతో నశించునట్టి శరీరము యొక్క బలహీనతలచేత చిక్కుబడకుండునట్లు లేదా ప్రపంచములోని ఆకర్షణల ద్వారా లేదా విరోధియగు సాతాను యొక్క శోధనలలో పడకుండునట్లు తన్నుతాను కాచుకొనవలెను. దేవుని కృపచేత తాను లేవనెత్తబడిన పాపము మరియు మరణము యొక్క కొన్ని కార్యములకు వ్యతిరేకముగా వాటిని ఎదుర్కొనవలెను. **R2967:1 (Hymn 20)**

## <u>నవంబరు - 22</u>

**"మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు..." (ఎఫెసీయులకు 5:20)**

జాతీయ స్థాయిలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకై ప్రత్యేక దినము ఏర్పరచినట్లుగా, పరలోక రాజ్య పౌరులమైన మనకు అటువంటి యొక ప్రత్యేక దినము అవసరము లేదు, గానీ ప్రతీదినము దేవుడు చేసిన మేలులన్నిటి కొరకు మనము కృతజ్ఞతాస్తుతులు అర్పించవలెను, మన రాజగు క్రీస్తు నీతిగల అధికారము చేత స్థాపించుచున్న "పరిశుద్ధ రాజ్యము" యొక్క శ్రేయస్సు కొరకు, దాని యొక్క సంతోష సమాధానము కొరకును దాని యొక్క గొప్ప విశ్వాసము కొరకు, ఆత్మీయ జ్ఞానాభివృద్ధి కలుగజేయు ప్రత్యేక సౌకర్యము కొరకు, అనేకమైన ఆత్మీయ ఆశీర్వాదముల కొరకును, దాని పరిపూర్ణమగు నియమాల కొరకును మరియు దాని యొక్క మార్గమును, గమ్యమును నిర్ణయించినందుకును, అభివృద్ధి కొరకును, దానికి ఆవశ్యకమగు క్రమశిక్షణ కొరకును, భవిష్యత్తులో ఘనత మరియు మహిమ పొందుటకై దానిని సిద్ధపరచుచున్నందుకు మనము తప్పక కృతజ్ఞతలు తెలుపవలసిన వారమైయున్నాము. ప్రపంచ ప్రజలు మరియు నామమాత్రపు క్రైస్తవులును కృతజ్ఞతలు తెలుపుదురు, నిస్సందేహముగా వారిలో అనేకులు నిజాయితీ గల హృదయముతో ప్రస్తుత జీవితములో దయచేసిన

సాధారణమైన ఆశీర్వాదములు అనగా గాలి, సూర్యరశ్మి, వర్షము, విస్తారమైన పంటల కొరకు, విదేశాలతో పోల్చినప్పుడు శాంతి, రుతువుల కొరకును కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అవును! ఆయన యొక్క విస్తారమైన కృప యందు, ఈ గొప్పదైన చక్కని ఆశీర్వాదములు నీతిమంతులకు మరియు అవినీతిపరులకు కూడా అందరికి సాధారణముగా దయచేస్తున్న దేవునికే మహిమ కలుగును గాక! వీటిని మనుష్యులందరు గుర్తించగలరు మరియు ఆలోచించగలరు. లోకప్రజలు వీటిని గుర్తించి సంతోషించుచు కొన్ని సందర్భాల్లో దేవుడు దయచేయునటువంటి నిజమైన గొప్ప ఆశీర్వాదములు అనగా మన ప్రేమ కల్గిన, దయాళుడైన తండ్రి నీతిపరులు, అవినీతిపరుల మీదను కురిపించు సాధారణమైన గొప్ప ఆశీర్వాదముల కొరకు ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుచుండగా మన హృదయములును వీటియందు సంతోషించుచు, అంతమాత్రమే గాక, దేవుని కుమారులైన మనపై వెదజల్లబడుతున్న ఉన్నత ఆత్మీయ మేలులు, ఆశీర్వాదముల కొరకు ఎల్లప్పుడును అన్నీ కార్యముల నిమిత్తమును తండ్రియైన దేవునికి యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలెను. **R1490:1 (Hymn 324)**

## <u>నవంబరు - 23</u>

**"మార్గమున ఏటినీళ్లు పానము చేసి ఆయన తల యెత్తును." (కీర్తనలు 110:7)**

మన గొప్ప ప్రభువగు యేసుక్రీస్తు పరలోకము నుండి వచ్చియుండినను అనుభవమను నది నీళ్లు పానము చేసి, తాను పొందిన శ్రమలచేత, తాను సహించిన కార్యములచేత జ్ఞానమును పొందుకొని, తద్వారా దేవుని యందు తనకు గల విశ్వాసమును అప్పట్లో రుజువు పరచుకొనవలసిన ఆవశ్యకత యుండిన యెడల. అదేవిధముగా ఆయన శరీరములోని సభ్యులందరును ఆయనతోపాటు పరలోకరాజ్య ఆశీర్వాదములను అనగా మహిమ, ఘనత, అమరత్వము, దైవీక స్వభావమును పంచుకొనుటకు నిరీక్షించినట్లైతే, వారును మార్గమున ఏటి నీళ్లు పానము చేయవలసిన సమాన ఆవశ్యకత యున్నదని మనము గ్రహించుచున్నాము. మన ప్రియుడైన, గురువైన యేసుక్రీస్తు ఏటినీళ్లు పానము చేయవలసిన సమయము వచ్చినప్పుడు ఆయన దానిని త్రాగెను, ఆ

సమయము గడ్చిపోయెను. అయినను ఆ సంఘటనలు, దాని నుండి పాఠములు మనల్ని ఉత్సాహపరచునట్లుగా పరిశుద్ధ గ్రంథమందు మనకు ముందుగా ఉంచబడియున్నది. దేవుని రాజ్యమునకు మనము సిద్ధపడుటకు అవసరమైన పాఠములను నేర్చుకొనవలసిన మరియు అనుభవముల ఏటినీళ్లని మనము త్రాగవలసిన సమయము ఇదియే. అనుభవములను ఏటినీళ్లని మనము రుచి చూచినంత మాత్రాన చాలదు, అనగా ఏదో కొంత విధేయత నేర్చుకొని యున్నాము, కొన్ని శోధనలను సహించాము, కొన్ని సందర్భాల్లో మనము శ్రమపడి, దాని ద్వారా కొంత వినయమును నేర్చుకొనియున్నామంటే సరిపోదు, తండ్రీ, నా చిత్తము కాదు, మీ చిత్తమే జరుగనిమ్ము! అని ఆనందముగా మనము చెప్పగలిగినంత వరకు మనము విడువక అనుభవముల ఏటినీళ్లని త్రాగుచూనే ఉండవలెను. మనము మార్గమున ఏటినీళ్లని పానము చేయనియెడల, యేసుప్రభు గారి మహిమలో మనకు పాలు లేదు. **R2936:1 (Hymn 222)**

## <u>నవంబరు - 24</u>

**"ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ... సూత్రము వెంబడి సూత్రము... యెహోవా వాక్యము మీకు వచ్చును." (యెషయా 28:13)**

క్రైస్తవుని యొక్క అనుభవమనేది క్రీస్తు పాఠశాలలో తీసుకొను ఒక ఎడతెగని శిక్షణ. ప్రతి దినము మనం దేవుని జ్ఞానం మరియు నీతి గురించి, మన గురించి అత్యధికముగా నేర్చుకొనుచున్నాము. ప్రతిదినము మనము ఈ పాఠములను నేర్చుకొనుచున్నందున, మనలోని తప్పులనెంచి, వాటిని సరిచేసుకొనుటకు అధికముగా నేర్చుకొనుచున్నాము. కావున మన సొంత లోపాలను లేద అపరిపూర్ణమైన విషయాలను కనుగొనుట యందు మనము తప్పక నేర్చుకొనవలసినదేమనగా, మనము అపరిపూర్ణులుగా నుంటూ ఇతరులు మాత్రం పరిపూర్ణులుగా నడుచుకొనవలెనని మనము ఎదురుచూడకూడదు, మరియు క్రీస్తు శరీరమందు సభ్యత్వము కొరకు ఆవశ్యకమైన పరిపూర్ణత మరియు ఐకమత్యమునకు సంబంధించి వారు కలిగియున్న ఉన్నతమైన ఆదర్శాలను ఉదాహరణతో మరింత స్పష్టపరచుటకుగాను వారు చేయు ప్రయత్నాలను మనము తప్పక గౌరవించవలెను. **R5124:3 (Hymn 198)**

## నవంబరు - 25

**"పక్షిరాజు తన గూడు రేపి..." (ద్వితియోపదేశకాండం 32:11)**

కొన్ని సమయాల్లో ఇదేవిధముగా దేవుడు శోధనలు, బాధలు మొదలగు వాటిని అనుమతించవచ్చును. తద్వారా కొన్ని సమయాల్లో ఎంతో విలువైన ఆసక్తి కోల్పోవుచున్నట్లుగా అనిపించవచ్చును. తద్వారా ఏర్పడే కరుకైన, నిర్బంధించు పరిస్థితులు కొన్నిసార్లు దేవుని పిల్లలను విస్మయపరచును. అయినను దైవీక పర్యవేక్షణ యందు గూడును రేపుట మరియు ఆయన ప్రజలపై బాధ్యతను వేయుట ద్వారా అవి వారికి ప్రయోజనకరముగా మారి, వారిని బలపరచి మరియు సహాయము చేయును. అప్పుడు విశ్రమించు సమయమును, ఆత్మీయమైన ఉపదేశము, ఓదార్పును పొందు సమయము మరియు కృప యందు, జ్ఞానమందు ఎదుగుదలను పొందుకొను సమయము లభించును. గూడు రేపబడుచున్న సమయము లేదా పరిస్థితుల యందున్నవారు దేవుని పూర్వ వివేకముచేత సరియైన విధముగా అభ్యసించబడి మరియు ఆయన చేత బోధింపబడి ఆయన సేవయందు అనగా ప్రేమ, సత్యము, నీతి యొక్క సేవయందు అత్యధికముగా చురుకుగా మార్చబడువారు సంతోషించుదురు. **R4335:2 (Hymn 307)**

## నవంబరు - 26

**"ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదును." (అపొస్తలుల కార్యములు 9:16)**

శ్రమపడవలెనను దేవుని మాటలలో దేవుని సేవ కొరకు కాకుండా వేరే ఇతర సేవల గురించి ఎక్కడైనా చెప్పబడుతున్నదా? ఖచ్చితంగా లేదు. మన ప్రభువు ఎంతో నిజాయితీ గలవాడు. ఇంకను వాస్తవమును మరుగు చేసి ఏవిధమైన తప్పుడు భావనతోను ప్రభువు తన శిష్యులను పిలువలేదు గానీ, శ్రమ కలుగును అని చెప్పియే వారిని పిలిచెను. మనము ఆయనతో శ్రమపడుటకు అనగా ఆయనకు మనల్ని త్యాగబలిగా అర్పించుటకు, భూసంబంధమైన విషయములను లేదా ఆసక్తులను త్యాగము ఛేయుటకు ఆయనతోపాటు సిలువ మోయుటకు పిలువబడ్డాము. వీటి ద్వారా మనం ఆయన ఆత్మ ద్వారా జన్మింపబడియున్నామని రుజువు పరచుటకును పిలువబడ్డాము. ఈ అనుభవాలు

మన హృదయముల యందు విస్తారముగా పారి, దేవుని యొక్క ప్రియ కుమారునితో సారుప్యము కలిగియుండునట్లుగా మనల్ని మార్చును. దీనిని విశ్వసించుట ద్వారా యేసుక్రీస్తు రాజ్యములో మన విమోచకుడగు ఆయనతో పాటు ఉమ్మడి వారసత్వమను బహుమానమును పొందుకొనెదము, అయితే వేరు ఏవిధము చేతనైనను ఎవరైనను పరలోకరాజ్య ఆశీర్వాదమును పొందుకొనలేరు. దీనిని అపొస్తలుడు చక్కగా గ్రహించి ప్రభువు యొక్క శిష్యులెవరైనను వారి శరీరమందు క్రీస్తు యొక్క శ్రమలను ఎంత అధికముగా పంచుకొనెదరో, వారు **"ఆయన శరీరమందు సభ్యులు"గా** నుండుట ద్వారా ఆయన క్రమముగా మనకు బయలుపరచు మహిమ యందు అంత అధికముగా పాలు పంచుకొనెదరు. ఇక్కడ "నా నామము కొరకు" అను వ్యక్తీకరణ సమగ్రమైనది. ఇది దైవీక ప్రణాళికతో సంబంధం కలిగిన ప్రతీ విషయాన్ని సూచిస్తుంది. మెస్సీయా అగు యేసుప్రభు ఈ దైవీక ప్రణాళిక యొక్క కేంద్రమైయున్నాడు. సత్యము ముఖ్యముగా యేసుప్రభుగారి నామముతో మాత్రమే సంబంధితమైయున్నందున "నా నామము కొరకు" అను మాట సత్యము కొరకైన శ్రమలను కూడా సూచిస్తున్నది, మరియు సహోదరుల కొరకైన శ్రమలను కూడా సూచిస్తున్నది, ఎందుకనగా వారు క్రీస్తుగా పేరు పెట్టబడి ఆయన శరీరమందు సభ్యులుగా నుండి ఆయనయందున్నారు, మరియు "నా నామము కొరకు" అను మాట మెస్సీయా రాజ్యము యొక్క పనులన్నింటిని మొత్తముగా సూచిస్తున్నది, ఎందుకనగా క్రీస్తే దానికన్నింటికి తలయైయున్నాడు, ఆయన యొక్క పేరు మరియు ఘనత వాటి అన్నీ కార్యములతో సంబంధం కలిగియున్నది. కావున, ఈ విలువైన నామమునకు మనం నమ్మకము కలిగియుండునట్లు మరియు పైన పేర్కొన్న ప్రతీ విధమైన విషయములన్నియు ఈ నామముతోనే ముడిపడియున్నందున, ప్రత్యక్షముగా లేదా పరోక్షముగానైనను మనకు వచ్చు ఎటువంటి శ్రమలయందైనను మనము సంతోషించెదము. **R4356:4 (Hymn 177)**

## నవంబరు - 27

**"దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను**

**గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.” (అపొస్తలుల కార్యములు 20:28)**

ప్రతిచోటా పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది, ఎందుకంటే ప్రతి శోధనలోను అత్యంత ముఖ్యమైనవారును మరియు అనుగ్రహప్రాప్తులును తీవ్రమైన ముట్టడులు మరియు పరీక్షలను కలిగియుంటారు. అందువల్ల అపొస్తలుడు **“సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి”** అని ఉపదేశిస్తున్నారు. అదేవిధంగా మేము స్వచ్ఛమైన హృదయమును కలిగి, నిస్వార్థపరులగు పెద్దలు మానవాళికి ప్రేమ మరియు శుభాకాంక్షలను తప్ప మరేమియు కలిగియుండరాదని మరియు వారు పరిశుద్ధాత్మ ఫలాలు మరియు కృపలతో అత్యధికముగా నింపబడియుండాలి, మందను గూర్చి విశేష జాగ్రత్త వహించాలని పెద్దలకు బోధిస్తున్నాము. మంద ప్రభువుదనియు మరియు మందను గూర్చిన బాధ్యతను ప్రభువు మీకు అప్పగించెననియు గుర్తుంచుకొనుడి. గొప్ప ప్రధాన కాపరికి లెక్క అప్పగించ వలసినవారివలె మీరు వారి ఆత్మలకు కావలి యుండాలని గుర్తుంచుకొనుడి. అన్నింటిలోను ప్రధానమైనది ప్రేమ అని మరియు బోధనలను నిర్లక్ష్యపరచక ప్రభువు శరీరంలోని వివిధ సభ్యులలో ఆయన ఆత్మను అభివృద్ధిపరచుటకు విశేష జాగ్రత్త కలిగియుండుడి, తద్వారా వారు తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యమునకు పాత్రులగుదురు మరియు దైవిక చిత్తానుసారం ఈ చెడ్డ దినములలో తప్పులు చేయకుండా, క్రీస్తులో, ఆయన శరీరముగా, ఆయన సభ్యులుగా, ఆయనతోపాటు బలి ఇచ్చువారిగా, ఆయనతోడి వారసులుగా క్రీస్తులో పూర్తిగా నిలబడుటకు సమస్తమును నెరవేర్చినవారై యుండాలి. **R4346:5 (Hymn 183)**

## <u>నవంబరు - 28</u>

**“దేవుడు వెలుగైయున్నాడుబీ ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు.” (1 యోహాను 1:5)**

లేఖనాలు దేవున్ని ఒక వెలుగుగా సూచిస్తున్నది. ఆయన ప్రత్యక్ష గుడారములో షకీనా మహిమ అని పిలువబడేటువంటి కరుణాపీఠముపైని మిక్కిలి

ప్రకాశమైన వెలుగుచేత సూచించబడ్డాడు. మన ప్రభువైన యేసు కూడా పరిశుద్ధాత్మ వెలుగుచేత నింపబడి **"నిజమైన వెలుగు"**గా **(యోహాను 1:9)** పిలువబడెను. ఆయనే తన యొక్క అనుచరులని చూచి **"మీరు లోకమునకు వెలుగైయున్నారు...మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి"- (మత్తయి 5:14,16)** అని చెప్పెను. అదేవిధముగా పెంతెకొస్తను పండుగ వచ్చినప్పుడు దైవిక శక్తి నాలుకలు విభాగింపబడినట్లుగా నుండు అగ్ని జ్వాలలు ద్వారా కనుపరచబడెను - **(అపొస్తలులు 2:1-4).** అదేవిధముగా దీపము నుండి కాంతి, దాని జ్వాలలు ఎలా ప్రసరించునో అలాగే పరిశుద్ధ గ్రంథములోని ఆయన మాటల నుండి ప్రభువు ఆత్మ ప్రసరించునని చిత్రీకరించబడియున్నది. **"నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు (అడుగుజాడలకు) వెలుగునైయున్నది"** అని **(కీర్తన 119:105)** చదువుతున్నాము. పరిశుద్ధాత్మ జ్ఞానము మరియు కృపగల మాటల ద్వారా పరిశుద్ధ ప్రేమ యొక్క జ్వాల లేదా వెలుగు, తండ్రి యొక్క మరియు కుమారుని యొక్క పరిశుద్ధాత్మ మన హృదయములలో వెలిగింపబడియున్నది. ఈ వెలుగు (పరిశుద్ధాత్మ)ను మనము ఎంతగా సత్యముతో పోషిస్తామో, అంతగా ప్రభువు ఆత్మను కలిగియుండి, లోకములో మండుచున్న మరియు ప్రకాశించు వెలుగు లేదా దీపములుగా నుందుము. **R4419:4 (Hymn 36)**

## నవంబరు - 29

**"నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడనుబీ మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను." (ప్రకటన 1:18)**

సువార్తకు సంబంధించి మన యేసుప్రభు యొక్క పునరుత్థానము కంటే ముఖ్యమైన పాఠము ఏదియు లేదు. యేసు మరణం నిజముగా ఆయన ప్రేమను, తండ్రి మన యెడల కలిగిన ప్రేమను మనకు ప్రదర్శిస్తున్నది. అయితే దైవిక ప్రణాళిక యందు ఒక మనుష్యుడు యేసు మరణం నుండి తన ప్రయోజనాలను పొందుకొనవలెనంటే మృతులలో నుండి ఆయన తప్పక లేవాలి మరియు ఆయన మనకు రక్షణకర్తగా మరియు విమోచకుడిగా మారాలి. మరణించిన ఒక క్రీస్తు

మనకు రక్షకుడగుట అసాధ్యము, కనుకనే ఆయన **"నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు"- (యోహాను 14:19)** అని ప్రకటించెను. లేఖనాధార ములతో ప్రస్తుతము పూర్తిగా నెరవేర్చబడుతున్నది, మనమును మెస్సీయా గారి యుగపు పునరుత్థానము యొక్క ఉదయమునకు వచ్చినందున ఈ సంతోషము మన హృదయములను పులకరింపజేయుచున్నది మరియు తద్వారా ప్రభువు అందరి ముఖముల నుండి కన్నీటిని తుడిచివేయునను వాగ్దానము నెరవేరును. **R4147:2; 4175:2 (Hymn 111)**

## <u>నవంబరు - 30</u>

**"దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను,.. విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము." (హెబ్రీయులకు 10:21,22)**

దేవుని బిడ్డ దేవునికి సమీపముగా ఉండాలంటే, ఆశీర్వాదకరమైన తండ్రి యొక్క చిరునవ్వుతోకూడిన అంగీకారమును నిరంతరం గ్రహించాలంటే, అతడు దేవుని పట్లను, మనుష్యుల పట్లను నేరారోపణ చేయని ఒక మనస్సాక్షిని అనగా నేను ప్రభువునకు ప్రియమైనదానిని చేయుటకు గట్టిగా ప్రయత్నిస్తున్నానని నిజాయితీగా చెప్పగలిగే మనస్సాక్షిని, అది బలియర్పణతో కూడిన నా నిబంధనకు పూర్తి సామరస్యం కలిగియుండాలి, నిజాయితీగా నీతిమంతుల అంగీకారమును పొందే పనిని చేయడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నానని చెప్పగలిగే మనస్సాక్షిని తప్పక కలిగియుండాలి. రాజరిక యాజక సమూహములో సభ్యులుగా నుండుటకు మరియు ప్రభువుతో ఏలునట్లు ఆయన సేవలో తమ జీవితాలను త్యాగము చేయుటకు తమ్మునుతాము ప్రతిష్ఠించుకొనినవారు ఇటువంటి మనస్సాక్షిని కలిగియుండనట్లైతే, వాటికంటే తక్కువైన క్రియలేవియు అనుమతించదగినవి కావు. మనలో ఈ మంచి పనిని ప్రారంభించినవాడు ఎప్పటికీ మారడని, మనం మన హృదయాలను ఆయనతో సామరస్యము కలిగియుండునట్లు కాచుకొనినట్లైతే, మన పాపములకు చేయబడిన గొప్ప ప్రాయశ్చిత్తమునందు మన విశ్వాసం యింకను దృఢముగా స్పష్టపరచబడి మరియు నిరంతరం ఆయన యొద్దకు వెళ్లి మన నిబంధనను నూతన పరచుకొనుచున్నట్లైతే, మనకు

కలిగినవన్నియు త్యాగమను బలిపీఠము మీద ఉంచినట్లైతే, ప్రభువు తనదైన రీతిలో దానిని దహించనిద్దాం, మన సొంత చిత్తము, మనం కోరుకొను రీతిలో వినియోగించబడాలని మనము కోరుకొనకూడదు, కానీ ఆయన చిత్తప్రకారమే మాత్రమే దహించబడాలని కోరుకొనుచున్నట్లైతే, మనలో ప్రారంభించబడిన మంచి పని పూర్తియగును, మన ప్రభువు యొక్క నిరంతర రాజ్యములోనికి మనము ఆనందముతో ప్రవేశిస్తాము మరియు **"భళా, నమ్మకమైన మంచి దాసుడా!"** అను అంగీకారముతో కూడిన ఆయన యొక్క ఆశీర్వాదకరమైన మాటలను వింటాము అను పూర్తి విశ్వాసమును కలిగియుండుటకు మనకు అన్నీ కారణాలున్నాయి అని మనము ఎన్నటికి మరువకయుందము. **R5425:2,5 (Hymn 241)**

## డిశంబరు - 1

**"యేసు - తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి - యిదిగో నీ తల్లి అని చెప్పెను. ఆ గడియ నుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను." (యోహాను 19:26-27)**

మన ప్రభువు తన గురించి తాను ఆలోచించవలసిన సమయము నందు కూడా ఇతరులను గురించి ఆలోచిస్తూ ఆరాటపడెను. ఆయన పరిచర్య చేసిన కాలమంతయు మంచియే చేయువానిగా సంచరించెను. కావున తాను మరణించు చివరి గడియలోను ఇతరుల సంక్షేమమును గూర్చి, మంచి చేయుటకే ఆలోచించెను. ఎట్లనగా పైన చెప్పబడిన యేసుప్రభుగారి మాటలలో ఆయన తాను ప్రేమించిన శిష్యుని పిలిచి, తన తల్లిని సంరక్షించుమని అప్పగించెను. ఇది ఎంత అందమైన ఒక పాఠము. ఇది మన ప్రభువు యొక్క గొప్ప హృదయము, దయా గుణము ఎలా వున్నదని చూపుచున్నది, మరియు మన సొంత శోధనలు, ఇబ్బందులు చిన్నవైనను పెద్దవైనను వాటినే మనము పూర్తిగా పెద్దదిగా చూపించుకొనువారముగా నుండకూడదని మనకు బోధించుచున్నది, అయితే మనము మనవలే ఇతరులు కూడా ఆశీర్వాదములు పొందు నిమిత్తము ఆలోచిస్తూ, వారి యెడలను దయ కలిగి, వారి భారములు భరించువారిగా నుండి, తాత్కాలికమైన లేదా ఆత్మీయ విషయమైనను మనం మన సంరక్షణ యందున్నవారికి అన్నివిధాలా సహాయము చేయువారిగా నుండవలెను. **R4173:1 (Hymn 312A)**

## డిశంబరు - 2

**"ఆయన ద్వారానే మనము...ఒక్క ఆత్మ యందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము." (ఎఫెసీ. 2:18)**

మనం తరచుగా కృపాసనము నొద్దకు వెళ్లకపోతే, ప్రక్క త్రోవకు మళ్లించబడి ఎన్నడును సురక్షితముగా నుండలేము. మనం మనలోనికి శక్తి ప్రవహింపజేయునటువంటి గొప్ప జలపాతమునకు సమీపముగా నుండనియెడల మనం దానితో నింపబడియుండలేము. మనం ప్రతీదినము మన యొక్క

భూసంబంధ మంటి ఘటములను ఈ పరలోక జలపాతమునొద్దకు నింపబడునట్లు తీసుకొనివెళ్లవలెను, ఎందుకంటే మనము కారెడు పాత్రలై యున్నాము. మనలో మనం కోరుకొను వేగవంతమైన ఆత్మీయ ఎదుగుదల కనబడనియెడల, వెంటనే నిరుత్సాహపడిపోకూడదు. తీవ్రమైన తుఫాను కలిగినను పడకుండా నిలిచియుండు బలమైన, దృఢ నిర్మాణము గలిగిన చెట్లు ఒక రోజులో అభివృద్ధి చెందలేదు, అయితే చాలా నెమ్మదిగా, క్రమముగా ఎదిగి దృఢముగా మారెను. **R5912:5 (Hymn 229)**

## డిశంబరు - 3

**"కొందరు అసూయచేతను కలహబుద్ధిచేతను, మరి కొందరు మంచిబుద్ధిచేతను క్రీస్తును ప్రకటించుచున్నారు." (ఫిలిప్పీ 1:15)**

తమ్మును తాము మహిమపరచుకొను ఆశయాలతో మనము సత్య సేవ చేయకుండా, సత్యము కొరకైన ప్రేమ, ప్రభువుపై కలిగిన ప్రేమ మరియు దేవుని ప్రజలైన సహోదరులపై గల ప్రేమతో సత్యము చెప్పువారిగా నుండునట్లు మనల్ని మనము కాచుకొనియుందుము. ప్రేమచేత ప్రేరేపించబడి చేయు ఏ కార్యమందైనను ప్రేమ అనేది సహదాసులందరి యెడల వినయము, సహనము, ఔదార్యము మరియు ప్రేమ గలిగి నడుచుకొనుట ద్వారా తన్నుతాను కనపరచును. మనము **"అందరియెడల సాధువుగా నుందము"**గాక - **(2 తిమోతి 2:26, తీతు 3:2).** మనము **"దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గము"ను (ఎఫెసీ 6:17)** ధరించుకొందాం, అది శక్తివంతమైనదై, త్వరపడి మనలోని సమస్తమును విభజించి, అనవసరమైన వాటన్నింటిని కత్తిరించివేయును. **R4803:5 (Hymn 182)**

## డిశంబరు - 4

**"దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నదిబీ మీరు ఆ ఆలయమై యున్నారు." (1 కొరింథీ 3:17)**

మీరు ఆ ఆలయమైయున్నారని చెప్పబడిన దేవుని యొక్క సంఘము,

ఆలయము యొక్క నిర్మాణానికి సంబంధించిన పాఠము ఏమనగా లోకానుసారమైన మనుష్యులు, లోకానుసారమైన పద్ధతులు, లోకానుసారమైన మద్దతు మరియు జ్ఞానము తిరస్కరించబడాలి. గొప్ప నిర్మాణకుడు మరియు గురువునగు ప్రభువు యొక్క దృష్టి మర్యు మార్గదర్శకత్వము నందు జీవము గల రాళ్లంతయు మెరుగుపరచబడి, అమర్చబడి, తయారుచేయబడునట్లుగా, ఈ పనియందు భాగస్వామ్యులైన సత్య పరిచారకులు, పనివారందరును మెరుగుపరచబడి, దేవునిచేత తయారుచేయబడియుండాలి. ఈ పనియందు మనం ఎంతగా భాగస్వామ్యం వహిస్తామో, దాని ద్వారా హృదయ సున్నతి చేయబడినవారై మరియు ఇటువంటివారు మాత్రమే నిజమైన ఇశ్రాయేలీయులుగా తమ్మునుతాము కనబరచుదురు. బాగా ఉపన్యాసము చేసేవారిగా మంచిపేరు గలిగినవారిగా, సామర్థ్యము కలిగినవారిగా నుండు ఒకే కారణముచేత దేవుని సేవ చేయుటకు సేవకులను ఎన్నుకొనుట ద్వారా దేవుని ఉద్దేశమునకు తీవ్రమైన ప్రమాదము కలుగును, దీనికి వ్యతిరేకముగా గురువగు నిర్మాణకుడితో పూర్తిగా అంగీకారము కలిగియుండనంత వరకు ఎవ్వరును కూడా నిజమైన ఇశ్రాయేలీయులుగా ఈ సేవయందు నిమగ్నమవ్వలేరు మరియు వారు క్రీస్తుతో సామరస్యము కలిగి, సత్యవాక్యమును సరిగ్గా విభజించుట యందు వారి సామర్థ్యమును వినియోగించి, బోధించుట ద్వారా సిగ్గుపడనక్కరలేని పనివానిగా తమ్మునుతాము కనబరచవలెను అని మనము జ్ఞాపకముంచుకొనెదము. **R2512:5 (Hymn Appendix K)**

## <u>డిశంబరు - 5</u>

**"అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు." (2 పేతురు 1:10)**

మన యొక్క ప్రతిదిన లోపాలను భర్తీ చేయుటకు మరియు మన అతిక్రమములను కప్పుటకై క్రీస్తు యొక్క నీతితో సంబంధం లేకుండా, ఈ కార్యములన్నింటిని చేయుట వలన మనము పరిపూర్ణులుగా మారలేము. క్రీస్తు నీతి ద్వారా వచ్చు ఫలాలను మనము అంగీకరించి, మన విశ్వాసమును జతపరచి,

మన సామర్థ్యము కొలదీ కృపలన్నిటి యందును అభివృద్ధి చెందినయెడల, మనము తొట్రిల్లము. మనము చేయగలిగినదంతయు మనము చేసినను, యింకను మనము నిష్ప్రయోజనమైన పనివారముగా నున్నాము, మన సొంత నీతిని మనము నమ్ముకొనకుండ, క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా మనకు ఇవ్వబడిన నీతి వస్త్రము నందు నమ్మికయుంచవలెను. **"పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" - (హెబ్రీ 12:14)** గనుక ఈ పరిశుద్ధతను వెంబడించుటకు మరియు పాపమును విడిచిపెట్టునట్లు కోరుకొనువారికి మాత్రము క్రీస్తు యొక్క నీతి వర్తిస్తుందని గ్రహించుచూ నీతి వస్త్రము నందు విశ్వాసముంచుచు మరియు ఎప్పుడును ఒకేరీతిగా జాగ్రత్త కలిగియుండి, భయముతోను వణుకుతోను మన సొంత రక్షణను కొనసాగించుటకు శ్రమపడవలెను. **R2155:6 (Hymn 183)**

## <u>డిశంబరు - 6</u>

**"ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తముకాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు." (కొలొస్స 3:23, 24)**

క్రైస్తవ మత నియమాల పునాది ఈ వాక్యాలపై ఆధారపడి వేయబడియున్నది. ఇది లోకప్రకారమైన ప్రవర్తన మరియు ఆలోచనకు వ్యతిరేకముగా నున్నది. ఏవిధముగానంటే, సంఘము నందు ఎవరైతే గొప్ప దాసుడైయుండునో మరియు ఇతరులకు అధికముగా సహాయము చేయునో, వాడే గొప్పవాడు. మన కొరకు తన ప్రాణమును సయితము దయచేసిన సంఘ శిరస్సుయగు క్రీస్తే సంఘము నందు గొప్ప దాసుడైయున్నాడు మరియు ఆయన అనుచరులుగా నుండి ప్రభువు దృష్టికి మరియు సహోదరులయందును గొప్పగా ఎంచబడునట్లు ఎవరైతే కోరుదురో, వారు గురువుగారి అడుగుజాడల యందు చాలా సమీపముగా నడుస్తూ, తప్పక ఆయనను అనుసరించవలెను మరియు హృదయమందు వినయము గలిగి సహోదరుల కొరకు వారి ప్రాణాలను పనముగా పెట్టుటకు కోరుచూ సిద్ధముగా నుండవలెను. ఇది ఏదో

సాధారణముగా పద్ధతి ప్రకారముగా చేయు సేవ కాదు గానీ నిజమైన సేవ చేయవలెను. మన ప్రభువు యొక్క త్యాగబలిని మనము చూసాము. ఇది సాధారణమైనది కాదు, ఇది ప్రేమ మరియు మనయెడల గల ఆసక్తిని ప్రదర్శించునదిగా మాత్రమే గాక మనల్ని కొనుటకుగాను క్రయధనముగా తన ప్రాణమునే ఇచ్చిన బలి. అదేవిధముగా మనమును ఒకరినొకరు ప్రేమించుట మాత్రమేగాక, మాటలయందు, క్రియలయందు, దాసులు అను పేరుకు తగినట్లుగా ఒకరికొకరు సేవ చేయవలెను. అయితే మనము ఒకరినొకరు "క్రియతోను సత్యముతోను" ప్రేమించుచున్నట్లుగా ఒకరికొకరము సేవ చేయవలెను. **(1 యోహాను 3:18) R2343:5 (Hymn 157)**

## <u>డిశంబరు - 7</u>

**"మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడువారు మీరు కారు." (మత్తయి 10:20)**

ఎవరినైతే దేవుడు తనకు కుమారులగుటకు వారికి పరిశుద్ధాత్మను ఇచ్చుట ద్వారా నియమించెనో వారు మాత్రమే దేవుని నామమందు బోధించుటకు అధికారము పొందియున్నారు. భూమిపై ఏర్పరచు అన్నీ వేడుకల ద్వారా మరియు మత గురువులందరి చేతులుంచుట ద్వారాను ఎవ్వరును దేవుని నామమున మాట్లాడుటకు ఎవ్వరికిని అధికారమును ఇవ్వలేరు. మన ప్రభువైన యేసుక్రీస్తు కూడా దేవుని యొక్క అభిషేకమును పొందుకొనేంతవరకు తన పరిచర్యను ప్రారంభించలేదు. తాను నిబంధన చేసుకొని బాప్తిస్మము తీసుకొను సమయమందు అతనిపై పరిశుద్ధాత్మ వచ్చెను, దీనులకు సువర్తమానము ప్రకటించుటకు, నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకు, చెరలోనున్న వారికి విడుదలను ప్రకటించుటకు, యెహోవా హితవత్సరమును ప్రకటించుటకు మరియు దుఃఖక్రాంతులందరిని ఓదార్చుటకును ఆయనను అభిషేకించి ప్రతిష్ఠించెను మరియు నియమించెను. అదే పరిశుద్ధాత్మయే దానిని పొందుకొనినవారికి దైవీక ప్రణాళికను గూర్చి తాను అర్థము చేసుకొనిన వాటన్నింటిని వినుటకు చెవులుగల వారికందరికి చెప్పుటకు, ప్రత్యేకముగా దీనులను, నలిగిన హృదయముగలవారై దేవునిని వెదకువారికి చెప్పుటకు

అధికారము అనుగ్రహించెను. అపొస్తలుడగు పౌలు సంఘమునందలి సభ్యులగు స్త్రీలకు సభలో బోధింప నధికారము ఇవ్వబడలేదని చెప్పుచుండగా, ఈ విషయము పరిశుద్ధాత్మను పొందుకొనినవారందరు బోధించుటకు అభిషేకించబడి యున్నారనుటను అభ్యంతరపరచుట లేదు, అయితే లింగబేధాలను బట్టి స్త్రీ,పురుషులకు వారి యొక్క అవకాశములు మరియు పరిమితుల ననుసరించి వారు సువార్తను ప్రకటించవలెను. అనగా స్త్రీలు సభలో బోధించకూడదే గానీ ఇతరస్త్రీలతో వారికి సమయము దొరికినప్పుడల్లా బోధించవచ్చును మరియు కొన్నిసార్లు సభలోని బోధన వలె వ్యక్తిగత బోధన కూడా సమానమైనదై ప్రభావితము చేయును. **R5363:2 (Hymn 198)**

## <u>డిశంబరు - 8</u>

**"ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింప జేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు." (మత్తయి 5:45)**

మనము పై వాక్యమును చదివినప్పుడు మన దేవుడు కృతజ్ఞత లేనివారి పట్లను, అనీతిమంతుల పట్లను, యింకను పాపుల పట్ల కూడా కృప గలిగి, ప్రేమ గలిగి, దయ, కనికరము కలిగియున్నట్లుగా, మనమును దయ, ఔదార్యము, ప్రేమ గలిగియుండి మనకు అవకాశము దొరికిన కొలదీ మనుష్యులందరి యెడలను మరియు ప్రత్యేకముగా విశ్వాసగృహములోని వారిపట్లను మంచి చేయవలెను అని మనకు చెప్పుచున్నది. దేవుని యొక్క ఈ దృక్పథం మన హృదయాలను మెప్పిస్తుంది మరియు ఈ ప్రేమ గల దేవుడిని మనం ఎంత ఎక్కువ అధ్యయనం చేస్తామో, అంత ఎక్కువగా ఆయన మాత్రమే ప్రేమగల, నిజమైన దేవుడని మరియు మన మునుపటి అపోహలన్నియు, మన సొంత తయారీ దేవుళ్ళు నిజమైనవి కావని, ఇష్టపడదగినవి కావని, అసత్యమైనవని గ్రహించెదము, మరియు శుద్ధమైన భూములు అన్యజనులు ఇనుము, రాయి, ఇత్తడి లేక బంకమట్టితో చేసిన వాటికంటే ఎక్కువ భయంకరమైనవగు కలము, సిరా మరియు కాగితాలతో మత విగ్రహాలను తయారుచేయుటను మనము చూస్తున్నాము. మంచిది మరియు ఖచ్చితమైన దేవుని మాటలను గట్టిగా

పట్టుకుందాం. దైవిక సందేశాన్ని మనకు చాలా తప్పుగా ప్రదర్శింపజేసిన చీకటి యుగముల యొక్క మానవ సిద్ధాంతాలను వదిలివేద్దాం. **"మీరు.. సత్యమును గ్రహించెదరుబీ అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" - (యోహాను 8:31,32)** అను గురువుగారి మాటలకు శ్రద్ధ వహించెదము. **R5474:5 (Hymn 165)**

## డిశంబరు - 9

**"నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక!" (మత్తయి 6:10)**

1900 సంవత్సరాలకు పైగా ఈ ప్రార్థన చేయబడుతున్నది, దేవుని పిల్లలు ఆయన రాజ్యము స్థాపించబడియుండుటను యింకను చూడలేదు. అట్లుండగా మనము ప్రార్థించుటను ఆపివేయుదమా? ఆలాగు చేయరాదు. ఆ రాజ్యము నిజముగానే వచ్చునని మనకు హామీ ఇవ్వబడియున్నది. ప్రస్తుతము అది మన తలుపు నొద్ద వచ్చియున్నది. దేవుని రాజ్యము పూర్తిగా రూపొందించబడును. అప్పుడు భూమియందంతటను అవిశ్వాసమనేది ఉండకుండా తీసివేయబడు కాలము వచ్చును. పరలోకమందు ప్రస్తుతం అవిశ్వాసము లేనట్లుగా, భూమియందును చేయబడును. మన ప్రార్థనల ద్వారా దేవుని రాజ్యము ఆయన నిర్ణయించిన సమయం కంటే ఒక నిమిషము ముందుగా రాదు, గానీ మనము ప్రార్థించుట ద్వారా దేవునికి నిశ్చయపరచురీతిగా మనము ఆయన యొక్క వాగ్దానాల నిశ్చయతతో సామరస్యము కలిగి ఆ రాజ్యము ఆశిస్తూ మరియు దానికొరకు ఎదురుచూస్తున్నామని తెలియజేయుచున్నాము. ఈవిధముగా ప్రార్థించుట చేత బలహీనపరచబడక, దేవుని పిల్లలు తమ్మునుతాము బలపరచుకొనుచున్నారు. త్వరలో దేవుని యొక్క గొప్ప రాజ్యము బహిరంగముగా ప్రదర్శించబడును. అప్పుడు యేసుక్రీస్తు రాజ్యము నందు ప్రభువైన మన గురువుగారి స్వభావమును పోలి పూర్తిగా ఎవరైతే మారుదురో, వారు ఆయనతోపాటు పరిపాలించుటకు ఘనపరచబడుదురు. **R5710:4 (Hymn 66)**

## డిశంబరు - 10

**"ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు?" (హెబ్రీ. 13:6)**

దృఢ హృదయులను కూడా భయముతో క్రుంగిపోవునట్లు చేయు పరిస్థితులయందును దేవుని యొక్క అణకువ గలిగిన చిన్న బిడ్డలు ప్రశాంతత కలిగియుండుటను చూచి లోకము తరచూ ఆశ్చర్యపడుచున్నది. ఈవిధముగా మన జీవితములో మనము అనుసరించుట వలన మన దేవుని మహిమపరచి, ఆయన కృప యందు అభివృద్ధి చెంది, క్రైస్తవులుగా మరియు పరలోకపు రాజు యొక్క ప్రతినిధులుగా మనకు వచ్చు శోధనలు, ఇబ్బందులను వివేకముతో ధైర్యముగా సంధించుటకు సమర్థులమగుదుము, మనం వాటిని సంతోషించు ఆత్మతో సంధించుటకు మరియు మన ఉపద్రవములను మహానందముగా నెంచుటకు మన హృదయం ప్రభువుతో అనుసంధానించబడి యుండాలి, ఆయన చిత్తమే మన చిత్తమైయుండాలి మరియు మనుష్య భయము తెచ్చిపెట్టు వలను మనము ఎదుర్కొనవలెను. వీటిని మనం మన సొంత బలముతో సాధించలేము గానీ, దేవుని బలముతో మాత్రమే సాధించగలము. మనము యెహోవాకు భయపడవలెననియు మరియు బలహీనమైన మరణించునట్టి మనుష్యులకు భయపడకూడదనియు ఆజ్ఞాపించబడియున్నాము. నీతిమంతులు గొర్రె వలె అణకువగలిగి, పావురమువలె నిష్కపటులై, సింహమువలె ధైర్యముగా నుందురు. ఈ ధైర్యము, నిష్కపటత్వము మరియు అణకువ కలగలిసిన ప్రత్యేక గుణలక్షణాలు ప్రతీ క్రైస్తవుని యొక్క స్వభావముగా నుండాలి. **R5540:5 (Hymn 38)**

## డిశంబరు - 11

**"నేను చేయుచున్న ఆ క్రియలే (తండ్రి నాకిచ్చిన క్రియలే) తండ్రి నన్ను పంపియున్నాడని నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి." (యోహాను 5:36)**

మన ప్రభువు చేసిన అద్భుత క్రియలు ఆయన ఎవరని కనుగొనుటకు చాలినవి మరియు దీని కొరకే ఈ క్రియలు ఉద్దేశించబడినవి, కానీ సంఘమును లేదా లోకమును స్వస్థపరచుటకు ఒక దృష్టాంతము కాదు. ప్రభువు యొక్క గొప్ప స్వస్థపరచు కాలమును పరిశుద్ధ గ్రంథమందు **"కుదురుబాటు కాలములుగా"**

**(అపొస్తలులు 3:21)** లేదా పునరుద్ధరించు (పూర్తిగా స్వస్థత చేకూర్చు) కాలముగా చెప్పబడియున్నది. ఆ కాలములు వచ్చునప్పుడు మెస్సీయా గారి రాజ్యము స్థాపించబడినప్పుడు అన్నీ దేశములను స్వస్థపరచుటయే గొప్ప పనిగా నుండును. అది కేవలం శారీరక స్వస్థత కాదుకానీ మానసికముగా మరియు నైతికముగా స్వస్థపరచబడుదురు, క్రమముగా ఏదేనులో పోగొట్టుకొనిన ఆశీర్వాదములన్నియు తిరిగి పొందుకొనెదరు, అన్నుడు. ప్రభువు యొక్క గొప్ప స్వస్థపరచు కాలమును పరిశుద్ధ గ్రంథమందు **"కుదురుబాటు కాలములుగా"** **(అపొస్తలులు 3:21)** లేదా పునరుద్ధరించు (పూర్తిగా స్వస్థత చేకూర్చు) కాలముగా చెప్పబడియున్నది. ఆ కాలములు వచ్చునప్పుడు మెస్సీయా గారి రాజ్యము స్థాపించబడినప్పుడు అన్నీ దేశములను స్వస్థపరచుటయే గొప్ప పనిగా నుండును. అది కేవలం శారీరక స్వస్థత కాదుకానీ మానసికముగా మరియు నైతికముగా స్వస్థపరచబడుదురు, క్రమముగా ఏదేనులో పోగొట్టుకొనిన ఆశీర్వాదములన్నియు తిరిగి పొందుకొనెదరు, అనుభవ పూర్వకముగా జ్ఞానాభివృద్ధి జరుగును. **R 3495:5 (Hymn 212)**

## డిశంబరు - 12

**"దయను సత్యమును ఎన్నడును నిన్ను విడిచి పోనియ్యకుము వాటిని కంఠభూషణముగా ధరించుకొనుము. నీ హృదయమను పలకమీద వాటిని వ్రాసికొనుము." (సామెతలు 3:3)**

సత్యము మరియు నీతి యొక్క సూత్రాలను ఒకడు తన మనసు ముందు ఉంచుకొనుటకు, వారు ఒక నీతిగల పురుషుడు లేక స్త్రీగా ఉండాలి, వారిలో సత్యము, పరిశుద్ధత, మంచితనము నియంత్రణ కలిగియుండును. అయితే ఈ సూత్రాలను మాత్రము నియంత్రణలో కలిగిన మనుష్యుడు దయ అను గుణమును అత్యధికముగా అభివృద్ధి చేసుకొనవలెను. మనము వీటిని మన మెడకు కట్టుకొనవలెను. ఈ ఆలోచన ఒక హారము లేదా అలంకార కట్టుగా ఉన్నది. ఒక మనుష్యుడు హారముతో కూడిన ఒక పట్టీని ఆభరణముగా తన మెడ చుట్టూ వేసుకొని, దానిని బాగా కనిపించునట్లుగా ఉంచుకొనిన ప్రకారము స్వభావము యొక్క గుణములు ఆభరణములుగా నున్నవి. అవి మనల్ని మెరుగుపరచుటకు

సహాయపడి, మనల్ని ప్రభువు అధికముగా అంగీకరించునట్లుగా చేయును, గనుక వాటికి ప్రముఖ స్థానమియ్యుడి. ఆభరణాలు చక్కగా కనబడుటకు ఉత్తమమైన స్థలము మెడ. మెడలో ఒక ఆభరణం ప్రత్యేకముగా సుస్పష్టముగా అలంకారముగా నుండును. కావున మనము ఈ గొప్ప గుణలక్షణాలను అవి వ్యక్తపరచబడు జీవిత వ్యవహారాలన్నిటిలోను కట్టుకోవాలి. మనము కొనుగోలు చేసినా, అమ్మినా, ఏమి చేసినను ఈ ఆభరణాలను మనము ధరించుకోవాలి. అవి ఒక పురుషుడు లేక స్త్రీ యొక్క స్వభావము బయటను లోపలను ఏవిధముగా నున్నదో చూపును. మనము ఇతరులను కలిసినప్పుడు వాటిని చూడగలము. మనలో నీచమైన, హీనమైన, అల్పమైన, లోభితనముతో కూడిన గుణములు అగుపడకూడదు. **R5309:2 (Hymn 311)**

## డిశంబరు - 13

**"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసుకొనుచు..." (ఎఫెస్సీ 5:15)**

సమయము ఇదివరకే తాకట్టు పెట్టబడియుండినట్లుగా సమయమును తిరిగి కొనుడి లేదా సద్వినియోగము చేసుకొనవలెనని ఈ వాక్యము సూచిస్తున్నది. ఈ జీవితానికి సంబందించిన సంరక్షనలను దాని యొక్క ఆవశ్యకతలు లోకాచారాలు మన పడిపోయిన దోరణులు మొదలగువనియు జీవితానికి సంబందించిన విషయాలలో జీవితములోని ప్రతీ గంట సమయమును కూడా ఆక్రమించును లేదా పీల్చివేయును, మనము వీటిని లక్ష్యపెట్టక మితముగా నుండి, నూతన సృష్టిగా మన క్రొత్త నిరీక్షణ, లక్ష్యము మరియు కృషి అంతయు పరలోక విషయాలపైరాజును గూర్చిన విషయాలపై కేంద్రీకరించబడియుండాలి. మనము ధ్యానీమ్చుటకు మరియు నూతన సృష్టిగా మనదైయున్న మేలులను వాగ్దానములను ఆశీర్వాదాలను అభ్యసించుట యందు మనలను మనము మరలా బలపరచుటకు అవసరమైన సమయము మనము ఎక్కడ పొందుకొన గలము? ఈ సువార్తను ఇఅతరులకు చెప్పుటకు మనము సమయమును ఎక్కడ పొందుకొనగలము? మనలను నడుపుటకు లోకాత్మను మనము అనుమతించినట్లైతే పైన పేర్కొన్న విషయాలను చేయూటకు మనకు

సమయముండదు మరియు విఫలులమగుదుము అయితే మనము దేవుని యొక్క పనికిమాలిన బిడ్డలుగా నుండకుండా వివేకము గలిగిన దేవుని బిడ్డలుగా నుండి పరలోక విషయాల యొక్క గొప్ప ప్రముఖ్యతను చూచి ప్రశంసించుదుము,పరలోక సంబంధ విషయాలలో దాని ఆసక్తి యందు మన భూ సంబంధమైన ఆసక్తులు ఆచారాలు మరియు ఆశయాలను త్యాగము చేయుటకు సిద్దముగా నుందుము. మనము ముందుగా లోకప్రకారమైన కార్యాలకు వెచ్చించిన సమయమును ఇప్పటినుండి  మన కొరకు మరియు నూతన సృష్టియగు తోటి సహోదరుల కొరకు మరియు మన సర్వమును మనము ప్రతిష్టించుకొనిన మన ప్రభువును గురువునైన యేసు ప్రభుగారి సేవయందును వెచ్చించునట్లు సమయమును మరలా కొనవలెను లేదా సద్వినియోగపరచుకొనవలెను. **R41902 (Hymn 210)**

## డిశంబరు - 14

**"ప్రేమలో భయముండదు అంతే కాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును." (1 యోహాను 4:18)**

పరిపూర్ణ ప్రేమయందు మన పరలోకపు తండ్రి మరియు మన విమోచకునికి విరోధముగా అతిక్రమించి నడుచుటకు ఒక యుక్తమైన  భయము లేదా భక్తి మరియు అయిష్టమున్నది, వీటిని మనము ఎన్నటికి విడిచిపెట్టకూడదు. ఈవిధమైన భయమును పరిపూర్ణ ప్రేమ పోగొట్టదు. అయితే దీనికి వ్యతిరేకముగా ఆ భయమును అత్యధికముగా పెంచును. పిరికితనముతో కూడిన మరియు బానిసత్వముతో కూడిన భయమును ప్రేమ వెళ్లగొట్టును. సాతానుని లేదా ప్రభువుని చూచి భయపడటం పడిపోయిన దేవదూతలు ఏమి చేయుదురో లేదా మనుష్యులు ఏమి చేయుదురో అని వీరిని చూచి భయపడకూడదు. మరియు వీరు మనలను ఏమి చేయగలరు? ఈవిధమైన భయమును ప్రేమ వెళ్లగొట్టును. జ్ఞానము, విశ్వాసము, ధైర్యము లేకుండా పరిపూర్ణ ప్రేమను పొందుకొనలేము మరియు అధిగమించలేము. మన కొరకై దేవుడు చేసిన ఏర్పాటులన్నింటిని అభ్యసించుట చేత జ్ఞానము, విశ్వాసము, ధైర్యము పొంది పరిపూర్ణ ప్రేమను పొందుకొనెదము  మరియు జయించగలము, ఈ విధమైన అభ్యాసము మనలను

దేవునికి సమీపముగా చేసి ఆయన యొక్క గొప్పదైన ఉద్దేశాలను మరియు వాటి పరిపూర్తికై సర్వశక్తిమంతుని యొక్క శక్తిని ప్రశంసించువారిగా మరియు ఆయనకు నిజముగానే కృతజ్ఞులనుగా మనలను చేయును. **R4379:1 Hymn 305**

## డిశంబరు - 15

**"యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసు యొక్క మరణానుభవమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము." (2 కొరింథీ 4:10)**

ఇక్కడ పౌలు మానవ శరీరమును సూచిస్తూ మాటలాడుటను మనము అర్థం చేసుకొనుచున్నాము. ఈ శరీరము నూతన సృష్టికి సొంతమాయెను. లోక ప్రజలు రెండు రకాల స్వభావాలను కలిగియుండలేదు కానీ ఒకే సృష్టిగానున్నారు. ఈ క్రొత్త స్వభావము పరిశుద్ధాత్మ చేత జన్మింపబడువారికి మాత్రమే వర్తించును. పాత శరీరము బాధ పడుచున్నది. అయితే నూతన సృష్టి సంతోషించును, దేవుని సేవయందు ఆనందించును దాని యొక్క ఉపద్రవములు (శ్రమలు) అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమా భారమును కలుగజేయును అని ఎరిగి, వాటి నిమిత్తము ప్రతి దినము దేవునికి కృతజ్ఞతలు తెలుపును **(2 కొరింథీ 4:17)**. ఈవిధముగా క్రీస్తు యొక్క జీవము మన ద్వారా లోకమునకు మరియు సహోదరులకు వ్యక్తపరచబడును. లోకము తెలుసుకొనలేదు, వారు మనతో " **అటువంటి శోధన కలిగినప్పుడు నేను నీ స్థానంలో ఉంటే నేను ఎంతో బాధపడుతుండేవాడిని. అయితే నువ్వు సంతోషించుచున్నావే !"** అని చెప్పుదురు. కావున అర్థం చేసుకొనలేరు. అయితే లోకము ప్రశంసించలేని నూతనమైన ఒక జీవితము మనకున్నది. వీటిని ప్రశంసించగలిగినవారు ప్రతీదినము జ్ఞానమందు కృపయందు ఎదుగవలెను. మనము మన స్వభావమందు మరియు మన శరీరమందు ప్రభువు యొక్క జీవితమును అత్యధికముగా ముందుకు కనపరచవలెను. తద్వారా ప్రభువు ఆత్మను అత్యధికముగా వ్యక్తపరచుదుము, ప్రభువు పనిని అత్యధికముగా చేయుచుందుము, అధికముగా యేసువలె మారుచుందుము. ఈవిధమైన క్రియలు మనలను అవతలనున్న మహిమ కొరకు సిద్ధపరచును, అప్పుడు నూతన సృష్టి పరిపూర్ణత చెంది, నూతన సృష్టి యొక్క

పరిపూర్ణతలు మరియు మహిమంతయు మనము పొందుకొనెదము. **R5671:6 (Hymn 13)**

## డిశంబరు - 16

**"మంచి కాపరి గొఱ్ఱెలకొరకు తన ప్రాణము పెట్టును." (యోహాను 10:11)**

మన ప్రభువు త్వరలో తన ప్రాణమును ఇచ్చివేయునని తాను చెప్పిన ప్రకారము తనవైపు నుండి మనస్ఫూర్తిగా తన ప్రాణమును మన అందరికొరకు అర్పించెనని అందరును అర్థం చేసుకొనవలెనని కోరుకొనెను. అతని శిష్యులు దీనిని తెలుసుకొని ఆయనను చాలా గొప్పగా ఎంచవలెనని మాత్రమే కోరక, అయితే ప్రత్యేకముగా ఆయన యొక్క స్వచ్ఛంద త్యాగబలి ద్వారా మన పాపములను పరిహరించి తండ్రియైన ఆదామును విమోచించి, తద్వారా మానవజాతియంతటిని విమోచించి ఆయనే విమోచకుడాయెనని వారు గ్రహించవలెను, ఇది ఆవశ్యకమైయుండెను. తద్వారా కలుగు ఫలితము లేదా ఆశీర్వాదములయందు విశ్వాసము కలిగియుండుటకు వారు అతని పునరుత్థానమునందు తప్పక విశ్వాసముంచవలెను, తండ్రి తన బలిని అంగికరించి, ఎంతో సంతోషించి పునరుత్థానమందు లేపుటకు తన అనుమతి లేక శక్తిని ఆయనకు ఇచ్చెను. సమస్త అధికారమును, తన పునరుత్థానమునకు సంబంధించిన సమస్త శక్తియు తండ్రిదేనని మన ప్రభువు తెలియజేసాడు. ఆయన తండ్రికి పరిపూర్ణముగా విధేయత కలిగి యుండెను, కనుకనే చిన్న మంద కొరకు తానుగా తన ప్రాణమును కూడా ఇవ్వగలిగెను. అతని అడుగుజాడలయందు నడచువారందరికి కూడా ఇదేవిధంగా గొప్ప భాగ్యములుంచబడియున్నవి. మనము ప్రాణము అర్పించుటయందు నమ్మకముగా ఉండుటకుగాను తండ్రియందు మరియు రక్షణ యొక్క గొప్ప ప్రణాళికయందు విశ్వాసముంచ వలెను ఎందుకనగా ఇది మన ప్రభువు యొక్క బలిపై ఆధారపడియున్నది. ఈ విషయము స్పష్టముగా మన మనసునందు ఉండినయెడల, అవసరమగు ప్రతీ సమయమునందు మనకు కృపయు మరియు బలమును లభించును. **R3528:6 (Hymn 257)**

## డిశంబరు - 17

**"అట్లు ఆ మూడుగుంపులవారు బూరలను ఊదుచు ఆ కుండలను పగులగొట్టి, యెడమచేతులలో దివిటీలను కుడిచేతులలో ఊదుటకు బూరలను పట్టుకొని యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము అని కేకలువేసిరి." (న్యాయాధిపతులు 7:20)**

ప్రస్తుతము జరుగుచున్న కీడు యొక్క పోరాటములో మన నాయకుడగు ప్రభువు ఎవరిని ప్రత్యేకముగా వినియోగపరచునో వారికి ప్రత్యేకమైన ఆజ్ఞలు ఇచ్చును. ప్రతీ ఒక్కరును మన రక్షణ కర్తయగు ప్రభువు యొక్క మాదిరిని అనుసరించవలెను. మొదట ఆయన బూర ఊదును అనగా సత్యమును ప్రకటించుటను సూచిస్తున్నది. సత్యమను ఆత్మ ఖడ్గము యెహోవా యొద్ద నుండియు మరియు అతని యొక్క అభిషేకించబడిన కుమారుని యొద్ద నుండియు బయలుదేరును అని ప్రకటించారు. మరియు రెండవదిగా వారు వారి కుండలను పగులగొట్టి వారి యొక్క వెలుగు బయటకు ప్రకాశించునట్లు చేయుదురు. కుండలు భూ సంబంధమైన మన శరీరములను సూచించుచున్నది. వెలుగు బయటకు ప్రకాశించునట్లు కుండలను పగులగొట్టుట దేనిని సూచించు చున్నదనగా సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది **(రోమా 12:1)** అంటూ మనకు బుద్ధిచెప్పుచున్న విషయమును సూచించుచున్నది. మన ప్రధాన నాయకుడు తన భూసంబంధమైన శరీరమును ఎలా పగులగొట్టెనో మనము చూస్తున్నాము. తద్వారా ఎటువంటి ఒక వెలుగు బయటికి ప్రసరించెనో మనము చూసాము. ఆయన యొక్క మాదిరిని అనుసరించుటయు ఆయన అడుగుజాడలయందు నడుచుటయు ఆయన మన కొరకు తన ప్రాణము పెట్టిన ప్రకారమే మనమును మన సహోదరుల కొరకు మన ప్రాణము పెట్టుటయును మన గొప్ప లక్ష్యముగా తప్పక యుండవలెను. మరోవైపు బూర ఊదుటయు జరుగవలెను మరియు మన గొప్ప నాయకుడగు యెహోవా నామమున కేకలు వేయవలెను. సత్యమను ఆత్మ ఖడ్గము వినియోగింపబడవలెను, ఫలితముగా జయము కలుగును, ప్రభువు యొక్క

శత్రువులందరును హతమార్చబడుదురు. **R4083:5 (Hymn 24)**

## <u>డిశంబరు - 18</u>

**"యెహోవా తన్ను ప్రేమించువారినందరిని కాపాడును" (కీర్తన. 145:20)**

ఉదాహరణయైయున్న దేవుని యొక్క ప్రజల పట్ల దైవీకమైన ముందుచూపు గలిగిన సంరక్షణను మనము గుర్తించునప్పుడు అతని ఆత్మీయ పిల్లలమగు మన విశ్వాసము మరియు నమ్మకము అధికమగుచున్నది. మనము పాపులముగా ఉన్నప్పుడే తమ కుమారుని మన కొరకు బలిగా అర్పించునట్లు దేవుడు మనలను ఎంతగానో ప్రేమించియుండగా ప్రస్తుతం ఆయన అత్యధిక ముగా మనల్ని ప్రేమించుచూ ఇంకను మనము పాపులుగా పరులుగా అపరిచితులుగా విదేశీయులుగా వుండకుండా ఆయనతో నిబంధన చేసుకొని మన విమోచకుని అడుగుజాడలయందు నడుచుటకు కోరుకొనునట్లు దయచేసెను. అధేవిధముగా దేవుడు మాంసిక ఇశ్రాయేలులగు ప్రజలకు తమ ముందుచూపు కలిగిన సంరక్షణను చూపియుండగా ఆత్మీయ ఇశ్రాయేలగు తన ప్రజలకు ఇంకా అత్యధికముగా చూపుటకు ఆయన సమర్థుడును మరియు సిద్ధముగా నున్నాడు. వారిలో ఏ మాత్రమును వంచనలేని ఆత్మీయ ఇశ్రాయేలీయులు ఆయనతో నిబంధన బంధములోనికి ప్రవేశించినవారు మాంసానుసారంగా నడవక ఆత్మానుసారంగా నడువుటకు కోరుకొనెదరు. ఈ ఆలోచనతో **"యెహోవా తన్ను ప్రేమించువారినందరిని కాపాడును"** అను వాక్యము సామరస్యము కలిగియున్నది. నిజముగా లోకముపై ఆయన దయతో కూడిన ప్రేమను కలిగియున్నారు. అదియే ఆయనను తగిన సమయమందు అందరికొరకును ఒక విమోచన దయచేయునట్లు చేసెను. విమోచించబడినవారందరును వారియొక్క ఆసక్తి లేదా ఉత్సాహము కొలది దైవీక ప్రేమ మరియు సంరక్షణ యొక్క ప్రదర్శనను కలిగియుందురు, అయితే ప్రస్తుతం సువార్త యుగమందు సంఘముగా యున్నవారనగా క్రీస్తు యొక్క శరీరంగా నున్నవారు, అనగా ఎవరైతే గృహములు లేదా పొలములు, తల్లిదండ్రులు లేదా బిడ్డలకంటే తనకంటే దేవుని ఎక్కువగా ప్రేమించుదురో వారికి మాత్రమే దైవీక ఆశీర్వాదములు ప్రధానము చేయబడియున్నది. వారి సొంత హృదయములకు ఎవరెల్లా నిశ్చయపరచగలిగి, ప్రభువునకు వారి విధేయత

చూపుట, దేవునియందు విశ్వాసము మరియు నమ్మకము కలిగియుండుట ద్వారా వారి తాత్కాలికమైన లేదా నిత్యమైన విషయమునైనను వారి మేలుకొరకు సమస్త కార్యములను పర్యవేక్షించబడి మరియు వారి సంక్షేమము కొరకు జరుగుచున్నవని **(రోమా8:28)** హామీ ఇవ్వబడుచున్నారు. **R3658:5 (Hymn 252)**

## డిశంబరు - 19

**"ఎవడైనను దప్పిగొనినయెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొన వలెను." (యోహాను 7:37)**

ఎవడైనను ప్రభువునొద్దకు వచ్చుటకు ముందుగా తప్పక దాహము గలిగి, ప్రభువు ఇచ్చు నిత్యజీవమును గూర్చిన అలసట దీర్చుటను, నీటిని ప్రశంసించగలగాలి అని ప్రకటించు పాఠముతో ఈ మన పై వాక్యము ఖచ్చితమైన సామరస్యము కలిగియున్నది. దీని అర్థమేమనగా తాను ఒక పాపి అని మరియు మరణ స్థితి యందుండుటను మరియు క్రీస్తు ద్వారా తప్ప భవిష్యత్తు జీవితమునకు ఎటువంటి ఆశయు లేదు అని అతడు తప్పక నేర్చుకొనవలెను. ప్రభువునొద్దకు వచ్చుటనగా విశ్వాసమందు సమీపించుటయే, మనము దాహముగొనుట మనము కావాలని కోరుకొనుటయే. మనము "త్రాగుట" అనగా దైవీక సందేశములను విని, గ్రహించి, దానిని స్వీకరించుటయే. **"సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము నీ వాక్యమే సత్యము" (యోహాను 17:17).** నీరు సత్యమునకు సూచనగానున్నది. నీతి కొరకు ఆకలిదప్పులుగవారికి వాగ్దానము చేయబడిన ఆశీర్వాదము **(మత్తయి 5:6)** దీనితో పూర్తిగా ఏకీభవించియున్నది, మరియు ఆశీర్వాదముతో కూడిన ఆ వాగ్ధమేదనగా **"వారు తృప్తిపరచబడుదురు" (మత్తయి 5:6)** అనునదియే. ఈ వాగ్ధానము కూడా మన పాఠములో మన ప్రభువు చెప్పిన **"నేనిచ్చు నీళ్లు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు" (యోహాను 4:14)** అను మాటతో సామరస్యము కలిగియున్నది. **R4132:4 (Hymn 290)**

## డిశంబరు - 20

**"ఈ ఛేదన నాచరించువారి విషయమై జాగ్రత్తగా ఉండుడి. ఎందుకనగా**

**శరీరమును ఆస్పదము చేసికొనక దేవుని యొక్క ఆత్మ వలన ఆరాంధించుచు, క్రీస్తు యేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము." (ఫిలిప్పీ 3:2,3)**

ఆదామునందు పడిపోయిన మానవజాతిలో నుండి వచ్చిన ఏ మనుష్యుడును సహజముగానే పూర్తిగా హృదయ సున్నతి చేయబడినవారుకారు. ఈ హృదయ సున్నతి చేయబడినవారు లోకమునకు చనిపోయినవారిగా నుందురు, లోకము యొక్క ఆశలు లక్ష్యాలు మరియు ఆశయాలకు సిలువ వేయబడియుందురు, వారు దేవుని కొరకు బ్రతుకువారిగా నుందురు. ఇటువంటి హృదయమును కలిగి ఆ స్థితిని పూర్తిగా గ్రహించినవారు దేవునితో అతనికి గల అంగీకారమును, దేవుని యొక్క అత్యున్నతమైన గొప్ప విలువైన వాగ్దానమునకు అతని యొక్క వారసత్వమును తెలుపు ఆశీర్వాదకరమైన రుజువును కలిగియుందురు. ఈవిధంగా నుండువారు మరణమువరకు కూడా నమ్మకముగా నుందురు. అయితే ఈ ఛేదన ఆచారములకు విభజించు మరియు కలహము యొక్క ఆత్మలకు జాగ్రత్తగా నుండుదము. ఈ చెడ్డ దినములయందు కలుగు అగ్ని వంటి శోధనలకు అటువంటివారందరూ నిశ్చయముగా పడిపోవుదురు, దేవుని సత్యముతోను ఆత్మతోను ఆరాధించువారు మాత్రమే నిలిచియుండగలరు. ఇప్పటికీ ఓర్పునకు కలుగు పరీక్ష కొందరికి తీవ్రమైన శోధనగా నుండగా ఇంకను నిశ్చయముగా తీవ్రమగునని **"మీరు పాపముతో పోరాడుటలో రక్తము కారునంతగా ఇంకా దానిని ఎదిరింపలేదు"** అను వాక్యము ద్వారా తెలుసుకొనుచున్నాము. ఈ చెడ్డ దినములయందు ఎటువంటి శోదనలు కలిగినను ఎవ్వరును కూడా పడిపోక నిలిచియుందురనుటకు ఎటువంటి హామీయు ఇవ్వబడలేదు. పూర్తిగా మరియు నిష్కపటముగా దేవునికి తమ్మును తాము అర్పించనివారు ఈ దినములలో నిలువలేరు అయితే పుర్తిగా తమ్మును తాము అర్పించినవారు మాత్రమే ఈ చెడ్డదినములలో సత్యమందు నిలువగలరు. ఈవిధముగా వారియొక్క నిబంధనకు నమ్మకముగా ఉండువారు క్రీస్తుయేసు నందు సంతోషించుటకు కారణమున్నది ఏమనగా ఆయనయొక్క విలువైన రక్తము ద్వారా వారిని క్రయధనముగా కొనినందున ఆయన కృపయే వారికి చాలినదిగా ఉన్నది. **R1671:4 (Hymn 48)**

## డిశంబరు - 21

**"నీతిమంతులు ప్రబలినప్పుడు ప్రజలు సంతోషింతురు..." (సామెతలు 29:2)**

సాతాను యువరాజుగా నియంత్రణ కలిగిన **"ఈ ప్రస్తుత దుష్ట ప్రపంచము"** నందు మనిషికి సంబంధించిన ఏ రాజ్యానికైనా పై వాక్యం పాక్షికంగా మాత్రమే వర్తిస్తుంది. మన మానవజాతి యొక్క స్వాభావిక బలహీనత కారణాంగా, దాని ఉత్తమ నమూనాలు కూడా సంపూర్ణ నీతికి దూరంగా ఉంది, తత్ఫలితంగా ప్రస్తుతకాలంలోని ఏ ప్రభుత్వమును, అసంపూర్ణ మనుష్యులతో కూడిన ఏ ప్రభుత్వమును మన పై వాక్యం యొక్క అంచనాలను నెరవేర్చలేవు. ఇది మొత్తం లేఖనాల్లో సూచించబడింది, ఇందులో ప్రభువు మనుష్యుల మధ్య తన రాజ్యాన్ని స్థాపించునని మరియు ఇమ్మానుయేలు యొక్క ప్రభుత్వమందు భూమిలోని సకల కుటుంబములన్నియు ఆశీర్వదించబడునని వాగ్దానం చేసాడు. ఈ కారణంగానే ప్రభువు ప్రజలు **"మీ రాజ్యము వచ్చుగాక. మీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక"** అని యింకను ప్రార్థిస్తున్నారుబీ ఈ కారణంగానే అపొస్తలుడు "సృష్టియావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదన పడుచు" దేవుని కుమారుల ప్రత్యక్ష్యత కొరకు కాచుకొనియున్నదని ప్రకటించుచున్నాడు. చిన్నమందగా నున్న దేవుని కుమారులు వారి శిరస్సగు యేసుప్రభుతో కలిసి గొప్ప ప్రాయశ్చిత్త బలి ఆధారంగా, దైవీక ఏర్పాటు ద్వారా క్రమేణా ప్రపంచం యొక్క ప్రభుత్వ నియంత్రణలో, అధికారములో నీతిమంతులు ఉండునట్లుగా స్థాపిస్తారు. ఆ సమయంలో శరీరమగు సంఘముతో కలిసిన శిరస్సగు గొప్ప పాలకుడిని గూర్చి – **"అతని దినములలో నీతిమంతులు వర్ధిల్లుదురు" (కీర్తనలు 72:7)** అని వ్రాయబడియున్నది. అతని దినములో ప్రజలను యిక మోసపరచకుండునట్లు సాతాను వెయ్యి సంవత్సరాలు బంధింపబడును, మరియు దేవుని మహిమను గూర్చిన జ్ఞానము మరియు వెలుగుతో ప్రపంచము నిండి వెల్లుపారునట్లుగా నీతి మరియు సత్యము యొక్క ప్రభావము లేదా శక్తులన్నియు విడువబడియుండును. ఇటువంటి ఆశీర్వాదకరమైన పరిస్థితులలో ఎవరైనను జీవజలమును ఉచితముగా తీసుకొని, శాశ్వతంగా జీవించవచ్చును. **R3285:5 (Hymn 149)**

## డిశంబరు - 22

**"ప్రభువా, నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము." (కీర్తనలు 51:15)**

మొట్టమొదటిగా దేవుడు తన కృప మరియు సత్యముతో వారి పెదవులను తెరవనియెడల దేవునియొక్క స్తుతులను ప్రచురించుటకు మరియు చీకటిలో నుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలుపునిచ్చుటకు ఎవ్వరును వారి నోటిని తగినట్లుగా తెరువలేరు అని ఈ వాక్యం సూచిస్తున్నది. లేనియెడల ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువార్తను అందరికి ప్రకటించుటకు ఎలా ఎదురుచూడగలము, ఎవరి పాపము క్షమించబడియున్నదో వారు వారి సమస్తమును ప్రభువునకు పూర్తిగా సమర్పించునటువంటి ఆత్మను కలిగియుండవలెను మరియు ఈలాగుండినప్పుడు వీరు పెదవులు తెరువబడునట్లు ఎదురుచూడగలరు, తద్వారా దేవుని చేత వారి పెదవులు తెరువబడి దేవుని యొక్క సత్యము మరియు కృప అను సందేశము వారినుండి ఇతరులకు వారికి కలుగు ఆశీర్వాదములు మరియు ఆజ్ఞలుగా **"నీ పెదవుల మీద దయారసము పోయబడియున్నది" (కీర్తనలు 45:2)** అని వ్రాయబడియున్న ప్రకారము అందరికి ప్రవహించును. ఇంకను **"తనకు స్తోత్రరూపమగు క్రొత్తగీతమును మన దేవుడు నా నోట నుంచెను. అనేకులు దాని చూచి భయభక్తులుగలిగి యెహోవా యందు నమ్మికయుంచెదరు." (కీర్తనలు 40:3)** ఇవన్నియు ప్రత్యేకముగా మన విమోచకునికి (యేసు ప్రభువుకి) వర్తించినయెడల ఆయన శరీరమగు సంఘములోని ప్రతీ సభ్యునికి కూడా వర్తించును తద్వారా దేవుని స్తుతించి ఆయనతో వారి అనుబంధమును గూర్చి తలచి సంతోషించుటకు అవకాశము కలుగుచున్నది. **R3255:3 (Hymn 319)**

## డిశంబరు - 23

**"నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను." (ప్రకటన 3:21)**

దేవునియందు విశ్వాసము కలిగియున్నవారు ఇంకను కొన్ని యుద్ధాలను జయింపవలసియున్నది. కానీ శరీరసంబంధమైన ఆయుధాలతో జయించరాదు. అయినప్పటికినీ వారి జయములు దావీదు పక్షమున నుండి నడిపించిన అదే నియమముపై ఆధారపడియున్నది, వారు పోరాడుచున్న పోరాటముయందలి కారణమేమనగా అది దేవుడు ఆమోదించినది అని గ్రహించుట లేదా పూర్తిగా అవగాహన చేసుకొనుట యందు దేవుని యందలి విశ్వాసము కలుగును. వారి విశ్వాసమునకు తగిన ఒక ధైర్యము దావీదు వలెనే క్రమముగా (విశ్వాసము) వారి యొక్క మునుపటి విజయాల ద్వారా అభివృద్ధి చెందును మరియు శత్రువులు తగ్గించబడుదురు. ఈ విశ్వాసమే మనము అతి భయంకరమగు సాతాను మరియు పడిపోయిన దూతలతో యుద్ధము చేయుటకు కావలసిన ధైర్యమును, బలమును ఇచ్చుట ద్వారా మనము వారిని ఎదుర్కొనుటకు లేదా జయించుటకు సహాయపడును. **R5662:4 (Hymn 200)**

## <u>డిశంబరు - 24</u>

**"అయితే ఆ దూత భయపడకుడిబీ ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను" (లూకా 2:10)**

దేవుని యొక్క విమోచించు ప్రేమ యొక్క సత్యము అనేకమైన అబద్ధ బోధనల ద్వారా తారుమారు చేయబడియుండినను, ఈ సత్యము ఎక్కడికల్లా వెళుతుందో, అక్కడికి దానితోపాటు తక్కువ లేదా ఎక్కువగు ఆశీర్వాదమును తీసుకెళ్లును, నిరక్ష్యముగా వినువారికి మరియు వాక్య ప్రకారం చేయనివారికిని కూడా ఇది ఆశీర్వాదమును తెచ్చును మరియు దేవుని సత్యమును పాక్షికముగా విని పాక్షికముగా లోబడువారికి కూడా అధిక ఆశీర్వాదమును తెచ్చును. అయితే దాని యొక్క గొప్ప ఆశీర్వాదము తన యొక్క చిన్న మందయగు మరియు రాజరిక యాజక సమూహమునగు సంఘమునకు ఇచ్చును, వీరు దైవ ఏర్పాటును గ్రహించు ఆత్మలోనికి ప్రవేశించుచూ, క్రీస్తు యొక్క విలువైన రక్తము నందు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా వారు తీర్చబడుటను గ్రహించి, ప్రభువు యొక్క పిలుపు వినబడగానే, దానికనుగుణంగా ముందుకు సాగి తమ్మునుతాము

సజీవయాగముగా సమర్పించుచున్నారు, ఈ ప్రస్తుత కాలమందు క్రీస్తుతో సహవాసమును అనగా శ్రమలయందు క్రీస్తుతో సహవాసము కలిగియుందురు మరియు క్రమముగా క్రీస్తు రాజ్యము యొక్క మహిమలయందు కూడా సహవారసత్వము కలిగియుందురు. ఈ తరగతివారు ప్రధానముగా ప్రస్తుతము చీకటియుగము నందు కలిగిన అసత్యముల ద్వారా చాలా కాలముగా మబ్బు కమ్మబడిన లేదా కప్పివేయబడిన దేవుని వాక్యము లేదా సత్యము పూర్తిగా బయలు పరచబడుచుండగా, ఈ సత్యమందు సంతోషించుచున్నారు, వీరు దైవీక ప్రేమ మరియు దైవీక ప్రణాళిక యొక్క పొడవు, వెడల్పు, లోతు మరియు ఎత్తులను తెలుసుకొనుట యందు సంతోషించుచున్నారు. ఈ దైవీక ప్రణాళిక ప్రపంచమంత టిని కొనుగోలు చేసెను మరియు చివరికి మెస్సీయా రాజ్యము యొక్క ఆశీర్వాదములు మరియు మేలుల ద్వారా దాని యొక్క హీనదశ నుండి పరిపూర్ణ స్థితికి మరలా రప్పించును. ఈ క్రీస్తు రాజ్యమందు అందరును నిత్యజీవమును కలిగియుండవలెనంటే దేవుడు తప్పనిసరిగా కోరుకొనునటువంటి దుర్నీతిని ద్వేషించి నీతిని ప్రేమించు స్వభావమును అభివృద్ధి చేసుకొనెదరు. **R3115:6 (Hymn appendix S)**

## <u>డిశంబరు - 25</u>

**"దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు." (లూకా 2:11)**

ఈ సంవత్సరమునందును ఆనందమయమైన ఈ ప్రత్యేక సమయము నందు మనము సంతోషించుదము గాక! మరియు మనకు గొప్ప బహుమానముగా మెస్సీయా గారిని దయచేసిన మరియు పరోక్షముగా రాబోవు దేవుని రాజ్యము యొక్క జ్ఞానమును మరియు లోకమును ఆశీర్వదించునట్టి ఆ రాజ్యము నందు మనకు పాలు దయచేసిన దైవీక ప్రేమ మరియు ఔదార్యమును ప్రశంసించుటతో, వాటితో నింపబడిన హృదయములను కలిగియుందము. మనము ఉచితముగా పొందుకొనియున్నందున, మనము ఉచితముగానే ఇచ్చుదము, మన ప్రభువును మరియు పరలోకతండ్రిని పోలియుందుము. కొంతమంది అనేక రకాలుగా చాలా బహుమతులను ఇచ్చేటువంటి అవకాశము

లభించవచ్చు. అందరును కూడా వారి తోటి సహోదరులకి **"యుగములయొక్క దైవీక ప్రణాళిక"** యందు ప్రదర్శింపబడిన ఆయన కృప యొక్క ఐశ్వర్యమును వారికి తెలియబరచుట ద్వారా ప్రత్యక్షముగా లేక పరోక్షముగా దేవుని యొక్క ప్రేమ అను బహుమతులను అర్పించు ప్రత్యేక హక్కును కలిగియుందురు. మనము పొందుకొనియున్న వాటన్నింటియందును **"దేవుని ప్రేమ"** అను సందేశమే అత్యంత విలువైన బహుమానము, మనము ఇతరులకు బహుమతులు అర్పించునప్పుడు మనము మన ప్రియ స్నేహితులకు, పొరుగువారికి మరియు ప్రేమించువారికి మనము ఏదైనను బహుమతులు ఇవ్వగలిగినను లేదా ఇవ్వలేకపోయినను పై విషయమును మనసునందు ఉంచుకొని, దేవుని ప్రేమయను గొప్ప బహుమానమును మనము అర్పించవచ్చు. మన ప్రవర్తన మరియు సాధారణ నడవడిక ద్వారా దేవుని ప్రేమను కెంపులు కంటే విలువైనదిగాయున్నదని ప్రదర్శించుచున్నాము. ఇతరులకు దేవునియొక్క బహుమతిని శ్రేష్ఠమైనదిగా స్తుతుల ద్వారా అర్పించుట ద్వారా వారును వాటిని ప్రశంసించుటకు లేదా ఇతరులకు తెలియజేయుటకు సహాయం చేయవచ్చును. ప్రేమ గల హృదయమునుండి బయలుదేరు దయగల మాటలు మరియు చూపులు వంటి ప్రదర్శనల ద్వారా స్వార్థము, పాపము మరియు సాతాను యొక్క అధిపత్యము నుండి సత్యము యొక్క శక్తి ద్వారా రక్షింబడుచున్నాము. కృప మరియు సత్యము యొక్క ఈ బహుమతులను మరియు మనలను గూర్చిన సంతోషపరచునట్టి ప్రభావములను అందరికి వెదజల్లుటకు మనము నేర్చుకొనెదము, సంవత్సరానికి ఒకసారి మాత్రమే కాకుండా, ప్రతీరోజు ప్రతీ గంటయు మరియు మన స్నేహితులకు మాత్రమే కాకుండా దైవీక స్వభావము కలిగినవారై **"ఆయన కృతజ్ఞతలేనివారి యెడలను ఉపకారియైయున్నాడు" (లూకా 6:35)** మరియు **"ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేయుచున్నాడు" (మత్తయి 5:45)** అని వ్రాయబడిన ప్రకారము మన శత్రువుల యెడలను కృప మరియు సత్యమును వెదజల్లువారమైయుండవలెను. **R4298:6 (Hymn 356)**

## డిశంబరు - 26

**"నీతిమంతులు నన్ను కొట్టుట నాకు ఉపకారము వారు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము నేను అట్టి అభిషేకమును త్రోసివేయకుందును గాక." (కీర్తనలు 141:5)**

ఇక్కడ నీతిమంతులని ఉపయోగించిన పదము, దేవుని బిడ్డలు అందరిని సూచించును, వీరు ఎవరినైతే శిక్షించుదురో వారికి సహాయకరముగా నుండు విధముగా వారి మంచి కొరకే నీతియందు దిద్దుబాటు లేదా శిక్షించగలుగుదురు, అదియు వారికి కొంత ఆదరణను ఆశీర్వాదమును మరియు నూతన బలము ఇచ్చు విధముగా శిక్ష చేయుదురు, అది శిక్ష చేయబడినవారికి శ్రేష్టమైన లేదా పరిమళ తైలవాసనగా నుండును, ఆ పరిమళ వాసన కొన్ని గంటల సమయము వరకు వీచును. ఈ ఆలోచన మన మనస్సు నందుండిన ఒక విలువ గలిగిన పాఠము మనకు ఇక్కడ ఉన్నది. మొట్టమొదటగా దేవుడే మనలను సవరించునట్లుగా ఎంచి వాటిని లేదా శిక్షను పొందుకొను వారిగా నుండి మనము ఏవిధమునైనను సరిలేకపోయినట్లె ఆ విషయములో సరిచేయబడుటకు సంతోషించవలెను. రెండవదిగా శిక్షచేయువారును వారు గాయపరచుబడునంతగా శిక్ష చేయక దయతో సరియైన విధముగా ఆత్మీయమైనదిగా ప్రోత్సాహపరచురీతిగా మరియు ఉత్తేజపరచురీతిగా శిక్ష చేయవలెను. **R4977:2 (Hymn 172)**

## డిశంబరు - 27

**"మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి." (1 కొరిందీ. 16:14)**

దేవుడు సానుభూతి మరియు ప్రేమ యొక్క వ్యక్తీకరణయై యున్నాడు. **"దేవుడు ప్రేమాస్వరూపి"** అని లేఖనాలు ప్రకటించునట్లు, ఆయన పోలికలో అభివృద్ధిచెందిన దేవుని పిల్లలందరు ప్రేమగలిగిన పిల్లలుగా నుందురు. యోహాను చెప్పినట్లుగా **"ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు."** నూతన సృష్టిగా గుణలక్షణాల యొక్క బలాన్ని మనం ఎంతగా అభివృద్ధి చేస్తామో, అంతగా ప్రేమ అనే గుణం పెరుగుతుంది. అదనంగా మనల్ని మనము విమర్శించుకొనువారిగా నుంటూ మన తీర్పు కూడా మరింత ఖచ్చితమైనదిగా నుండునట్లు మనం కనుగొనాలి.

ప్రభువాత్మలో అభివృద్ధి చెందినవారు గతంలో కంటే మంచిగా తీర్పుతీర్చ బడుదురు. రోజులు గడుస్తున్నకొద్దీ, వారు లోకముపట్ల ఎలా సానుభూతి కలిగియుండాలి, మానవజాతితో ఎలా వ్యవహరించాలి అని చక్కగా తెలుసు కొందురు మరియు పైనుండి వచ్చు జ్ఞానాన్ని మరింత ఎక్కువగా పొందుకుంటారు. **R5417:2 (Hymn 23)**

## డిశంబరు - 28

**"మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." (1 యోహాను 1:9)**

ఈ విషయం స్పష్టముగా అర్థమగుచున్నది ఎందుకంటే దేవుడు తన ప్రజలు వారసత్వముగా సంక్రమించిన వారి మాంస బలహీనతల ద్వారా పునరావృత్తమగు వారి అపజయాల చేత ఎంతో సిగ్గుపరచబడుదురని ముందుగానే చెప్పియున్నాడు, ఇటువంటి తన ప్రజలని ప్రోత్సాహపరచుటకు **"మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము" (హెబ్రీ 4:16)** అని చెప్పబడినట్లుగా ప్రత్యేకమైన ప్రేరేపణను దయచేసెను. ఈ విషయమును మనము బాగుగా గుర్తించుకొనవలెను. ఒక సంవత్సరం గడిచి ఒక నూతన సంవత్సరము ప్రారంభమగుచున్నది మరియు క్రైస్తవులైన మనమందరము ప్రతీదిన లెక్కలు కలిగియుండి సహాయం మరియు క్షమాపణ అను కృప పొందుకొనకుండా విరమించకూడదు. ప్రతీ తప్పిదమునకై క్షమాపణ పొందుకొనవలెను అయితే ఎవరైనను ఈ విషయమై ఆలస్యము చేసినట్లైతే దేవునికి వారికిని మధ్య ఒక మేఘము వచ్చి అన్నిటిని కోల్పోవునట్లు చేయును. కావున ఈ సంవత్సర అంతమందు ఈ వాగ్దానములను నిశ్చయముగా ఉపయోగించుకొననిమ్ము మరియు తద్వారా వారు నూతన సంవత్సరమును ఒక మురికి లేనటువంటి లేదా శుభ్రమైన పలకతో ప్రారంభించవచ్చు. వారిపై వారి తండ్రి ముఖము యొక్క చిరునవ్వును కలిగి, వారి విమోచకుని సహవాసముతో ఆయన అడుగుజాడల యందు నడుచుటలో జాగ్రత్త కలిగి దృఢ సంకల్పము కలిగియుండుటకు

నవీనమైన తీర్మానాలతో నూతన సంవత్సరమును ప్రారంభించుదురు గాక! **R4932:1 (Hymn 239)**

## డిశంబరు - 29

**"ఒకడు మనుష్యులను తోడుకొనిపోవునట్లుగా స్నేహబంధములతో నేను వారిని బంధించి ఆకర్షించితిని." (హోషేయా 11:4)**

పరిశుద్ధ గ్రంథమందు ప్రేమయే కీలకమైనది, ఇది వాస్తవమే అయినప్పటికిని ప్రేమ హెచ్చరికలను, వాగ్దానములను, నీతి మరియు కృప యొక్క ప్రదర్శనలను మరియు వెల్లడిని కూడా కలిగియున్నది. ఒకవేళ దేవుని స్వభావమునందు నీతి లోపించి యుండినట్లైతే, ఆయన ప్రేమ ఆయన యొక్క నీతిని మించినదై నీతిని నిరాకరించిన యెడల, ఆయనపై ఆధారపడియుండు వారందరికిని భయంకరమైన గొప్ప ఆపద కలిగియుండును, ఇది స్వభావము యొక్క బలమునకు బదులుగా స్వభావము యొక్క బలహీనతకు సాక్ష్యమిచ్చి యుండును. దేవుని యొక్క జ్ఞానము, నీతి, ప్రేమ మరియు శక్తి పూర్తిగా సామరస్యము కలిగి, సమన్వయము కలిగి నిర్వహించబడుచున్నందుననే మనము ఆయనను ప్రశంసించునట్లు, ఆయన యందు విశ్వాసముంచునట్లును, ఆయనను ప్రేమించునట్లును చేయుచున్నది. ఆయన యొక్క మారని లేదా ఎల్లప్పుడు ఏకరీతిగానున్న స్వభావమును మనము గ్రహించుచుండగా మనము ఆయన పట్ల గలిగిన నమ్మకము, గౌరవము, ప్రేమ అన్నియు తీవ్రమగుచున్నది. **R5809:2 (Hymn 21)**

## డిశంబరు - 30

**"నేను నీకు కృతజ్ఞతార్పణ నర్పించెదను, యెహోవా నామమున ప్రార్థన చేసెదను." (కీర్తనలు 116:17)**

మనము ఆత్మీయముగా దేవుని మేలులు లేదా కృప యొక్క సమృద్ధి చేత పోషింపబడుతూ, విందు చేత ఆనందించుచున్నాము, ఈ భూసంబంధ విషయములైనను దేవుని దయతో పొందుకొనియున్నాము, మనకు ప్రస్తుత జీవితంలో ఎటువంటి పరిస్థితులు కలిగినను **(రోమా 8:28)** ప్రకారం దేవుని

ప్రేమించువారికి మేలు కలుగుటకే సమస్తమును సమకూడి జరుగుచున్నదను హామీని కలిగియున్నందున సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభదాయకమని **(1 తిమోతి 6:6)** గ్రహించినవారమై, (దేవుడు ఇక్కడ మనము ఈలాగుండుటకు ఎంతకాలము నిర్ణయించెనో) అంతకాలము ప్రస్తుతకాలమందును మరియు రాబోవు రాజ్యము యొక్క ఆశీర్వాదములయందును ఇవ్వబడిన వాగ్దానములను కలిగియుండి హృదయపూర్వకముగా అధికముగా దేవునికి మనము కృతజ్ఞతార్పణ అర్పించవలెను **(కీర్తన 50:14).** మనము మన పెదవులతో దేవునికి స్తుతి చెల్లించువారిగా మాత్రము నుండక, ప్రవేశింపబోవు సంవత్సరమంతయు మనఃపూర్వకముగా చేసుకొనిన నిబంధనకు తగినట్లుగా జీవించి, ఆ నిబంధన జీవితము యొక్క ధూపమును అర్పించవలెను. ప్రియాతిప్రియమైన వారలారా! ఈరోజు మిమ్మును మీరు క్రొత్తగా దేవునికి సమర్పించుకొనుడి – అంటే సమస్తమునకు ఒక్కసారిగా చేయబడిన నిబంధనను చెల్లనిదిగా రద్దుచేయుట కాదు, మన నిబంధన చేసుకొని చాలా సంవత్సరములు గడిచియుండవచ్చు, అయితే చేసుకొనిన ఆ నిబంధనను మరొకసారి రూఢిపరచుకొనడం అని అర్థం. ప్రియమైన దేవునికి మీరు పూర్తిగా ఆయనవారనియు మరియు మీ యొక్క సమస్తమును ఈ నూతన సంవత్సరమున బలిపీఠము మీద అర్పించుటయే మీ లక్ష్యమనియు చెప్పుడి మరియు అవి బలిపీఠము మీద పూర్తిగా ఆయన సేవలో వినియోగించబడునట్లు సేవ చేయుదునని చెప్పుడి, ఇదే ఆసక్తి గలిగి దినదినము మన ప్రతిజ్ఞను పూర్తిగా నెరవేరునట్లు చేయుటకు శ్రద్ధ కలిగి మహోన్నతుడగు దేవునికి ప్రతిజ్ఞలను చెల్లించుదము. **R3695:3 (Hymn 34)**

## <u>డిశంబరు - 31</u>

**"ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకు వచ్చి వానియొద్ద నివాసము చేతుము." (యోహాను 14:23)**

మన పెండ్లి కుమారుడు వచ్చియున్నాడని లేదా అతని ప్రసన్నతను ప్రకటించుచున్న శబ్దము మరియు మన ప్రియుడు తలుపునొద్ద నిలబడి తట్టుచున్న శబ్దమును మీరు విన్నారా? మీరు మేల్కొనియున్నారా? మీరు వస్త్రము

ధరించుకొనియున్నట్లుగా క్రీస్తు యొక్క నీతితో కప్పబడియుండుటను చూచు చున్నారా? ఆయన మార్గమందు లేదా దృష్టి యందు మీరు నీతి వస్త్రమును **"కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేకుండా"** ఉండునట్లు **(ఎఫెసీ 5:26)** చూచుకొనుడి, మరియు **"ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరీ ఎక్కువగా చేయుచూ" (హెబ్రీ 10:25)** మరియు **"గొఱ్ఱెపిల్ల యొక్క భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది" (ప్రకటన 19:7)** అని వ్రాయబడియుండుటను జ్ఞాపకము చేసుకొనుచూ ఒకరికొకరు సహాయము చేసుకొనుడి. **R88:6 (Hymn 165)**

# లేఖనాల సూచిక


### ఆదికాండమ

24:58 జనవరి 8
12:8 జూలై 7
24:63 జూలై 1
12:2 నవంబర్ 18

### నిర్గమకాండము

15:2 జనవరి 29
16:15 మార్చి 29
13:21 సెప్టెంబర్ 30
15:1,2 సెప్టెంబర్ 22
3:12 నవంబర్ 12

### లేవికాండము

20:7,8 జూన్ 29

### సంఖ్యాకాండము

10:29 ఫిబ్రవరి 4
23:10 మార్చి 1
28:3,4 జూన్ 2

### ద్వితీయోపదేశకాండము

33:27 జనవరి 16
8:18 ఫిబ్రవరి 9
8:7-11 మార్చి 24
8:2 మార్చి 12
33:12 ఏప్రిల్ 2
5:9 మే 15
32:11 నవంబర్ 25

### యెహొషువ

1:6 మార్చి 8
1:2 మార్చి 21
1:8 మార్చి 27
1:7 సెప్టెంబర్ 23

### న్యాయాధిపతులు

7:20 డిసెంబర్ 17

### రూతు

1:16 ఏప్రిల్ 7

### 1 సమూయేలు

7:3 మార్చి 14
12:22 ఏప్రిల్ 23
17:47 జూన్ 15
12:24 ఆగస్టు 8

### 2 సమూయేలు

5:10 జనవరి 24

### 1 రాజులు

8:56 మే 9

### 2 దినవృత్తాంతములు

14:11 ఆగస్టు 28
32:8 సెప్టెంబర్ 14

## యోబు

| | |
|---|---|
| 23:10 | జనవరి 4 |

## కీర్తనలు

| | |
|---|---|
| 95:6 | జనవరి 1 |
| 139:3 | జనవరి 6 |
| 40:1 | జనవరి 12 |
| 37:7 | జనవరి 17 |
| 71:16 | జనవరి 10 |
| 73:24 | జనవరి 11 |
| 89:34 | జనవరి 26 |
| 149:5 | ఫిబ్రవరి 2 |
| 119:54 | ఫిబ్రవరి 3 |
| 32:11 | ఫిబ్రవరి 8 |
| 149:4 | ఫిబ్రవరి 15 |
| 34:13 | ఫిబ్రవరి 21 |
| 17:15 | మార్చి 18 |
| 25:14 | ఏప్రిల్ 1 |
| 42:8 | ఏప్రిల్ 5 |
| 107:7 | ఏప్రిల్ 9 |
| 103:8 | ఏప్రిల్ 12 |
| 1:1,3 | ఏప్రిల్ 11 |
| 48:14 | మే 4 |
| 68:19 | మే 5 |
| 116:7 | మే 6 |
| 119:66 | మే 13 |
| 37:23,24 | మే 24 |
| 122:1 | మే 27 |
| 40:4 | మే 28 |
| 55:22 | జూన్ 1 |
| 149:1,8 | జూన్ 6 |
| 107:13 | జూన్ 14 |
| 60:4 | జూలై 4 |
| 121:4 | జూలై 5 |
| 132:2,4 | జూలై 9 |
| 4:8 | జూలై 10 |
| 96:2,3 | జూలై 27 |
| 145:10,12 | జూలై 31 |
| 42:11 | ఆగస్టు 2 |
| 46:10 | ఆగస్టు 21 |
| 89:15 | ఆగస్టు 11 |
| 122:6 | ఆగస్టు 16 |
| 30:5 | ఆగస్టు 24 |
| 92:1 | ఆగస్టు 25 |
| 37:3 | ఆగస్టు 30 |
| 24:3,4 | సెప్టెంబర్ 17 |
| 63:5,6 | సెప్టెంబర్ 24 |
| 130:5,6 | సెప్టెంబర్ 25 |
| 45:13 | సెప్టెంబర్ 28 |
| 103:2,3 | అక్టోబర్ 9 |
| 91:9,10 | అక్టోబర్ 11 |
| 84:11 | అక్టోబర్ 21 |
| 130:3,4 | అక్టోబర్ 25 |
| 55:17 | నవంబర్ 3 |
| 27:14 | నవంబర్ 20 |

| | |
|---|---|
| 110:7 | నవంబర్ 23 |
| 145:20 | డిసెంబర్ 18 |
| 51:15 | డిసెంబర్ 22 |
| 141:5 | డిసెంబర్ 26 |
| 116:17 | డిసెంబర్ 30 |

### సామెతలు

| | |
|---|---|
| 17:17 | జనవరి 19 |
| 10:22 | జనవరి 25, ఏప్రిల్ 3 |
| 15:33 | ఏప్రిల్ 8 |
| 14:12 | ఆగస్టు 6 |
| 11:24,25 | అక్టోబర్ 19 |
| 3:3 | డిసెంబర్ 12 |
| 29:2 | డిసెంబర్ 21 |

### ప్రసంగి

| | |
|---|---|
| 5:4 | జూలై 21 |

### యెషయా

| | |
|---|---|
| 43:2 | జనవరి 31 |
| 28:14 | ఫిబ్రవరి 16 |
| 40:31 | ఏప్రిల్ 6 |
| 53:12 | ఏప్రిల్ 22 |
| 33:22 | మే 26 |
| 32:18 | జూన్ 5 |
| 1:19 | జూన్ 18 |
| 55:9 | జూన్ 27 |
| 45:3 | జూలై 11 |
| 61:1 | ఆగస్టు 20 |
| 30:29 | అక్టోబర్ 26 |
| 54:10 | నవంబర్ 1 |
| 14:7 | నవంబర్ 2 |
| 28:13 | నవంబర్ 24 |

### యిర్మీయా

| | |
|---|---|
| 31:3 | ఆగస్టు 3 |

### విలాపవాక్యములు

| | |
|---|---|
| 3:25,26 | అక్టోబర్ 27 |

### దానియేలు

| | |
|---|---|
| 12:12 | ఫిబ్రవరి 10 |
| 12:10 | అక్టోబర్ 13 |

### హోషేయ

| | |
|---|---|
| 11:4 | డిసెంబర్ 29 |

### ఆమోసు

| | |
|---|---|
| 5:14 | అక్టోబర్ 13 |
| 4:12 | నవంబర్ 13 |

### మీకా

| | |
|---|---|
| 7:18 | జూలై 30 |

### నహూము

| | |
|---|---|
| 1:7 | జూలై 23 |

### హగ్గయి

| | |
|---|---|
| 2:4 | ఆగస్టు 19 |

### జెకర్యా

| | |
|---|---|
| 4:6 | ఫిబ్రవరి 25 |

### మాలాకి

3:7 అక్టోబర్ 31

### మత్తయి

4:10 జనవరి 9
6:11 ఫిబ్రవరి 24
7:7 ఫిబ్రవరి 26
5:13,14 ఫిబ్రవరి 28
28:20 మార్చి 4
7:14 మార్చి 15
7:17 మార్చి 25
16:19 మార్చి 28
25:8 ఏప్రిల్ 4
15:28 ఏప్రిల్ 14
26:26 ఏప్రిల్ 16
26:27 ఏప్రిల్ 18
26:29 ఏప్రిల్ 19
5:16 మే 19
24:42 జూన్ 24
26:36 జూన్ 17
20:12 జూలై 8
18:35 జూలై 13
5:14 ఆగస్టు 7
5:10 ఆగస్టు 20
28:19 సెప్టెంబర్ 26
5:10 అక్టోబర్ 20
25:6 నవంబర్ 4
10:21 నవంబర్ 7
10:20 డిసెంబర్ 7
5:45 డిసెంబర్ 8
6:10 డిసెంబర్ 9

### మార్కు

4:20 ఏప్రిల్ 24
4:39 మే 8
5:19 ఆగస్టు 27

### లూకా

6:12 జనవరి 15
9:26 ఫిబ్రవరి 20
12:32 మార్చి 3
6:32,33 ఏప్రిల్ 28
24:48 జూన్ 11
11:28 జూలై 18
17:32 ఆగస్టు 9
17:5 ఆగస్టు 13
19:8 అక్టోబర్ 29
2:10 డిసెంబర్ 24
2:11 డిసెంబర్ 25

### యోహాను

4:14 జనవరి 3
15:8 జనవరి 13
14:16 జనవరి 27
6:51 ఫిబ్రవరి 7
1:14 ఫిబ్రవరి 11

| | |
|---|---|
| 16:22 | ఫిబ్రవరి 17 |
| 1:5 | మార్చి 22 |
| 6:35 | మార్చి 2 |
| 15:5 | మార్చి 5 |
| 6:37 | మే 2 |
| 7:16 | మే 3 |
| 16:13 | మే 30 |
| 7:17 | జూన్ 10 |
| 15:13 | జూన్ 8 |
| 20:31 | జూలై 12 |
| 16:24 | జూలై 14 |
| 15:4 | జూలై 21 |
| 6:63 | జూలై 28 |
| 12:26 | ఆగస్టు 1 |
| 4:23 | ఆగస్టు 15 |
| 20:19 | సెప్టెంబర్ 18 |
| 6:33 | సెప్టెంబర్ 20 |
| 14:3 | సెప్టెంబర్ 27 |
| 13:17 | సెప్టెంబర్ 29 |
| 9:4 | అక్టోబర్ 4 |
| 5:39 | అక్టోబర్ 17 |
| 4:24 | అక్టోబర్ 18 |
| 12:46 | అక్టోబర్ 24 |
| 15:10 | అక్టోబర్ 3 |
| 20:29 | నవంబర్ 14 |
| 19:26,27 | డిసెంబర్ 1 |
| 5:36 | డిసెంబర్ 11 |
| 10:11 | డిసెంబర్ 16 |
| 7:37 | డిసెంబర్ 19 |
| 14:23 | డిసెంబర్ 31 |

## అపొస్తలులు

| | |
|---|---|
| 2:42 | జనవరి 23 |
| 16:25 | ఫిబ్రవరి 1 |
| 20:31 | మార్చి 19 |
| 1:8 | మార్చి 26 |
| 10:43 | మే 21 |
| 20:35 | మే 11 |
| 13:38 | జూలై 15 |
| 14:22 | జూలై 16 |
| 26:22 | జూలై 20 |
| 4:33 | జూలై 24 |
| 8:4 | జూలై 26, అక్టోబర్ 30 |
| 20:28 | నవంబర్ 27 |

## రోమా

| | |
|---|---|
| 6:23 | జనవరి 5 |
| 13:12 | జనవరి 7 |
| 8:10 | జనవరి 18 |
| 8:22 | జనవరి 28 |
| 2:7 | ఫిబ్రవరి 22 |
| 5:5 | మార్చి 9 |
| 12:9 | మార్చి 17 |
| 13:11,12 | ఏప్రిల్ 26 |
| 4:7 | మే 23 |
| 5:20 | మే 29 |

| | |
|---|---|
| 6:22 | జూన్ 13 |
| 7:18 | జూన్ 21 |
| 5:1,3-5 | జూలై 2 |
| 12:12 | జూలై 29 |
| 5:1 | ఆగస్టు 12 |
| 12:10 | అక్టోబర్ 6 |
| 13:14 | అక్టోబర్ 16 |
| 10:10 | నవంబర్ 5 |

## 1 కొరింథీయులకు

| | |
|---|---|
| 3:9 | ఫిబ్రవరి 12 |
| 5:7,8 | ఏప్రిల్ 20 |
| 15:20 | ఏప్రిల్ 15 |
| 2:2 | మే 1 |
| 3:16 | మే 10 |
| 13:13 | సెప్టెంబర్ 1 |
| 13:4 | సెప్టెంబర్ 2,3,4 |
| 15:5 | సెప్టెంబర్ 5,6,7,8 |
| 13:6 | సెప్టెంబర్ 9 |
| 13:7 | సెప్టెంబర్ 10,11,12 |
| 9:27 | అక్టోబర్ 14 |
| 1:26 | నవంబర్ 8 |
| 3:17 | డిసెంబర్ 4 |
| 16:14 | డిసెంబర్ 27 |

## 2 కొరింథీయులకు

| | |
|---|---|
| 4:17 | ఫిబ్రవరి 14 |
| 2:11 | మార్చి 13 |
| 16:17,18 | మార్చి 20 |
| 5:19 | మే 14 |
| 4:17,18 | మే 17 |
| 6:3,6 | జూన్ 16 |
| 11:3 | జూన్ 7 |
| 3:5,6 | జూలై 19 |
| 12:9 | నవంబర్ 10 |
| 4:10 | డిసెంబర్ 15 |

## గలతీయులకు

| | |
|---|---|
| 5:13 | జనవరి 22 |
| 4:28 | మార్చి 11 |
| 6:7 | ఆగస్టు 1 |
| 5:25 | ఆగస్టు 23 |

## ఎఫెసీయులకు

| | |
|---|---|
| 5:8 | జనవరి 2 |
| 3:20 | ఫిబ్రవరి 5 |
| 5:1 | ఫిబ్రవరి 18 |
| 6:16 | ఫిబ్రవరి 27 |
| 4:26 | మే 16 |
| 6:10 | మే 25 |
| 6:13 | జూన్ 19 |
| 4:1,2 | జూన్ 23 |
| 1:11,12 | జూన్ 26 |
| 1:22,23 | ఆగస్టు 4 |
| 4:15,16 | ఆగస్టు 22 |
| 2:6 | ఆగస్టు 26 |
| 1:18,19 | సెప్టెంబర్ 15 |
| 6:11 | సెప్టెంబర్ 21 |

| | |
|---|---|
| 2:4,5 | అక్టోబర్ 22 |
| 4:32 | అక్టోబర్ 2 |
| 5:14 | నవంబర్ 21 |
| 5:20 | నవంబర్ 22 |
| 2:18 | డిసెంబర్ 2 |
| 5:16 | డిసెంబర్ 13 |

**ఫిలిప్పీయులకు**

| | |
|---|---|
| 2:10 | జూన్ 12 |
| 4:13 | అక్టోబర్ 5 |
| 2:14,15 | అక్టోబర్ 7 |
| 3:14 | అక్టోబర్ 10 |
| 1:15 | డిసెంబర్ 3 |
| 3:2,3 | డిసెంబర్ 20 |

**కొలస్సయులకు**

| | |
|---|---|
| 3:15 | జనవరి 30 |
| 3:2 | ఫిబ్రవరి 6 |
| 3:12 | ఫిబ్రవరి 23 |
| 3:3 | మార్చి 16 |
| 3:13 | ఏప్రిల్ 21 |
| 3:9,10 | మే 20 |
| 3:24 | ఆగస్టు 29 |
| 3:23,24 | డిసెంబర్ 6 |

**1 థెస్సలోనీకయులకు**

| | |
|---|---|
| 5:24 | ఫిబ్రవరి 13 |
| 2:4 | ఏప్రిల్ 10 |
| 5:23 | జూన్ 30 |
| 5:4 | ఆగస్టు 10 |
| 5:25 | సెప్టెంబర్ 19 |

**1 తిమోతికి**

| | |
|---|---|
| 1:12 | ఆగస్టు 5 |

**2 తిమోతికి**

| | |
|---|---|
| 1:3 | ఏప్రిల్ 25 |
| 2:15 | ఏప్రిల్ 30 |

**హెబ్రీయులకు**

| | |
|---|---|
| 4:16 | ఫిబ్రవరి 19 |
| 11:30 | మార్చి 7 |
| 4:12 | మార్చి 31 |
| 6:18 | ఏప్రిల్ 13 |
| 12:3 | ఏప్రిల్ 17 |
| 12:14 | ఏప్రిల్ 29, జూన్ 3 |
| 2:3 | మే 12 |
| 7:25 | మే 18 |
| 12:1 | మే 22 |
| 10:39 | మే 31 |
| 10:30 | జూలై 3 |
| 10:25 | నవంబర్ 9 |
| 12:13 | నవంబర్ 15 |
| 10:21,22 | నవంబర్ 30 |
| 13:6 | డిసెంబర్ 10 |

**యాకోబు**

| | |
|---|---|
| 1:19 | జనవరి 14 |
| 5:7,8 | మార్చి 10 |

| | |
|---|---|
| 4:6,7 | జూన్ 20 |
| 2:20 | జూలై 22 |

## 1 పేతురు

| | |
|---|---|
| 4:16 | జనవరి 20 |
| 3:12 | జనవరి 21 |
| 1:8 | జూన్ 4 |
| 3:8 | జూన్ 9 |
| 2:21 | జూలై 25 |
| 3:15 | అక్టోబర్ 15 |

## 2 పేతురు

| | |
|---|---|
| 1:12 | మార్చి 23 |
| 1:16,18 | మే 7 |
| 3:17 | ఆగస్టు 18 |
| 1:8,11 | సెప్టెంబర్ 13 |
| 1:10 | డిసెంబర్ 5 |

## 1 యోహాను

| | |
|---|---|
| 2:1 | మార్చి 6 |
| 5:3 | ఏప్రిల్ 27 |
| 4:21 | జూన్ 22 |
| 5:1 | ఆగస్టు 8 |
| 3:18 | ఆగస్టు 17 |
| 5:21 | సెప్టెంబర్ 16 |
| 1:15 | నవంబర్ 28 |
| 4:18 | డిసెంబర్ 14 |
| 1:19 | డిసెంబర్ 28 |

## యూదా

| | |
|---|---|
| 3 | జూన్ 25 |
| 20 | ఆగస్టు 23 |
| 21 | ఆగస్టు 31 |

## ప్రకటన

| | |
|---|---|
| 15:3 | మార్చి 30, నవంబర్ 16 |
| 3:18 | జూన్ 28 |
| 21:7 | నవంబర్ 19 |
| 1:18 | నవంబర్ 29 |
| 3:21 | డిసెంబర్ 23 |